అనుదినం... జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
ఆదివారం 16-02-2025
సమగ్ర తెలుగు దినపత్రిక
సంపుటి : 11 | సంచిక : 46 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 16 పేజీలు + వెబ్‌లో (సోపతి) | వెల : 8.00

కేంద్రబడ్జెట్‌కు వ్యతిరేకంగా
18,19 తేదీల్లో వామపక్షాల నిరసన

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కేంద్ర బడ్జెట్‌కు వ్యతిరేకంగా ఈనెల 18, 19 తేదీల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టాలని వామపక్ష పార్టీలు నిర్ణయించాయి. ఈ మేరకు సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు, ఎంసీపీఐ(యూ) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సాదినేని వెంకటేశ్వరరావు, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు...15లో

వచ్చే బడ్జెట్ సెషన్‌లో
ఎస్సీ వర్గీకరణ బిల్లు

బీజేపీకి చిత్తశుద్ధి ఉంటే బీసీ రిజర్వేషన్లపై
ప్రత్యేక పార్లమెంట్ సెషన్ పెట్టాలి



ఎవరేమనుకున్నా డోంట్ కేర్..నా పని నేను చేసుకుపోతా
మోడీ లీగల్లీ కన్వర్టెడ్ బీసీ అని
కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డే ఒప్పుకున్నారు
ఢిల్లీలో మీడియాతో చిట్‌చాట్‌లో సీఎం రేవంత్ రెడ్డి

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

వచ్చే బడ్జెట్ సెషన్‌లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెడతామని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేసిన కులగణన యావత్ దేశానికే రోడ్ మ్యాప్ అని చెప్పారు. ఎంతో శాస్త్రీయంగా చేపట్టిన ఈ కులగణనతో రాష్ట్ర ప్రజల సంక్షేమానికి బాటలు వేయబోతున్నామన్నారు. ఎస్సీ కులాల నుంచి వచ్చిన కొన్ని అభ్యంతరాలపై అధ్యయనానికి గడువు పెంచినట్టు తెలిపారు. ఎస్సీ ఉప కులాలకు సంబంధించిన అభ్యంతరాలపై కమిషన్ అధ్యయనం చేస్తోందన్నారు. కులగణనపై ఎలాంటి రాజకీయ జోక్యమూ ఉండదనీ, ఏకసభ్య కమిషన్ ఇచ్చిన నివేదికను యథాతథంగా అమలు చేస్తామని చెప్పారు. శనివారంనాడిక్కడ తుగ్లక్ రోడ్‌లోని అధికారిక నివాసంలో సీఎం రేవంత్‌రెడ్డి మీడియాతో చిట్ చాట్ చేశారు. 1931 తర్వాత ఇప్పటి వరకూ కులగణన జరగలేదన్నారు. మొదటి దశలో...6లో

కులగణన విజయోత్సవ సభకు రండి

- రాహుల్ గాంధీతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ
- దాదాపు 40 నిమిషాల పాటు సాగిన సమావేశం
- కులగణన, ఎస్సీ వర్గీకరణ అంశాలపై సుదీర్ఘ చర్చ
- తెలంగాణలో కులగణన భేష్ అని రాహుల్ ప్రశంస

6లో..



ఉద్యోగులపై ట్రంప్ వేటు

రోడ్డున పడ్డ 10వేల మంది

ఉద్వాసనకు గురైనవారిలో తీవ్ర ఆందోళన
అధ్యక్షుడి నిర్ణయంతో షాక్
అమెరికాలో సంచలనంగా మారిన పరిణామం

వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత డోనాల్డ్ ట్రంప్ పలు వివాదాస్పద, కఠిన నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఆయన నిర్ణయాలు ఇతర దేశాల ప్రజలనేగాక.. అమెరికాలోని పౌరులనూ ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. తాజాగా ట్రంప్, పారిశ్రామికవేత్త ఎలాన్ మస్క్ సంయుక్తంగా చేపట్టిన నిర్ణయమే దీనికి నిదర్శనం. ఇది దేశంలో భారీ పరిణామాలకు దారి తీసింది. ప్రస్తుతం 10,000 మంది ఫెడరల్ ఉద్యోగులపై వేటు వేశారు. వారిని ఉద్యోగాల నుంచి తొలగించటంతో ఈ నిర్ణయం...15లో

ఆందోళనలో ఉద్యోగులు

ఉద్వాసనకు గురైన ఉద్యోగులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు. అలా ఉద్యోగం కోల్పోయిన 10,000 మంది ఆవేదన చెందుతున్నారు. కొంతమంది ఉద్యోగులు తమ ఉద్యోగాల తొలగింపుపై ఆశ్చర్యానికి గురయ్యారు. 17 ఏండ్ల పాటు రక్షణ శాఖలో పనిచేసిన నిక్ గియోయా మాట్లాడుతూ.. "నా దేశం కోసం నేను చాలా చేశాను. కానీ ఇప్పుడు నా దేశం నాకు మోసం చేసినట్టు అనిపిస్తున్నది" అని చెప్పారు.

జంక్‌ఫుడ్ పైనే మోజు

కార్పొరేటు కల్చర్, పని ప్రభావంతో మనిషి ఆహారపు అలవాట్లు రోజురోజుకూ మారిపోతున్నాయి. పౌష్టికాహారం, నాణ్యత అనే విషయాలను గాలికొదిలేస్తున్నాడు. కేవలం రుచికే ప్రాధాన్యతనిస్తూ జంక్‌ఫుడ్ వైపునకు మళ్లుతున్నాడు. కూల్‌డ్రింక్స్, మాంసాహారం, ప్రాసెస్డ్‌ఫుడ్‌ను తీసుకుంటున్నాడు. వాటి మీదనే ఎక్కువగా ఖర్చు చేస్తున్నాడు. అయితే, శరీరానికి అవసరమైన తృణధాన్యాలను తీసుకోవటంలో మాత్రం అనాసక్తితో ఉంటున్నాడు. గ్రామీణ, పట్టణ ప్రాంతాలనే తేడా లేకుండా దేశంలో అంతటా ఇదే పరిస్థితి కనిపిస్తున్నది. అయితే, ఈ ఆహారపు అలవాట్లు ఆరోగ్యానికి చేటు తెస్తాయని వైద్యులు, ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.

తృణధాన్యాలు తీసుకోవటంలో అనాసక్తి

- కూల్‌డ్రింక్స్, మాంసాహారంపైనే ఇష్టం
- లోపిస్తున్న సమతుల్య పౌష్టికాహారం

పట్టణ, గ్రామీణ ప్రాంతాలలోనూ ఇదే ట్రెండ్
హెచ్చరిస్తున్న వైద్యారోగ్య నిపుణులు

న్యూఢిల్లీ : దేశంలోని ప్రజలు జంక్‌ఫుడ్‌ను ఎక్కువగా ఇష్టపడుతున్నారు. ఈ ఆహారం పైనే ఎక్కువగా ఖర్చు చేస్తున్నారు. శరీరానికి కావాల్సిన బలాన్నిచ్చే తృణధాన్యాలను మాత్రం ప్రజలు అంతగా ఇష్టపడటం లేదు. వారు తీసుకునే ఆహారంలో తృణధాన్యాలకు తగిన స్థానం దక్కటం లేదు. గత కొన్నేండ్లుగా వీటి వినియోగం చాలా తగ్గిపోయింది. ఆహారధాన్యాలపై ఖర్చులను తగ్గించిన ప్రజలు.. ప్రాసెస్డ్ ఫుడ్, శీతల పానియాలు, మాంసం ఉత్పత్తులపై ఎక్కువగా వెచ్చించారు. ఈ ట్రెండ్ పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోనూ కనిపిస్తోంది. గ్రామీణ ప్రాంతాల్లో 1993-94లో ఆహారధాన్యాలపై చేసిన ఖర్చు 63.2 శాతంగా ఉండగా.. 2023-24 నాటికి...6లో



వినియోగం ఇలా..

దేశంలో ఆహారధాన్యాల లభ్యత పెరిగినా.. వినియోగం మాత్రం పడిపోయింది. ముఖ్యంగా, తృణధాన్యాల విషయంలో ఇది కనిపించింది. పలు ఎన్‌ఎస్‌ఎస్ సర్వేల సమాచారం ప్రకారం..

గ్రామీణ ప్రాంతాల్లో
1993-94లో నెలవారి సగటు తలసరి వినియోగం 13.4 కేజీలు
2023-24లో 9.4 కేజీలకు తగ్గింది.

పట్టణ ప్రాంతాల్లో
1993-94లో నెలవారి సగటు తలసరి వినియోగం 10.6 కేజీలు
2023-24లో 8 కేజీలకు పడిపోయింది.

వరి, గోధుమ వంటి ఆహార ధాన్యాల విషయంలో ఈ తగ్గుదల కనిపించింది. గ్రామీణ ప్రాంతాల్లో పప్పుధాన్యాల వినియోగం 760 గ్రాముల నుంచి 742కు పడిపోయింది. పట్టణ ప్రాంతాల్లో 860 గ్రాముల నుంచి 801 గ్రాములకు తగ్గింది.

కొండా ఉయ్యాలో..కోనా ఉయ్యాలో!

ప్రతిష్టాత్మక 'హిల్ హైవే'ను ప్రారంభించిన కేరళ

రూ.2895 కోట్ల సొంత నిధులతో
1166 కిలోమీటర్ల ప్రాజెక్టు
తొలి దశలో అందుబాటులోకి
34.76 కిలోమీటర్ల రహదారి



తిరువనంతపురం : కేరళలో కొండ ప్రాంతాల్లో ప్రయాణాన్ని ఆహ్లాదకరంగా, సౌలభ్యంగా తీర్చిదిద్దుతూ చేపట్టిన ప్రతిష్టాత్మక హిల్ హైవే ప్రాజెక్టు జీవం పోసుకుంది. రాష్ట్ర ప్రభుత్వం రూ.2895 కోట్ల సొంత నిధులతో చేపట్టిన ఈ రాజమార్గ ప్రాజెక్టులో భాగంగా తొలి దశలో నిర్మించిన 34.76 కిలోమీటర్ల మార్గాన్ని శనివారం నుంచి అందుబాటులోకి తీసుకొచ్చినట్టు ముఖ్యమంత్రి పినరయి విజయన్ తెలిపారు. 1166 కిలోమీటర్ల మేర నిర్మించ తలపెట్టిన ఈ ప్రాజెక్టుకు కేరళ రూ.2,895 కోట్ల తన స్వీయ నిధులు ఖర్చు చేస్తోంది. ఈ ఏడాదిలోపే ప్రాజెక్టులోని ఇతర మార్గాల నిర్మాణం పూర్తి చేస్తామని విజయన్ వివరించారు. మౌలిక సదుపాయాలు, పర్యాటకం, వ్యవసాయ రంగాల్లో ఈ ప్రాజెక్టు గేమ్ ఛేంజర్ కానున్నదని ఆయన...7లో

పాలన చేతకాకే
అక్రమ కేసులు

కొందర్ని అరెస్టు చేసి కేసీఆర్‌కు అడ్డుకట్ట వేయలేరు

జనాభా ప్రకారం బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలి
రిజర్వేషన్‌లపై హిందు,ముస్లింల మధ్య బీజేపీ చిచ్చు
ఖమ్మం పర్యటనలో ఎమ్మెల్సీ కవిత



వివరాలు 8లో



బిల్డర్లు రాష్ట్రాభివృద్ధిలో
భాగస్వాములు

వారికి అండగా ఉంటాం

గ్రీన్‌సిటీగా హైదరాబాద్ :
గ్రీన్ తెలంగాణ సమ్మిట్‌లో డిప్యూటీ సీఎం భట్టి

వివరాలు 7లో

యూపీలో ఘోర రోడ్డు ప్రమాదం

పది మంది మృతి..19 మందికి తీవ్ర గాయాలు
మహాకుంభమేళాకు వెళ్తుండగా ఘటన 15లో.
మృతులందరూ ఛత్తీస్‌గఢ్‌కు చెందినవారిగా గుర్తింపు

నేషనల్ పార్క్ హింసాకాండను ఖండించండి

18న బీజాపూర్, సుక్మా దంతెవాడ జిల్లాల బంద్
మావోయిస్టు సౌత్ సబ్ జోనల్ బ్యూరో
సమత పేరిట లేఖ విడుదల

వివరాలు 8లో

ప్రభుత్వ భూముల సంరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టండి

లఘు చిత్రాలకు ప్రజా ప్రభుత్వం ప్రోత్సాహం

శాట్ లైట్ టౌన్ షిప్ నిర్మాణాలపై గృహనిర్మాణ శాఖ దృష్టి
కోడ్ అమలులోని లేని జిల్లాల్లో ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభం : డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

ప్రభుత్వ భూముల సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. శనివారం హైదరాబాద్‌లోని రాష్ట్ర సచివాలయంలో గృహనిర్మాణ, రెవెన్యూ, ఐ అండ్ పీఆర్ శాఖలపై మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఆయా శాఖ ఉన్నతాధికారులతో బడ్జెట్ ప్రతిపాదనలపై ఆయన చర్చించారు. లఘు చిత్రాలకు ప్రజా ప్రభుత్వం ప్రోత్సాహం కల్పించాలన్నారు. శాట్ లైట్ టౌన్ షిప్ నిర్మాణాలపై గృహనిర్మాణ శాఖ దృష్టి సారించాలని ఆదేశించారు. ఎల్ఐజీ, ఎంఐజీ, హెచ్ఐజీ ఇండ్ల నిర్మాణంతో మధ్యతరగతి ప్రజల సొంతింటి కల సాకారం చేసిందన్నారు. డిజిటల్ భూ సర్వేకు అధునాతన సాంకేతికతను అందిపుచ్చుకోవాలని సూచించారు. ప్రభుత్వ కార్యాలయాల భవనాలపై సోలార్ విద్యుత్ ఏర్పాటు చేసుకోవాలని కోరారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ లేనటువంటి ఉమ్మడి మహబూబ్‌నగర్, రంగారెడ్డి జిల్లాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని ప్రారంభించాలని ఆదేశించారు. ఇండ్లు లేని పేదలకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇండ్లు నిర్మించి ఇచ్చేందుకు ప్రతి నియోజకవర్గంలో 3500 ఇండ్ల చొప్పున బడ్జెట్‌లో నిధులు కేటాయించిందన్నారు. వివాదాల కారణంగా కోర్టు కేసుల్లో ఉన్న ప్రభుత్వ భూములు సాధించేందుకు కావాల్సిన అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. జీపీ, ఏజీపీలతో ప్రభుత్వ భూవివాద కేసులకు సంబంధించి నిరంతరం మానిటరింగ్ చేయాలన్నారు. సినిమా కళాకారులను ప్రోత్సహించడంతోపాటు సమాజ వికాసానికి దోహదపడే విధంగా లఘు చిత్రాలను ప్రోత్సహించాలని సూచించారు. లఘు చిత్రాల ద్వారా ఇందిరమ్మ ఇండ్లను విస్తృతంగా ప్రచారం చేయడానికి కావాల్సిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఔటర్, రీజినల్ రింగ్ రోడ్డు చుట్టూ పేద, మధ్యతరగతి ప్రజల కోసం శాట్ లైట్ టౌన్ షిప్ నిర్మాణాలపై గృహ నిర్మాణ శాఖ దృష్టి సారించాలన్నారు. ఎస్ఆర్ నగర్, బర్కత్‌పుర, కూకట్‌పల్లి, ఈసీఐఎల్ లాంటి ప్రాంతాల్లో గృహనిర్మాణ బోర్డు ఆధ్వర్యంలో ఎల్ఐజీ, ఎంఐజీ, హెచ్ఐజీ పేరిట ఇండ్ల నిర్మాణాలు చేపట్టం ద్వారా ఎంతో మంది మధ్యతరగతి ప్రజలకు సొంతింటి కల నెరవేరిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అద్దె భవనాల్లో కొనసాగుతున్న అన్ని ప్రభుత్వ శాఖలకు సంబంధించిన కార్యాలయాల జాబితాను సేకరించి, ప్రతి నెల అద్దె చెల్లించేందుకు ఆర్థిక శాఖలో ప్రత్యేకంగా ఒక సెక్షన్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. కాలుష్యం లేనటువంటి గ్రీన్ ఎనర్జీని ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నందున అన్ని ప్రభుత్వ శాఖల కార్యాలయాల భవనాలపై సోలార్ విద్యుత్ ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో ఫైనాన్స్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామ కృష్ణారావు, రెవిన్యూ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్, రెవిన్యూ సెక్రెటరీ జ్యోతి బుద్ధ ప్రకాష్, గృహనిర్మాణ కార్పొరేషన్ ఎమ్‌డి గౌతమ్. ఐ అండ్ పీఆర్ కమిషనర్ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

బంజారా జాతికి మార్గదర్శి సంత్ సేవాలాల్

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్



బంజారా జాతికి ఆధ్యాత్మిక మార్గదర్శిగా సంత్ సేవాలాల్ మహారాజ్ నిలిచారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనియాడారు. సంత్ సేవాలాల్ జయంతిని పురస్కరించుకుని శనివారం ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో ఆయన చిత్రపటానికి రెడ్డిపూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన బంజారా జాతికి చేసిన సేవలు చరిత్రలో నిలిచిపో తాయని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేత రోహిన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

30.71 కోట్లు బ్యాంకులకు వాపస్ చేసిన ఈడీ

ఎస్ఆర్ఎల్, పీఎమ్ఎల్ఏ కేసులో కోర్టు ఆదేశాల మేరకు చర్య

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి - హైదరాబాద్

బ్యాంకులను మోసం చేసి అక్రమంగా రుణాలు పొందిన కేసులో కొన్ని ప్రయివేటు కంపెనీల నుంచి జప్తు చేసిన రూ.30.71 కోట్లను ఎన్‌ఫోర్స్ డైరెక్టరేట్ అధికారులు సదరు బ్యాంకులకు వాపస్ చేశారు. ఈడీ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం గతంలో శీతల్ రిఫైనరీ లిమిటెడ్(ఎస్ఆర్ఎల్) మరి కొన్ని ప్రయవేట్ సంస్థలు ఎస్‌బీఐ, పంజాబ్ నేషనల్ బాంక్యులనుంచి భారీ మొత్తంలో రుణాలు పొందాయి. తీసుకున్న రుణాలను తాము బ్యాంకులకు నివేదించిన నిబంధనల ప్రకారం కాక, ఆ డబ్బులను ఇతర సంస్థలకు తరలించాయి. రుణాలను తీసుకున్న సమయంలో బ్యాంకులకు సమర్పించి కొన్ని పత్రాలు కూడా నకిలీవని తేలింది.

ఈ మేరకు ఎస్‌బీఐ, పీఎన్‌బీ అధికారులు చేసిన ఫిర్యాదుల మేరకు రంగంలోకి దిగిన ఈడీ అదికారులు ఎస్ఆర్ఎల్, ఇతర సంస్థలు మనీ ల్యాండరింగ్‌కు పాల్పడ్డాయని తేల్చారు. ఆ సమయంలో ఈ సంస్థలకు చెందిన దాదాపు రూ.52 కోట్ల ఆస్తులను జప్తు చేశారు. కాగా నష్ట పోయిన బ్యాంకుల విజ్ఞప్తి మేరకు వాటికి ఆర్థిక వెసులు బాటు ఇవ్వడానికి గాను కోర్టు అనుమతితో రూ.30.71 కోట్లను సదరు బ్యాకులకు వాపస్ చేశారు.

స్టాక్ పాయింట్ల వద్ద అలర్ట్‌గా ఉండండి

గనుల శాఖ ముఖ్యకార్యదర్శి శ్రీధర్
ఇసుక రీచ్‌ల తనిఖీ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్ర గనులు, భూగర్భ శాఖ ముఖ్య కార్యదర్శి ఎన్. శ్రీధర్ రాష్ట్రంలోని పలు ఇసుక రీచ్‌లను తనిఖీ చేశారు. తెలంగాణ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండీతో కలిసి ఆయన శనివారం పెద్దపల్లి జిల్లాలోని నాలుగు ఇసుక రీచ్‌లతో పాటు స్టాక్ పాయింట్లను సందర్శించి క్షేత్రస్థాయి పరిస్థితులను సమీక్షించారు. ఇసుక రీచ్‌ల నుంచి స్టాక్ పాయింట్లకు డంప్ చేసే క్రమంలో ఎదురయ్యే సమస్యలను స్థానిక అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇసుక తవ్వకాలను మరింతగా పెంచి సామాన్యులకు అందిబాటులో ఉంచేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఇసుక రీచ్‌లు, స్టాక్ పాయింట్ల వద్ద సిబ్బంది 24 గంటలకు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఇసుకను రవాణా చేసే క్రమంలో కాంట్రాక్టర్లు నిబంధనలు పాటించేలా అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు. ఓవర్‌లోడ్‌ను సహించేంది లేదని స్పష్టం చేశారు.

తెలంగాణ ప్రభుత్వం, దేవాదాయ-ధర్మాదాయశాఖ
శ్రీ దేవి బాగ్ దేవాలయము
గూడ్స్ షెడ్ రోడ్, నాంపల్లి, హైదరాబాద్

పాత సామాగ్రి అమ్మకటకు ప్రకటన

శ్రీ దేవి బాగ్ దేవాలయము, దేవాదాయ-ధర్మాదాయ శాఖ, గూడ్స్ షెడ్ రోడ్, నాంపల్లి, హైదరాబాద్‌నకు సంబంధించిన పాత చెక్క తోరణాలు, ఇనుము, తలుపులు, తేది: 22-02-2025 శనివారం ఉ॥ 11.00 గం.లకు బహిరంగ వేలము ద్వారా అమ్మకటకు నిర్ణయించడమైనది. ఆసక్తి గల కొనుగోలుదారులు కార్యాలయంలో సంప్రదించగలరు.
సెల్ నెం. 91008 75310

సం/-
కార్యనిర్వహణాధికారి

DIPR R.O.No.10293-DP/CL/ADVT/1/2024-25, Dt.15.02.2025

Apollo Hospitals
Apollo Hospitals Enterprises Limited, Jubilee Hills Hyderabad

PUBLIC NOTICE

This is to inform that as per the code of ethics Regulations 2002,(published in Para III, Section 4 of the Gazette of India, dated 6th April 2002) as per the "Medical Council of India"(MCI) Notification No: 211 (2) 2001, dated 11th March 2002, Chapter 1, 1.3.1. We are here by shredding the inactive medical records of the patients

Who were registered during 01st Jan 2021 to 31st Dec 2021 (Outpatient records from UHID No: UHID No: APJI.0007970625 to UHID No: APJI.0014106545) did not come for review till 31st Dec 2024.

Inpatient records from 01st Jan 2019 to 31st Dec 2019 (From IP No: IP291971 to IP327895).

Hence if any patient/legal attendant(s) interested to collect their original records of the above period can contact the Medical Records Department, International Block, Basement three (-3), within 7days of this advertisement by producing the valid documents as identification proof.

Deputy Medical Services, Apollo Hospitals, Jubilee Hills, Hyderabad

---

AHLADA ENGINEERS LIMITED
(CIN: L24239TG2005PLC047102)
Registered office: Door No: 4 - 56, Sy No: 62 / 1 / A & 67, Tech Mahindra Road, Bahadurpally, Dundigal-Gandimaisamma Mandal, Medchal-Malkajgiri Dist, Hyderabad - 500 043, Telangana.
Email: kodanda.cs@ahlada.com; Website: www.ahlada.com Tel No: 8766500811/ 9866500822

31.12.2024తో ముగిసిన త్రైమాసికం మరియు తొమ్మిది నెలలకు స్టాండ్‌అలోన్ ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాలు

(రూ॥ లక్షలలో)

క్ర.సం.	వివరాలు	ముగిసిన త్రైమాసికం 31-12-2024	ముగిసిన తొమ్మిది నెలలు 31-12-2024	ముగిసిన త్రైమాసికం 31-12-2023
1.	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం	2612.12	9381.63	3991.82
2	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం)(పన్ను, మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటెంలకు ముందు)	75.47	416.50	3991.58
3.	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటెం తరువాత)	75.47	416.60	400.88
4.	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటెం తరువాత)	35.40	274.03	265.77
5.	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	35.40	274.03	265.77
6.	చెల్లించిన ఈక్విటీ వాటామూలధనం (ముఖ విలువ రూ.10/-)	1292.10	1292.10	1292.10
7.	వాటా ఒక్కింటికి రాబడులు (రూ.10/- చొప్పున)(కొనసాగుతున్న & నిలిచిపోయిన ఆపరేషన్ల కొరకు)- 1. బేసిక్: 2. డైల్యూటెడ్:	0.27 0.27	2.12 2.12	2.06 2.06

గమనికలు:
1) కంపెనీ యొక్క ఆర్థిక ఫలితాలు సవరించినట్లు కంపెనీస్ (ఇండియన్ అకౌంటింగ్ స్టాండర్డ్) రూల్స్, 2015తో చదువబడే కంపెనీల చట్టం, 2013 యొక్కసెక్షన్ 133 క్రింద పేర్కొన్నట్లుగా ఇండియన్ అకౌంటింగ్ స్టాండర్డ్స్‌తో అనుసరించి సిద్ధం చేయబడినవి.
2) ఈ ఆడిట్‌చేయని ఫలితాలు బోర్డు యొక్క ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు 14 ఫిబ్రవరి, 2025న నిర్వహించబడిన వారి సమావేశంలో కంపెనీ యొక్క బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లచే ఆమోదించబడినవి. 31 డిసెంబర్, 2024తో ముగిసిన త్రైమాసికం కొరకు ఫలితాలు కంపెనీ యొక చట్టబద్ధ ఆడిటర్ల ద్వారా సమీక్షించబడినవి.
3) కంపెనీ ఒకే ఒక సెగ్మెంట్ అనగా స్టీల్ ప్రొడక్ట్స్ ఆపరేట్ నిర్వహిస్తున్నది మరియు కావున సెగ్మెంట్ సమాచారం వర్తించదు.
4) లిస్టింగ్ అగ్రిమెంట్ యొక్క లిస్టింగ్ నార్మ్స్‌ను అనుసరించి ఐటం నెం.6 ఆధారంగా 14 ఫిబ్రవరి, 2025 తేదినాటి బోర్డు రిజల్యూషన్ ప్రకారం స్టాక్ ఎక్ఛేంజీలకు ఈ ఆర్థిక ఫలితాలను సంతకంచేసి & సమర్పించుటకు కంపెనీయొక్క మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ సిహెచ్ సురేష్ మోహన్ రెడ్డి, అధికారం ఇవ్వబడినది.
5) గత కాలవ్యవధి/ సంవత్సరపు అంకెలు అనువి ప్రస్తుత కాలవ్యవధి/ సంవత్సరపు వర్గీకరణను నిర్ధారించుటకు అవసరమైనచోట రీ-అరెంజ్ చేయబడినవి.
6) సదరు ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు స్టాక్ ఎక్ఛేంజ్ వెబ్‌సైట్: www.nseindia.com పై మరియు కంపెనీ వెబ్‌సైట్‌లో సెక్షన్ "ఇన్వెస్టర్స్" క్రింద www.ahlada.com పై కూడా అందుబాటులో ఉంటాయి.

ప్రదేశం: హైదరాబాద్
తేది: 14-02-2025

For Ahlada Engineers Limited
సం/- సిహెచ్. సురేశ్ మోహన్ రెడ్డి
ఛైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ ,DIN: 00090543

NEUEON TOWERS LIMITED
Regd. Office: Survey No. 321, Turkala Khanapur Village Hathnoora Mandal, Sangareddy District, Telangana-502296
CIN : L40109TG2006PLC049743

Extract of Standalone Unaudited Financial Results for the Quarter & Nine months ended 31st December, 2024

(Rs. In Lakhs)

SL No.	Particulars	Quarter ended 31-Dec-24 Un-Audited	Quarter ended 30-Sep-24 Un-Audited	Quarter ended 31-Dec-23 Un-Audited	Nine months ended 31-Dec-24 Un-Audited	Nine months ended 31-Dec-23 Un-Audited	Year ended 31-Mar-24 Audited
1	Total Income from Operations	1.21	1.12	1.12	5.84	3.34	8.72
2	Net Profit / (Loss) for the period (before Tax, Exceptional and / or Extraordinary Items #)	(2,532.44)	(2,396.34)	(2,365.06)	(7,301.41)	(7,036.35)	(9,369.77)
3	Net Profit / (Loss) for the period before Tax (after Exceptional and/or Extraordinary items)	(2,532.44)	(2,396.34)	(2,365.06)	(7,301.41)	(7,036.35)	(9,369.77)
4	Net Profit / (Loss) for the period after Tax (after Exceptional and / or Extraordinary Items #)	(2,532.44)	(2,396.34)	(2,365.06)	(7,301.41)	(7,036.35)	(9,369.77)
5	Total Comprehensive income for the period (Comprising Profit/ (Loss) for the period (after tax) and other Comprehensive income (after tax))	(2,532.44)	(2,396.34)	(2,365.06)	(7,301.41)	(7,036.35)	(9,369.77)
6.	Paid-up equity share capital Face value Rs.1 each (Face Value Upto Nov-24-Rs.10/-)	565.45	5,654.45	5,654.45	565.45	5,654.45	5,654.45
7.	Reserves (excluding Revaluation Reserves) as shown in the balance sheet of previous year.				88,905.92	(1,50,905.74)	(1,53,366.00)
8.	Earnings Per Share (of Rs.1/- each) 1. Basic:	(4.48)	(4.24)	(4.18)	(12.91)	(12.44)	(16.57)
	2. Diluted:	(4.48)	(4.24)	(4.18)	(12.91)	(12.44)	(16.57)

Note: The above is an extract of the detailed format of Standalone Quarterly & Nine Months ended unaudited Financial Results filed with the Stock Exchanges under Regulation 33 of the SEBI (Listing Obiligations and Disclosure Requirements) Regulations, 2015. The Full format of the statement of Standalone unaudited Financial Results are available on the Company's website (www.neueon.in) and on the websites of the Stock Exchange websites (www.bseindia.com and www.nseindia.com). The same can be accessed by scanning the QR code provided below:

Place : Hyderabad
Date : 14.02.2025

for Neueon Towers Limited
Sudheer Rayachoti
Managing Director

BIKEWO GREEN TECH LIMITED
(CIN: L74999TG2016PLC113345)
Regd. Office: Plot No.502B, Amara Jyothi, Road No.31, Jubilee Hills, Hyderabad, Telangana, India, 500033.website: www.bikewo.in , E-mail: cs@bikewo.in

ప్రకటన

ఇందుమూలంగా సభ్యులకు తెలియజేయునది ఏమనగా సెబీ ద్వారా జారీచేసిన సర్క్యులర్లు మరియు మరియు కార్పొరేట్ కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వశాఖ ("ఎంసిఏ") ద్వారా జారీచేసిన జనరల్ సర్క్యులర్ నెం.14/2020 తేది.8 ఏప్రిల్, 2020 మరియు 17/2020 తేది.12 ఏప్రిల్, 2020 మరియు ఇతర జనరల్ సర్క్యులర్లతో చదవగల జనరల్ సర్క్యులర్ నెం.11/2022 తేది.28 డిసెంబర్, 2022, సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015లోని రెగ్యులేషన్ 44, కంపెనీస్ (మేనేజ్‌మెంట్ అండ్ అడ్మినిస్ట్రేషన్) రూల్స్, 2014లోని రూల్ 20 & 22తో చదవగల కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 108 మరియు ఇతర వర్తించు నియామాలతో చదవగల సెక్షన్ 110ను అనుసరించి కంపెనీ సభ్యుల ఆమోదం కోసం ఎలక్ట్రానిక్ మార్గాల ద్వారా పోస్టల్ బ్యాలెట్ మరియు ఓటింగ్ ప్రక్రియ (రిమోట్ ఇ-ఓటింగ్) ద్వారా ఈ క్రింది వ్యాపారాన్ని నిర్వహించడానికి కంపెనీ సభ్యుల ఆమోదం కోరబడుతోంది.

1. కంపెనీ మెమోరాండం ఆఫ్ అసోసియేషన్ (ఎంఓఏ)ని మార్చడానికి

పోస్టల్ బ్యాలెట్ నోటీసును మా కార్పొరేట్ వెబ్‌సైట్: www.bikewo.in మరియు బిగ్‌షేర్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ వెబ్‌సైట్: https:// ivote.bigshareonline.com/ లో కూడా అప్‌లోడ్ చేయబడింది. కంపెనీ లేదా డిపాజిటరీలతో ఇమెయిల్ అడ్రస్‌లను నమోదు చేయబడిన మరియు శుక్రవారం, ఫిబ్రవరి 07, 2025 ("కట్-ఆఫ్ తేదీ") నాటికి కంపెనీ సభ్యుల రిజిస్టర్‌లో లేదా డిపాజిటరీలు నిర్వహించే బెనిఫిషియల్ ఓనర్స్ రిజిస్టర్‌లో పేర్లు నమోదు చేయబడిన సభ్యులకు మాత్రమే ఫిబ్రవరి 14, 2025 శుక్రవారం నాడు ఎలక్ట్రానిక్ మోడ్ ద్వారా పోస్టల్ బ్యాలెట్ నోటీసును పంపింది.

కంపెనీ తన సభ్యులకు రిమోట్ ఓటింగ్ సౌకర్యాన్ని అందించడానికి బిగ్‌షేర్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ సేవలను ఉపయోగించుకుంది. రిమోట్ ఓటింగ్ వ్యవధి ఫిబ్రవరి 15, 2025 శనివారం ఉ.9:00 గంటలకు ప్రారంభమై మార్చి 16, 2025 ఆదివారం సా.5:00 గంటలకు ముగుస్తుంది. ఆ తర్వాత బిగ్‌షేర్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ ఓటింగ్ మాడ్యూల్‌ను నిలిపివేస్తుంది మరియు రిమోట్ ఇ-ఓటింగ్ మాడ్యూల్ మూసివేయబడుతుంది మరియు వారి ఓటు వేయాలనుకునే సభ్యులు పేర్కొన్న తేదీ & సమయం దాటి అలా చేయడానికి అనుమతించబడరు. సభ్యుల ఓటింగ్ హక్కులు కటాఫ్ తేదీ నాటికి కంపెనీ యొక్క చెల్లించిన ఈక్విటీ షేర్ క్యాపిటల్‌లో వారు కలిగిఉన్న వాటాలకు అనులోమానుపాతంలో ఉంటాయి. సభ్యుల సమ్మతి లేదా అసమ్మతి యొక్క కమ్యూనికేషన్ రిమోట్ ఓటింగ్ సిస్టమ్ ద్వారా మాత్రమే జరుగుతుంది. ఇంకా, రిమోట్ ఇ-ఓటింగ్ కోసం బిగ్‌షేర్ సర్వీసెస్‌లో ఇప్పటికే నమోదు చేసుకున్నట్లయితే, మీరు మీ ఓటు వేయడానికి ఇప్పటికే ఉన్న యూజర్ ఐడి మరియుపాస్‌వర్డ్‌ను ఉపయోగించవచ్చు. మీ ఓటు హక్కును వినియోగించుకోవడానికి యూజర్ ఐడి / పాస్‌వర్డ్ జనరేషన్‌కు సంబంధించి అవసరమైన సహాయం కోసం మీరు కంపెనీని కూడా సంప్రదించవచ్చు.

కంపెనీ సభ్యుల రిజిస్టర్‌లో లేదా కటాఫ్ తేదీ నాటికి డిపాజిటరీలు నిర్వహించే బెనిఫిషియల్ ఓనర్స్ రిజిస్టర్‌లో పేర్లు నమోదుచేయబడిన సభ్యులు మాత్రమే రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా తమ ఓట్లను వేసే హక్కును కలిగి ఉంటారు. సభ్యులు తీర్మానంపై ఓటు వేసిన తర్వాత, అతను/ఆమె దానిని తరువాత మార్చడానికి అనుమతించబడరు. తదుపరిగా, ప్రతిపాదిత వ్యాపారం పోస్టల్ బ్యాలెట్ ద్వారా నిర్వహించబడుతుంది కాబట్టి, ఈ విషయంలో ఎటువంటి భౌతిక సమావేశం నిర్వహించబడదు మరియు అందువల్ల సమావేశంలో ఓటింగ్ మరియు సంబంధిత విషయాలపై సమాచారం అనే ప్రశ్న తలెత్తదు. తమ ఇమెయిల్ అడ్రస్‌లను నమోదు చేసుకోని సభ్యులు భౌతిక/ఎలక్ట్రానిక్ మోడ్‌లో ఉన్న షేర్లకు సంబంధించి వరుసగా కంపెనీ రిజిస్ట్రార్ మరియు షేర్ ట్రాన్స్‌ఫర్ ఏజెంట్/వారి డిపాజిటరీ పార్టిసిపెంట్‌లతో నమోదు చేసుకోవాలని అభ్యర్థించారు. వారు cs@bikewo.in వద్ద కంపెనీ కంపెనీ సెక్రటరీని కూడా సంప్రదించవచ్చు.

ఓటింగ్ ప్రక్రియను న్యాయంగా మరియు పారదర్శకంగా నిర్వహించడానికి కంపెనీ యొక్క బోర్డు ఆఫ్ డైరెక్టర్లు, స్క్రూటినైజర్‌గా శ్రీ.జినేశ్వర్ కుమార్ సంఖాల ప్రాక్టీసింగ్ కంపెనీ కార్యదర్శి (ఎం నెం.21697 మరియు సిపి18365) వారిని నియమించింది.

ఎలక్ట్రానిక్‌గా వేసిన ఓట్ల పరిశీలన పూర్తయిన తర్వాత, స్క్రూటినైజర్ తన నివేదికను కంపెనీ ఛైర్మన్‌కు లేదా ఆయన అధికారం ఇచ్చిన ఇతరవ్యక్తికి సమర్పిస్తారు. ఫలితాలను మార్చి 18, 2025న లేదా అంతకు ముందు రిజిస్టర్డ్ ఆఫీసులో ప్రకటిస్తారు. స్క్రూటినైజర్ నివేదికతో పాటు ఫలితాలు రిజిస్టర్డ్ ఆఫీసులో మరియు దాని వెబ్‌సైట్: www.bikewo.in లో ప్రదర్శించబడుతుంది. తదుపరిగా, ఈ విషయాన్ని స్టాక్ ఎక్ఛేంజ్ మరియు కంపెనీ ఆర్‌టిఏకి తెలియజేస్తారు.

వాటాదారులు/ ఇన్వెస్టర్లు ఇ-ఓటింగ్ గురించి ఏవైనా ప్రశ్నలు ఉంటే, మీరు https://ivote.bigshareonline.com వద్ద డౌన్‌లోడ్ విభాగం కింద అందుబాటులో ఉన్న తరచుగా అడిగే ప్రశ్నలు (FAQs) మరియు ఇ-ఓట్ ఇ-ఓటింగ్ మాడ్యూల్‌ను చూడవచ్చు లేదా మీరు ivote@bigshareonline.com కు ఇమెయిల్ చేయవచ్చు లేదా 1800 225422 కు కాల్ చేయవచ్చు.

కంపెనీ యొక్క రిజిస్టర్ ఆఫీస్ (ఫోన్ (+91 76720 07000) వద్ద ఎలక్ట్రానిక్ విధానాల ద్వారా ఓటువేయడంతో సహా పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటింగ్‌కు సంబంధించిన ఏవైనా సమస్యల కోసం ఇతర సభ్యులు, శ్రీమతి రక్షితా అగర్వాల్, కంపెనీ సెక్రటరీ మరియుకంప్లైయన్స్ ఆఫీసర్ వారిని కూడా సంప్రదించవచ్చు లేదా cs@bikewo.in కు ఇమెయిల్ రాయడం ద్వారా కూడా సంప్రదించవచ్చు.

ప్రదేశం: హైదరాబాద్
తేదీ: 14.02.2025

For BIKEWO GREEN TECH LIMITED
సం/-
మణిదీప్ కాటేపల్లి
ఛైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్

SPACENET ENTERPRISES INDIA LIMITED
[CIN : L72200TG2010PLC068624]
Regd. Off. Address: Plot No.114, Survey No.66/2, Raidurgam, Prasanth Hills, Gachibowli, NavKhalsa, Serilingampally, Ranga Reddy, Hyderabad-500008, Telangana, India.
Tel: 040 48578444, Email: cs@spacenetent.com, info@spacenetent.com, Web: http://spacenetent.com/

31 డిసెంబర్, 2024తో ముగిసిన త్రైమాసికం మరియు తొమ్మిది నెలలకు ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల సారాంశం

(రూ.లక్షల్లో ప్రతి షేర్ డాటాకు మినహా)

క్ర. సం.	వివరాలు	స్టాండ్అలోన్ ముగిసిన త్రైమాసికం 31.12.2024 ఆడిట్‌చేయనివి	స్టాండ్అలోన్ ముగిసిన 9 నెలలకు 31.12.2024 ఆడిట్‌చేయనివి	స్టాండ్అలోన్ ముగిసిన త్రైమాసికం 31.12.2023 ఆడిట్‌చేయనివి	కన్సాలిడేటెడ్ ముగిసిన త్రైమాసికం 31.12.2024 ఆడిట్‌చేయనివి	కన్సాలిడేటెడ్ ముగిసిన 9 నెలలకు 31.12.2024 ఆడిట్‌చేయనివి	కన్సాలిడేటెడ్ ముగిసిన త్రైమాసికం 31.12.2023 ఆడిట్‌చేయనివి
1.	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం	2,833.72	8,126.10	1,775.01	3,885.34	11,846.86	2,953.45
2	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపుగల ఐటంలకు ముందు)	58.32	388.17	116.20	138.27	828.43	374.26
3	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్నుకు ముందు, మినహాయింపుగల ఐటంల తరువాత)	58.32	388.17	116.20	138.27	828.43	374.26
4	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం)	58.32	291.45	116.20	126.25	731.71	374.26
5	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం	46.30	291.25	116.05	127.67	737.45	374.11
6	కంపెనీ యొక్క చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనం (ముఖ విలువ రూ.1/- చొప్పున)	5,646.76	5,646.76	5,484.70	5,646.76	5,646.76	5,484.70
7	వాటా ఒక్కింటికి రాబడి/ నష్టం నామినల్ విలువ రూ.1/- చొప్పున - బేసిక్	0.01	0.05	0 .02	0.02	0 .13	0.07
	- డైల్యూటెడ్	0.01	0.05	0 .02	0.02	0 .13	0.07

గమనికలు:
సెబీ (లిస్టింగ్ అండ్‌అదర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015లోని రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్ఛేంజీలతో దాఖలుచేసిన 31.12.2024తో ముగిసిన త్రైమాసికం &తొమ్మిది నెలలకు ఆర్థిక ఫలితాల వివరణాత్మక ఫార్మాట్‌కు పై పేర్కొన్నవి సారాంశం.31.12.2024తో ముగిసిన త్రైమాసికం & తొమ్మిది నెలలకు ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు స్టాక్ ఎక్ఛేంజీల వెబ్‌సైట్ అనగా నేషనల్ స్టాక్ ఎక్ఛేంజ్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ https://www.nseindia.com & కంపెనీ వెబ్‌సైట్: http://www.spacenetent.com పై కూడా అందుబాటులో ఉంటాయి మరియు వివరాలను దిగువ ఇచ్చిన క్యూఆర్ కోడ్ స్కాన్‌చేయుట ద్వారా పొందవచ్చును.

బోర్డు ఆఫ్ డైరెక్టర్ల కొరకు మరియు తరఫున
For Spacenet Enterprises India Limited
సం/-
వాసుదేవ రావు మరక
పూర్తికాలిక డైరెక్టర్
DIN: 05111313

ప్రదేశం: హైదరాబాద్
తేది: 14-02-2025

CES LIMITED
Regd. Office: 7th Floor, Tower A, Ramky Selenium, Nanakramguda, Financial District, Gachibowli, HYDERABAD - 500 032
Phone No.: 040 - 42421122, Fax No.: 040 - 40102456

(రూ.లక్షల్లో)

31 డిసెంబర్, 2024తో ముగిసిన త్రైమాసికం & తొమ్మిది నెలల కొరకు ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాలు

క్ర.సం.	వివరాలు (కన్సాలిడేటెడ్)	ముగిసిన త్రైమాసికం 31.12.2024 ఆడిట్‌చేయనివి	ముగిసిన త్రైమాసికం 30.09.2024 ఆడిట్‌చేయనివి	ముగిసిన త్రైమాసికం 31.12.2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన తొమ్మిది నెలలకు 31.12.2024 ఆడిట్‌చేయనివి	ముగిసిన తొమ్మిది నెలలకు 31.12.2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన సం॥నికి 31.03.2024 ఆడిట్‌చేసినవి
1	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం	13,336.72	12,792.67	11,861.56	39,337.05	35,566.89	47,215.46
2	కాలవ్యవధి కొరకు నికర లాభం/ (నష్టం) (పన్ను, మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటెంలకు ముందు)	1,335.05	1,133.65	1,061.36	3,858.26	3,167.75	3,738.94
3	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/ (నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటెంల తరువాత)	1,335.05	1,133.65	1,061.36	3,858.26	3,167.75	3,738.94
4	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటెంల తరువాత)	959.64	700.50	733.94	2,508.50	2,107.42	2,648.11
5	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/ (నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	746.82	683.74	897.31	2,234.26	2,382.73	2,793.17
6	ఈక్విటీ వాటా మూలధనం	364.00	364.00	364.00	364.00	364.00	364.00
7	వాటా ఒక్కింటికి రాబడి (రూ.10/- చొప్పున) (కొనసాగుతున్న & నిలిచిపోయిన ఆపరేషన్ల కొరకు) 1. బేసిక్	2.64	1.92	2.02	6.89	5.79	7.28
	2. డైల్యూటెడ్	2.64	1.92	2.02	6.89	5.79	7.28

గమనిక: సెబీ (లిస్టింగ్ అండ్ అదర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్ 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్ఛేంజితో దాఖలు చేయబడిన త్రైమాసికం/ తొమ్మిది నెలలకు ఆర్థిక ఫలితాల వివరణాత్మక ఫార్మాట్ యొక్క సారాంశం పై విధంగా ఉన్నవి. త్రైమాసికం/ తొమ్మిది నెలలకు ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు స్టాక్ ఎక్ఛేంజ్ వెబ్‌సైట్: www.bseindia.com పై అందుబాటులో ఉంటాయి.

31 డిసెంబర్, 2024తో ముగిసిన త్రైమాసికం & తొమ్మిది నెలల కొరకు ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాలు

క్ర.సం.	వివరాలు (స్టాండ్అలోన్)	ముగిసిన త్రైమాసికం 31.12.2024 ఆడిట్‌చేయనివి	ముగిసిన త్రైమాసికం 30.09.2024 ఆడిట్‌చేయనివి	ముగిసిన త్రైమాసికం 31.12.2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన తొమ్మిది నెలలకు 31.12.2024 ఆడిట్‌చేయనివి	ముగిసిన తొమ్మిది నెలలకు 31.12.2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన సం॥నికి 31.03.2024 ఆడిట్‌చేసినవి
1	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం	7,042.39	6,831.60	5,785.06	20,665.84	17,045.73	23,062.85
2	కాలవ్యవధి కొరకు నికర లాభం/ (నష్టం) (పన్ను, మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటెంలకు ముందు)	286.58	259.49	149.51	945.00	453.93	1,079.51
3	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/ (నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటెంల తరువాత)	286.58	259.49	149.51	945.00	453.93	1,079.51
4	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటెంల తరువాత)	159.52	144.41	95.44	527.37	240.54	753.15
5	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/ (నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	(11.55)	105.66	223.56	294.85	442.06	788.21
6	ఈక్విటీ వాటా మూలధనం	364.00	364.00	364.00	364.00	364.00	364.00
7	వాటా ఒక్కింటికి రాబడి (రూ.10/- చొప్పున) (కొనసాగుతున్న & నిలిచిపోయిన ఆపరేషన్ల కొరకు) 1. బేసిక్	0.44	0.40	0.26	1.45	0.66	2.07
	2. డైల్యూటెడ్	0.44	0.40	0.26	1.45	0.66	2.07

గమనిక: సెబీ (లిస్టింగ్ అండ్ అదర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్ 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్ఛేంజితో దాఖలు చేయబడిన త్రైమాసికం/ తొమ్మిది నెలలకు ఆర్థిక ఫలితాల వివరణాత్మక ఫార్మాట్ యొక్క సారాంశం పై విధంగా ఉన్నవి. త్రైమాసికం/ తొమ్మిది నెలలకు ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు స్టాక్ ఎక్ఛేంజ్ వెబ్‌సైట్: www.bseindia.com పై అందుబాటులో ఉంటాయి.

For CES Limited.
సం/-
శ్రీ మోహన రావు కంచర్ల
పూర్తి-కాలపు డైరెక్టర్

ప్రదేశం : హైదరాబాద్
తేది: 14 ఫిబ్రవరి, 2025

(వాణిజ్య వివాదాల విచారణ మరియు పరిష్కారాల న్యాయస్థానం, ఎల్.బి.నగర్ రంగారెడ్డి జిల్లా గౌరవనీయ ప్రత్యేక న్యాయమూర్తి ఆదేశానుసారం)

వాణిజ్య వివాదాల విచారణ మరియు పరిష్కారాల ప్రత్యేక న్యాయమూర్తి న్యాయస్థానం ఎల్.బి.నగర్, రంగారెడ్డి జిల్లా

శ్రీ. ఎస్. సంతోష్ కుమార్, వాణిజ్య వివాదాల విచారణ మరియు పరిష్కారాల ప్రత్యేక న్యాయమూర్తి, రంగారెడ్డి జిల్లా.

ఆదేశం జారీ చేయబడిన తేదీ: 10 ఫిబ్రవరి 2025
సి.ఓ.ఎస్. నం.1 ఆఫ్ 2025

వివాదం వీరి మధ్య:
నూజివీడు సీడ్స్ లిమిటెడ్,
సర్వే నం. 69, కండ్లకోయ, గుండ్లపోచంపల్లి మునిసిపాలిటీ,
మేడ్చల్ మండలం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా - 500100.
ప్రతినిధి: సంస్థ అధీకృత ప్రతినిధి శ్రీ పవన్ చౌదరి గారు
మరియు
1. గూగుల్ ఎల్ఎల్‌సి (డెలావేర్, యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికాలో నమోదు కాబడినది) 1600 యాంఫిథియేటర్ పార్క్‌వే మౌంటెన్ వ్యూ, సి.ఎ. 94043, యూఎస్ఏసంస్థ అధీకృత ప్రతినిధి ప్రాతినిధ్యం వహిస్తారు మరియు: గూగుల్ ఎల్ఎల్‌సి ఇండియా అనుసంధాన కార్యాలయం, యూట్యూబ్ యూనిట్ నం. 26 నివాసి ఫిర్యాదు అధికారి,ది ఎగ్జిక్యూటివ్ సెంటర్, లెవల్ 8, డిఎల్ఎఫ్ సెంటర్, సంసద్ మార్గ్.
2. టెలిగ్రామ్ ఎఫ్‌జెడ్-ఎల్ఎల్‌సి (కంపెనీల చట్టం 2015 కింద నమోదు చేయబడింది) బిజినెస్ సెంట్రల్ టవర్స్, టవర్ A, 1003/1004, పి.ఓ. బాక్స్ 501919, దుబాయ్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్.సంస్థ అధీకృత ప్రతినిధి ప్రాతినిధ్యం వహిస్తారు
3. నుంచి 17 అశోక్ కుమార్ (గుర్తు తెలియని వ్యక్తులు)

...ప్రతివాదులు/ఆసక్తిగల పార్టీలు

ప్రకటన

సంబంధిత పార్టీలన్నింటికీ తెలియజేయడం ఏమనగా,

ట్రేడ్‌మార్క్ ఉల్లంఘన, పరువు నష్టం మరియు బ్రాండ్ పేరును దుర్వినియోగం చేసినందుకు ప్రతివాది నంబర్ 3 నుంచి 17 (గుర్తు తెలియని వ్యక్తులు - అశోక్ కుమార్ & ఇతరులు) పై, 1956 కంపెనీల చట్టం కింద స్థాపించబడిన నూజివీడు సీడ్స్ లిమిటెడ్, ఎల్.బి.నగర్‌లోని గౌరవనీయ వాణిజ్య న్యాయస్థానం, రంగారెడ్డి జిల్లాలో సి.ఓ.ఎస్. నం.1 ఆఫ్ 2025 ను దాఖలు చేసిందని గమనించగలరు.

ప్రతివాదులు యూట్యూబ్ మరియు టెలిగ్రామ్‌లో "నూజివీడు సీడ్స్ ఎర్నింగ్ యాప్" పేరుతో తప్పుదారి పట్టించే వీడియోలు, ఛానెళ్లు మరియు లింక్‌లను మోసపూరితంగా సృష్టించి, ప్రసారం చేశారని నూజివీడు సీడ్స్ లిమిటెడ్ ఆరోపించడమైనది.

గౌరవనీయ న్యాయస్థానం 10.03.2025 న తదుపరి విచారణ జరుపుతుంది. ఈ కేసులో ఆసక్తి లేదా అభ్యంతరాలు ఉన్న ఎవరైనా ఆ తేదీన గౌరవనీయ న్యాయస్థానం ఎదుట స్వయంగా లేదా న్యాయవాది ద్వారా హాజరు కావచ్చు. హాజరు కాకపోవడం వల్ల ఏకపక్ష నిర్ణయానికి దారి తీయవచ్చు.

Sd/-
రుబైనా. ఎస్. ఖాతూన్, న్యాయవాది
3rd అంతస్తు, JK ఎన్‌క్లేవ్
రావ్ & రాజు కాలనీ, రోడ్ నెం. 2,
బంజారాహిల్స్, హైదరాబాద్ - 500 034

ICICI Bank
బ్రాంచ్ ఆఫీసు : ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, ఐసిఐసిఐ బ్యాంక్ టవర్స్, ప్లాట్ నెం. 12, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, నానక్‌రామ్‌గూడ, గచ్చీబౌలి, హైదరాబాద్-500032, తెలంగాణ, ఇండియా.

టెండర్ కమ్ ఇ-ఆక్షన్ ఫర్ సేల్ ఆఫ్ సెక్యూర్డ్ అసెట్ అండర్ సర్ఫేసీ యాక్ట్, 2002

(మాడు ప్రొవిసో , సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8 (6))
స్థిరాస్తి/సెక్యూర్డ్ అసెట్ యొక్క అమ్మకం కొరకు బహిరంగ ప్రకటన

ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి మరియు ప్రత్యేకంగా రుణగ్రహీతలు, తాకట్టుదారు మరియు హామీదారులకు తెలియజేయునది ఏమనగా, ఇక్కడ క్రింద ("సెక్యూర్డ్ అసెట్") మరింత పూర్తిగా వివరించిన స్థిరాస్తులను ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ ("సెక్యూర్డ్ క్రెడిటర్")కు తాకట్టు పెట్టబడినవి. ఏవైతే ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి చేత భౌతిక స్వాధీనంలోకి తీసుకోబడినవో, వాటిని " ఎక్కడైతే ఉన్నదో", " ఏదైతే ఉన్నదో", " అక్కడ ఏది ఉన్నా" మరియు "ఏవిధమైన రికోర్స్ లేకుండా" ప్రాతిపదికన బకాయి మొత్తాన్ని రాబట్టుకోవడం కొరకుఅమ్మబడును, ఇక్కడ క్రింద వివరించిన ప్రకారం :

రుణగ్రహీత / తాకట్టుదారు / హామీదారుల పేరు	బకాయి మొత్తం	సెక్యూర్డ్ అసెట్ యొక్క వివరాలు	రిజర్వ్ ధర / ధరావతు (ఇఎండి) / ఇంక్రిమెంట్ బిడ్	ఇ-వేలం తేది & సమయం
రుణగ్రహీత : మెసర్స్ రాజీవీర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, మొదటి అంతస్తు,సూర్య టవర్స్,105,ఎస్‌పి రోడ్డు, సికింద్రాబాద్- 500003. తనఖాపెట్టినవారు:మెసర్స్ బాలాజీ ఎంటర్‌ప్రైజెస్, సూర్య టవర్స్,105,ఎస్‌పి రోడ్డు,సికింద్రాబాద్-500003. హామీదారుడు/లు: శ్రీ ఉపేందర్ కుమార్ అగర్వాల్,ఉషాబాయి అగర్వాల్, శ్రీ రితేష్‌కుమార్ అగర్వాల్, శ్రీ ఆర్తీ అగర్వాల్ రూ.1,59,34,382.87/- జనవరి 30, 2025 నాటికి, ఆ తర్వాత వడ్డీ మరియు చార్జీలు ఉంటాయి.	రూ. 1,59,34,382.87/- జనవరి 30, 2025 నాటికి, ఆ తర్వాత వడ్డీ మరియు చార్జీలు ఉంటాయి.	భూమి విస్తీర్ణం : 8142-84 చ.గజాలు, దీనితో పాటుగా భవనాలు ప్లాట్ నెం.డి9,డి10 మరియు డి11 నుంచి డి13, ఇండస్ట్రియల్ ఎస్టేట్,మహబూబ్‌నగర్,తెలంగాణ.(షెడ్యూల్-1 క్రింద మరింత పూర్తిగా వివరించబడినది)	రిజర్వ్ ధర : రూ.6,48,00,000/- ఇఎండి : 64,80,000/- ఇంక్రిమెంటల్ బిడ్ : రూ.1,00,000 మల్టిపుల్స్‌లో	మార్చి 12, 2025 సా.03:00 గం. నుంచి సా.4:00 గం. వరకు, ఐదు నిమిషాల చొప్పున అపరిమిత పొడిగింపుతో

1. ఐసిఐసిఐ బ్యాంక్ పర్యవేక్షణ క్రింద ఐసిఐసిఐ బ్యాంక్ చేత ఆమోదం పొందిన సర్వీస్ ప్రొవైడర్ ఎం/ఎస్. నెక్సెన్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (డిస్పోజల్ హబ్) (https://DisposalHub.com) ద్వారా టెండర్ కమ్ ఇ-వేలం ద్వారా సెక్యూర్డ్ అసెట్ అమ్మబడును.
2. ఆసక్తిగల బిడ్డర్ ధరావతు ("ఇఎండి")ని మార్చి 11, 2025, సా.03:00 గం.కు ముందుగా చెల్లించాలి, క్రాస్ డిమాండ్ డ్రాఫ్ట్/పే ఆర్డర్ ఫ్రం ఎ షెడ్యూల్డ్ బ్యాంక్/నేషనలైజ్డ్ బ్యాంక్ ద్వారా " ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, ఎ/సి రాజీవీర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్" పేరు మీద తీయాలి, అన్ని బ్రాంచ్‌లలో చెల్లింపయ్యేలా లేదా ఎన్ఇఎఫ్‌టి/ఆర్‌టిజిఎస్ ద్వారా చెల్లించాలి, డిజైనేటెడ్ అకౌంట్, ఎ/సి నెం. 0104SL0COLLN, ఐఎఫ్ఎస్‌సి కోడ్ : ICIC0000104, అకౌంట్ పేరు : ఇన్‌ల్యాండ్ కలెక్షన్ లయబిలిటీస్, లోన్ ఎ/సి : రాజీవీర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్.
3. బిడ్లను టెండర్ డాక్యుమెంట్‌లో ఇచ్చినట్లు నిర్దేశించిన ఫార్మాట్లలో " ది అథరైజ్డ్ ఆఫీసర్, ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, ఐసిఐసిఐ బ్యాంక్ టవర్స్, ప్లాట్ నెం. 12, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, నానక్‌రామ్‌గూడ, గచ్చీబౌలి, హైదరాబాద్-500032 కు ఎలక్ట్రానిక్ విధానంలో లేదా భౌతిక విధానంలో సమర్పించాలి, డాక్యుమెంటరీ సాక్ష్యంతోపాటు, కెవైసి డాక్యుమెంట్లు (అటెస్ట్ చేయించిన పాన్ కార్డు, గుర్తింపు మరియు చిరునామాకు సాక్ష్యాధారం), బిడ్ ఫారంకు అటాచ్ చేయాలి,ఆర్‌టిజిఎస్/ఎన్ఇఎఫ్‌టి/ డిమాండ్ డ్రాఫ్ట్/పే ఆర్డర్ ద్వారా ఇఎండి చెల్లించిన ప్రూఫ్‌తోపాటు, మార్చి 11, 2025, సా.03:00 గం.కు ముందుగా. కవర్ మీద " బిడ్ ఫారం అండ్ ఇఎండి ఫర్ రాజీవీర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్" అని పేర్కొనాలి.
4) విక్రయ ధర నుంచి 25శాతాన్ని గరిష్ట బిడ్డర్ ఇఎండితో కలుపుకొని వేలం జరిగిన తేదీన వెంటనే చెల్లించాలి లేదా మరుసటి పనిదినం కాకుండా మరియు ఆస్తి యొక్క విక్రయం ధ్రువీకరణ జరిగిన తేదీ నుంచి 15 రోజుల్లోపు చెల్లించాల్సి ఉంటుంది.
5) అధీకృత అధికారికి ఉన్న పరిజ్ఞానం మరియు సమాచారం మేరకు, సెక్యూర్డ్ ఆస్తిపై ఎలాంటి తాకట్టు లేదు. ఔత్సాహిక బిడ్డర్ వేలంలో పాల్గొనే ముందుగా స్వతంత్ర్యంగా తాకట్టులకు సంబంధించి, సెక్యూర్డ్ ఆస్తి యొక్క టైటిల్ వేలం నిర్వహించే సెక్యూర్డ్ ఆస్తి యొక్క హక్కులు/క్లెయిమ్‌లు/బకాయిల గురించి బిడ్ సమర్పణ కంటే ముందుగా విచారించుకోవాల్సి ఉంటుంది. ఇ-వేలంకు సంబంధించి జారీ చేయబడిన ప్రకటనకు అనుగుణంగా బ్యాంక్ యొక్క రిప్రెజెంటేషన్‌పై ఎలాంటి కమిట్‌మెంట్ ఇవ్వజాలదు. సదరు ఆస్తిని ప్రస్తుతమున్న మరియు భవిష్యత్ తాకట్టులను దృష్టిలో ఉంచుకొని బ్యాంక్ వారి పరిజ్ఞానం మేరకు విక్రయించడం జరుగుతుంది. అధీకృత అధికారి/సెక్యూర్డ్ క్రెడిటార్ థర్డ్ పార్టీ క్లెయిమ్స్/హక్కులు/బకాయిలకు బాధ్యత వహించబోరని తెలియజేయనైనది.
6) ఔత్సాహిక కొనుగోలుదారు/బిడ్డర్ ఏరియాకు, హద్దులు లేదా టైటిల్ లేదా ఇతర వివరాలకు సంబంధించి ఎలాంటి అభ్యంతరాలను లేవనెత్తేందుకు అర్హులు అవ్వరు. ఎలాంటి తప్పులు లేదా దోషాలు మిస్‌స్టేట్‌మెంట్ లేదా దోషాలు సెక్యూర్డ్ ఆస్తికి సంబంధించి విక్రయానికి సంబంధించి బ్యాంక్ వారి నుంచి ఎలాంటి పరిహారం ఇవ్వబడదు లేదా ఎలాంటి పరిహారానికి సంబంధించిన ఫిర్యాదులపై ప్రతిష్టంభన ఉండదు.
7) ఈ యొక్క బహిరంగ ప్రకటనలో పొందుపర్చిన నిబంధనలకు అనుగుణంగా విక్రయం నిర్వహించబడును బిడ్/టెండర్ డాక్యుమెంట్‌లోని వివరాల ప్రకారం ఉండును. ఏ టెండర్‌ను/బిడ్‌ను అంగీకరించే లేదా తిరస్కరించే అధికారం అధీకృత అధికారి వారికి ఉంటుంది లేదా విక్రయంలో ఉండే షరతులు మరియు నిబంధనలు సవరించే అధికారం ఉంటుంది మరియు విక్రయాన్ని వాయిదావేయడం/తర్వాత తేదీలో నిర్వహించడం వంటి కార్యకలాపాలను నిర్వహించేందుకు ఎలాంటి కారణాలను చూపాల్సిన అవసరం లేదు.
8) విక్రయ వేలానికి సంబంధించి తదుపరి సందేహాల నివృత్తి , పరిశీలన, షరతులు మరియు నిబంధనలు లేదా టెండర్ల యొక్క సమర్పణకు సంబంధించిన దయచేసి +91 7358394915, 9004445387 నెంబర్‌పై ఉ.గం.11-00 నుంచి సా.గం.5-00లోపు బ్యాంక్ యొక్క అన్ని పని దినాల్లో సంప్రదించగలరు. మా యొక్క వెబ్‌సైట్ https://www.icicibank.com/notice-board/properties వద్ద కూడా వేలం ప్రకటన ప్రచురించబడింది.

షెడ్యూల్-1 సెక్యూర్డ్ ఆస్తి/ స్థిరాస్తి యొక్క వివరాలు:

ఆస్తికి సంబంధించి సర్వే నెం.219/1 ప్లాట్ నెం.డి-9 మరియు డి-10, విస్తీర్ణం 3,212.01 చ.గ. ఇండస్ట్రియల్ ఎస్టేట్, మహబూబ్‌నగర్, తెలంగాణ మరియు హద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం.డి-11, దక్షిణం: షెడ్ నెం.డి-8, తూర్పు:40' వెడల్పు రోడ్డు, పడమర: షెడ్ నెం.డి-15 మరియు డి-16. ఆస్తికి సంబంధించి సర్వే నెం.219/1 ప్లాట్ నెం.డి-11 నుంచి 13, విస్తీర్ణం 4,930.0 చ.గ. ఇండస్ట్రియల్ ఎస్టేట్, మహబూబ్‌నగర్, తెలంగాణ మరియు హద్దులు: ఉత్తరం: సూర్యలక్ష్మి కాటన్ మిల్స్, దక్షిణం:షెడ్ నెం.10, తూర్పు:40'వెడల్పు రోడ్డు, పడమర:ప్లాట్ నెం.డి-17 మరియు సూర్య లక్ష్మి కాటన్ మిల్.

పైన పేర్కొన్న రెండు భవనాలు మరియు నిర్మాణాలను కలుపుకొని, ఎలక్ట్రికల్ ఇన్‌స్టాలేషన్లు, ఫిక్చూర్స్, ఫిట్టింగులు, ప్లాంట్ మరియు మెషినరీతో పాటుగా భూమికి అటాచ్ చేయబడినవి మరియు శాశ్వతంగా పేర్కొనబడినవి కలుపుకొని పేర్కొనబడినవి.

తేది :15,ఫిబ్రవరి, 2025
ప్రదేశం : హైదరాబాద్ & మహబూబ్‌నగర్

అధీకృత అధికారి
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్



ఓ మహిళా...నీవెక్కడ ?

ఉన్నత న్యాయ వ్యవస్థలో ప్రాతినిధ్యం నామమాత్రమే

8 హైకోర్టుల్లో ఒక్కో జడ్జే

గుజరాత్‌లోనే ప్రధాన న్యాయమూర్తి

న్యూఢిల్లీ : ప్రస్తుతం దేశంలో 25 హైకోర్టులు పని చేస్తున్నాయి. వాటిలో ఎనిమిదింటిలో ఒక్కొక్క మహిళా న్యాయమూర్తి మాత్రమే ఉన్నారు. మహిళా ప్రధాన న్యాయమూర్తి ఉన్న ఏకైక రాష్ట్రం గుజరాత్ మాత్రమే. కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖ పార్లమెంట్ ముందు ఉంచిన సమాచారాన్ని 'ది ప్రింట్' పోర్టల్ విశ్లేషించి ఈ విషయాలను వెల్లడించింది. ఉన్నత న్యాయ వ్యవస్థలో మహిళల ప్రాతినిధ్యం ఎంత తక్కువగా ఉన్నదో దీని ద్వారా తెలుస్తోంది. అంతేకాక లింగ ప్రాతినిధ్యంలో అసమానతలను కూడా ఈ విశ్లేషణ బయటపెట్టింది.

దేశంలోని ఐదు హైకోర్టుల్లో మాత్రమే...గుజరాత్, బాంబే, కర్నాటక, పంజాబ్, హర్యానా... కొలీజియంలో మహిళలు సభ్యులుగా ఉన్నారు. 2018 నుండి వివిధ హైకోర్టుల్లో 608 మంది న్యాయవాదులు జడ్జీలుగా పదోన్నతులు పొందారు. వారిలో 108 మంది...అంటే కేవలం 17 శాతం మందే మహిళలు. హైకోర్టుల్లో మరింత మంది మహిళలు, ఎస్సీ, ఎస్టీ జడ్జీలను నియమించడంపై రాజ్యసభలో నీరజ్ దాంగీ అడిగిన ప్రశ్నకు కేంద్ర న్యాయ శాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ సమాధానమిచ్చారు. హైకోర్టుల్లో జడ్జీల పోస్టులు ఎన్ని ఖాళీగా ఉన్నాయి, న్యాయమూర్తులు-జనాభా దామాషా ఎంత అని కూడా దాంగీ ప్రశ్నించారు. న్యాయ వ్యవస్థలో కులం, వర్గం ఆధారంగా రిజర్వేషన్లు ఉండవని మేఘ్వాల్ తెలిపారు.

కాగా దేశంలోని హైకోర్టుల్లో 755 మంది న్యాయమూర్తులు పనిచేస్తుండగా వారిలో 109 మంది మహిళలు ఉన్నారు. అంటే ఉన్నత న్యాయ వ్యవస్థలో మహిళా న్యాయమూర్తుల ప్రాతినిధ్యం కేవలం 14 శాతం మాత్రమే. 2023లో హైకోర్టుల్లో మహిళా న్యాయమూర్తుల సంఖ్య 13 శాతంగా ఉండేది. 2011తో పోలిస్తే ఇది కేవలం రెండు శాతం మాత్రమే పెరిగింది. వృత్తిలో ప్రవేశిస్తున్న మహిళల సంఖ్య తక్కువగా ఉండడం, కొలీజియంలో వారి ప్రాతినిధ్యం కూడా తక్కువగానే ఉండడం దీనికి కారణమని భావిస్తున్నారు. అలహాబాద్ హైకోర్టులో గరిష్టంగా 79 మంది జడ్జీలు ఉండగా వారిలో కేవలం ముగ్గురు మాత్రమే మహిళలు. మద్రాస్, బాంబే హైకోర్టుల్లో 65 మంది జడ్జీల చొప్పున ఉండగా మద్రాస్‌లో 13 మంది, బాంబేలో 11 మంది మహిళలు ఉన్నారు. కర్నాటక హైకోర్టులో 49 మంది జడ్జీలు పనిచేస్తుండగా వారిలో కేవలం 8 మంది మాత్రమే మహిళా న్యాయమూర్తులు. కేరళలో 45 మంది జడ్జీలు ఉంటే నలుగురు మాత్రమే మహిళలు పనిచేస్తున్నారు.

ఢిల్లీలో 39 మందికి 9 మంది, కలకత్తాలో 43 మందికి ఆరుగురు, ఆంధ్రప్రదేశ్‌లో 30 మందికి ఐదుగురు, తెలంగాణలో 30 మందికి 10 మంది మహిళా న్యాయమూర్తులు ఉన్నారు. ఛత్తీస్‌గఢ్, హిమాచల్ ప్రదేశ్, జార్ఖండ్, మధ్యప్రదేశ్, మణిపూర్, ఒరిస్సా, పాట్నా, సిక్కిం హైకోర్టుల్లో ఒక్కో మహిళా న్యాయమూర్తి మాత్రమే ఉన్నారు. ఉత్తరాఖండ్ హైకోర్టులో పనిచేస్తున్న న్యాయమూర్తులందరూ పురుషులే. మేఘాలయ, త్రిపురలోనూ అదే పరిస్థితి. జమ్ముకాశ్మీర్ హైకోర్టులో ఇద్దరు మహిళా న్యాయమూర్తులు ఉన్నారు.

బీజేపీ, మతోన్మాద శక్తులను ఎదుర్కోవాలి

- అందుకు ఓయూ విద్యార్థులు ఏకం కావాలి
- వర్సిటీ అభివృద్ధికి ప్రభుత్వం తగిన నిధులు కేటాయించాలి
- స్టూడెంట్స్ ఎన్నికలు నిర్వహించాలి : సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ

నవతెలంగాణ-అంబర్‌పేట

బీజేపీ, మతోన్మాద శక్తులను ఎదుర్కోవడానికి ఓయూ విద్యార్థులు, విద్యార్థి సంఘాలు ఏకం కావాల్సిన సమయం ఆసన్నమైనదని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ అన్నారు. ఓయూ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తగిన నిధులు కేటాయించాలని, విద్యాభివృద్ధికి తోడ్పాటును అందించాలని కోరారు. ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి సంఘాలు, పరిశోధక విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో 'రాష్ట్రంలో ప్రత్యామ్నాయ రాజకీయాల భవిష్యత్' అనే అంశంపై శనివారం ఆర్ట్స్ కాలేజ్‌లో ప్రొఫెసర్ ఆమంచి నాగేశ్వర్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆర్ఎల్.మూర్తి, తాళ్ల నాగరాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జాన్‌వెస్లీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో బీజేపీ మతోన్మాద శక్తులను ఎదుర్కోవడానికి, యూనివర్సిటీ విద్యార్థి సంఘాలన్నీ ఏకం కావాలని పిలుపునిచ్చారు. ఇప్పటికే రాజ్యాంగం హక్కులను హరించేలా వ్యవహరిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. బీజేపీ ఫాసిస్టు విధానాలను ఎదుర్కోవడానికి కమ్యూనిస్టు పార్టీలు, బహుజన వర్గాలు ఏకతాటిపైకి రావాలని కోరారు. తెలంగాణలో రానున్న రోజుల్లో ప్రత్యామ్నాయ వేదికను, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిర్మిస్తున్నట్టు తెలిపారు. బీజేపీని ఎదుర్కోవడానికి కలిసి వచ్చే శక్తులన్నింటినీ ఏకం చేస్తామన్నారు. ఈ సందర్భంగా వివిధ విద్యార్థి సంఘాలు అడిగిన పలు ప్రశ్నలకు జాన్‌వెస్లీ సమాధానం ఇచ్చారు. ప్రత్యామ్నాయ సంస్కృతిని, పార్టీ నిర్ణయించిన అంశాలను ప్రజల్లో తీసుకెళ్తామని తెలిపారు.



ఉస్మానియా యూనివర్సిటీ పరిశోధక విద్యార్థులు సమస్యలపై ఆయనకు వినతిపత్రం ఇచ్చారు. దీనిపై జాన్‌వెస్లీ స్పందిస్తూ.. ఉస్మానియా యూనివర్సిటీకి బడ్జెట్‌లో అధిక నిధులు ఇవ్వాలని, విశ్వవిద్యాలయంలో ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలని, ప్రతి పీజీ, పీహెచ్‌డీ విద్యార్థులకు ఫెలోషిప్ సౌకర్యం కల్పించాలని సీపీఐ(ఎం) డిమాండ్ చేస్తోందన్నారు. కబ్జాలకు గురవుతున్న ఓయూ, కేయూ భూములను పరిరక్షించాలని ప్రభుత్వాన్ని కోరారు. కాంట్రాక్ట్, పార్ట్ టైం టీచర్ల సమస్యలను పరిష్కరించాలని, స్టూడెంట్ ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు.

ఓయూ ఆర్ట్స్ కాలేజ్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కాశీం మాట్లాడుతూ.. 30 ఏండ్లుగా ప్రజల పక్షాన అలుపెరుగని పోరాటం చేస్తున్న జాన్‌వెస్లీ సీపీఐ(ఎం) పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికయ్యారని, ఆయనకు ఓయూ విద్యార్థులు, కళాశాల తరఫున శుభాకాంక్షలు తెలుపుతున్నామని చెప్పారు. ప్రొఫెసర్ కొండా నాగేశ్వర్, ప్రొఫెసర్ రామ్ షెపర్డ్ సార్ మాట్లాడుతూ.. ప్రత్యామ్నాయ రాజకీయ విధానం లేకపోతే పాలకులు కాలేరని అన్నారు. ఇప్పటికైనా కమ్యూనిస్టు పార్టీలు ఐక్యతతో ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా ఉద్యమించాలన్నారు.

ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ జాంగిర్, ప్రొఫెసర్ డైసీ, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు అబ్బాస్, హైదరాబాద్ జిల్లా కార్యదర్శి వెంకటేష్, డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కోట రమేష్, వెంకటేష్, కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్కైలాబ్‌బాబు, సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్, హిమబిందు, ఆశయ్య, ఉడుత రవి, జి.నరేష్, ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి శంకర్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు లెనిన్, కార్యదర్శి అశోక్, మేడ్చల్ కార్యదర్శి రాథోడ్ సంతోష్, రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు శోభన్, ఎస్ఎఫ్ఐ ఓయూ అధ్యక్ష కార్యదర్శులు ఉదయ్, రవి నాయక్, సీఐటీయూ రాష్ట్ర యూనివర్సిటీ కార్యదర్శి మహేందర్, ఓయూ విద్యార్థి సంఘాల నాయకులు, రీసెర్చ్ స్కాలర్స్ అజయ్, బీఎస్ఎఫ్ గాదె వెంకట్, బీం ఆర్మీ రాష్ట్ర అధ్యక్షులు హరి, జార్జిరెడ్డి, పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షులు ఎస్.నాగేశ్వర్, ఏఐఎస్ఎఫ్ఐ ఓయూ ఉపాధ్యక్షులు ఉదయ్, వరంగల్, రవి, ఎమ్మెస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వెంకట్, ఓయూ అధ్యక్షులు నాగరాజు, ఎమ్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షులు హబీబ్ పాల్గొన్నారు.

2024లో రికార్డు సంఖ్యలో పాత్రికేయుల హత్య

గాజాలోనే అత్యధికం

న్యూఢిల్లీ : గత సంవత్సరం ప్రపంచవ్యాప్తంగా పాత్రికేయులు రికార్డు సంఖ్యలో హత్యకు గురయ్యారు. వీటిలో మూడింట రెండు వంతుల మరణాలకు ఇజ్రాయిలే కారణమని కమిటీ టూ ప్రొటెక్ట్ జర్నలిస్ట్స్ (సీపీజే) తన వార్షిక నివేదికలో తెలిపింది. 2024లో 18 దేశాల్లో 124 మంది పాత్రికేయులను హత్య చేశారని వివరించింది. ఈ కమిటీ మూడు దశాబ్దాల క్రితం నుండి పాత్రికేయుల హత్యలను నమోదు చేయడం ప్రారంభించింది. నాటి నుండి నేటి వరకూ...మీడియాలో పనిచేస్తున్న వారికి గత సంవత్సరమే అత్యంత భయానకమైనదిగా, మరువలేని పీడకలగా నిలిచిపోయిందని కమిటీ వ్యాఖ్యానించింది. 2007లో 113 మంది పాత్రికేయులు హత్యకు గురయ్యారు. 2023 వరకూ అదే రికార్డు. 2007లో హతులైన జర్నలిస్టుల్లో దాదాపు సగం మంది ఇరాక్ యుద్ధం కారణంగానే ప్రాణాలు కోల్పోయారు.



సీపీజే చరిత్రలో పాత్రికేయులకు ఇది అత్యంత ప్రమాదకరమైన సమయం' అని కమిటీ అధినేత జోడై గిన్స్‌బర్గ్ ఓ ప్రకటనలో తెలిపారు. గాజా యుద్ధం అసాధారణమైనదని, అది పాత్రికేయులపై చాలా ప్రభావం చూపిందని, యుద్ధ భూమిలో విధులు నిర్వర్తించే పాత్రికేయుల రక్షణ కోసం అమలులో ఉన్న అంతర్జాతీయ నిబంధనలను ఎవరూ పట్టించుకోలేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. గాజాలో జరిగిన యుద్ధంలో ఇజ్రాయిల్ సైన్యం చేతిలో కనీసం 85 మంది జర్నలిస్టులు ప్రాణాలు కోల్పోయారని సీపీజే తన నివేదికలో తెలియజేసింది. కేవలం పాలస్తీనా పాత్రికేయులన్న కారణంతో వీరిలో 82 మందిని అమానుషంగా చంపేశారని చెప్పింది. పాత్రికేయుల హత్యలపై జరుగుతున్న విచారణలను ఇజ్రాయిల్ నీరుకారుస్తోందని ఆరోపించింది. ఆ మరణాలకు పాత్రికేయులే కారణమంటూ ఇజ్రాయిల్ నింద మోపిందని, అనేక మంది మీడియా సిబ్బంది హత్యలకు తన సైనిక సిబ్బందే కారణమన్న వాస్తవాన్ని ఆ దేశం విస్మరించిందని ఎత్తిచూపింది.

ఇజ్రాయిల్ తర్వాత పాత్రికేయుల హత్యలకు సూడాన్, పాకిస్తాన్ దేశాలే బాధ్యత వహించాల్సి ఉంటుందని సీపీజే స్పష్టం చేసింది. ఆ రెండు దేశాల్లో ఆరుగురు చొప్పున పాత్రికేయులు హత్యకు గురయ్యారని తెలిపింది. పాత్రికేయుల పరిశోధనలు కంటగింపు కావడంతో 24 మందిని ఉద్దేశ పూర్వకంగానే పొట్టన పెట్టుకున్నారని చెప్పింది. గాజా, లెబనాన్‌లో 10 మందిని ఇజ్రాయిల్ సైన్యం చంపేసింది. మరో 14 మంది హైతీ, మెక్సికో, పాకిస్తాన్, మయన్మార్, మొజాంబిక్, భారత్, ఇరాక్, సూడాన్‌లో హత్యకు గురయ్యారు. గత ఏడాది హత్యకు గురైన పాత్రికేయుల్లో 35 శాతానికి పైగా... అంటే 43 మంది ఫ్రీలాన్స్ జర్నలిస్టులే. పాలస్తీనా భూభాగంలోకి అంతర్జాతీయ మీడియాను అనుమతించలేదని సీపీజే తన నివేదికలో ప్రస్తావించింది.

అర్నబ్ గోస్వామిపై ఎఫ్ఐఆర్ కొట్టివేత

బెంగళూరు : రిపబ్లిక్ టీవీ ఎడిటర్-ఇన్-చీఫ్ అర్నబ్ గోస్వామిపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌ను కర్నాటక హైకోర్టు కొట్టివేసింది. ముఖ్యమంత్రి సిద్ధరామయ్యపై తప్పుడు వార్తలు ప్రసారం చేశారంటూ ఆయనపై పోలీసులు ఎఫ్ఐఆర్ దాఖలు చేశారు. ఐపీసీ సెక్షన్ 505 (2) కింద గోస్వామి, ఆర్ కన్నడ ఎడిటర్ నిరంజన్ జే పైన గత సంవత్సరం మార్చిలో బెంగళూరు పోలీసులు కేసు పెట్టారు. తనపై నమోదు చేసిన క్రిమినల్ కేసును కొట్టివేయాలంటూ అర్నబ్ గోస్వామి కర్నాటక హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. అసలు అర్నబ్ గోస్వామి చేసిన నేరమేమిటని న్యాయమూర్తి నాగప్రసన్న ప్రాసిక్యూషన్‌ను ప్రశ్నించారు. గోస్వామి ఎలాంటి నేరం చేయలేదని అంటూ ఎఫ్ఐఆర్‌ను కొట్టేశారు.



కేపీసీసీ సభ్యుడు రవీంద్ర ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా గోస్వామిపై పోలీసులు కేసు నమోదు చేశారు. సిద్ధరామయ్య కాన్వాయ్ కారణంగా ట్రాఫిక్ నిలిచిపోయిందని, బెంగళూరులోని ఎంజీ రోడ్డులో ఓ అంబులెన్స్ ఆగిపోయిందని రిపబ్లిక్‌కు చెందిన కన్నడ న్యూస్ ఛానల్ గత సంవత్సరం మార్చి 27న ఓ కథనాన్ని ప్రసారం చేసిందని ఆయన ఆ ఫిర్యాదులో ఆరోపించారు. అయితే ఆ సమయంలో ముఖ్యమంత్రి బెంగళూరులో లేరని, మైసూరులో ఉన్నారని తెలిపారు. కోర్టులో గోస్వామి తరఫున సీనియర్ న్యాయవాది అరుణా శ్యామ్ వాదనలు వినిపిస్తూ కథనానికి సంబంధించిన వీడియో రిపోర్టును 24 గంటల్లో తొలగించామని చెప్పారు. గోస్వామి కేసులో విచారణపై హైకోర్ట్ గత డిసెంబరులో స్టే విధించింది.

బీఎస్ఎన్ఎల్‌కు గొప్ప మలుపురాయి



- 17 ఏండ్ల తర్వాత తొలిసారి లాభాలు
- డిసెంబర్‌లో రూ.262 కోట్ల ఆర్జన

న్యూఢిల్లీ : ఇటీవల లక్షలాది వినియోగదారులను ఆకర్షిస్తూ.. ప్రయివేటు టెల్కోలకు ముచ్చెమటలు పట్టిస్తోన్న ప్రభుత్వ టెల్కో బీఎస్ఎన్ఎల్ తాజాగా లాభాల్లోకి వచ్చి గొప్ప మలుపురాయిని సాధించింది. 17ఏండ్ల తర్వాత తొలిసారి లాభాలు ప్రకటించడం విశేషం. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం అక్టోబర్ నుంచి డిసెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో రూ.262 కోట్ల నికర లాభాలు సాధించడం.. సంస్థకు గొప్ప మలుపు రాయి అని కేంద్ర కమ్యూనికేషన్స్ శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా పేర్కొన్నారు. బీఎస్ఎన్ఎల్ వ్యాపారాన్ని మరింత విస్తరించడంతో పాటు ఖాతాదారులను పెంచుకోవడం ద్వారా ఇది సాధ్యపడిందని మంత్రి పేర్కొన్నారు. గతేడాది జూన్ త్రైమాసికంలో 8.4 కోట్లుగా ఉన్న వినియోగదారులు .. డిసెంబర్ ముగింపు నాటికి 9 కోట్లకు చేరిందని తెలిపారు. గడిచిన త్రైమాసికంలో బీఎస్ఎన్ఎల్ మొబైల్ సేవల ఆదాయంలో 15 శాతం వృద్ధి చోటు చేసుకోగా.. ఫైబర్ సేవల వ్యాపారం 18 శాతం పెరిగింది. అదే సమయంలో ఆర్థిక చెల్లింపులు, నిర్వహణ ఖర్చులు రూ.1,800 కోట్లకు తగ్గించుకోగలిగింది. ఈ పరిణామాలు సంస్థ నికర లాభాలకు మద్దతును అందించాయి.

4జీ సర్వీసులను విస్తరించడానికి దేశ వ్యాప్తంగా లక్ష టవర్లను ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకోగా.. ఇప్పటి వరకు 75 వేల టవర్లను ఇన్‌స్టాల్ చేశామని మంత్రి తెలిపారు. వీటిలో 60వేల టవర్లు అందుబాటులోకి వచ్చాయన్నారు. 2025 జూన్ నాటికి లక్ష టవర్లు అందుబాటులోకి వచ్చే అవకాశముందన్నారు. బీఎస్ఎన్ఎల్ చివరిసారి 2007లో లాభాలు నమోదు చేసింది. ఆ తర్వాత ప్రయివేటు టెల్కోలకు కేంద్రం ద్వారాలు తెరవడంతో అవి తమ లాబీయింగ్‌తో బీఎస్ఎన్ఎల్‌ను తీవ్ర ఆర్థిక సంక్షోభంలోకి నెట్టాయి. ముఖ్యంగా రిలయన్స్ జియో మార్కెట్లోకి వచ్చిన తర్వాత బీఎస్ఎన్ఎల్ పరిస్థితి మరింత క్లిష్టతరంగా మారింది. ఆర్థిక సంవత్సరం 2023-24లో రూ.1,800 కోట్ల నష్టాలను చవి చూసింది.

గతేడాది సార్వత్రిక ఎన్నికలు ముగిసిన వెంటనే జులైలో ప్రయివేటు టెల్కోలు రిలయన్స్ జియో, భారతీ ఎయిర్‌టెల్, వొడాఫోన్ ఐడియాలు అడ్డగోలుగా 27శాతం వరకు టారీఫ్‌లను పెంచాయి. దీంతో వినియోగదారులపై తీవ్రభారం పడింది. ఈ క్రమంలో చౌక ధరల్లో సేవలందిస్తోన్న బీఎస్ఎన్ఎల్‌కు లక్షలాది మంది వినియోగదారులు మారిపోయారు. అక్టోబర్ నెలలో బీఎస్ఎన్ఎల్ కొత్తగా 5 లక్షల మంది ఖాతాదారులను పొందింది. ఇంతక్రితం సెప్టెంబర్‌లో కూడా 8.5 లక్షల ఖాతాదారులను జోడించుకుంది. ఆగస్టులో ఏకంగా 25.3 లక్షల మంది, అంతక్రితం నెల జులైలోనూ 29.3 లక్షలమంది కొత్తగా వచ్చి చేరారు. నాలుగు మాసాల్లో బీఎస్ఎన్ఎల్ 68 లక్షలపైగా ఖాతాదారులను సంపాదించుకుంది. టెలికం దిగ్గజం రిలయన్స్ జియో అక్టోబర్‌తో ముగిసిన నాలుగు మాసాల్లో మొత్తంగా 1.65 కోట్ల ఖాతాదారులను పోగొట్టుకుంది. ఇదే సమయంలో ఇతర టెల్కోలు భారీగా వినియోగదారులను కోల్పోయాయి.

హింసను అడ్డుకోండి

రాష్ట్రపతికి క్రైస్తవ మహిళా నేతల వినతి



న్యూఢిల్లీ : దేశవ్యాప్తంగా తమ సమాజానికి చెందిన వారిపై దాడులు, వేధింపులు పెరుగుతున్నాయని క్రైస్తవ మహిళా నేతలు, మత పెద్దలు, ప్రతినిధులు, క్రైస్తవ సంఘాలు ఆందోళన వ్యక్తం చేశాయి. వాటిని అడ్డుకోవాలని కోరుతూ రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు లేఖ రాశాయి. ఛత్తీస్‌గఢ్‌లో ఓ గిరిజన మహిళపై జరిగిన దాడిని అందులో ప్రస్తావించాయి. గత నెల 2వ తేదీన ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్ జిల్లా బండే బోదల్ గ్రామంలో కునికా కశ్యప్ అనే యువతి అనారోగ్యంతో బాధపడుతున్న తన బంధువు కోసం ప్రార్థనలు చేసింది. ఆ సమయంలో గ్రామ పెద్ద గంగారామ్ కశ్యప్, ఆయన భార్య, కుమార్తె కలిసి ఆ యువతిపై దాడి చేశారు. కర్రతో ఆమె ఛాతి, పొట్ట, తల పైన కొట్టి గాయపరిచారు. క్రైస్తవ మత విశ్వాసాన్ని పాటిస్తున్నందుకు నిందించారు. తీవ్ర గాయాలతో ఆస్పత్రిలో చేరిన ఆ యువతికి గర్భస్రావమైంది. రాష్ట్రపతికి రాసిన లేఖలో క్రైస్తవ నేతలు ఈ ఘటనను ప్రస్తావించారు.

'గ్రామంలో 120 కుటుంబాలు ఉన్నాయి. వాటిలో 50 క్రైస్తవ కుటుంబాలే. కునిక, ఆమె భర్త కూడా క్రైస్తవులే. వారు 20 సంవత్సరాలకు పైగా క్రైస్తవ మత విశ్వాసాలను పాటిస్తున్నారు. ఆ ఘటన మమ్మల్ని దిగ్భ్రాంతికి గురి చేసింది. ఈ తరహా ఘటనలు జరగడం ఇది మొదటిసారి కాదు' అని ఆ లేఖలో వారు రాష్ట్రపతికి వివరించారు. ఛత్తీస్‌గఢ్‌లోనే కాక జార్ఖండ్, తమిళనాడు, మణిపూర్‌లో కూడా ఈ తరహా అమానుష దాడులు జరిగాయని వారు తెలిపారు. ముఖ్యంగా మణిపూర్‌లో క్రైస్తవ మహిళలపై 2023 మే నుండి హింస జరుగుతూనే ఉన్నదని ఆందోళన వ్యక్తం చేశారు.

మణిపూర్‌లో క్రైస్తవాన్ని అనుసరిస్తున్న అట్టడుగు వర్గాల వారిపై హిందూత్వ వాదులు తప్పుడు మత మార్పిడుల కేసులు పెడుతున్నారని 'ది వైర్' పోర్టల్ ఇప్పటికే పలు కథనాలు వెలువరించింది. హిందూత్వ శక్తుల వేధింపులు, దాడుల నుండి తమకు రక్షణ కల్పించాలని క్రైస్తవ సంఘాలు ఆ లేఖలో రాష్ట్రపతిని కోరాయి.

వెళ్లిపొమ్మంటే వెళ్లిపోతాం.. బలమేంటో చూపిస్తాం..

తాను సూచించిన వ్యక్తికి అధ్యక్ష పదవి ఇవ్వకపోవడంపై రాజాసింగ్ ఆగ్రహం


- బీజేపీలో తీవ్రమవుతున్న అసంతృప్తి జ్వాలలు
- నేతల మధ్య అగ్గిరాజేస్తున్న జిల్లా అధ్యక్ష పదవుల తుట్టె
- హన్మకొండ, నల్లగొండ జిల్లాల నేతల తిరుగుబాటు
- ఎమ్మెల్సీ ఎన్నికలపై ప్రభావం పడుతుందనే భయంలో అభ్యర్థులు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

బీజేపీ జిల్లా అధ్యక్ష పదవుల పంపకంలో చెలరేగుతున్న అగ్ని జ్వాలలు ఆ పార్టీ రాష్ట్ర కీలక నేతలకు తాకుతున్నాయి. ఇంతకాలం నేతల మధ్య అంతర్గతంగా సాగుతున్న ఆధిపత్యపోరుకు ఆజ్యం పోశాయి. అసంతృప్తి మంటలు అగ్ర నేతలను చుట్టుముడుతున్నాయి. అవి పలువురి నేతలను పొమ్మనలేక పొగబెడుతున్నాయి. 'పార్టీ నుంచి వెళ్లిపొమ్మంటే వెళ్లిపోతాను. నా సత్తా ఏంటో చూపిస్తాను' అంటూ రాజాసింగ్ తీవ్ర స్థాయిలో హెచ్చరికలు జారీచేశారంటేనే పరిస్థితి ఎంత వరకు వచ్చిందో అర్థం చేసుకోవచ్చు. తొలి విడతలో అధ్యక్షుల ప్రకటన నుంచి నల్లగొండ, హన్మకొండ జిల్లాలో అసంతృప్తి మంటలు చెలరేగుతున్న సంగతి తెలిసిందే.

తాజాగా నాలుగు జిల్లాలకు అధ్యక్షులను నియమిస్తూ కమలం పార్టీ ఉత్తర్వులను జారీ చేసింది. అందులో గోల్కొండ జిల్లా అధ్యక్ష పదవిని ఉమా మహేంద్రకు కట్టబెట్టింది. ఇది ఆ పార్టీలో విమర్శలకు, గొడవలకు, సవాళ్లకు దారితీసింది. ఇంతకాలం రాష్ట్రంలో కీలక నేతలకూ, రాజాసింగ్‌కు మధ్య ఉన్న వైర్యం కాస్తా బహిర్గతమైంది. గత జీహెచ్ఎంసీ ఎన్నికల సమయంలో గోషామహల్ నియోజక వర్గ పరిధిలో రాజాసింగ్ అనుయాయులకు అగ్ర నేతలు టికెట్లు దక్కనీయలేదు. ఆయన అను చరులు బీజేపీ ఆఫీసులో కుర్చీలు విసిరి రచ్చచేసిన సంగతి తెలిసిందే. దాంతో అప్పటి నుంచీ పార్టీ కార్యక్రమాలకు రాజాసింగ్ దూరం గా ఉంటూ వస్తున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఆయనకు టికెట్ రానివ్వకుండా చూసేందుకు రాష్ట్ర నేతలు శతవిధాలా ప్రయత్నించారు. ఆయన్ను పక్కకుబెట్టి వేరేవారికి ఇస్తున్నారనే లీకులనూ వదిలారు. కానీ, జాతీయ నాయకత్వం మాత్రం ఎన్నికలవేళ రాజాసింగ్ విషయం లో ఆ సాహసం చేయలేదు. రాష్ట్ర నేతల సూచనను పక్కనబెడుతూ ఆయన్నే అభ్యర్థిగా ప్రకటించింది. ఎమ్మెల్యేగా గెలిచినప్పటికీ తెలుగు సరిగా మాట్లాడలేరనీ, దూకుడెక్కువని రాష్ట్ర నేతలు ఆయనకు ఎల్పీ నేత పదవి రాకుండా అడ్డుకోవడంలో సక్సెస్ అయ్యారు. దీనిపై రాజాసింగ్ తీవ్ర అసంతృప్తికి గుర య్యారు. అప్పటి నుంచి బీజేపీ ఆఫీస్‌వైపునకు రావడమే మానేశారు. ఇప్పటికే నైరాశ్యంలో, పార్టీపై తీవ్ర కోపంతో రాజాసింగ్ ఉన్నారు. గోల్కొండ జిల్లా అధ్యక్ష పదవి తాను సూచించిన వ్యక్తికి కాకుండా టి.ఉమామహేంద్రకు కేటాయించడంతో పుండుమీద కారం చల్లినట్టయ్యింది.

తాజాగా, రాజాసింగ్ శుక్రవారం సోషల్ మీడియా వేదికగా వదిలిన ఆడియో ఆ పార్టీలో ప్రకంపనలనే సృష్టిస్తున్నది. 'మేము జిల్లా పేరు ఇచ్చాం. గోల్కొండ జిల్లాలోకే నా నియోజకవర్గం వస్తుంది. జిల్లా అధ్యక్ష పదవికి నేను పేరు సూచించాను. మంచి కార్యకర్తను డిక్లేర్ చేయ కుండా వేరే వ్యక్తిని గోల్కొండ అధ్యక్షుడిగా డిక్లేర్ చేశారు. నేను అనుకుంటున్నా. ఆ పార్టీకి ఇక నా అవసరం లేదనుకుంటున్నా. నో ప్రాబ్లమ్. ఏం చేద్దాం. మున్ముందు బలమేంటో చూపిద్దాం' అంటూ వ్యాఖ్యలు చేశారు. తన అనుయాయుల వద్ద 'పార్టీలో వేధింపులు తట్టుకోలేకపోతున్నా. వాళ్లలాగా బ్రోకరిజం చేయలేకపోతున్నా. ఎంఐఎంతో తిరిగేటోళ్లకు, బీఆర్ఎస్ జెండా పట్టుకుని తిరిగినోళ్లకు అధ్యక్ష పదవి కట్టబెడితే చూస్తూ ఊరుకోవాలా? వెళ్లిపొమ్మంటే వెళ్లి పోతా. ఇదేంటి?' అంటూ వాపోయినట్టు తెలి సింది. ఇదే విషయంపై రాష్ట్రంలోని కీలక నేతకు ఫోన్ చేస్తే నిర్లక్ష్యంగా, బాధ్యతారాహిత్యంగా సమాధానం ఇచ్చినట్టు కూడా ప్రచారం జరుగుతున్నది. ఈ అసంతృప్తి జ్వాల ఎటువైపు దూసుకెళ్తుందో చూడాలి.



కాగా, ఏ జిల్లా అధ్యక్ష పదవి కేటాయింపు చూసినా ఏముంది గర్వకారణం గొడవలు తప్ప అన్నట్టుగా బీజేపీలో పరిస్థితి తయారైంది. తమ అనుచర గణం జిల్లా అధ్యక్ష స్థానాల్లో ఉండాలని చూసుకుంటున్న కీలక నేతల తీరు ఆ పార్టీలోని సీనియర్ నేతలతో పాటు కార్యకర్తలనూ కలవరపాటుకు గురిచేస్తున్నది. ఇద్దరు నేతల మధ్య పంచాయతీ ముదరడంతో ఎవరికిస్తే పరిస్థితి ఎటువైపు దారితీస్తుందో అనే భయంతో రంగారెడ్డి జిల్లా అధ్యక్షుని పేరు ఇప్పటివరకూ ప్రకటించలేదు. నల్లగొండ జిల్లాలో ఆ పార్టీ సీనియర్ నేత బండారు ప్రసాద్‌తో పాటు పలువురు సీనియర్లు తీవ్ర అసంతృప్తితో రగిలిపోతున్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశానికి కేంద్ర మంత్రి బండి సంజయ్ వెళ్లిన సమయంలో ఆయన ఎదుటే..'క్రియాశీల సభ్యత్వం లేని వ్యక్తికి జిల్లా అధ్యక్ష పదవి ఎలా ఇచ్చారు? పార్టీనే నమ్ముకున్నోళ్లను పట్టించుకోరా? డబ్బులున్నోళ్లకే పదవులిస్తారా? అధ్యక్షుడిని మార్చకుంటే ఆఫీసు మెట్లు కూడా ఎక్కం' అంటూ నిరసనకు దిగారంటేనే పరిస్థితి ఎంత వరకు చేరిందో అర్థం చేసుకోవచ్చు. హైదరాబాద్ సెంట్రల్ సిటీ అధ్యక్షులుగా లంకల ప్రదీప్ నియామకంపైనా సీనియర్లు గుర్రుగా ఉన్నారు. హన్మకొండ అధ్యక్షుని నియామకం విషయంలో ఆ జిల్లా నేతల మధ్య అంతర్యుద్ధమే జరుగుతున్నది. ఎస్టీలకు అధ్యక్ష పదవి కేటాయించకపోవడంపై ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఆదివాసీ, గిరిజన నేతలు రగిలిపోతున్నారు.



సంపాదకీయం

అనుచితం

బడాబాబులకు లక్షల కోట్ల రూపాయలను ఉచితంగా మాఫీ చేస్తున్న ప్రభుత్వ తీరు వీరికేమీ కనపడలేకున్నదా! ప్రకృతి ఉచితవరమైన అడవులను, గనులనూ వేల వేల ఎకరాల భూమినీ ఉచితంగానే పొందుతున్న మహాబలుల గూర్చిన ప్రస్థావనే రాదు మన జ్ఞాన సంపన్నులకు. ఒక్కసారి ప్రభుత్వ లెక్కలు తీయండి. దేశంలోని పెట్టుబడిదారులకు ఉచితంగానే అందించిన ధనమెంత! చేసిన మాఫీ ఎంత? ఇచ్చిన భూమెంత? అప్పుడు గుండెలు బాదుకుని నోరెళ్ల పెట్టాల్సింది మీరే!

'ఏది ఉచితం! ఏదనుచితం! ఏది శ్రమఫలం! ఏది దోపిడితనం! ఓ మహాత్మా! ఓ మహర్షీ!' అని తత్వగీతాన్ని పాడుకోవాలేమో! లేదా కళ్లు మూసుకున్నా, వింటూవున్న న్యాయదేవత చెవి వద్దచేరి పాడి వినిపించాలి గొంతెత్తి. ఈ ఉచితాలెందుకు అనే మాట ఇప్పటిదేం కాదు. ఎప్పటి నుండో నిండిన బొజ్జల విశ్రాంత గాన విన్యాసాలే! కుబేరుని శ్రమ జీవనానికి మురిసిపోయే సరస హృదయులు వీళ్లు. రాజులు, భోజరాజులు, ఆదానీ అంబానీల నిరంతర శ్రమల మూలంగా విరాజిల్లెడి మహాభాగ్య, మహత్ సౌఖ్య వ్యాఖ్యానా దురంధరులు. కోవిదులు. ఉచితాలపై వీళ్లకు ఎక్కడలేని బెంగ. సామాజిక గమనమే మారిపోతుందనే వేదన. పనిలేని శరీరాలు కొవ్వుతో నిండిపోతాయనే భయం. సోమరితనం మిద్దెల్లో ఊయల లూగుతుందేమోననే విశ్లేషణ వీరిది. ఎంతమాట! ఎంతమాట!

అడ్డాలలో వందలకొద్దీ తమ రెక్కలను పొద్దంతా ఎండలో వానలో విరామమెరుగక చెమటను చిందించేందుకు వరుసలు కట్టే మనుషులను వీళ్లెప్పుడైనా చూశారా! వంచిన నడుమును ఎత్తకుండా పొలాల్లో నాట్లునాటుతూ, కలుపుతీస్తూ, కోతలు కోస్తూ, నూర్పిడి తీస్తూ ధాన్యాన్ని రాశులుగా పోస్తున్న మట్టి మనుషుల చెమట బొట్లను ఎప్పుడైనా కళ్లారా తిలకించారా! భూమి పొరల్లో, సముద్రాల్లో, కొండల్లో, కోనల్లో, పరిశ్రమల్లో, రోడ్లపైనా, మురికిదారుల్లో రెక్కలు ముక్కలు చేసుకుంటున్న వారి కష్టాన్ని కన్నారా! ఏ రెక్కలు నిత్యం పనిచేస్తే ఆకాశన్నంటే హర్మ్యాలు నిర్మితమవుతున్నాయో, ఎందరు చీకట్లలో మగ్గుతుంటే ఆ 'అంటిల్లా' అంతస్తులు వెలుగులు చిమ్ముతున్నాయో, కోట్లాది శ్రామికులు ఆడించిన రెక్కల ఫలితంగా పోగుబడ్డ సంపదకు అధిపతులెవరయ్యారో ఎప్పుడైనా ఈ మేథో మధనులు ఆలోచించారా! ఎవరు ఎవరికి ఉచితంగ ఇస్తున్నారో? ఎవరి బొజ్జలు నిండి పొంగిపొరలుతున్నయో చూడలేరా! ఇన్నియేండ్ల ఉచితాలు ఎవరి ఇండ్లలో పోగుబడ్డవో ఎరుగలేరా!

ఎంతటి అనుచితం! ఎంత అజ్ఞానం! నీ కోసం నువ్విచ్చే నాలుగు మెతుకులు జీర్ణంకాక కొవ్వు పేరుకుపోతున్నదా! ఎంత మాట! ఎంత మాట! ఇంటిల్లిపాదీ కష్టం చేస్తున్నా రెండు పూటలా తిండిలేని వారెందరో ఉన్న దేశంలో తలక్రిందులుగా చూసి చేసే ప్రచారాలు ఇప్పటివే ఏంకాదులే! శ్రామికుల పొట్టలు కొట్టీ కొట్టీ వెనుకేసుకున్న పెట్టుబడిచలనం చతికిలపడి దీనంగా విలపిస్తుంటే, కాలిన కడుపుల మంటలు కనులెర్ర చేస్తుంటే శాంతి మంత్రాలు పాడింది ఎవరికోసం? ఎవరి దోపిడి కొనసాగడం కోసం! కుబేరుల కోసం సామాన్యులు సరైన తిండిలేక, భద్రతలేక, అల్లల్లడుతూ పని కోసం ప్రాధేయపడటం అవసరంగా వాళ్లు భావిస్తారు. ఎల్ అండ్ టీ పెట్టుబడిదారుడూ మన సుబ్రహ్మణియన్ కూడా అదే కోరుకుంటున్నాడు. ఉచిత సంక్షేమ పథకాల కారణంగా పనుల కోసం కార్మికులు వలసలు రావడం లేదని తెగ బాధపడిపోతున్నాడు. ఈయనకు మాత్రం స్థిరంగా ఉండే ఏర్పాట్లుకావాలి. కూలీలు వలసలు పోవాలి. న్యాయస్థానమూ పేదలకిచ్చే పథకాలపై మాట్లాడుతూ రేషనుపొందిన వాళ్లు పనులు మానేస్తున్నారని, పరాన్న జీవులవుతున్నారన్న వ్యాఖ్యలు చేయడం అనుచితం. ప్రభుత్వాలిచ్చే ఈ పథకాలతోనే జనం బతికేస్తున్నారా? ప్రపంచంలోకెల్లా ఈ దేశమే పోషకాహార లోపం కలిగిన దేశం. అనేక లక్షలమంది సామాన్యులు ఆకలికి గురవుతున్న దేశమూ మనదే. పొద్దున లేచినప్పటి నుండీ ఇంట్లో వెలకట్టని చాకిరి చేస్తున్న మహిళలపై ఫించను పథకాలతో సోమరులవుతున్నారనే వ్యాఖ్యలు వారిని అవమానపరుస్తున్నాయన్న బృందాకరత్ వ్యాఖ్యలు వాస్తవికమైనవి.

మరి వీటి గురించి మాట్లాడరేమిటి? బడాబాబులకు లక్షల కోట్ల రూపాయలను ఉచితంగా మాఫీ చేస్తున్న ప్రభుత్వ తీరు వీరికేమీ కనపడలేకున్నదా! ప్రకృతి ఉచితవరమైన అడవులను, గనులనూ వేల వేల ఎకరాల భూమినీ ఉచితంగానే పొందుతున్న మహాబలుల గూర్చిన ప్రస్థావనే రాదు మన జ్ఞాన సంపన్నులకు. ఒక్కసారి ప్రభుత్వ లెక్కలు తీయండి. దేశంలోని పెట్టుబడిదారులకు ఉచితంగానే అందించిన ధనమెంత! చేసిన మాఫీ ఎంత? ఇచ్చిన భూమెంత? అప్పుడు గుండెలు బాదుకుని నోరెళ్ల పెట్టాల్సింది మీరే! ఉచితాలెవరికీ వద్దు. అందరూ పనిచేయాల్సిందే. పనికిదగ్గ ఫలితమూ పొందాల్సిందే. అందరికీ పని దొరకాల్సిందే. అందరికీ కడుపు నిండా తిండి, ఒంటికి బట్టా, ఉండేందుకు నీడ, విద్య, వైద్యం సమంగా లభించాల్సిందే. డెబ్బయి ఐదేండ్ల స్వాతంత్ర్యంలో ఇంక తిండికి, బట్టకు, గూడుకు నోచని జనమెందుకున్నారో యోచించండి. నిరుద్యోగం పెరుగుతూ, ఉన్న ఉద్యోగాలు పోతూ వేదనల పాలవ్వడం గురించి మాట్లాడరేం? సామాజిక పరిహారంగా ఇస్తున్న సంక్షేమ పథకాలను అభివృద్ధికి ఆటంకమనడం అనుచితం. ఆలోచనా రహితం.

బీజేపీ పాచికగా రాష్ట్రపతి పాలన



తెలకపల్లి రవి

ఢిల్లీ ఎన్నికలలో విజయం సాధించిన బీజేపీ కొత్త ముఖ్యమంత్రి ఎవరనేది ఇంకా నిర్ణయించవలసి వుండగా మణిపూర్ మంటల మధ్య ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ రాజీనామా చేసి నిష్క్రమించాల్సి వచ్చింది. ఇంకా చెప్పాలంటే ఆయన అనివార్యంగా తొలగించబడ్డారు. 2023 మే నెలలో మణిపూర్‌లో జాతి కలహాలు మొదలై దేశమంతా దుమారం రేగినా చలించని మోడీ సర్కారు అక్కడ హుటాహుటిన రాష్ట్రపతి పాలన విధించింది. ఇప్పటికైనా ఏదో ఒకటి చేశారని అనుకుందామా అంటే ఇది తాత్కాలికమేననీ, సరైన పరిస్థితులు నెలకొనగానే ఎత్తివేస్తామనీ చెబుతున్నారు. మణిపూర్ మంటల మలుపులలో రెండు విషయాలు స్పష్టమవుతున్నాయి. **మొదటిది:** ఎన్ని ఎన్నికలు.. ఎన్ని రకాలుగా గెలిచినా దేశంలోని చాలా రాష్ట్రాలలో బీజేపీ తీవ్ర సవాళ్లను ఎదుర్కొంటూ దేశంలో చాలా సంక్షోభాలకు కారణమవుతున్నది. **రెండవది:** తన స్వల్ప రాజకీయ మనుగడ కోసం దీర్ఘకాలిక ప్రయోజనాలను బలిచేయడానికి, విద్వేష రాజకీయాలు కొనసాగించడానికి ఆఖరుకు రాజ్యాంగ సూత్రాలను కూడా మంటగలపడానికి వెనుకాడదు.

సాంకేతిక చిట్కాలతో రాజ్యాంగానికి ఇష్టానుసారం వ్యాఖ్యానాలు చెబుతూ స్వార్థపూరిత పోకడలకు దిగజారడానికి మణిపూర్ కన్నా మరో ఉదాహరణ అవసరం వుండదు. ఎప్పుడూ లేని విధంగా ఈశాన్య భారతం తన గుప్పిట్లోకి వచ్చిందని గొప్పలు చెప్పుకునే బీజేపీ నాయకత్వం మణిపూర్ సంక్షోభం వల్ల ఆ ప్రాంతంపై వినాశకర ప్రభావాన్ని బేఖాతరు చేసి అవకాశవాద రాజకీయాలు నడిపింది. అటు గిరిజన తెగలకు వ్యతిరేకంగానూ, మరోవైపున మతాల వారీగానూ తాను సాగిస్తున్న రాజకీయ హోమానికి దాన్ని బలిపీఠంగా మార్చింది. హైకోర్టు చేసిన అనాలోచిత అనర్థదాయక వ్యాఖ్యలే ఆధారంగా బీరేన్ సింగ్ సర్కారు దురుద్దేశ పూర్వకంగా అంత:కలహాల అగ్ని కీలలకు ఆజ్యం పోసింది. గిరిజనులకు ఉద్దేశించిన రిజర్వేషన్ మైదానాలలో ప్రధానంగా స్థిరపడిన మైతేయీలకు ఎందుకు ఇవ్వకూడదని హైకోర్టు అసందర్భ వ్యాఖ్యానం చేయడం ఒకటైతే, అందుకు తమకు అభ్యంతరం లేదని ఆయన ప్రభుత్వం చెప్పడంలో దురుద్దేశం ఇదే. కుకీ , మైతేయి తెగల మధ్య మొదలైన ఈ వివాదంలో ఆయన బాహాటంగా రెండో పక్షం వహించారు. కుకీలలో క్రైస్తవ మత ప్రభావం ఎక్కువగా వుండటం, ఈ తెగల తగాదాచాటున మత రాజకీయాలు కూడా దాగి వుండటం పరిస్థితిని జటిలం చేసింది. చాపకింద నీరులా కొన్ని తీవ్రవాద శక్తుల ప్రభావం వుందనే సాకు చూపి ఈ సమస్యను కేవలం సాయుధ బలగాలతో పరిష్కరిస్తానన్నట్టు కేంద్ర హోం శాఖ వ్యవహరించింది.

అల్లకల్లోలం..

2023 మే నుంచి తీవ్రతరమైన మణిపూర్ జాతి ఘర్షణల్లో 250 మందికి పైగా మరణించగా హింసకాండలో వందలమంది గాయపడ్డారు. 60,000 మంది ప్రజలు నివాసాలు కోల్పోయి శరణార్థులుగా మారారు. కుకీ ప్రాబల్యం గల కొండ ప్రాంతాలకూ, మైతేయీలు ప్రధానంగా ఉన్న లోయ ప్రాంతానికి మధ్య ఒక రక్షిత ప్రాంతాన్ని ఏర్పాటు చేయడానికే 60,000 మంది కేంద్ర పోలీసు బలగాలను నియోగించవలసిన పరిస్థితి దాపురించింది. వాస్తవం ఏమంటే ఒకరికి సంబంధించిన ప్రాంతంలోకి మరొకరు అడుగుపెట్టే పరిస్థితే లేకుండా పోయింది. హింసా ప్రజ్వలన ఇంపాల్ తదితర జిల్లాల్లో విద్యార్థుల తీవ్ర స్థాయిలో నిరసనలకు కారణమైంది. పోలీసులతో ఘర్షణలు ఇంఫాల్ తూర్పు పశ్చిమ జిల్లాల్లో కర్ఫ్యూ విధించడానికి దారితీసాయి. ఇంటర్నెట్ మొబైల్ డేటా కూడా నిలిపివేయబడ్డాయి. ఇరుపక్షాలతో సంప్రదింపులు చర్చలు జరిపి రాజకీయ సమస్యను పరిష్కరించడంలో వైఫల్యం ఒకటైతే దాన్ని స్వార్థానికి వాడుకోవాలనే కుట్రలు మంటలను ఎగదోశాయి. కేంద్ర పోలీసు బలగాలు ప్రత్యేకించి అసోం రైఫిల్స్ కీలక స్థానంలోకి వచ్చాయి. మైతేయీ రాజకీయ పక్షాలు అసోం రైఫిల్స్‌ను ఇతర కేంద్ర బలగాలను ఉపసంహరించాలని కోరుతుంటే కుకీలతో ఒప్పందాలను రద్దు చేయాలనే వాదన మరోవైపు నుంచి వచ్చింది. కుకీ తీవ్రవాదులు డ్రోన్లను, రాకెట్లను ప్రయోగించటం వల్ల బయటి శక్తులు చొరబాటు గురించిన ఆందోళన, జాతీయ భద్రతపై సందేహాలకు కారణమైంది. ఒకరికి సంబంధించిన ప్రాంతంలోకి మరొకరు అడుగుపెట్టే పరిస్థితే లేకపోగా ముఖ్యమంత్రి నివాసంపైన కూడా దాడులు, నిరసనలు స్వయంకృతాపరాధాలుగా మారాయి.

బీరేన్ సింగ్ పక్షపాత వైఖరి

కుకి మిలిటెంట్ గ్రూపులతో ఆపరేషన్ల నిలుపుదల ఒప్పందం రద్దు చేయాలని డిమాండ్ మాజీ ముఖ్యమంత్రి ఎన్.బీరేంద్ర సింగ్ నుంచి కూడా రావడం వల్ల కొండ ప్రాంతాల్లో మరోసారి తిరుగుబాటు కార్యక్రమాలు పెరిగాయి. కొన్ని మైతేయీ తీవ్రవాద ఈ సంస్థల పట్ల సానుకూల సహాయపాత్ర వహించారు. ఇటీవలనే బయిటకు వచ్చిన ఒక ఆడియో ఫైల్‌ను అల్లర్లపై దర్యాప్తు జరుపుతున్న విచారణ కమిషన్‌కు సమర్పించారు. ముఖ్యమంత్రి తన అధికార నివాసం నుంచి తీవ్రవాద సంస్థలతో మాట్లాడటం, పోలీసు ఆయుధాగారం నుంచి వేలాది ఆయుధాలు కొల్లగొట్టిన వారి పట్ల ఆయన అనుకూలంగా ఉండటాన్ని వెల్లడించే ఆడియో టేపులు కూడా న్యాయ విచారణ సంస్థకు అందాయి. ముఖ్యమంత్రి పాక్షిక పాత్ర పూర్తిగా తెలిసి కూడా మోడీ ప్రభుత్వం బీజేపీ కేంద్ర నాయకత్వం అతన్నే పదవిలో కొనసాగించారంటే రాజకీయ వ్యూహాలు అంతర్గత కలహాలే కారణం. బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లు మైతేయి తీవ్రవాద జాతి దురభిమానానికి మరింత ఆజ్యం పోయడానికే నిర్ణయించుకున్నాయి గనకే ఈ తీవ్రవాద సంస్థ వ్యవస్థాపకుడైన టెంగోల్ ఎల్ సనజోబాను రాజ్యసభ సభ్యుడిగా చేశారు. ఈ సుదీర్ఘమైన ప్రతిష్టంభనతో అన్ని తరగతులలోనూ తీవ్రవాదులకు మరింత బలం చేకూరింది. ప్రధాని నరేంద్ర మోడీ మాత్రం ఈ కాలమంతటా ఒక్కసారి కూడా మణిపూర్ సందర్శించడానికి నిరాకరిస్తూ తన ఆశీస్సులు ఎటున్నాయో స్పష్టం చేశారు.





> **2023 మే నుంచి తీవ్రతరమైన మణిపూర్ జాతి ఘర్షణల్లో 250 మందికి పైగా మరణించగా హింసకాండలో వందలమంది గాయపడ్డారు. 60,000 మంది ప్రజలు నివాసాలు కోల్పోయి శరణార్థులుగా మారారు. కుకీ ప్రాబల్యం గల కొండ ప్రాంతాలకూ, మైతేయీలు ప్రధానంగా ఉన్న లోయ ప్రాంతానికి మధ్య ఒక రక్షిత ప్రాంతాన్ని ఏర్పాటు చేయడానికే 60,000 మంది కేంద్ర పోలీసు బలగాలను నియోగించవలసిన పరిస్థితి దాపురించింది. వాస్తవం ఏమంటే ఒకరికి సంబంధించిన ప్రాంతంలోకి మరొకరు అడుగుపెట్టే పరిస్థితే లేకుండాపోయింది. హింసా ప్రజ్వలన ఇంపాల్ తదితర జిల్లాల్లో విద్యార్థుల తీవ్ర స్థాయిలో నిరసనలకు కారణమైంది.**

> **ఇప్పుడు నేరుగా కేంద్రమే వ్యవహారాలు చేతిలోకి తీసుకున్నది గనక ప్రశాంతతను నెలకొల్పే ప్రక్రియ వేగం పుంజుకోవాలి. మైతేయి, కుకీ జో వర్గాలతో సహా అందరినీ భాగస్వాములను చేయాలి. అదే విధంగా రాజకీయ పక్షాలను విశ్వాసంలోకి తీసుకోవాలి. శాంతిసామరస్యాల పునరుద్ధరణకు అవసరమైన చర్యలన్నీ తీసుకోవడంతో పాటు పౌర హక్కులను హరించే నిర్ణయాలను నిర్దేశాలను సవరించుకోవాలి. మామూలుగా అయితే ఇలాంటి తరుణంలో నేరుగా ఎన్నికలకువెళ్లి ప్రజల తీర్పు కోరడమే సరైన పరిష్కారంగా వుండేది. ఆ వాతావరణం లేదని రాష్ట్రపతి పాలన పెట్టారు గనక నిర్ణీత వ్యవధిలోగా ఎన్నికల నిర్వహణ దిశలో అడుగులు వేయాలి.**

అవిశ్వాసం భయంతోనే..

తన దాకా వస్తే గానీ తెలియదన్నట్టే సమాజంలో అంత:కలహాలకు స్పందించని బీజేపీ అధిష్టానం స్వంత పార్టీలో అంతర్గత కలహాలు రాగానే కళ్లు తెరిచినట్టు నటిస్తున్నది. హోం శాఖ మాజీ కార్యదర్శి అజయ్ కుమార్ భల్లాను గవర్నర్‌గా నియమించినప్పుడే అమిత్ షా ఆలోచన తేలిపోయింది. 60 మంది సభ్యులు గల శాసనసభలో బీజేపీకి 32 స్థానాలున్నాయి. ఏడు స్థానాలున్న నాగా పీపుల్స్ పార్టీ, ఆరుగురున్న జేడీయూ కూడా మద్దతు తెలిపాయి. కాంగ్రెస్‌కు 5, నాగా పీపీల్స్ ఫ్రంట్‌కు 5, కుకీ అలయన్స్‌కు 2, ముగ్గురు ఇండిపెండెంట్లు ఎన్నికైనారు. అయితే ఈ అలజడి తర్వాత ఎన్‌పీపీ మద్దతు వెనక్కు తీసుకుంటున్నట్టు ప్రకటించింది. మరో దశలో జేడీయూ రాష్ట్ర నాయకత్వం కూడా అదే విధమైన ప్రకటన చేసింది. అయితే నితీష్‌కుమార్‌పై వత్తిడి తెచ్చి ఆ ప్రకటన ఉపసంహరింపచేశారు. కానీ ఇంతలో ఇంట్లోనే ముసలం పుట్టిందన్న కథనాలు వచ్చాయి. బీరేన్ సింగ్ సర్కారుకు వ్యతిరేకంగా ప్రతిపక్షాలు అవిశ్వాస తీర్మానం నోటీసు ఇచ్చాయి. ఈ దశలో ఆయన శాసనసభ సమావేశం ఏర్పాటుచేశారు గానీ శాసనసభా పక్ష సమావేశానికి సగం మంది హాజరు కాకపోవడంతో మద్దతు లేదని స్పష్టమైంది. రాజీనామా చేయడానికి సింగ్ వెళ్లినప్పుడు కూడా ఆయన వెంట పద్నాలుగు మంది ఎమ్మెల్యేలు మాత్రమే వున్నారంటే సంకేతం అదే. రాజీనామా అన్నాక కూడా ఆయన బృందాన్ని ఢిల్లీ పిలిపించుకుని కేంద్ర నేతలు మంతనాలు జరిపినా మరో నాయకుడిని ఎంపిక చేసి సర్కారు నడిపించే అవకాశం కనిపించలేదు. దీర్ఘకాలికంగా సంక్షుభితంగా వున్న రాష్ట్ర పరిస్థితి రీత్యా శాసనసభను రద్దు చేయవచ్చని అనేక మంది పొరబడ్డారు. ఏదో విధంగా ఎంతచిన్న రాష్ట్రమైనా తమ గుప్పిట్లో పెట్టుకోవాలనే బీజేపీ స్వభావానికే అది విరుద్ధం. శాసనసభను సమావేశపరిస్తే అవిశ్వాస తీర్మానంలో ఓడిపోవడం ఖాయం. దాంతో రాజీనామాను సాకుగా చూపి గవర్నర్ సమావేశాలను రద్దు చేస్తున్నట్టు ప్రకటించారు. ఒకసారి సభ జరుగుతుందన్నాక గవర్నర్ పాత్ర వుండదు. ఆయన మరో ప్రత్యామ్నాయ ప్రభుత్వ ఏర్పాటుకు ప్రయత్నించాలి. లేదా అవిశ్వాస తీర్మానం అయ్యాక రంగ ప్రవేశం చేయాలి. ప్రభుత్వం లేకుండా సమావేశం వద్దనుకుంటే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు జరిగే వరకూ కొనసాగమని కోరాలి. అవేవీ చేయకుండా అసెంబ్లీ సమావేశాలను రద్దు చేయడం రాజకీయ శృంగభంగాన్ని తప్పించుకోవడానికి మాత్రమే. రెండు సమావేశాల మధ్య ఆరునెలలకు మించి వ్యవధి వుండరాదనే రాజ్యాంగ నిర్దేశం రీత్యా సమావేశాలను వాయిదా వేస్తే కుదరదు. కనుకనే రాష్ట్రపతి పాలనతో గవర్నర్ అడ్డుచక్రంవేశారు. ఈ లోగా ఏదోలా రాజకీయ అతుకులతో కథ నడిపించాలంటే సభ్యులపై వత్తిడి తేవాలి. వలలు వేయాలి. రాష్ట్రంలో పరిస్థితిని అదుపులోకి తేవడానికి కేంద్రం కష్టపడుతున్నట్టు చెబుతున్నా నిజమైన వ్యూహంమాత్రం ఇదే ఎవరిని చేసినా సభలో నెగ్గడం, పాలనలో నెగ్గేపరిస్థితి లేదు.

జరగాల్సిందేమిటి?

బీజేపీ ఎత్తుగడలు ఏమైనా మణిపూర్‌కు కావలసింది శాంతి సామరస్యాలే. జాతి కలహాలను చల్లార్చి ప్రజాస్వామిక విలువలను బతికించుకోవడం, దేశానికే అవసరం. సాయుధ బలగాల నీడలో కేంద్రం పరోక్ష పెత్తనం ఎక్కువ కాలం సాగించడం క్షేమదాయకం కాదు. ఎందుకంటే ఇప్పటికీ అక్కడ పరిస్థితి కల్లోలితంగానే వుంది. అనేకమంది భయోత్పాతంతో బతుకుతున్నారు. సమాజంలో వివిధ వర్గాల్లో సాయుధ గ్రూపుల ప్రాబల్యం పెరిగిపోయింది. కేంద్రం అండదండలతో మాజీ ముఖ్యమంత్రి అనుసరించిన పక్షపాత వైఖరిలో భాగంగా ఇరు పక్షాల సయోధ్య కోసం వాలంటీర్లు అనేవారు పుట్టుకొచ్చి ఆయుధాలతో స్వైర విహారం చేస్తూ కొత్త బెడదగా మారారు. ఈ దేశంలో సాయుధ చర్యలకు పాల్పడే వారే గాక మయన్మార్‌లో సాయుధ పోరాటం చేస్తున్న వారు కూడా ఈ శక్తులలో కలసిపోయారని నిఘా వర్గాల సమాచారం చెబుతున్నది. కేవలం కుకీలను మాత్రమే నిరాయుధులను చేయాలని చూసిన బీరేన్ గత ప్రయత్నాలు బెడిసికొట్టాయి. ఇప్పుడు నేరుగా కేంద్రమే వ్యవహారాలు చేతిలోకి తీసుకున్నది గనక ప్రశాంతతను నెలకొల్పే ప్రక్రియ వేగం పుంజుకోవాలి. మైతేయి, కుకీ జో వర్గాలతో సహా అందరినీ భాగస్వాములను చేయాలి. అదే విధంగా రాజకీయ పక్షాలను విశ్వాసంలోకి తీసుకోవాలి. శాంతిసామరస్యాల పునరుద్ధరణకు అవసరమైన చర్యలన్నీ తీసుకోవడంతో పాటు పౌర హక్కులను హరించే నిర్ణయాలను నిర్దేశాలను సవరించుకోవాలి. మామూలుగా అయితే ఇలాంటి తరుణంలో నేరుగా ఎన్నికలకువెళ్లి ప్రజల తీర్పు కోరడమే సరైన పరిష్కారంగా వుండేది. ఆ వాతావరణం లేదని రాష్ట్రపతి పాలన పెట్టారు గనక నిర్ణీత వ్యవధిలోగా ఎన్నికల నిర్వహణ దిశలో అడుగులు వేయాలి.

డోంట్ కేర్

కొన్నేండ్ల క్రితం చిన్న వార్తకు కూడా భారీ స్పందన వచ్చేది. బాధితులకు న్యాయం జరిగేది. ఇప్పుడు బాధితుల పక్షాన ఎన్ని వార్తలు రాసినా, ఎన్ని వాస్తవాలు చెప్పినా, బాధితులకు న్యాయం జర్కపోగా, డోంట్ కేర్ అనే పరిస్థితులు వచ్చాయి. అది పలానా పార్టీ పేపర్ అందుకే అలా రాస్తున్నారు. ఇది పలానా పార్టీ నాయకుడికి చెందిన టీవీ లేదా పేపర్. వారు అలాగే రాస్తారు. అందులో వాస్తవం లేదు. ఆ పార్టీ పేపర్ కాబట్టి వారికి అనుకూలంగా రాస్తారులే అని లైట్‌గా తీసుకుంటున్నారు. వాస్తవాలను దాచిపెట్టి తమ పని కానిస్తున్నారు. సోషల్ మీడియా వచ్చిన తర్వాత కొన్ని స్వతంత్రంగా వ్యవహరిస్తున్నాయి. కొన్ని మాత్రం ఏదో ఒక వ్యక్తిని పొగడ్తల్లో ముంచెత్తడం, ఏదో ఒక పార్టీకి అనుబంధంగా మారి లేనిది ఉన్నట్టు ఉన్నది లేనట్టు ప్రచారం చేసి మనుషుల మైండ్‌సెట్ మార్చడం, ఏదో అంశాన్ని తీసుకుని దాన్ని ప్లాన్ ప్రకారం ప్రచారంలోపెట్టడం.. ఇంకొన్ని బ్లాక్‌మెయిల్‌కు పాల్పడుతూ కోట్లకు పడగలెత్తుతున్నాయి. మరికొన్ని వ్యక్తిగత విషయాలను బజారు కీడ్చుతూ రాక్షసానందం పొందుతున్నాయి. తాజాగా ఏ సంఘటన వింటే షాక్ తగలక మానదు. ఓ సోషల్ మీడియా రిపోర్టర్‌ను పట్టుకుని ఏం చదివావు అంటే టెన్త్ క్లాస్ సార్ అన్నాడు. ఇంటర్‌కు పోకుండా మీడియాలోకి ఎందుకొచ్చావంటే, చదువెందుకు సార్... గొట్టం పట్టుకోవస్తే చాలు. రాయాల్సిన అవసరం లేదు. స్టోరీ అవసరం లేదు. యాంకర్ పార్ట్ అక్కర్లేదు. క్షేత్రస్థాయిలో ఎవరో ఒకర్ని పట్టుకుని ఒకటో రెండు ప్రశ్నలు అడిగితే చాలు అతనే అన్ని చెబుతారు. దీనికి ఒక వీడియో ఎడిటింగ్ వస్తే చాలు. దానికి ఫోన్లో యాప్‌లు ఉండనే ఉన్నాయి అని చెప్పడంతో ఆశ్చర్యమేసింది. బాధితుల పక్షాన జర్నలిజం నిలబడే రోజు కోసం వేచిచూద్దాం... బీ రెడీ.!

- గుడిగ రఘు

ఏమున్నది గర్వకారణం..

'పేదవాడు తినటానికి తిండి, కట్టుకోవటానికి గుడ్డ, ఉండటానికో గూడు... వీటిని నెరవేర్చటం ప్రభుత్వాల కనీస బాధ్యత...' దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన కొత్తలో కమ్యూనిస్టు అగ్రనేత పుచ్చలపల్లి సుందరయ్య చెప్పిన మాటలివి. కూడు, గూడు, గుడ్డ అనేవి ఆనాటి నుంచి ఈనాటి వరకూ పార్టీల నినాదాలుగానే ఉన్నాయి తప్పితే వాటి విధానాల్లో ఎలాంటి మార్పూ రాలేదు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన బడ్జెట్‌లో సైతం విత్తమంత్రి నిర్మలమ్మ మరోసారి పేదరికం గురించి నొక్కి వక్కాణించారు. 'పేదరికం లేని భారతే మా లక్ష్యం...' అంటూ మంత్రిగారు మరోసారి పార్లమెంటులో బల్లగుద్ది మరీ చెప్పారు. కానీ ఆ పేదరికాన్ని రూపుమాపేందుకు ఎలాంటి చర్యలు చేపడతారు.. అందుకోసం ఎన్ని నిధులు కేటాయిస్తారనే దానిపై మాత్రం ఆమె నోరు మెదపలేదు. ఒకవైపు దేశంలో కార్మికులు, శ్రామికులు, కష్టజీవుల రోజువారీ వేతనాలు భారీగా పడిపోతున్నాయి. వచ్చే ఆదాయానికీ, పెరుగుతున్న ఖర్చులకు పొంతనే లేకుండా పోతోంది. మరో వైపు అంబానీలు, అదానీలు తమ పిల్లల పెండిండ్ల కోసం వేల కోట్ల రూపాయలను ధారాళంగా ఖర్చు పెడుతున్నారు. కష్టజీవులంతా పని చేసి సంపద పోగేస్తే... అది కొద్ది మంది చేతుల్లోనే ఉండిపోతోంది. ఈ నేపథ్యంలో... 'ఏ బడ్జెట్ చూసినా ఏమున్నది గర్వకారణం... పద్దుల్లో రాయితీలన్నీ పెద్దలమయం... సామాన్యుడికి తప్పదు కష్టాల కాపురం...' అని దీనంగా పాడుకోవాల్సి వస్తోంది.

-బి.వి.యన్.పద్మరాజు

రామరాజ్యం!

నజర్



రాముడు, సీతమ్మతో ఉద్యానవనంలో విహరిస్తున్నాడు. సీతమ్మకు ఎంతో ఆనందంగా ఉంది! ఇంతలో నారదుడు ప్రత్యక్షమయ్యడు. రాముడికి నమస్కరించాడు.

"రామచంద్రా! నీ భక్తుడు ఆంజనేయుడు. ఎవరి మీదో యుద్ధానికి సిద్ధము అవుతున్నాడు!" అన్నాడు నారదుడు.

రాముడు ఆశ్చర్యపోయాడు! రాక్షస సంహారం పూర్తయినది! యుగాలు గడిచిపోయాయి! అసురులెవ్వరూ మిగలలేదు! ఆంజనేయుడు ఎవరి మీద యుద్ధం చేయబోతున్నాడు?

"రామచంద్రా! సమయం లేదు! ఆంజనేయుడి సంసిద్ధత చూస్తుంటే మహా యుద్ధానికే సిద్ధపడుతున్నాడు! అతడిని ఆపగలది నీవు మాత్రమే!" అన్నాడు నారదుడు.

సరేనని సీతా సమేతంగా, ఆంజనేయుడి ముందు ప్రత్యక్షమయ్యాడు రాముడు. నారదుడు వేంచేశాడు.

తన ఆరాధ్య దైవమైన రామచంద్రుడు సీతమ్మతో సహా వేంచేయటంతో ఆంజనేయుడు పరమానంద భరితుడై సీతారాముల పాదాలకు ప్రణమిల్లాడు.

సీతమ్మ, ఆంజనేయుడిని పుత్రవాత్సల్యంతో దీవించింది.

"ఏమిటిది? ఆంజనేయ, ఏదో యుద్ధానికి సిద్ధమవుతున్నావు? ఎవరి మీద నీ యుద్ధం?" అడిగాడు రాముడు.

ఆంజనేయుడు ఆగ్రహంతో నారదుడి వంక చూశాడు. నారదుడు వెంటనే సీతారాముల వెనక్కి వెళ్ళి దాక్కున్నాడు.

"నా ప్రశ్నకి బదులివ్వకుండా నారదుడిని భయపెట్టదవేల?" అన్నాడు రాముడు.

"నీ భక్తులను బందీఖానాలో వేసిన వారి పీచమణుచుటకే నేను సిద్ధమగుచున్నాను ప్రభూ!" అన్నాడు ఆంజనేయుడు.

"నా భక్తులు బందీఖానాలో ఉన్నారా? వారెవరు? బందీఖానాలో ఎందుకు వేసినారు?" అడిగాడు రాముడు.

"మన భరతఖండము నందే, తెలంగాణమందు, నీ భక్తులను బందీఖానాలో బంధించినారు! వారు నీ భక్తులే కాకుండా, నీ రాజ్యము అంటే రామరాజ్యం స్థాపించవలెనని, మహత్తర కార్యము సాధించే ప్రయత్నము చేయుచుండగా బందీఖానాలో వేసినారు! నీ రాజ్య స్థాపకులను బందీలుగా చేసిన వారిని దునుమాడి, నీ భక్తులను విడిపించెద! ఆనతి ఇవ్వండి ప్రభూ!" అన్నాడు ఆవేశంగా ఆంజనేయుడు.

"ఆంజనేయా! శాంతించు! రామరాజ్యం స్థాపించువాడను నేను! సరిగ్గా చెప్పాలంటే నేను స్థాపించినది మాత్రమే రామరాజ్యము అవుతుంది! ఇంకెవరో స్థాపిస్తే అది వారి రాజ్యమవుతుంది కాని నా రాజ్యమెలా అవుతుంది?" ప్రశ్నించాడు రాముడు.

ఆంజనేయుడు ఉలిక్కిపడ్డాడు! అవును నిజమే! రాముడు స్థాపిస్తేనే అది రామరాజ్యం అవుతుంది కదా! ఇంత చిన్న విషయం ఎలా మర్చిపోయాను? అనుకున్నాడు.

"ఇప్పుడు రామరాజ్యం స్థాపిస్తామంటున్నవారు మీ వంశీయులే, ఇంకా మీ నామధేయమే కలిగి ఉన్నాడు! అందుకే ఆంజనేయుడు స్పందించి యుండవచ్చును గదా! రామచంద్రా!" అన్నాడు నారదుడు కొంత ముందుకు వచ్చి.

ఆంజనేయుడు అవునన్నట్టు రాముడివైపు చూశాడు.

"ఈ భూమి అంతా ఇక్ష్వాకు వంశీయులదే! అంటే మీ వంశానిదే అని చెప్పినందున, మీ నామధేయము, మీ గోత్రము గలవాడు మీ రాజ్యస్థాపనకు పూనుకున్నాడు! అంతేకాకుండా, నవగ్రహాలు, అష్టదిక్పాలకులు అతని ఆధీనంలోనే ఉన్నాయంట! అతని సేవలు ఆకాశాన్ని చుట్టుముట్టాయంట! మీ కృపలేకుండా, ఒక సాధారణ మానవుడు ఇంత శక్తివంతుడెలా అవుతాడని భావించితిని స్వామీ!" అన్నాడు ఆంజనేయుడు.

రాముడు చిన్నగా నవ్వాడు.

"అతని సేనలు ఆకాశం అంతా చుట్టుముట్టి ఉంటే, అతనినే బందీ చేస్తుంటే, ఆ సేనలు ఏమి చేస్తున్నట్లు ఆంజనేయా?" అడిగాడు రాముడు.

ఆంజనేయుడు తికమకపడి బుర్ర గోక్కున్నాడు. "రామరాజ్యం స్థాపించాలని అతడు చేస్తున్న పని ధర్మమే కదా ప్రభూ!" అన్నాడు ఆంజనేయుడు.

"ఇది కలియుగం ఆంజనేయా! త్రేతా యుగంలో నేను స్థాపించిన రామరాజ్యం కలియుగంలో, మరొక రు స్థాపించబూనుట అసాధ్యమే కాదు! సృష్టి విరుద్ధం కూడా! ద్వాపర యుగంలో కృష్ణుడు కూడా రామరాజ్యం స్థాపిస్తానని అనలేదు కదా! మరి ఒక సాధారణ మానవుడు, రామరాజ్యం స్థాపించుటయా? ఎంత అహంకారం?" అన్నాడు రాముడు.

"ఈ భూమి అంతా తమ వంశీయులదే అన్నారు కదా! దాని కోసమే అతడు, భూమినంతా స్వాధీనపర్చుకోవాలనుకున్నాడు! ఇందులో తప్పేమిటి రామచంద్రా!" అడిగాడు నారదుడు.

"ఈ భూమి అంతా ఇక్ష్వాకు వంశీయులదేనని చెప్పింది త్రేతాయుగంలో! ద్వాపరయుగంలో కురువంశీయులు భూమికోసమే కురుక్షేత్ర సంగ్రామం నడిపారు. నా అవతారమైన కృష్ణుడు, ఈ భూమి నీదేకాదు! ధర్మరాజుకీ భాగం ఉందని సుయోధనుడితో అన్నాడు. కాని, ఈ భూమి ఇక్ష్వాకు వంశీయులదే, దీన్ని పాలించే అర్హత లేదని, సంయోధనుడికి గాని, ధర్మరాజుకి చెప్పలేదు! ఆయా యుగాలలో, ఆయా పరిపాలకులదే భూమి! అదే యుగధర్మం! త్రేతాయుగంలో ఇక్ష్వాకులకు, ద్వాపర యుగంలో కురువంశానికి భూమి చెందుతుంది! ఇది కలియుగం! ఈ యుగంలో ప్రజలే పాలకులు! అంటే ఈ భూమి ప్రజలందరిదీ! ఇందులో ఏదో ఒక వంశానికి, ఒక మతానికి, ఒక కులానికి అధికారం చెలాయించే హక్కు లేదు! ఇది యుగధర్మమే కాదు! ధర్మ సూక్ష్మం కూడా! ఇది కూడా తెలియని వాడు రామరాజ్యం స్థాపనకు పూనుకోవటమా?" అన్నాడు రాముడు.

"అతడి ఉద్దేశ్యం మంచిదే! ఆచరణలో ఒక్క తప్పటడుగు వేశాడు! అంతమాత్రానికే అతడిని, సైన్యాన్ని బందీఖానాలో వేయటం అన్యాయం!" అన్నాడు ఆంజనేయుడు!

రాముడు మరోసారి చిన్నగా నవ్వాడు.

"ఆంజనేయా! నీ భక్తి కడుంగడు శ్లాఘనీయము! రాముడు, రామరాజ్యం అని నీ చెవుల్లో పడగానే నీవు మైమరిచి పోతున్నావు. నీలాగే దేశంలో కోట్లాది మంది ప్రజలు, నా పేరు మాటునా, రామ రాజ్యం పేరు మాటునా జరిగే అరాచకాలను, అన్యాయాలను గుర్తించలేకపోతున్నారు. నేను అయోధ్యను పాలించే సమయంలో, నా ప్రజలను ఎవర్నీ బెదిరించలేదు! వారి వద్ద నుండి బలవంతంగా ఏదీ లాక్కోలేదు! ఎవరి మీదా దౌర్జన్యం చేయలేదు! నా ప్రజల మాటలకు ఎంతో విలువనిచ్చాను. అంతేకాదు! బ్రాహ్మణులను, నా భక్తులను ఏనాడు దండించలేదు! మరి రంగరాజన్, నా మరో అవతారమైన వేంకటేశ్వరుడి భక్తుడు! అంటే పరోక్షంగా నా భక్తుడే! అతడు హిందూ మతాన్ని ఏనాడు విమర్శించలేదు! పైగా నిష్టాగరిష్టుడై ఆదరించేవాడు. అలాంటి భక్తుడిపై దాడి చేయటమే కాదు, తీవ్రంగా హింసించారు! అంటే నా పేరుపై, రామరాజ్యం పేరు మీద నా భక్తుల్నే హింసించేవాడు. రామరాజ్య స్థాపకుడు ఎలా అవుతాడు?" ప్రశ్నించాడు రాముడు.

"మన్నించు ప్రభూ, ఇంత లోతుగా తర్కించలేకపోయాను! నీవు చెప్పినట్లే, నీ పేరు వినగానే, మైమరిచిపోయాను!" అన్నాడు ఆంజనేయుడు.

"కాని కొందరు కరుడుగట్టిన హిందువులు, రామరాజ్యం పేరు చెప్పి అతడు చేస్తున్న దుశ్చర్యలను తీవ్రంగా ఖండించుకున్నారు! అతనిని శిక్షించాలని ముక్తకంఠంతో ప్రకటిస్తున్నారు కదా! రామచంద్రా!" అన్నాడు నారదుడు.

రాముడు ఈసారి పెద్దగా నవ్వాడు.

"ఇప్పుడు అతడి యొక్క దుశ్చర్యలను ఖండిస్తున్నవారు, గత కొన్ని సంవత్సరాలుగా ఏం చేస్తున్నట్టు! ఈనాడు ఖండనలు, మండనలు చేస్తున్నవారు చెబుతున్న దాంట్లో సారాంశమొక్కటే! బ్రాహ్మణుడిపై దాడి చేయటమే తప్పు. నిన్న జరిగిన దాడి బ్రాహ్మణులపై కాకుండా, అన్య కులస్తులపైన గాని, అన్యమతస్తులపైనగాని జరిగి ఉంటే, అతడికి, అతడి సేనలకు నీరాజనాలు పట్టేవారు! రామరాజ్య స్థాపకుడుగా అడుగులు వేస్తున్నాడని కీర్తించేవాళ్ళు. కొన్నేళ్ళుగా ఇతడు చట్టాన్ని, పోలీసులను, అధికార యంత్రాంగాన్ని, న్యాయ వ్యవస్థను ధిక్కరిస్తూ ఉపన్యాసాలు చేస్తుంటే, వీడియోలు పెడుతుంటే ఒక్కరూ ఇది తప్పని ఒక్క మాట కూడా అనలేదు! కేంద్ర రాష్ట్ర పాలకులు కూడా ఈ ధిక్కారాన్ని సహించారు! అందుకే అతడు చెలరేగిపోయాడు!" అన్నాడు రాముడు.

"మరి నా కర్తవ్యమేమి ప్రభూ!" అన్నాడు ఆంజనేయుడు.

"మనందరి కర్తవ్యం ఒక్కటే! యుగధర్మాన్ని పాటించడం! ప్రజాస్వామ్యమే నేటి యుగధర్మం! ప్రజాస్వామ్యానికి అక్షర రూపమే రాజ్యాంగం! దీనికి భిన్నంగా కృత, త్రేత, ద్వాపర యుగాల్లోకి ప్రజలను తీసుకొని వెళతామని కొందరు ప్రవచిస్తున్నారు! సృష్టిచక్రాన్ని వెనక్కి తిప్పాలని ప్రయత్నించడం అపరాధమే కాదు! దైవ ధిక్కరణ! కృత, త్రేత, ద్వాపర యుగాల్లోకి తీసుకొని వెళ్ళాలని కొందరు చేస్తున్న ప్రయత్నాల పట్ల ప్రజలు ముఖ్యంగా నీలాంటి భక్తులు అప్రమత్తంగా ఉండాలి!" అంటూ స్పష్టంగా కర్తవ్యం బోధ చేశాడు రాముడు.

- ఉషాకిరణ్

సీఎం ఆలోచనలకు అనుగుణంగా మెట్రో రైల్ కొత్త కారిడార్లు

- మార్చికల్లా డీపీఆర్‌లు సిద్ధం
- అంతర్జాతీయ నగరంగా మారనున్న హైదరాబాద్
- ఐజీబీసి గ్రీన్ క్రూసేడర్లకు నమోదు పత్రాలు అందజేసిన మెట్రో రైల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి



నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్‌ను అంతర్జాతీయ నగరంగా తీర్చిదిద్దాలన్న సీఎం రేవంత్ రెడ్డి ఆకాంక్షను నెరవేర్చే దిశగా మెట్రో రైల్ విస్తరణ కార్యక్రమాలు చేపడుతున్నట్టు హైదరాబాద్ మెట్రో రైల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు. పర్యావరణహితంగా హైదరాబాద్ ఉండాలన్న లక్ష్యంతో కృషి చేస్తున్నట్టు ఆయన చెప్పారు. ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ (ఐజీబీసి) గ్రీన్ తెలంగాణ సమ్మిట్ 2025లో భాగంగా జరిగిన గ్రీన్ క్రూసేడర్స్ కార్యక్రమంలో ఎన్వీఎస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మేడ్చల్, శామీర్‌పేట్, ఫ్యూచర్ సిటీ మార్గాల్లో రాబోయే మెట్రో కారిడార్లకు సంబంధించి డీపీఆర్ మార్చి నెలకల్లా సిద్ధం చేసి కేంద్రానికి పంపుతామని వెల్లడించారు. కొత్త మెట్రో మార్గాలు హైదరాబాద్ రూపురేఖలనే మార్చివేస్తాయని అన్నారు. హైదరాబాద్ నాలుగు వైపులా మెట్రో రైల్ నడపాలన్న ముఖ్యమంత్రి ఆలోచనలకు అనుగుణంగా పనులు ముమ్మరంగా సాగుతున్నాయని వెల్లడించారు. ఈ అభివృద్ధి ద్వారా హైదరాబాద్ అత్యున్నత జీవన ప్రమాణాలతో కూడిన హరిత నగరంగా మారబోతుందని చెప్పారు. హైదరాబాద్‌లో పలు ప్రాజెక్టులు హరితమయంగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో ఐజీబీసిలలో గ్రీన్ క్రూసేడర్స్‌గా నమోదు చేసుకున్న వివిధ ప్రభుత్వ, ప్రయివేట్ రంగ సంస్థలకు ఎన్వీఎస్ రెడ్డి నమోదు పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐజీబీసీ నేషనల్ వైస్ చైర్మెన్ సి.శేఖర్ రెడ్డి, హైదరాబాద్ చైర్మెన్ జి.శ్రీనివాస మూర్తి, క్రెడాయ్ హైదరాబాద్ చాప్టర్ చైర్మెన్ వి.రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. డెవలపర్లు, బిల్డర్లు, కార్పొరేట్లు, వివిధ ప్రాజెక్ట్ యజమానులు తమ ప్రాజెక్టులను ఐజీబీసిసిస్టమ్‌ల క్రింద నమోదు చేసుకొని గ్రీన్ హైదరాబాద్ దిశగా భాగస్వామ్యం అవుతున్నట్టు ప్రకటించాయి.

ఎమ్మెల్సీ అభ్యర్థి పూల రవీందర్‌కు టీజీఎల్‌ఏ మద్దతు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

వరంగల్-ఖమ్మం-నల్లగొండ ఉపాధ్యాయ నియోజకవర్గం జాక్టో ఎమ్మెల్సీ అభ్యర్థి పూల రవీందర్‌కు తెలంగాణ గెజిటెడ్ లెక్చరర్ల సంఘం (టీజీఎల్‌ఏ-711) మద్దతు ప్రకటించింది. శనివారం హైదరాబాద్‌లో పూల రవీందర్‌ను టీజీఎల్‌ఏ అధ్యక్షులు సిహెచ్ కనకచంద్రం, ప్రధాన కార్యదర్శి ఆర్ శేఖర్ కలిసి మద్దతు లేఖను అందజేశారు. 2013 నుంచి 2019 వరకు రవీందర్ ఎమ్మెల్సీగా ఉన్న సమయంలో కాంట్రాక్టు అధ్యాపకుల క్రమబద్ధీకరణ కోసం పనిచేశారని తెలిపారు. పూల రవీందర్‌ను గెలిపించాలని కోరారు.

డీఎస్సీ-2008 అభ్యర్థులకు ఎస్జీటీ కొలువులు

- రేపు పాఠశాలల్లో చేరిక

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో 1,382 మంది డీఎస్సీ-2008 అభ్యర్థులకు సెకండరీ గ్రేడ్ టీచర్ (ఎస్జీటీ)లుగా కాంట్రాక్టు పద్ధతిలో ఉద్యోగాలను రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చింది. శనివారం అన్ని జిల్లాల్లో కౌన్సెలింగ్ ప్రక్రియను విద్యాశాఖ అధికారులు నిర్వహించారు. అపాయింట్‌మెంట్ ఆర్డర్లను ఇచ్చారు. సోమవారం పాఠశాలల్లో డీఎస్సీ-2008 అభ్యర్థులు రిపోర్టు చేయనున్నారు. డీఎస్సీ-2008 అభ్యర్థులకు కాంట్రాక్టు పద్ధతిలో ఎస్జీటీ కొలువులను ఇస్తున్నట్టు పాఠశాల విద్యాశాఖ సంచాలకులు ఈవి నరసింహారెడ్డి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. వారికి రూ.31,040 వేతనం ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. హైకోర్టులో తదుపరి విచారణ ఈనెల 17వ తేదీన ఉన్నది. అదే రోజు వారు పాఠశాలల్లో రిపోర్టు చేయనున్నారు. ఇదే విషయాన్ని విద్యాశాఖ అధికారులు హైకోర్టుకు నివేదించే అవకాశమున్నది.

గిరిజన గురుకుల సైనిక్ స్కూల్‌కు స్కోచ్ అవార్డు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ (టీజీటీడబ్ల్యూఆర్ఈఐఎస్) అశోక్‌నగర్ సైనిక్ స్కూల్ ప్రతిష్టాత్మకమైన స్కోచ్ అవార్డును పొందింది. ఈ మేరకు (టీజీటీడబ్ల్యూఆర్ఈఐఎస్ కార్యదర్శి కె సీతాలక్ష్మి శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాబోయే కాలంలో రక్షణరంగంలో గిరిజన విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. ఈ అవార్డు వారి సాధికారతకు ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. విద్యాసంస్థలు ట్రైబల్ రూట్స్ నుంచి మిలిటరీ బూట్స్ వరకు రూపాంతరం చెందుతాయని వివరించారు. భారత ఆర్మీలో గిరిజన విద్యార్థులు కమాండ్ అధికారులుగా ఎదగడానికి ఉపయోగపడుతుందని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతోపాటు సైనిక శిక్షణ అందించిన ఉపాధ్యాయులు, అధికారులు, సిబ్బంది నిరంతర కృషి వల్లే ఈ ప్రతిష్టాత్మక అవార్డు దక్కిందని పేర్కొన్నారు. గిరిజన విద్యార్థులకు రక్షణ రంగంలో మంచి అవకాశాలుంటాయని వివరించారు. ఈ అవార్డు రావడం గిరిజన సంక్షేమ గురుకుల విద్యాసంస్థకు ఎంతో గర్వకారణమని తెలిపారు. గొప్ప లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలనీ, వాటిని సాధించేందుకు కష్టపడాలని కోరారు.

ఎమ్మెల్సీ అభ్యర్థి కొమరయ్యకు రెండు సంఘాల మద్దతు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్-కరీంనగర్ ఉపాధ్యాయ నియోజకవర్గం బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమరయ్యకు రెండు ఉపాధ్యాయ సంఘాలు మద్దతు ప్రకటించాయి. శనివారం హైదరాబాద్‌లో కొమరయ్యను తెలంగాణ గవర్నమెంట్ ఆల్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ఎంప్లాయీస్ అసోసియేషన్ (టీజీఏఆర్ఐఈఏ) అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నరసింహులు గౌడ్, గణేష్, టీయూటీఎఫ్ అధ్యక్ష, కార్యదర్శులు రామినేని వెంకటేశ్వర్లు, లచ్చుమల్ల వెంకన్న కలిసి మద్దతు లేఖను అందజేశారు. గురుకులాలు, ప్రభుత్వ పాఠశాలల్లోని ఉపాధ్యాయులు, ఇతర సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.

గొర్రెల కాపరుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా పంపిణీ



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో వివిధ ప్రమాదాలలో చనిపోయిన ముగ్గురు గొర్రెల కాపరుల కుటుంబాలకు గొర్రె, మేకల రాష్ట్ర ఫెడరేషన్ ద్వారా ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున ఫెడరేషన్ ఎమ్‌డీ డాక్టర్ సుబ్బారాయుడు చేతుల మీదుగా ఎక్స్ గ్రేషియా అందజేశారు. శుక్రవారం హైదరాబాద్‌లోని ఫెడరేషన్ రాష్ట్ర కార్యాలయంలో చెక్కులను అందజేశారు.అనరంతం ఆయన మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా వివిధ కారణాలతో జనగాం, నారాయణపేట్ జిల్లాలకు చెందిన గొర్రెల కాపర్ల ఎక్స్‌గ్రేషియా పెండింగ్ ఫైళ్లను క్లియర్ చేసి, బాధిత కుటుంబాలకు చెక్కుల రూపంలో ఇచ్చామన్నారు. ప్రభుత్వం నుంచి ఫెడరేషన్ ద్వారా అందిన ఈ సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఆ కుటుంబాలు ఆర్థికంగా అవసరాలకునుగుణంగా ఉపయోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో గొర్రెలు, మేకల పెంపకందార్ల సంఘం (జీఎంపీఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉడుత రవీందర్ ప్రభుత్వానికి, అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఆ జిల్లాల పశువైద్యులు, ఫెడరేషన్ అధికారులు, డాక్టర్ మనోజ్ కుమార్, డాక్టర్ మధు, డాక్టర్ సిద్దార్థ్, జాన్, వీరేంద్ర మోహన్, సిబ్బంది,బాధిత కుటుంబాల సభ్యులు పాల్గొన్నారు.

రాష్ట్ర బడ్జెట్‌లో విద్యకు 15 శాతం నిధులు కేటాయించాలి

- తెలంగాణ ఆడపిల్లల సమానత్వ సమాఖ్య డిమాండ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్ర బడ్జెట్‌లో విద్యకు 15 శాతం నిధులు కేటాయించాలని తెలంగాణ ఆడపిల్లల సమానత్వ సమాఖ్య డిమాండ్ చేసింది. శనివారం హైదరాబాద్ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన రౌండ్‌టేబుల్ సమావేశంలో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థినులు క్షేత్ర స్థాయిలో వారు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. కౌమార దశ నుంచే బాలికలు లింగ వివక్షతకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. విద్య లేక పోవడంతోనే బాలికలు కుటుంబం నుంచి సమాజం వరకు రెండవ తరగతి వ్యక్తులుగా పరిగణించబడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. నిధుల విషయంలో రాజీ పడకుండా అవసరమైన అన్ని వనరులతో నాణ్యమైన విద్యను అందించడం ద్వారా మాత్రమే పిల్లలకు న్యాయం చేయవచ్చని సమావేశం అభిప్రాయపడింది. తెలంగాణ ఏర్పడిన తర్వాత ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా కిండర్ గార్డెన్ (కేజీ) నుంచి పోస్ట్ గ్రాడ్యుయేట్ (పీజీ) వరకు ఉచిత విద్య అందిస్తామని చేసిన వాగ్దానం అమలుకు నోచుకోలేదని విమర్శించారు. రాష్ట్రం ఏర్పడిన పదేండ్లలో విద్యకు బడ్జెట్ కేటాయింపు 7.6శాతానికి మించలేదన్నారు. దేశంలోని కొన్ని రాష్ట్రాలు విద్యకు బడ్జెట్లో 14.శాతం వరకు కేటాయింపులిచ్చరని గుర్తుచేశారు. నిధుల కొరత వల్ల రాష్ట్రంలో విద్యా వ్యవస్థ పూర్తిగా దిగజారిందని వారు పేర్కొన్నారు. ప్రాథమిక స్థాయి నుంచి విశ్వవిద్యాల యాల వరకు టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్ కొరతతో బోధన కుంటుబడిందని సమావేశం అభిప్రాయపడింది. రాజ్యాంగం కల్పించిన విద్యా హక్కును పేదలకు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్లో ఈ రంగానికి 15 శాతం నిధులు కేటాయించాలని సమావేశం డిమాండ్ చేసింది. తెలంగాణ ఆడపిల్లల సమానత్వ సమాఖ్య బాధ్యులు జె.భాస్కర్ సమన్వయ కర్తగా వ్యవహరించిన ఈ సమావేశంలో రంగారెడ్డి జిల్లాకు చెందిన మానస, హైదరాబాద్‌కు చెందిన మనోజ్ఞ, సూర్యాపేటకు చెందిన మాధవి, వికారాబాద్‌కు చెందిన జ్యోతితో పాటు పలువురు బాలికలు ప్రసంగించారు.

మోడీ కులంపై రేవంత్ వ్యాఖ్యల్లో తప్పులేదు

- ఏడాది క్రితం అమిత్‌షాయే చెప్పారు
- దేశంలో కుల గణన చేస్తే ఆయన తన కులం ఏంటో చెప్తారు కదా?
- బీజేపీ నేతలకు టీపీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్ కౌంటర్



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

ప్రధాని మోడీ కులంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యల్లో తప్పులేదని టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్ పునరుద్ఘాటించారు. ఈ విషయాన్ని ఏడాది క్రితమే కేంద్ర హోంమంత్రి అమిత్‌షాయే చెప్పారని గుర్తు చేశారు. దేశంలో కులగణన చేస్తే ఆయన తన కులం ఏంటో చెబుతారని స్పష్టం చేశారు. రాహుల్‌గాంధీ కులం, మతంపై బీజేపీ ఎంపీలు బట్టేబాజ్ మాటలు మాట్లాడుతున్నారని చెప్పారు. శనివారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో టీపీసీసీ అధికార ప్రతినిధి డాక్టర్ లింగం యాదవ్‌తో కలిసి ఆయన విలేకర్లతో మాట్లాడారు. మోడీ కులం గురించి సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడితే...కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీది ఏ కులం, ఏ మతమో చెప్పాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ చెప్పాలనడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కులానికి అతీతంగా రాహుల్ గాంధీ పోరాటం చేస్తున్నారని గుర్తు చేశారు. కేంద్రప్రభుత్వానికి దమ్ముంటే.. దేశ వ్యాప్తంగా కులగణన చేసి బీసీల పట్ల కేంద్రానిది స్టాండ్ ఏందో చెప్పాలని డిమాండ్ చేశారు. రాహుల్ గాంధీ కులం అడగడమేందుకు? బీజేపీ ప్రభుత్వం దేశవ్యాప్తంగా కుల గణన చేయిస్తే.. రాహుల్ గాంధీనే ఆయన కులం ఏదో చెప్తారని ప్రశ్నించారు.రాహుల్ గాంధీనే సర్వేకు వెళ్ళిన వారికి సంతకం పెట్టి మరీ ఆయన కులం, మతం ఏంటో చెబుతారని స్పష్టం చేశారు. దేశం కోసం తూటాలకు బలై ప్రాణ త్యాగం చేసిన గాంధీ కుటుంబ గురించి అడ్డగోలుగా మాట్లాడుతున్నారని విమర్శించారు. దేశం కోసం బీజేపీ నేతలు చేసిన త్యాగం ఏంటో చెప్పాలని డిమాండ్ చేశారు. కల్వకుంట్ల కవిత పింక్ బుక్ ఓపెన్ చేస్తే ఆమె చేసిన కుంభకోణాలు బయటపడుతాయని చెప్పారు. అందుకే అటువంటి బుక్‌లు ఓపెన్ చేయొద్దని హెచ్చరించారు.

వచ్చే బడ్జెట్ సెషన్‌లో ఎస్సీ వర్గీకరణ బిల్లు



(మొదటిపేజీ తరువాయి)

మిస్ అయిన వారి కోసం ఈనెల 16 నుంచి 28 వరకు మరోసారి కులగణన చేపడుతున్నట్టు వెల్లడించారు. ఇకపై కేంద్రంలోని బీజేపీ సర్కారు, ఇతర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ విషయంలో తెలంగాణ విధానాన్ని అనుసరించక తప్పదన్నారు. అలాగే ఎస్సీ వర్గీకరణ, కుల గణనలో తెలంగాణ ఒక రోల్ మోడల్‌గా నిలిచిందని చెప్పారు. వర్గాలవారీగా లెక్కలు తేల్చటంలో కులగణన మొదటి దశ పూర్తయిందని వివరించారు. ఇకపై ఈ వెల్లడైన వివరాల ఆధారంగా భవిష్యత్తులో కమిషన్ లేదా కమిటీ వేసి ప్రజలకు ఏ విధంగా సంక్షేమ ఫలాలు చేరువ చేయాలో కసరత్తు చేస్తామన్నారు. వీటి ఆధారంగా భవిష్యత్తులో ఉద్యోగ, ఉపాధి, ఇతర స్కీంలను అమలు చేసే దిశలో ముందుకెళ్తామన్నారు. ఇప్పటి వరకు మా శాతం ఇంతని చెప్పే వాళ్లే కానీ, అందుకు ఆధారాలు లేవని అన్నారు. తొలిసారి తాము చేపట్టిన కులగణన సర్వేలో సామాజిక వర్గాల లెక్కలు తేలాయని వివరించారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలు కలిపి రాష్ట్రంలో 85 శాతం ఉన్నట్టు తన సర్వేలో కూడా తేలిందన్నారు. మరి అసలు పంచాయితీ ఎక్కడిదనీ, మంచిని గుర్తించకుండా ఏదో విమర్శించాలనే ఉద్దేశంతో బీజేపి, బీఆర్ఎస్‌లు ఉన్నాయని తెలిపారు. ఈ రెండు పార్టీలూ ప్రజలను ఉద్రేకపరిచే ప్రయత్నం చేస్తున్నాయని విమర్శించారు. రాజకీయ కోణంలో కాకుండా, ప్రజా సంక్షేమ కోణంలోనే కులగణన జరిగిందన్నారు.

బీసీ రిజర్వేషన్లపై ప్రత్యేకంగా పార్లమెంట్ సమావేశం పెట్టాలి

స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నట్టు సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ నుంచి ఈ రిజర్వేషన్లు అమలు చేయనున్నట్టు ఇప్పటికే చెప్పామన్నారు. ఈ రిజర్వేషన్లను ప్రతిపక్షాలు అమలు చేయడానికి ముందుకు రావాలన్నారు. అవసరమైతే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై అసెంబ్లీలో తీర్మానం ప్రవేశ పెట్టి ఆమోదం చేస్తామన్నారు. మార్చి 10లోపు ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలు పెట్టి ప్రధాని మోడీ ఈ తీర్మానాన్ని ఆమోదించాలని డిమాండ్ చేశారు. అలాగే కేంద్రంలోని మోడీ సర్కారుకు నిజంగా బీసీలకు మంచి చేయాలనే చిత్తశుద్ధి ఉంటే, త్వరలో చేపట్టబోయే దేశ జానాభా లెక్కలతో పాటు కులగణన చేయాలని ఆయన సవాల్ విసిరారు. ఆ కులగణనలో ఒకవేళ తెలంగాణలోని బీసీల సంఖ్య పెరిగితే అప్పుడు ప్రశ్నించాలన్నారు. అంతేకానీ.. గుడ్డిగా విమర్శలు చేయడం సరికాదని బీజేపీ నేతలకు హితవు పలికారు.

కేసీఆర్ సర్వే అస్పష్టం

ఒక్కో ఎన్యుమరేటర్‌కి 150 ఇండ్లు కేటాయించి, 50 రోజులు శాస్త్రీయ పద్ధతిలో చేసిన సర్వేలో ప్రజలు స్వయంగా చెప్పిన వివరాలే రికార్డుల్లో నమోదయ్యాయని సీఎం వెల్లడించారు. ఇందులో ఒక్క తప్పు ఉన్నా చూపించాలని ప్రతిపక్షాలకు సవాల్ విసిరారు. ఈ సర్వే కోసం ప్రతి ఉద్యోగికి రూ.10 వేలు అదనంగా చెల్లించామన్నారు. కానీ కేసీఆర్ కాలేజీ విద్యార్థులతో అస్పష్టమైన సమగ్ర కుటుంబ సర్వే చేశారని విమర్శించారు. ఈ సర్వేలో కేవలం ఓసీ, బీసీ, ఎస్సీ, ఎస్టీలు అనే 4 కేటగిరీలు మాత్రమే చూపారన్నారు. అందులో బీసీలు 51 శాతం, ఎస్సీలు 18 శాతం, ఎస్టీలు 10 శాతం, మిగతావాళ్ళు 'ఓసీ'లుగా ఉన్నారన్నారు. మరి మైనార్టీలు ఎక్కడికి పోయారని ప్రశ్నించారు. విద్యార్థులతో చేసిన ఈ సర్వేలో ఎస్సీల్లో 82 ఉప కులాలుగా ఉన్నట్టు చూపారనీ, కానీ ఉన్నవి 59 ఉప కులాలే అన్నారు. స్పెల్లింగ్ తప్పులను కూడా మరో ఉపకులంగా చూపినట్టు వివరించారు. అయినప్పటికీ.. కేసీఆర్ చేసిన సర్వేను అసెంబ్లీలో పెట్టలేదనీ, మంత్రి వర్గం ఆమోదించలేదని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ చేసిన సర్వేలో మొత్తం 5 కేటగిరీలుగా విభజించి, ముస్లింలలో ఉన్న బీసీలను కూడా కలిపి చెప్పామన్నారు. ఆ ప్రకారం హిందూ, ముస్లిం బీసీలంతా కలిసి 56 శాతం అయ్యారని సీఎం చెప్పారు.

ఎవరేమనుకున్నా డోంట్ కేర్

తన గురించి ఎవరు ఏమనుకున్నా, ఎలాంటి విమర్శలు చేసినా తాను పట్టించుకోనని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీల విషయంలో పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ మార్గదర్శకత్వం మేరకే కులగణన సహా అన్నీ చేస్తున్నామన్నారు. రాహుల్ గాంధీతో గ్యాప్ అంతా ఊహాగానాలే అని కొట్టిపారేశారు. పార్టీ అగ్రనేతగా ఆయన ఎజెండాను సీఎంగా నెరవేర్చడమే తన పని అని చెప్పుకొచ్చారు. ఈ విషయంలో తన పనిని తాను చేసుకుంటున్నట్టు తెలిపారు. "నేను కొందరికి నచ్చకపోవచ్చు. నన్ను కొందరు అంగీకరించకపోవచ్చు. కానీ నా పని నేను చేస్తున్నాను. నన్ను ప్రశ్నించే పరిస్థితి తెచ్చుకోను. కాంగ్రెస్ తరపున ప్రజలకు హామీ ఇచ్చింది నేను, అమలు చేయకపోతే అడిగేది నన్నే. కొంతమంది నాపై అబద్ధపు ప్రచారాలు చేసి, పైశాచిక ఆనందం పొందుతున్నారు" అని విమర్శించారు. మంత్రివర్గ విస్తరణ తన ఒక్కడి నిర్ణయం కాదన్నారు. పీసీసీ కార్యవర్గం, మంత్రివర్గ విస్తరణ తదితర అంశాలపై కొందరు పైశాచిక ఆనందం కోసం ఊహాగానాలు వ్యాప్తి చేస్తున్నారని విమర్శించారు.

ప్రధాని స్థాయిని తగ్గించి మాట్లాడలేదు.. ఆయన పుట్టుకతో బీసీ కాదన్నా

ప్రధాని మోడీ విషయంలో తాను ఎటువంటి తప్పుడు వ్యాఖ్యలూ చేయలేదన్నారు. ప్రధాని హోదాను తగ్గించి, లేదా అగౌరవపరిచే విధంగా తాను మాట్లాడలేదని స్పష్టతనిచ్చారు. "ఆయన లీగల్లీ కన్వర్టెడ్ బీసీ అన్నాను. కిషన్ రెడ్డి కూడా అదే మాట చెప్పారు. కాకపోతే ఎప్పుడు బీసీగా మారారు అన్న తేదీ సమయం విషయంలోనే తేడా ఉండొచ్చు. ఈ విషయంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చెప్పిన తేదీనే నేను అంగీకరిస్తున్నాను" అని సీఎం అన్నారు.

పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలపై కోర్టు ఉత్తర్వుల ప్రకారం ముందుకు

పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలపై కోర్టు ఉత్తర్వుల ప్రకారం నడుచుకుంటామని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. అయితే కోర్టులు చేసేపనిని కేటీఆర్ చేయాలనుకుంటున్నారనీ, ఉప ఎన్నికలు వస్తాయో రావో ఆయనే చెప్పేస్తున్నారన్నారు. రాజ్యాంగంలో ఉన్నదే కోర్టులు అనుసరిస్తాయని చెప్పారు. "గతంలో సబితా ఇంద్రారెడ్డి ఏ బీ-ఫామ్ మీద గెలిచి, ఎవరి మంత్రి వర్గంలో పనిచేశారు. 2014లో తలసాని శ్రీనివాస్ యాదవ్ గెలిచింది ఏ పార్టీ నుంచి, మంత్రిగా పనిచేసింది ఎవరి ప్రభుత్వంలో?" అని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. పార్టీ విలీనం తర్వాతే వారు మంత్రి పదవులు చేపట్టలేదనీ, ఒక్కొక్కరిపై అప్పుడు స్పీకర్‌కు ఫిర్యాదులు అందాయన్నారు. అయితే ఈ విషయంలో తాను జోక్యం చేసుకోలేననీ, ఫిరాయింపులపై నిర్ణయం తన పరిధిలోనిది కాదని చెప్పారు. స్పీకర్ నిర్ణయాధికారం రాజ్యాంగం ఇచ్చిందనీ, ఈ విషయంలో సర్వోన్నత న్యాయస్థానం ఏం చెబుతుందో చూద్దామని వ్యాఖ్యానించారు.

యాంత్రీకరణకు 'కోడ్' ఎఫెక్ట్

రైతుకు ఏం కావాలో తెలుసుకోకుండా అధికారులే నిర్ణయిస్తున్న వైనం

చిన్న, చిన్న వ్యవసాయ పనిముట్లకే ప్లాన్

టెండర్ల ప్రక్రియ ప్రారంభం



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న యాంత్రీకరణ (మెకనైజేషన్) పథకంపై ఎన్నికల కోడ్ ఎఫెక్ట్ పడింది. దీంతో యాసంగి సీజన్‌కు సబ్సిడీ వ్యవసాయ పనిముట్లు రైతులకు అందే అవకాశం లేదు. ప్రస్తుతం పట్టభద్రులు, ఉపాధ్యాయ నియోజకవర్గాలకు ఎన్నికలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలవుతున్నది. ఈ కారణంగా వ్యవసాయ పనిముట్లు రైతులకు వానాకాలం సీజన్ వరకు వచ్చే అవకాశం లేదని అధికారులు చెబుతున్నారు. కానీ టెండర్ల ప్రక్రియను వ్యవసాయ శాఖ కొనసాగిస్తున్నది. అందులో చిన్న, చిన్న వ్యవసాయ పనిముట్లకు మాత్రమే టెండర్లను పిలుస్తున్నారు. వ్యవసాయ అత్యంత కీలకమైన ట్రాక్టర్లు, హార్వెస్టర్స్ లేకపోవడం గమనార్హం. అయితే గతంతో పోల్చితే ప్రస్తుత రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఎట్టకేలకు యాంత్రీకరణ పథకాన్ని తీసుకొచ్చింది. అందుకు రూ.25 కోట్ల బడ్జెట్‌ను కూడా కేటాయించింది. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే గ్రాంట్‌కు రాష్ట్ర ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంట్ కూడా ఇవ్వడంతో ఈ ప్రక్రియకు మార్గం సుగమమైంది. రాష్ట్రంలో 60 లక్షల మంది రైతులు ఉన్నారు. అందులో కనీసం 30 లక్షల మందిని దృష్టిలో ఉంచుకుని యాంత్రీకరణ పథకాన్ని రూపొందించాలి. కానీ రైతుల ఇష్టాయిష్టాలను పరిగణనలోకి తీసుకోలేదు. వారి అవసరాలేంటో, ఏ నేలకు ఏ పరికరం అవసరమో, రైతులు ఏం కోరుతున్నారో అనే విషయాలపై వ్యవసాయ అధికారులు ఏమాత్రం చర్చించలేదు. వారికి తోచిన పరికరాలకు మాత్రమే టెండర్లు పిలుస్తున్నారు.

బీఆర్ఎస్ హయాంలో నిర్లక్ష్యం

బీఆర్ఎస్ హయాంలో రైతుబంధు పథకం అమల్లోకి వచ్చాక వ్యవసాయ యాంత్రీకరణ పథకానికి బ్రేక్ పడింది. దీని కోసం రాష్ట్ర బడ్జెట్‌లో కొన్ని నిధులు కేటాయిస్తుండగా, రాష్ట్రీయ కృషి వికాస్‌యోజన కింద కేంద్రం మరికొన్ని నిధులు కేటాయిస్తున్నది. దీంతో పాటు వ్యవసాయ సాంకేతిక పరికరాలను అందిస్తున్నది. కాగా గత బీఆర్ఎస్ ప్రభుత్వం... 2018 నుంచి 2023 వరకు ఈ పథకాన్ని నిలిపేసింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి నిధుల కేటాయింపు లేకపోవడంతో ఈ పథకం అమలుకు నోచుకోవడంలేదు. గతంలో గ్రామాల్లో పశుసంపద అధికంగా ఉండడంతో పాటు వ్యవసాయ దుక్కులకు కూలీలు లభ్యమయ్యే పరిస్థితి ఉండేది. ఖరీదైన యంత్రాలు వినియోగించే పరిస్థితి లేదు. మారుతున్న పరిస్థితులతో పాటు గ్రామాల్లో కూలీల కొరత ఏర్పడడం, పశుసంపద కూడా తగ్గిపోవడం వల్ల నాగళ్లతో పొలాలు దున్నే పద్ధతి క్రమంగా తగ్గిపోయింది. ప్రస్తుతం పత్తి, మిర్చి, తదితర పంటల కోసం అరకలు, గొర్రులు వినియోగిస్తున్నారు. గడిచిన దశాబ్ద కాలంగా వ్యవసాయరంగంలో ట్రాక్టర్ల వినియోగం పెరిగింది. వరినాటు, కోత యంత్రాలు కూడా అందుబాటులోకి వచ్చాయి. వ్యవసాయ యాంత్రాలకు రేటు అధికంగా ఉండడంతో సామాన్య, మధ్యతరగతి రైతులు వాటిని కొనుగోలు చేయలేకపోతున్నారు. పెద్ద రైతులే తప్ప చిన్న, సన్నకారు రైతులు ట్రాక్టర్లను కొనుగోలు చేయలేని పరిస్థితి. ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని యాంత్రీకరణ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం పునరుద్ధరించింది.



తక్కువ సమయంలో ఎక్కువ పని

దొంతి నర్సింహారెడ్డి, వ్యవసాయ విధాన విశ్లేషకులు

వ్యవసాయంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవాలి. దీని వల్ల తక్కువ సమయంలో ఎక్కువ పని జరుగుతుంది. వ్యవసాయ పరికరాలకు ప్రభుత్వం పెట్టుబడి ఇవ్వాలి. నిర్వహణ ఖర్చులు భరించాలి. రైతుకు ఏ పరికరం అవసరమో దాన్నే ఇవ్వాలి. ఈ అంశాలను అధికారులు నిర్ణయించడం సరైందికాదు. యాంత్రీకరణ కోసం వ్యవసాయ శాఖ ప్రణాళికను రూపొందించాలి.

20 పరికరాలు మాత్రమే

రైతులకు సబ్సిడీ కింద కల్టివేటర్లు, మందులు పిచికారీ చేసేందుకు డ్రోన్లు, పవర్ స్ప్రేయర్లు సహా సాగులో ఉపయోగపడే 20 పరికరాలను ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. రోటవేటర్లు, కల్టివేటర్లు, షేవ్, స్ప్రేయర్స్, సీడ్ కం ఫర్టిలైజర్లు, పవర్‌వీడర్ వంటి చిన్న, చిన్న పరికరాలను ఖరారు చేసింది. వీటి తయారీ కంపెనీలతో ఒప్పందం చేసుకునేందుకు వ్యవసాయ శాఖ టెండర్లు ఆహ్వానించింది. సబ్సిడీ కింద ఇచ్చే పరికరాల కోసం సుమారు రూ.300 కోట్ల నుంచి రూ.600 కోట్ల దాకా ఖర్చువుతుందని వ్యవసాయశాఖ అంచనా వేసింది. కానీ కేటాయించిన నిధుల్లో రూ. 25 కోట్లే మంజూరు చేయటంతో అవి ఏ మూలకు సరిపోవడం లేదు. గత ప్రభుత్వ హయాంలోనే యాంత్రీకరణ పథకాన్ని ప్రవేశపెట్టినప్పటికీ ఆశించిన స్థాయిలో అమలుకాలేదు.

కులగణన విజయోత్సవ సభకు రండి

రాహుల్ గాంధీతో సీఎం రేవంత్ భేటీ

దాదాపు 40 నిమిషాల పాటు సాగిన సమావేశం

కులగణన, ఎస్సీ వర్గీకరణ అంశాలపై సుదీర్ఘ చర్చ

తెలంగాణలో కులగణన భేష్ అని రాహుల్ ప్రశంస



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కులగణన విజయవంత సభకు రావాలని లోక్‌సభ ప్రతిపక్ష నేత, ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీకి సీఎం రేవంత్ రెడ్డి ఆహ్వానం పలికారు. పార్టీ అధిష్టానం సూచనలతో కులగణన, ఎస్సీ వర్గీకరణలను రాష్ట్ర ప్రభుత్వం విజయవంతంగా పూర్తి చేసిందని తెలిపారు. ఇందుకు గుర్తుగా రెండు సభలను పెట్టాలని నిర్ణయించినట్టు రాహుల్ దృష్టికి తీసుకెళ్లారు. దీంట్లో కులగణన విజయవంత సభను సూర్యాపేటలో, ఎస్సీ వర్గీకరణ విజయవంత సభను గజ్వేల్‌లో పెట్టనున్నట్టు వివరించారు. ఈ సభలకు రావాలని సీఎం రేవంత్ రెడ్డి.. రాహుల్‌ను కోరారు. శనివారం 10 జన్‌పథ్‌లో రాహుల్ గాంధీతో రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభమైన ఈ సమావేశం దాదాపు 40 నిమిషాల పాటు సాగింది. ఈ భేటీలో ప్రధానంగా కుల గణన, ఎస్సీ వర్గీకరణపై నేతలు చర్చించారు. కులగణన జరిగిన తీరు, ప్రస్తుతం తెలంగాణలోని ఆయా వర్గాల లెక్కలను సీఎం వివరించారు. ఇందుకోసం ప్రభుత్వం పాటించిన శాస్త్రీయమైన విధానం, క్షేత్రస్థాయిలో తీసుకున్న నిర్ణయాలను కూలంకశంగా తెలిపారు. అలాగే ఎస్సీ వర్గీకరణ విషయంలో దేశంలోనే మొట్టమొదటగా తెలంగాణ ప్రభుత్వం తీసుకోబోతున్న తొలి అడుగును వివరించారు. రాబోయే అసెంబ్లీ బడ్జెట్ సెషన్‌లో ఎస్సీ వర్గీకరణ అంశాన్ని ప్రవేశపెట్టనున్నట్టు తెలిపారు. కాగా తెలంగాణలో చేపట్టిన కులగణన భేష్ అని రాహుల్ ప్రశంసించినట్టు తెలిసింది. ఈ కులగణన భవిష్యత్ తరాలకు దిక్సూచిగా మారనున్నదని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వం అందిస్తోన్న పాలనపై రాహుల్ సంతోషం వ్యక్తం చేశారు.

బహిరంగ సభకు ఆహ్వానించాం

అగ్రనేత రాహుల్ గాంధీతో జరిగిన చర్చలో కులగణన, ఎస్సీ వర్గీకరణ అంశాలను వివరించినట్టు సీఎం తెలిపారు. ఈ రెండు అంశాలపై నిర్వహిస్తోన్న బహిరంగ సభల్లో ఒక సభకు ముఖ్య అతిథిగా రావాలని ఆహ్వానించినట్టు చెప్పారు. రాహుల్ గాంధీతో భేటీపై చిట్ చాట్‌లో సీఎం వివరించారు. కులగణనపై ఎన్నో అసత్య ప్రచారాలు చేస్తున్నారనీ, దీనిపై రాహుల్ గాంధీకి సమగ్రంగా వివరించానని తెలిపారు. మంత్రివర్గ విస్తరణ అంశంపై ఎలాంటి చర్చా జరగలేదన్నారు. మంత్రివర్గ విస్తరణపై అన్నీ ఊహాగానాలేనని కొట్టిపారేశారు. మంత్రివర్గ విస్తరణపై తానొక్కడినే ఎందుకు మాట్లాడుతాననీ, పీసీసీ అధ్యక్షుడు ఇతరులు కూడా ఉంటారని క్లారిటీ ఇచ్చారు.

ఎమ్మెల్సీ అభ్యర్థి ఇన్నారెడ్డికి గిరిజన ఉపాధ్యాయుల మద్దతు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్-కరీంనగర్ ఉపాధ్యాయ నియోజకవర్గం టీఎస్‌సీపీఎస్ఈయూ ఎమ్మెల్సీ అభ్యర్థి తిరుమలరెడ్డి ఇన్నారెడ్డికి గిరిజన ఉపాధ్యాయులు మద్దతు ప్రకటించారు. శనివారం హైదరాబాద్‌లో ఇన్నారెడ్డిని తెలంగాణ ట్రైబల్ టీచర్స్ ఫెడరేషన్ (టీజీటీటీఎఫ్) అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్, ప్రధాన కార్యదర్శి గణేష్ రాథోడ్ కలిసి సంపూర్ణ మద్దతును తెలియజేస్తూ లేఖను అందజేశారు. ఇన్నారెడ్డికి తప్పకుండా గిరిజన ఉపాధ్యాయులందరూ వెన్నంటే ఉంటారని తెలిపారు. సీపీఎస్ సంఘ అభ్యర్థి ఇన్నారెడ్డికి సంపూర్ణ మద్దతు తెలియచేసినందుకు సీపీఎస్ సంఘ రాష్ట్ర అధ్యక్షులు స్థితప్రజ్ఞ, ప్రధాన కార్యదర్శి కల్వల్ శ్రీకాంత్, కోశాధికారి నరేష్‌గౌడ్ కృతజ్ఞతలు ప్రకటించారు. టీజీటీటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గణేష్ రాథోడ్ మాట్లాడుతూ సీపీఎస్ రద్దుతో పాటు ఏజెన్సీ ప్రాంతంలో పదోన్నతులు, నియామకాలు గిరిజనులకే చెందేలా చూడాలని కోరారు. పదోన్నతుల్లో అడెక్వేసీ పదాన్ని తొలగించేలా, షెడ్యూల్ ఐదు ప్రకారం 317 జీవోను సరిచేయాలని సూచించారు.

గిరిజన సంక్షేమ శాఖలో ఉన్న పండితులు పీఈటీలను అప్‌గ్రేడ్ చేయాలని చెప్పారు. సీఆర్టీలను రెగ్యులర్ కోసం కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా తిరుమలరెడ్డి ఇన్నారెడ్డి మాట్లాడుతూ గిరిజన ఉపాధ్యాయుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు సురేష్, బాణోత్ అశోక్, బలిరాం, పవన్. జాదవ్ శ్రీనివాస్, సీపీఎస్ రాష్ట్ర కార్యదర్శి జాదవ్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

జంక్‌ఫుడ్ పైనే మోజు

(మొదటిపేజీ తరువాయి)

46.4 శాతానికి పడిపోయింది. పట్టణ ప్రాంతాల్లో ఇది 54.7 శాతం నుంచి 39.7 శాతానికి తగ్గింది. ఇక ప్రత్యేకించి తృణధాన్యాలపై చేసే ఖర్చు గ్రామీణ ప్రాంతాల్లో 24.2 శాతం నుంచి గణనీయంగా ఐదు శాతానికి పడిపోయింది. పట్టణ ప్రాంతాల్లో ఇది 14 శాతం నుంచి 3.8 శాతానికి తగ్గింది. బదులుగా.. శీతలపానియాలు, ప్రాసెస్డ్ ఫుడ్, మాంసాహారంపై నెలవారీ సగటు వ్యయం(ఎంపీసీఈ) పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో పెరుగుదలను చూడటం గమనార్హం. తృణధాన్యాలు, పప్పులు, కూరగాయలు, ఎడిబుల్ ఆయిల్స్, పాలపై ఎంపీసీఈ తగ్గుదలను చూసింది.కేంద్రంలోని మోడీ సర్కారు కార్పొరేట్ల ప్రయోజనాలతో పోలిస్తే.. వ్యవసాయ రంగంపై చాలా చిన్న చూపు చూస్తున్నది. ఈ రంగానికి తగిన ప్రాధాన్యతను ఇవ్వటంలేదు. దీంతో దేశవ్యాప్తంగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దేశంలోని చాలా మంది ప్రజలకు వ్యవసాయమే జీవనాధారం కావటంతో ప్రభుత్వాల నుంచి సరైన సహకారం లేకున్నా.. సహజంగానే కొన్ని పంటల ఉత్పత్తులు పెరుగుతున్నాయి. ఇందులో ఆహార ధాన్యాలు ఒకటి అని చెప్పొచ్చు. పలు గణాంకాలూ ఇదే విషయాన్ని చెప్తున్నాయి. మరోపక్క దేశంలో కొన్ని కీలక ఆహారధాన్యాల తలసరి వినియోగం పడిపోయింది. వీటిని తీసుకునే విషయంలో ప్రజలు ఆసక్తిని కనబర్చటం లేదు. ఇలా ఉత్పత్తి ఎక్కువ వినిమయం తక్కువ కావటంతో పంట పండించిన రైతుల పైనా ఇది ప్రతికూల ప్రభావాన్ని చూపుతుందని విశ్లేషకులు చెప్తున్నారు. అలాగే, తృణధాన్యాల వినియోగం తగ్గటంతో సమతుల్య పోషకాహారం విషయంలోనూ భారత్ పలు సవాళ్లను ఎదుర్కొంటున్నదని హెచ్చరిస్తున్నారు.



ఆహార ధాన్యాల ఉత్పత్తి.. లభ్యత

భారత్‌లో 1993-94 నుంచి 2023-24 మధ్య ఆహార ధాన్యాల ఉత్పత్తి స్థిరంగా పెరిగింది. సాగు విస్తీర్ణం 122.8 మిలియన్ హెక్టార్ల నుంచి 132.1 మిలియన్ హెక్టార్లకు పెరుగుదలను చూసింది. ఫలితంగా మొత్తం ఆహార ధాన్యాల ఉత్పత్తి 184.3 మిలియన్ టన్నుల నుంచి 332.3 మిలియన్ టన్నులకు పెరిగింది. నెలవారీ తలసరి ఆహార ధాన్యాల లభ్యత దేశంలో పెరిగింది. ఇది 1993లో 14.1 కిలోగ్రాములు(కేజీ)గా ఉంటే.. 2023 నాటికి 17.3 కేజీలకు పెరిగింది. ఈ సమయంలో సాధారణంగానే తృణధాన్యాల లభ్యత కూడా పెరిగింది.

రాష్ట్రాలవారీగా ఇలా..

పశ్చిమ బెంగాల్, ఒడిశా, బీహార్, జార్ఖండ్‌లలో తృణధాన్యాల వినియోగ రేట్లు అధికంగా ఉన్నాయి. పంజాబ్, హర్యానా, కేరళ, ఢిల్లీ వంటి రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల(యూటీ)లో తక్కువగా ఉన్నాయి. పప్పుధాన్యాల వినియోగం గ్రామీణ ప్రాంతాల కంటే పట్టణ ప్రాంతాల్లో ఎక్కువగా ఉన్నది. ఈశాన్య రాష్ట్రాల్లో వీటి వినియోగం తక్కువగా ఉన్నది. పప్పుల అధిక తలసరి వినియోగంలో హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల ప్రజలు ముందున్నారు.

టిగ్లా నూతన కార్యవర్గం ఎన్నిక

- రాష్ట్ర అధ్యక్షులుగా ఎం జంగయ్య



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ ఇంటర్మీడియెట్ ప్రభుత్వ అధ్యాపకుల సంఘం (టిగ్లా) రాష్ట్ర నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శనివారం టిగ్లా సర్వసభ్య సమావేశాన్ని హైదరాబాద్‌లో నిర్వహించారు. టిగ్లా రాష్ట్ర అధ్యక్షులుగా ఎం జంగయ్య, ప్రధాన కార్యదర్శిగా షేక్ నయీమ్ పాష, అసోసియేట్ అధ్యక్షులుగా సిహెచ్ చంద్రయ్య, ఉపాధ్యక్షులుగా ఆర్ రవీందర్‌రెడ్డి, ఎల్ స్వామి, ఆర్ మాన్యనాయక్, డిపి గణేష్, కోశాధికారిగా సిహెచ్ దుర్గాప్రసాద్, మహిళా కార్యదర్శిగా కె రమణకుమారి, సంయుక్త కార్యదర్శులుగా జి పరశురాములు, ఆర్ మంజునాయక్, జినక వెంకన్న, డి ధీరేందర్, సయ్యద్ మున్వర్ హుస్సేన్‌తోపాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. టిగ్లా ప్రధాన కార్యదర్శి షేక్ నయీమ్ పాష మాట్లాడుతూ ఇంటర్ విద్య బలోపేతానికి, ఉద్యోగులు, అధ్యాపకుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు.



24 గంటల లోడింగ్ ఎక్కడ?

నవతెలంగాణ-ఉప్పల్

రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్లకు ఉచితంగా ఇసుకను అందించాలనే దృఢ సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి 24 గంటల లోడింగ్ విధానాన్ని అమల్లోకి తీసుకొచ్చారు. దానికి ఆదిలోనే తూట్లు పడ్డాయి. పైకం ఇవ్వనిదే లోడ్ చేసేదే లేదని కాంట్రాక్టర్స్ మొండికేస్తున్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని పలు క్వారీలలో గతంలో రోజుకి 150 నుంచి 200 లారీలు లోడింగ్ జరిగేవి. లోడింగ్ డబ్బులు ఇవ్వకూడదని ప్రభుత్వం నిర్ణయించడంతో కాంట్రాక్టర్స్ పలు క్వారీలలో రోజుకి 10 నుంచి 25 లారీలకు మాత్రమే లోడింగ్ జరుపుతున్నారు. దీంతో ఆయా క్వారీలలో లారీలు రోడ్లపై నిలిచిపోవడంతో ట్రాఫిక్ సమస్య తలెత్తి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.

చోద్యం చూస్తున్న టీజీఎండీసీ అధికారులు

ప్రభుత్వ ఆదేశాలను సంబంధిత టీజీఎండీసీ అధికారులు పట్టించుకోవడం లేదన్న విమర్శలున్నాయి. జయశంకర్ భూపాలపల్లిలోని బొమ్మపూర్, పలుగుల 6 క్వారీలు, పలుగుల 7, పుష్పపల్లి 1, 2, క్వారీలలో సుమారు 200 లారీలు లోడింగ్ వేగంగా జరగకపోవడంతో ఎక్కడికక్కడే స్తంభించిపోయాయి. టీజీఎండీసీ అధికారులు పట్టించుకోకపోవడంతో డ్రైవర్స్‌కు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఉన్నతాధికారులు స్పందించి లోడింగ్ వేగవంతం చేయాలని డ్రైవర్లు కోరుతున్నారు.

డెలివరీ అడ్రస్ సమస్యలతో ఇబ్బందులు

కాళేశ్వరం, భద్రాచలం, ములుగు, మంచిర్యాల, పెద్దపల్లి, కరీంనగర్ జిల్లాల్లోని పలు క్వారీలలో కోర్ సండ్, ఫైన్ సాండ్ అను రెండు రకాల ఇసుక ఉంటుంది. దాన్ని లారీ ఓనర్ కస్టమర్ ఐడీలతో బుక్ చేసుకుని క్వారీ నుంచి నగరానికి ఇసుకను తీసుకొస్తారు. ఇక్కడికొచ్చిన ఇసుకను ఇల్లు కట్టుకునే వారు తమకు నచ్చిన ఇసుకను చిన్న లారీల్లో డంపు చేసుకుని తీసుకెళ్తుంటారు. అయితే, అధికారులు చిన్న లారీలకు ఇసుక వేబిల్లు చూపించాలంటూ వాటిపై చర్యలు తీసుకుంటున్నారు. కానీ వాటికి ఎలాంటి వేబిల్లూ ఉండదు. 9 సంవత్సరాలుగా ఆన్‌లైన్‌లో బుకింగ్ చేసుకునేది లారీ యజమానులే కాబట్టి డెలివరీ అడ్రస్ దగ్గర వారి చిట్టచివరి గమ్యస్థానం (పట్టణం /గ్రామం) పేరుతో ఇసుక బుకింగ్ చేసుకుంటారు. ఇసుకను కస్టమర్ కోరిన చోట అనగా హైదరాబాద్ లేదా ఇతర జిల్లాల్లో డెలివరీ చేస్తారు. డెలివరీ అడ్రస్‌లోనే ఇసుకను అన్‌లోడ్ చేయాలని వివిధ శాఖల అధికారులకు ఉత్తర్వులు ఇచ్చారు. దాంతో లారీ ఓనర్లు రాష్ట్ర ప్రభుత్వానికి ఆన్‌లైన్‌లో సీనరేజీ చెల్లించిన ఇసుకను కస్టమర్‌కు డెలివరీ చేసే క్రమంలో వారిపై అక్రమ కేసులు నమోదతున్నాయని వాపోతున్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి సీనరేజి చెల్లించిన ఇసుకకు కూడా డెలివరీ అడ్రస్ పేరు చెప్పి తమపై అక్రమ కేసులు పెట్టడం వల్ల తీవ్రంగా నష్టపోతున్నామని ఆవేదన చెందుతున్నారు. డెలివరీ అడ్రస్ విషయంలో కేసులు పెట్టడం వెంటనే ఆపేసి రాష్ట్రంలో ఎక్కడైనా అన్‌లోడ్ చేసే స్వేచ్ఛను కల్పించాలని వారు కోరుతున్నారు.

పైకం ఇవ్వకుంటే కదలని లోడింగ్

ఇసుక క్వారీకి 10 నుంచి 20 లారీల లోడింగ్

ఇబ్బందుల్లో లారీ డ్రైవర్స్

ముఖ్యమంత్రి ఆదేశాలు బేఖాతర్


లోడింగ్‌ను వేగవంతం చేయాలి



లారీ యజమాని మోటె సత్తయ్య

ఇసుక క్వారీలలో మొన్నటి వరకు లోడింగ్ పేరుతో రూ.2500, జేసీబీకి రూ.600, కాంట సీరియల్ అనే సాకుతో కాంట్రాక్టర్‌లు ముక్కుపిండి వసూలు చేసేవారు. రాష్ట్ర ప్రభుత్వం క్వారీలలో ఎలాంటి డబ్బులూ ఇవ్వకూడదని చెప్పడంతో ఇప్పుడు కాంట్రాక్టర్స్ రోజుకి 10 నుంచి 20 లారీలు మాత్రమే లోడింగ్ చేస్తున్నారు.

తిండికి ఇబ్బందిగా ఉంది



లారీ డ్రైవర్ యాదయ్య

రెండ్రోజుల నుంచి లోడింగ్ నెమ్మదిగా చేయడంతో ఇక్కడ తిండి తిప్పలకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నాం. తాగడానికి లీటర్ వాటర్ 50 నుంచి 100 రూపాయలకు విక్రయిస్తున్నారు.

గ్రామీణ రోడ్లకు మహర్దశ

రాబోయే మూడేండ్లలో రూ.25 వేల కోట్ల వ్యయం

పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కసరత్తు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో గ్రామీణ రోడ్లకు మహర్దశ పట్టనుంది. నూతన సాంకేతికతతో తండాల నుంచి గ్రామాలకు, గ్రామాల నుంచి మండలాలకు రహదారులు లేని ప్రాంతాలను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. హమ్ విధానంలో రోడ్ల మరమత్తులు, కొత్త రోడ్ల నిర్మాణం చేపట్టేందుకు సంబంధిత శాఖలు ముమ్మర కసరత్తులు చేస్తున్నాయి. 30టన్నుల సామర్థ్యం గల వాహనాలు సైతం వెళ్లేందుకు అనువుగా రహదారులను తీర్చిదిద్దనున్నారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఏప్రిల్ మొదటి వారంలో 5 వేల కిలోమీటర్ల గ్రామీణ రాహదారుల నిర్మాణానికి హమ్ విధానంలో టెండర్లు వేసేలా ప్రణాళికలు సిద్ధం చేసింది. వచ్చే మూడేండ్లలో ఈ విధానంతో 12 వేల కిలోమీటర్ల మేర రహదారుల నిర్మాణం చేపట్టాలని లక్ష్యంగా నిర్ణయించారు. ప్రభుత్వమే బ్యాంకు గ్యారెంటీ ఇవ్వడం ద్వారా కాంట్రాక్టర్లకు నిధులు అందించనుంది. రాబోయే 10 నుంచి 15 ఏండ్ల వ్యవధిలో బ్యాంకులకు లోన్లను ప్రభుత్వం తిరిగి చెల్లించనుంది. పదేండ్ల పాటు రహదారుల నిర్వహణ బాధ్యతలు నిర్మాణ సంస్థకే అప్పగించనున్నారు. ఈ విధానం వల్ల సర్కార్‌కు ఉన్నపళంగా నిధులు ఖర్చు చేయాల్సిన అవసరం ఉండదు. పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్లే స్వయంగా పదేండ్లు నిర్వహించాల్సి ఉన్నందున నాణ్యతకు ఢోకా ఉండదని నిపుణులు అంటున్నారు.

సీఎం చొరవతో ముందుకు

ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవతోనే రాష్ట్రంలోని గ్రామీణ రహదారుల అభివృద్ధికి పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ పూనుకుంది. గత అసెంబ్లీ సమావేశాల సందర్భంగా రహదారులు లేని తండాలు, గ్రామాలను గుర్తించి యుద్ధ ప్రాతిపదికన నిర్మాణాలు చేపట్టనున్నట్టు వెల్లడించారు. ఈ క్రమంలోనే హమ్ విధానంతో రోడ్ల మరమత్తులు, కొత్త రోడ్ల నిర్మాణం చేపట్టేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. రాబోయే మూడేండ్లలో రాష్ట్రంలో రహదారులు లేని గ్రామాలు, తండాలు ఉండకూడదని కొత్త పద్ధతిలో చేపట్టిన ఈ విధానం సక్సెస్ అయితే భవిష్యత్ అన్ని విభాగాల రోడ్లకు వర్తింపజేయనున్నారు.

'రాజకీయ' నివేదికలు...!

మహారాష్ట్ర, ఢిల్లీ ఎన్నికల ముందు బీజేపీ అనుకూల ప్రచార ఎత్తుగడలు



మహారాష్ట్ర, ఢిల్లీ శాసనసభ ఎన్నికలకు ముందు కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీకి అనుకూలంగా ఉండే విధంగా ఉద్దేశపూర్వకంగా రెండు నివేదికలను రూపొందించి ప్రజల్లోకి వదిలారు. అవి ఏ స్వతంత్ర సంస్థలు రూపొందించిన రిపోర్టులో కావు. జేఎన్‌యూ, టిస్ వంటి ప్రముఖ విద్యా సంస్థల ప్రొఫెసర్లు తయారు చేసినవి. ఢిల్లీ, ముంబయి నగరాల్లో వలసవాదులు... ముఖ్యంగా ముస్లింలు పెద్ద సంఖ్యలో ప్రవేశిస్తున్నారని ఆ నివేదికల సారాంశం. అక్రమ వలసలకు కళ్లెం వేయకపోతే ఆయా నగరాలు ముస్లింల అధీనంలోకి వెళతాయంటూ మెజారిటీ హిందువులను భయపెట్టే ప్రయత్నం చేశారు. బీజేపీ నేతలు కూడా వీటిని బూచిగా చూపి మత సమీకరణకు ప్రయత్నించారు. అయితే ఎన్నికల్లో బీజేపీ లబ్ది పొందిన తర్వాత ఆ నివేదికలన్నీ అటకెక్కాయి.

అగ్నికి ఆజ్యం పోసిన కాషాయ నేతలు

హిందూ ఓటర్ల సమీకరణకు పన్నాగం

• అక్రమ వలసదారులంటూ ముస్లింలపై విషం చిమ్మిన జేఎన్‌యూ, టిస్ ప్రొఫెసర్లు

న్యూఢిల్లీ : ఢిల్లీ శాసనసభ ఎన్నికలకు రెండు రోజుల ముందు రాజధానిలో అక్రమ వలసదారులకు సంబంధించి జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ (జేఎన్‌యూ) ప్రొఫెసర్లు ఓ నివేదికను విడుదల చేశారు. అదే రోజు బీజేపీ ఎంపీ సంబిత్ పత్రా విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి ఆ నివేదికను ప్రస్తావించారు. బంగ్లాదేశ్, మయన్మార్ నుండి అక్రమంగా వలస వచ్చిన వారి కారణంగా ఢిల్లీలో ముస్లింల సంఖ్య గణనీయంగా పెరిగిందని ఆయన చెప్పుకొచ్చారు. ఆమ్‌ఆద్మీ ప్రభుత్వం వారికి 'రాజకీయ రక్షణ' కల్పిస్తోందని ఆరోపించారు. ఆ నివేదికపై కార్పొరేట్ మీడియా చర్చా గోష్టులు నిర్వహించి తన వంతుగా అగ్నికి ఆజ్యం పోసింది. ఆ తర్వాత జరిగిన ఢిల్లీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. అంతే...మీడియా పతాక శీర్షికల నుండి ఆ నివేదిక అదృశ్యమై పోయింది.

మధ్యంతర నివేదికలే

మహారాష్ట్ర శాసనసభ ఎన్నికలకు ముందు కూడా ముంబయి నగరంపై టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్ (టిస్) ప్రొఫెసర్లు ఇలాంటి నివేదికనే విడుదల చేశారు. అయితే ఇక్కడ గమనించాల్సిన విషయమేమంటే ఈ రెండు నివేదికలూ మధ్యంతరంగా ఇచ్చినవే. తుది నివేదికలు కావు. తీసుకున్న నమూనాలు కూడా చిన్నవే. నివేదికల రూపకల్పనలో అనుసరించిన పద్ధతులు, వాటిని తయారు చేయడానికి సమకూరిన నిధులు, నివేదికల ఉద్దేశాలపై పలు విమర్శలు చెలరేగాయి. ఈ రెండు సందర్భాలలో కూడా బీజేపీ నాయకులు వాటిని తమకు అనుకూలంగా మలచుకొని ఎన్నికల అస్త్రాలుగా వాడుకున్నారు. ఇలాంటి నివేదికలపై టిస్‌కు చెందిన ఓ ప్రొఫెసర్ వ్యాఖ్యానిస్తూ 'ప్రభుత్వంలో ఉన్న వారు తమ ప్రచారానికి కొంత విశ్వసనీయత, చట్టబద్ధత కల్పించుకునేందుకు ఉన్నత విద్యా సంస్థలను ఏ విధంగా వాడుకుంటున్నారో చెప్పడానికి ఈ నివేదికలు ఉదాహరణగా నిలుస్తాయి. ఆయా సంస్థల్లో ఉన్న వారు విద్యా సంబంధమైన స్వేచ్ఛ, సమగ్రతల విషయంలో రాజీ పడుతుంటారు' అని అన్నారు.

రాజకీయ ప్రచారమే

జేఎన్‌యూ టీచర్స్ అసోసియేషన్ సభ్యుడు, అసిస్టెంట్ ప్రొఫెసర్ అవినాష్ కుమార్ తమ వర్సిటీ ప్రొఫెసర్లు ఇచ్చిన నివేదికను 'రాజకీయ ప్రచారం'గా అభివర్ణించారు. 'నివేదికను విడుదల చేసిన సమయాన్ని, సందర్భాన్ని మనం విస్మరించకూడదు. వ్యక్తులకు రాజకీయ అభిప్రాయాలు ఉండడం తప్పు కాదు. అయితే విద్యా సంస్థ విలువను, బ్రాండ్‌ను దుర్వినియోగం చేస్తేనే సమస్య వస్తుంది. పన్ను చెల్లింపుదారుల సొమ్మును వృథా చేస్తున్న జాతి వ్యతిరేక సంస్థగా జేఎన్‌యూపై ఇప్పటికే ముద్ర పడింది' అని ఆయన తెలిపారు. కాగా నవంబరులో టిస్ నివేదిక విడుదలైన తర్వాత ఐదు వందల మందికి పైగా విద్యావేత్తలు, పరిశోధకులు ఓ ప్రకటన విడుదల చేశారు. ఓటర్లను సమీకరించేందుకు ఉద్దేశపూర్వకంగా చేసిన ప్రయత్నమే ఈ నివేదిక అని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ముంబయిలోని వలసవాదులపై హింసను ప్రేరేపించే విధంగా దీనిని రూపొందించారని తెలిపారు. 'దీని వెనుక రాజకీయ ఉద్దేశం ఉన్నదన్నది సుస్పష్టం. కేవలం 300 మంది అభిప్రాయాలతో ఎవరైనా నివేదికను తయారు చేస్తారా?' అని ప్రశ్నించారు.

వివాదాస్పదులే నివేదిక రూపకర్తలు

ఇక్కడ గమనించాల్సిన మరో ముఖ్య విషయమేమంటే నివేదిక రూపకర్తల్లో వలసవాద అధ్యయన నిపుణులెవ్వరూ లేరు. మైనారిటీలపై వారు ఎన్నడూ అధ్యయనం చేసిందీ లేదు. జేఎన్‌యూ నివేదిక ప్రధాన రూపకర్త మనురాధ చౌదరి సెంటర్ ఆఫ్ రష్యన్ స్టడీస్ ప్రొఫెసర్. ఆమె జేఎన్‌యూ డీన్ ఆఫ్ స్టూడెంట్స్‌గా కూడా వ్యవహరించారు. పౌరసత్వ సవరణ చట్టానికి (సీఏఏ) మద్దతుగా చేసిన ప్రకటనపై సంతకాలు చేసిన వారిలో ఆమె ఒకరు. ఆర్‌ఎస్‌ఎస్ చేసిన ప్రకటనలను ఆమె సోషల్ మీడియాలో తరచూ రీట్వీట్ చేస్తుంటారు. విద్వేష ప్రసంగాలకు ప్రసిద్ధి చెందిన కాజల్ హిందుస్థానీ ఇచ్చే ప్రకటనలను కూడా ఆమె షేర్ చేస్తారు. పరిశోధక బృందంలోని సభ్యుల పేర్లు నివేదికలో కన్పించకపోవడం విశేషం. అదేమంటే 'భద్రతా కారణాలు' అని వివరణ ఇచ్చారు.

టిస్ నివేదికను రూపొందించిన ప్రొఫెసర్లు కూడా పలు వివాదాలకు కేంద్ర బిందువులుగా నిలిచారు. నివేదికకు నేతృత్వం వహించిన శంకర్ దాస్ గతంలో ఓ గ్రాడ్యుయేట్ విద్యార్థికి డిగ్రీ ప్రదానం చేసేందుకు నిరాకరించారు. పాలస్తీనాకు సంఘీభావం తెలిపే ఓచిహ్నాన్ని ధరించడమే ఆ విద్యార్థి చేసిన నేరం. దాస్ నేతృత్వంలోనే టిస్ యాజమాన్యం గత సంవత్సరం వామపక్ష విద్యార్థి సంఘమైన ప్రోగ్రెసివ్ స్టూడెంట్స్ ఫోరంను నిషేధించింది.

ముస్లింలపై విష ప్రచారం

నివేదికలు విడుదలైన మరు క్షణమే బీజేపీ నాయకులు తెర పైకి వచ్చి రాజకీయ వివాదాన్ని రేపడం గమనార్హం. టిస్ నివేదికను గత నవంబర్ ఐదవ తేదీన ఓ సెమినార్‌లో సమర్పించారు. తొమ్మిదో తేదీన బీజేపీ నాయకుడు కిరిత్ సోమయ్య దానిని ఓ వీడియోలో ప్రస్తావిస్తూ మహారాష్ట్ర ఎన్నికలకు ఓ నినాదాన్ని అందిపుచ్చుకున్నారు. 'మనం ఐక్యంగా ఉంటేనే సురక్షితంగా ఉంటాం' అన్నదే ఆ నినాదం. 2051 నాటికి ముంబయి నగరంలో హిందూ జనాభా 54 శాతానికి పడిపోతుందని కూడా ఆయన చెప్పారు. కొద్ది రోజుల తర్వాత బీజేపీ ఐటీ విభాగానికి చెందిన అమిత్ మాల్వియా కూడా ఇదే వాదన చేశారు. మహా వికాస్ అఘాడీ (ఎంవీఏ) అధికారంలోకి వస్తే కొద్ది సంవత్సరాల్లోనే ముంబయిని ముస్లింలకు కోల్పోవాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు.

నివేదికలు ఏం చెప్పాయంటే...

అక్రమ వలసదారులు పెద్ద సంఖ్యలో ముంబయి నగరంలో ప్రవేశించారని, ఫలితంగా ప్రజా సేవలపై పెను భారం పడిందని టిస్ నివేదిక చెప్పింది. వలసవాదుల పిల్లల చేరికతో తరగతి గదులు కిక్కిరిసిపోతున్నాయని, దీంతో స్థానిక విద్యార్థులకు నాణ్యమైన విద్య అందడం లేదని కూడా తెలిపింది. 1961లో ముంబయిలో 88 శాతంగా ఉన్న హిందువులు 2011 నాటికి 66 శాతానికి తగ్గిపోయారని, అదే సమయంలో ముస్లింలు 8 నుండి 21 శాతానికి పెరిగారని ఆ నివేదిక వివరించింది.

ఢిల్లీపై విడుదలైన జేఎన్‌యూ నివేదిక కూడా దాదాపు ఇవే అంశాలను ఏకరువు పెట్టింది. రాజధానిలోని సీలాంపూర్, జమియా నగర్, ముస్తాఫాబాద్ వంటి ప్రాంతాల్లో ముస్లింల ఆధిపత్యం కన్పిస్తోందని ఆ నివేదిక ఎత్తిచూపింది. వలసవాదులు, స్థానికుల మధ్య నెలకొంటున్న సామాజిక ఉద్రిక్తతల కారణంగా తరచుగా నిరసనల ప్రదర్శనలు జరుగుతున్నాయని చెప్పింది. అక్రమ వలసదారులకు రాజకీయ రక్షణ కల్పించరాదని, వారికి ఓటింగ్ హక్కులు ఇవ్వకూడదని సూచించింది.

బిల్డర్లు రాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములు

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

రాష్ట్రాభివృద్ధిలో బిల్డర్లు, డెవలపర్లు భాగస్వాము లనీ, ప్రభుత్వం వారికి ఎప్పుడూ అండగా ఉంటుందని డిప్యూటీ సీఎం, ఆర్థిక, విద్యుత్‌శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. శనివారం సీఐఐ, క్రెడాయ్ ఆధ్వర్యంలో హైదరాబాద్ నోవాటెల్‌లో జరిగిన గ్రీన్ తెలంగాణ సమ్మిట్‌లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. బిల్డర్స్‌కు హైదరాబాద్ స్వర్గధామం వంటిదనీ, దీన్ని గ్రీన్‌సిటీగా మార్చేందుకు అనేక విధాన నిర్ణయాలు తీసుకున్నామని తెలిపారు. ఆదాయం కంటే హైదరాబాద్ నగర ప్రజల ఆరోగ్యమే తమకు ప్రధానమనీ, దశలవారీగా సిటీలోని డీజిల్ వాహనా లను ఎలక్ట్రికల్ వాహనాలుగా మారుస్తామని చెప్పారు. ప్రపంచ సాంకేతిక కేంద్రంగా ఫ్యూచర్ సిటీ నిర్మాణం జరుగుతుందనీ, ఈ ప్రాంతంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రణాళికలు రూపొందిం చామన్నారు. మూసీ పునర్జీవం ప్రభుత్వ ప్రాధాన్యతల్లో మొదటి వరుసలో ఉందనీ, దీనివల్ల నగర విస్తరణతో పాటు ఆధునిక భవంతులు అనేకం వస్తాయనీ, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. దానికోసమే హైదరాబాద్ నగరాభివృద్ధికి బడ్జెట్‌లో రూ.10వేల కోట్లు కేటాయించామని వివరించారు. ఎవరైనా తప్పుడు ప్రచా రాలు చేసి బిల్డర్లు, డెవలపర్లను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నెట్ జీరో సిటీ ఒప్పందం ద్వారా హైదరాబాద్ ప్రపంచానికి ఒక సందేశం ఇస్తుందనీ, రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాలను ప్రపంచం ఆసక్తి గా గమనిస్తున్నదని తెలిపారు. రాష్ట్రాభివృద్ధికి దావోస్ పర్యటనలో రూ.1.80 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చా యని వివరించారు. క్లీన్ అండ్ గ్రీన్ పునరుత్పాదక ఇంధ నం కోసం పాలసీ తీసుకొచ్చామనీ, దానిలో పెట్టుబడులు పెట్టేందుకు ప్రపంచ ఆర్థిక సంస్థలు ఆసక్తి చూపుతున్నా యని చెప్పారు. ఆధునిక దేశాలబాటలో తెలంగాణను నడిపించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.

పారదర్శకంగా ప్రాజెక్టుల నిర్మాణం

• నివేదికలు రూపొందించండి : అధికారులకు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదేశం

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

ప్రాజెక్టుల నిర్మాణాలు పారదర్శకంగా ఉండాలని నీటిపారుదలశాఖ మంత్రి ఎన్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఈ నెల 18, 19 తేదీల్లో రాజస్థాన్‌లో జరగనున్న రాష్ట్రాల నీటిపారుదలశాఖా మంత్రుల సదస్సు, ఉమ్మడి నల్గొండ జిల్లాకు చెందిన ఎస్ఎల్‌బీసీ,,డిండి సహా వివిధ ఎత్తిపోతల పథకాల పురోగతి, పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంపై శనివారంనాడాయన జలసౌధలో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రాజెక్టల పురోగతిపై పర్యవేక్షణ పెంచాలని చెప్పారు. రాజస్థాన్‌లో జరిగే నీటిపారుదల శాఖా మంత్రుల సమావేశానికి సమగ్ర నివేదిక రూపొందించాలని ఆదేశించారు. ఆ రంగంలో రాష్ట్రం సాధించిన విజయాలు, సంస్కరణలు, డిజిటల్ మానిటరింగ్, ఆధునిక నీటి నిర్వహణా పద్ధతులపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ సిద్ధంచేయాలని చెప్పారు. జాతీయ స్థాయి గణాంకాలతో పోలుస్తూ మైక్రో ఇరిగేషన్ అమలు తీరు, ప్రాజెక్టుల పూడికతీతపై ఇతర రాష్ట్రలకు దిశానిర్దేశం చేసేలా ప్రెజెంటేషన్ ఉండాలని సూచించారు. ఎస్ఎల్‌బీసీ, డిండి, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుల పనులు ఆలస్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. రాష్ట్రంలో నీటి నిల్వల పెంపుపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. సమావేశంలో నీటిపారుదల ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా, ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్, నీటిపారుదల శాఖ సలహాదారు ఆదిత్యాదాస్‌నాథ్, ఈఎన్సీ అనిల్‌కుమార్ చీఫ్ ఇంజినీర్లు కే. శ్రీనివాస్, అజయ్‌కుమార్, రమేష్‌బాబు, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కొండా ఉయ్యాలో..కోనా ఉయ్యాలో!

(మొదటిపేజీ తరువాయి)

చెప్పారు. ఈ మేరకు సామాజిక మాధ్యమాల్లో ఆయన పోస్టు చేశారు. కాగా ప్రారంభోత్సవ కార్యాక్రమానికి రాష్ట్ర ప్రజా పనుల శాఖ మంత్రి పి.ఎ మహ్మద్ రియాజ్ నేతృత్వం వహించారు. ఈ సందర్భంగా రియాజ్ మాట్లాడుతూ.. హిల్ హైవే పూర్తి చేయలేరంటూ అనేక రకాలుగా అవహేళనలు ఎదురైనా.. అకుంఠిత దీక్షతో ప్రాజెక్టును రాష్ట్ర ప్రభుత్వం ముందుకు తీసుకెళ్తోందని చెప్పారు. కొండ ప్రాంతాలను కలుపుతూ ఏ రాష్ట్రానికి కూడా తన సొంత హైవే లేదనీ, కేరళకే ఈ ఖ్యాతి దక్కుతుందని ఆయన అన్నారు. స్థానిక ఎమ్మెల్యే లింటో జోసెఫ్, మాజీ ఎమ్మెల్యే జార్జ్ ఎం.థామస్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ మార్గాన్ని ఉరలుంగల్ లేబర్ కాంట్రాక్టర్స్ కార్పొరేషన్ సొసైటీ నిర్మించడం విశేషం.

కొండ ప్రాంతాల్లో నివసించే వారికి అత్యంత సౌలభ్యమైన రహదారి అందుబాటులోకి రావటంతో స్థానిక ప్రజలు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు. కోజికోడ్‌లోని కొండన్‌చెరి నుంచి కక్కదం పొయిలి వరకు నెల్లిపొయిలి, పుల్లూరంపర, పొన్నన్‌కాయం, పొన్నక్కల్, కూడరన్హి, కూంబర మీదుగా 34.76 కిలోమీటర్ల మేర నిర్మించిన ఈ తొలి దశ మార్గంలో రెండు వంతెనలు, 84కల్వర్టులు, 42 కిలోమీటర్ల డ్రైన్లు, బస్సు స్టాప్‌లు, ఇంటర్ లాక్డ్ ఫుట్‌పాత్‌లతో పాటు ప్రధాన పట్టణాల్లో వీధి దీపాలు కూడా ఏర్పాటు చేశారు.

సేవాలాల్ మార్గం సేవా మార్గమే..

- విద్వేషం కాదు ఆత్మీయత ముఖ్యం
- సంత్ సేవాలాల్ ఆరాధన కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి, మంత్రి సీతక్క



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

సేవాలాల్ మార్గం సేవా మార్గమేనని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మహిళా శిశు సంక్షేమ శాఖమంత్రి సీతక్క అన్నారు. శనివారం హైదరాబాద్‌లోని బంజారా భవన్‌లో సంత్‌సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ సేవాలాల్ ఎంచుకున్న భక్తి, విశ్వాసం, నమ్మకమనే వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లే లక్ష్యంతో పని చేయాలని సూచించారు. రేపటి తరానికి సేవాలాల్ సేవలను అందించాలన్నారు. చరిత్ర పునాదుల మీదే మన జాతి నిర్మితమైందని చెప్పారు. సేవాలాల్ ఇచ్చిన శాంతి బోధనలు, సమానత్వం, అహింస స్ఫూర్తితో ముందుకు నడవాలన్నారు. ఆయన చూపిన మార్గంలో బంజారాలు పనిచేయాలని పిలుపునిచ్చారు. బంజారాలకు సంచార జీవితం నుంచి విముక్తి కల్పించిన మహనీయుడు సేవాలాల్ అని గుర్తు చేశారు. వారి స్థిర నివాసం కోసం తండాలు ఏర్పాటు చేసిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్, ఐటీడీఏలు ఏర్పాటు కాంగ్రెస్ వల్లనే సాధ్యమైందని ఈ సందర్భంగా భట్టి, సీతక్క వివరించారు. గతంలో సబ్ ప్లాన్ నిధులు పక్క దారి పట్టాయనీ, ఈ క్రమంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రూ.17వేల కోట్లను ఎస్టీ సంక్షేమం కోసం కేటాయించిందని గుర్తు చేశారు. తండాలలో రోడ్ల నిర్మాణం కోసం వందల కోట్లు ఖర్చు పెడుతున్నామన్నారు. బంజారా భాషను అధికారిక భాషగా గుర్తించేందుకు రాజ్యాంగంలోని ఎనిమిదో షెడ్యూల్‌లో ఆ అంశాన్ని పేర్కొనే విధంగా ప్రభుత్వం తరఫున కృషి చేస్తామని హామీనిచ్చారు. కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎంపీ బలరాం నాయక్, విప్ రామచంద్రనాయక్, వ్యవసాయ కమిషన్ సభ్యులు రాములు నాయక్, మాజీ ఎంపీలు రవీందర్ నాయక్, వీ హనుమంతరావు, ఎమ్మెల్యేలు బాలు నాయక్, రేవూరి ప్రకాష్ రెడ్డి, మురళి నాయక్, కుంభం అనిల్ రెడ్డి, రాందాస్ నాయక్, ఫ్రెండ్స్ సాగర్ రావు, ట్రైకార్ చైర్మెన్ బెల్లయ్య నాయక్, వ్యవసాయ కమిషన్ చైర్మెన్ కోదండ రెడ్డి, సీడ్స్ కార్పొరేషన్ చైర్మెన్ అన్వేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేషనల్ పార్క్ హింసాకాండను ఖండించండి

- 18న బీజాపూర్, సుక్మా దంతెవాడ జిల్లాల బంద్
- మావోయిస్టు సౌత్ సబ్ జోనల్ బ్యూరో సమత పేరిట లేఖ విడుదల



నవతెలంగాణ-చర్ల

ఛత్తీస్‌గఢ్ అడవుల్లో పోలీసులు సాగిస్తున్న హింసాకాండను ఖండించాలని మావోయిస్టు సౌత్ సబ్ జోనల్ బ్యూరో సమత డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆమె పాత్రికేయులకు శనివారం ఓ లేఖ పంపారు. అందులో ముఖ్యంగా బీజాపూర్ జిల్లా, టేకమెట్ల గ్రామంలోని అడవిలో ఫిబ్రవరి 9న 21 మంది మా కార్యకర్తలను చంపారు. అనాగరిక మారణకాండను తీవ్ర పదజాలంతో ఖండించండి అని పేర్కొన్నారు. ఫిబ్రవరి 1వ తేదీన తొడ్కా గ్రామస్తులపై విచక్షణారహితంగా జరిపిన కాల్పుల్లో 24 మంది గాయపడగా, 24 మంది మరణించారని, 16న సింగనపల్లి గ్రామస్తులపై జరిగిన హత్యాకాండను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఈ మారణకాండలకు నిరసనగా ఫిబ్రవరి 18న బీజాపూర్, సుక్మా, దంతేవాడ జిల్లాల బంద్‌ను విజయవంతం చేయాలని ఆ లేఖలో కోరారు. ఫాసిస్ట్ బీజేపీ దేశ ప్రజలకు అతిపెద్ద ముప్పుగా మారిందని పేర్కొన్నారు.

ముగిసిన మినీ మేడారం జాతర

- కిటకిటలాడిన మేడారం
- బయ్యక్కపేటలో వనం చేరిన సమ్మక్క



నవతెలంగాణ -తాడ్వాయి

ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం మినీ జాతర (మండలమెలిగే) శనివారం ముగిసింది. తెలంగాణలో వివిధ ప్రాంతాల నుంచి కాకుండా పలు రాష్ట్రాల నుంచి భారీగా జనం తరలివచ్చారు. వనదేవతలు సమ్మక్క, సారలమ్మ పగిడిద్దరాజు, గోవిందరాజును దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ముందుగా జంపన్న వాగులో స్నానాలు ఆచరించారు. కల్యాణ కట్ట వద్ద తలనీలాలు సమర్పించారు. అనంతరం గద్దెల ప్రాంగణం చేరుకొని ఆదివాసీ ఆచార సంప్రదాయాలతో ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. శనివారం 50వేల మందికి పైగా జనం వనదేవతలను దర్శించుకున్నట్టు ఈవో రాజేంద్రం తెలిపారు. నాలుగు రోజుల్లో సుమారుగా 8 లక్షల మందికి పైగా వచ్చారన్నారు. కానుకల కోసం గద్దెలపై 54 హుండీలను ఏర్పాటు చేసినట్టు చెప్పారు. తిరుగువారం అనంతరం లెక్కింపు ఉంటుందని తెలిపారు. సమ్మక్క పుట్టిల్లు బయ్యక్కపేటలో నాలుగు రోజులు జరిగిన జాతర సందడి శనివారంతో ముగిసింది. వనదేవత సమ్మక్కకు డోలు వాయిద్యాల నడుమ వీడ్కోలు పలికారు. అనంతరం తలపతులు, వడ్డెలు సమ్మక్కను వన ప్రవేశం చేయించారు.

'ఆక్వాహబ్'పై నీలినీడలు

- చీర్లవంచ, చింతల్‌ఠాణా ముంపు ఏరియాలో ప్రాజెక్టుకు అంకురార్పణ
- 365 ఎకరాల భూమి..
- రూ.102కోట్ల కేటాయింపులు
- మొదట్లో కంపెనీల ఏర్పాటుకు మూడు సంస్థల ఆసక్తి
- ప్రభుత్వం మారడంతో ప్రస్తుతం వెనక్కి.



నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర పరిశ్రమలు, మౌలిక సదుపాయాల కల్పన సంస్థ (టీజీఐఐసీ) ఆధ్వర్యంలో రాజన్నసిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలం చీర్లవంచ, చింతల్‌ఠాణా మధ్యన ప్రారంభించిన 'ఆక్వాహబ్' ప్రాజెక్టు ఉన్నట్టా.. లేనట్టా? అన్న సందేహం ఏర్పడింది. గత ప్రభుత్వంలో ఈ ప్రాజెక్టుకు అంకుర్పారణ జరిగింది. 365 ఎకరాల స్థలం, రూ.102కోట్ల కేటాయింపులు జరిగాయి. మల్టీనేషనల్ కంపెనీలను ఆహ్వానించారు. మొదట్లో మూడు కంపెనీలు ఆసక్తి చూపాయి. అందులో ఒకే కంపెనీ కొంత పనులు ప్రారంభించింది. టీజీఐఐసీ నిధులతో చేపట్టిన ఈ పనులు ఆశించినంత వేగంగా జరగలేదు. ప్రస్తుతం ఈ ప్రాజెక్టుపై నీలి నీడలు అలుముకున్నాయి. పనులు ఆగిపోయాయి. ప్రాజెక్టు ఉంటుందా? లేదా? అన్నది కూడా అధికారులు చెప్పలేని పరిస్థితి. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో సుమారు 23వేల మంది యువత ఈ ప్రాజెక్టుపై ఆశలు పెట్టుకుంది. కాళేశ్వరం నుంచి నిరంతరం నీటిని ఎత్తిపోసే సౌలభ్యం ఉన్నది. ఎస్‌ఆర్‌ఎస్‌పీ నీటిని వరద కాలువల ద్వారా తీసుకొచ్చి ఎగువన ఉన్న మల్లన్నసాగర్, కొండపోచమ్మసాగర్‌కు పంపింగ్ చేసే వారధిగా నిలిచిన మధ్యమానేరు ప్రాజెక్టులో నిత్యం నీళ్ల నిల్వ ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే ఈ ప్రాజెక్టు చివరన ఉన్న రాజన్నసిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలం చీర్లవంచ, చింతల్ ఠాణాలోని ముంపు గ్రామాల మధ్య దాదాపు రూ.102.9కోట్లతో ఆక్వాహబ్ ఏర్పాటుకు గత ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. అవసరమైన భూములనూ అధికారులు సర్వే చేసి గుర్తించారు. ఆ భూములూ ముంపు గ్రామాల్లోనే ఉండటంతో పరిహారం ఇచ్చే అవసరమూ లేకుండా పోయింది. మొత్తంగా ఈ రెండు గ్రామాల్లో 224, 225, 226, 310, 613, 614, 698, 699, 701, 702, 704, 715, 718, 719 సర్వేనెంబర్లలోని 365 ఎకరాలను ఆక్వాహబ్ ప్రాజెక్టుకు కేటాయించారు. అందులోనూ ఆ భూములన్నీ బంజరు, కొండ ప్రాంతమే కావడంతో ప్రాజెక్టు నిర్వహణకు అనుకూలంగా ఉన్నట్టు గుర్తించారు.

అన్నీ అనుకున్నట్టు జరిగితే..

అన్నీ అనుకున్నట్టు జరిగితే ఇప్పటికే మత్స్యపరిశ్రమ ఏర్పాటు పూర్తయ్యేది. ప్రభుత్వం మారటంతో టీఎస్ఐఐసీ, స్థానిక కలెక్టర్, అధికారులెవరూ ప్రాజెక్టు మనుగడపై ఇంతవరకూ ప్రకటన చేయలేదు. ఇక్కడ ఏర్పాటుకు ఆసక్తి చూపిన మూడు కంపెనీలూ ప్రస్తుతం వెనక్కి వెళ్లాయి. అందులో ఫిషింగ్ ఇండియా కంపెనీ మాత్రమే కొంతపనులు ప్రారంభించినా కనీసం 10శాతం కూడా జరగలేదు. ఏదేమైనా ఆయా కంపెనీలు హబ్‌లో కొలువుదీరితే దాదాపు 5వేల మందికి, ప్రాజెక్టు పూర్తయ్యాక దాదాపు 17500 మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని అంచనా వేశారు.

అసవరమైన మౌలిక సదుపాయాలకు ప్రణాళిక

మధ్యమానేరు ప్రాజెక్టు నుంచే ఆక్వాహబ్‌కు అవసరమైన నీటిని ప్రతిరోజూ 15.52 ఎంఎల్‌డీ (మిలియన్ లీటర్స్ పర్ డే) వాటర్ అందించాలనుకున్నారు. పరిశ్రమల నుంచి 10.8 ఎంఎల్‌డీ రిసైకిల్డ్ వాటర్ విడుదల అవుతుందని అంచనా వేశారు. నీటి వ్యర్థాల శుద్ధికి 13ఎంఎల్‌డీల సామర్థ్యంతో భారీ ఎస్టీపీ, ఘన వ్యర్థాలు, ఎలక్ట్రిక్ వ్యర్థాల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు చేసేందుకు సిద్ధమయ్యారు. 'ఆక్వా' రంగంలో సత్తా చాటాలనుకునే కంపెనీలకు పరిశ్రమలు ఏర్పాటు చేసుకోవడానికి భూమి, రోడ్లు, విద్యుత్, నీరు, వ్యర్థాల నిర్వహణ తదితర సదుపాయాలు కల్పించేందుకు టీజీఐఐసీ ముందుకు వచ్చింది. దీంతో 'ఫిషింగ్ ఇండియా', 'ఆనంద్ గ్రూప్స్', 'ఫ్రెష్ టూ హోమ్' సంస్థలు తమ కంపెనీలు ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చాయి. కంపెనీలు ఏర్పాటు చేసేందుకు వీలుగా 194 ఎకరాలు ప్లాటింగ్, 79 ఎకరాల్లో పచ్చదనం, రోడ్ల కోసం 31 ఎకరాలు, సామాజిక సదుపాయాల కింద 14 ఎకరాలు కేటాయించి అభివృద్ధి చేయాలని నిర్ణయించారు. తంగళ్లపల్లి నుంచి 1120 అడుగుల వెడల్పుతో రోడ్లు నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు.

ఆక్వాహబ్‌ను పూర్తిచేయాలి



గత సర్కారు చెప్పినట్టుగానే ఈ ఆక్వాహబ్‌ను పూర్తి చేసి మాకు ఉపాధి కల్పించాలి. డ్యాంలో ముంపునకు గురై మేము సర్వం కోల్పోయాం. ఈ ప్రాజెక్టు వస్తే ఉపాధి దొరుకుతుందని ఆశపడ్డాం. ఇప్పుడు పనులేమో సాగడం లేదు. ప్రాజెక్టు పూర్తి చేసి పని కల్పించాలి.

- మామిండ్ల పర్శరాములు, మత్స్యకారుడు, చీర్లవంచ

ముంపు ప్రజలకు ఉపాధి చూపాలి



గత ప్రభుత్వంలో అట్టహాసంగా ఈ ఆక్వాహబ్‌ను ప్రారంభించారు. సుమారు 25వేల మందికి ఉపాధి దొరుకుతుందని చెప్పారు. ఇప్పుడు ప్రాజెక్టు ఉంటుందా? లేదా? అన్న అనుమానాలు తలెత్తుతున్నాయి. వెనక్కి వెళ్లిన కంపెనీలను మళ్లీ పిలిచి పనులు పూర్తయ్యేలా చూడాలి. ప్రాజెక్టులో ముంపు గ్రామాల ప్రజలకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించాలి.

-జక్కుల రవీందర్, చీర్లవంచ మాజీ సర్పంచ్

పాలన చేతకాకే అక్రమ కేసులు

- కొందర్ని అరెస్టు చేసి కేసీఆర్‌కు అడ్డుకట్ట వేయలేరు
- జనాభా ప్రకారం బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలి
- రిజర్వేషన్‌లపై హిందు, ముస్లింల మధ్య బీజేపీ చిచ్చు : ఖమ్మం పర్యటనలో ఎమ్మెల్సీ కవిత



నవతెలంగాణ - ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

పాలన చేతకాకే కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ కేసులు బనాయిస్తోందని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆరోపించారు. 14 నెలల కాలంలో దొంగ హామీలు తప్ప చేసిందేమీ లేదని విమర్శించారు. కొందరిని అరెస్టు చేసి కేసీఆర్‌ను నిలువరించలేరని అన్నారు. జనాభా ప్రకారం బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. కుల గణన సర్వే పూర్తిస్థాయి నివేదికను అసెంబ్లీలో ప్రవేశపెట్టాలని కోరారు. విద్యా, ఉపాధి, రాజకీయ రంగాల్లో రిజర్వేషన్లకు మూడు వేర్వేరు బిల్లులను పెట్టాలన్నారు. ఖమ్మం జిల్లా పర్యటనలో భాగంగా శనివారం ఆమె ఖమ్మం జైలులో ఉన్న బీఆర్ఎస్ నాయకులు లక్కినేని సురేందర్‌ను పరామర్శించారు. సురేందర్‌ను అక్రమంగా అరెస్టు చేశారన్నారు. అనంతరం తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో బీసీ సంఘాలతో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడారు. ఎన్ని కేసులు పెట్టినా ప్రశ్నించే విషయంలో వెనక్కు తగ్గేది లేదన్నారు. కాంగ్రెస్ వైఫల్యాలను కచ్చితంగా ఎండగడతామన్నారు. ఒక్క సురేందర్‌కే కాదు.. రాష్ట్రంలో తమ కార్యకర్తలకు ఎక్కడ కష్టం వచ్చినా అక్కడకు అంతా కలిసి వెళ్లి అండగా ఉంటామన్నారు.

బీసీలకు విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో 42 శాతం మాత్రమే రిజర్వేషన్లు కల్పిస్తామనడం దారుణమని, దామాషా ప్రకారం కల్పించాల్సిందేనని డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని, కానీ ఈ మూడు రంగాలకు కలిపి ఒకే బిల్లు పెడితే న్యాయపరమైన చిక్కులు వస్తాయని అభిప్రాయపడ్డారు. ఎవరైనా ఏ ఒక్క అంశంపైనైనా కోర్టుకు వెళ్తే మొత్తం బిల్లు చెల్లకుండా పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మూడు రంగాలకు వేర్వేరు బిల్లులను పెట్టాలని డిమాండ్ చేశారు. ముస్లింలు, బీసీలకు కలిపి మొత్తం 56 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని ప్రతిపాదించారు.

గ్రామాల వారీగా ఏ కులంలో ఎంత జనాభా ఉందో రాష్ట్ర ప్రభుత్వం బయటపెట్టాలని డిమాండ్ చేశారు. డెడికేటెడ్ కమిషన్ నివేదికను వెంటనే బహిర్గతం చేయాలని కోరారు. తద్వారా లెక్కలు సరైనవా కావా అన్నది ప్రజలు తేల్చుకోగలుగుతారని తెలిపారు. రీ సర్వేకు సంబంధించి విస్తృతంగా ప్రచారం చేయాలని కార్యకర్తలకు సూచించారు. బీఆర్ఎస్ పార్టీ బీసీల అభివృద్ధికి ఎంతగానో కృషి చేసిందని, అందులో భాగంగానే పార్టీ పదవుల్లో బీసీలకు 51 శాతం అవకాశాలు కల్పిస్తున్నదని చెప్పారు. తెలంగాణ జాగతి సంస్థ బీసీల కోసం న్యాయం పోరాటం చేస్తుందని, సామాజిక దృక్పథంతో పనిచేస్తుందని అన్నారు.

రిజర్వేషన్ల విషయంలో హిందువులు, ముస్లింలకు మధ్య బీజేపీ చిచ్చుపెట్టే ప్రయత్నం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముస్లిం జనాభా ఎంత ఉంటే అంత రిజర్వేషన్లు కల్పించాలని, ముస్లింల పేరు చెప్పి ఆయా వర్గాల మధ్య పంచాయితీ పెట్టొద్దని సూచించారు. కవిత వెంట రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తాతా మధుసూదన్, వైరా మాజీ ఎమ్మెల్యే మదన్‌లాల్, నాయకులు ఆర్‌జేసీ.కృష్ణ, లింగాల కమల్ రాజ్, బెల్లం వేణు తదితరులు ఉన్నారు.

న్యాయం చేయాలని సీఆర్‌పీల నిరసన

- శ్రీనివాస్, రమేష్ కుటుంబాలకు రూ.20 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని డిమాండ్
- మృతదేహాలను తరలించకుండా అడ్డగింత



నవతెలంగాణ-తూప్రాన్

రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన సీఆర్‌పీల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా రూ.20లక్షలు ప్రకటించాలని సీఆర్‌పీలు డిమాండ్ చేశారు. మెదక్ జిల్లాలోని చేగుంట మండలంలో సర్వశిక్ష అభియాన్‌లో ఔట్‌సోర్సింగ్ విభాగంలో విధులు నిర్వహించిన ఎర్ర శ్రీనివాస్, దేవసోత్ రమేష్ నాయక్ శుక్రవారం రోడ్డు ప్రమాదంలో మృతిచెందారు. కుటుంబాలకు రూ.20 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని సీఆర్‌పీల సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీధర్‌రెడ్డి డిమాండ్ చేశారు. మృతదేహాలను ఉంచిన తూప్రాన్ ప్రభుత్వ ఆస్పత్రికి సీఆర్‌పీల రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు శనివారం వచ్చారు. మృతుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ మార్చురీ ముందు బైటాయించారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ.. గతంలో సీఎం రేవంత్‌రెడ్డి సీఆర్‌పీలకు ఇస్తామన్న రూ.20 లక్షల ఎక్స్‌గ్రేషియా హామీని నిలబెట్టుకోవాలన్నారు. సీఆర్‌పీలు కలెక్టరేట్‌ల ఎదుట నిర్వహించిన దీక్షలో భాగంగా మంత్రులు మల్లు భట్టి విక్రమార్క, దుద్దిల్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ గౌడ్ స్పందించి.. ఎక్స్‌గ్రేషియా అమలు చేస్తామని హామీనిచ్చారని గుర్తుచేశారు. ఆ హామీ మేరకు మృతుల కుటుంబాలకు రూ.20 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. కుటుంబ సభ్యుల్లో ఒకరికి కారుణ్య నియామకాల ప్రక్రియలో భాగంగా ఉద్యోగ అవకాశం కల్పించాలని, సీఆర్‌పీలకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఆర్‌పీల సంఘం మెదక్ జిల్లా అధ్యక్షులు గట్టయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సహదేవ్, జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కానుకుల రమేష్, నాయకులు బ్రహ్మచారి, శ్రీధర్, కృష్ణ పాల్గొన్నారు.

పోలీసులకు, సీఆర్‌పీలకు మధ్య తోపులాట

మృతదేహాలను స్వగృహాలకు తరలించే క్రమంలో సీఆర్‌పీలు అంబులెన్స్ వాహనాలను అడ్డుకున్నారు. దీంతో పోలీసులకు, వారికి మధ్య తోపులాట జరిగింది. సీఎం రేవంత్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ నుంచి స్పష్టమైన హామీ వచ్చే వరకు మృతదేహాలను తరలించొద్దని డిమాండ్ చేశారు. దాంతో పోలీసులు ఆ వాహనాలను ఇతర మార్గాల్లో పంపించేశారు. తూప్రాన్ డీఎస్పీ వెంకటరెడ్డి ఆధ్వర్యంలో సీఆర్‌పీల సంఘం రాష్ట్ర వ్యవస్థాపకులు శ్రీధర్ రెడ్డి, కానుకుల రమేష్, సురేందర్, రాజు, గట్టయ్య, మహేశ్వరి తదితరులను అరెస్టు చేసి వెల్దుర్తి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

ఉన్నతాధికారులకు నివేదిస్తాం

రోడ్డు ప్రమాదంలో సీఆర్‌పీలు మృతిచెందడం బాధాకరమని, మృతుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా గురించి ఉన్నతాధికారులకు నివేదిస్తామని డీఈవో రాధాకిషన్, ఎంఈఓ నీరజలు తెలిపారు.

కాంగ్రెస్ పార్టీ హయాంలోనే మోడీ కులం బీసీలుగా గుర్తింపు

- సీఎం రేవంత్ వాస్తవాలు తెలుసుకోవాలి : నల్లగొండలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి



నవతెలంగాణ-క్లాక్‌టవర్

ప్రధానమంత్రి నరేంద్రమోడీ కులంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఖండించారు. వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలన్నారు. మోడీ కులాన్ని 1994 జులై 25వ తేదీన బీసీలుగా గుర్తించారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నేత ఛబిల్దాస్ మెహతా ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే మోడీ కులాన్ని బీసీల్లో చేర్చారని చెప్పారు. శనివారం కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి నల్లగొండలోని బీజేపీ జిల్లా కార్యాలయంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. పదేండ్లలో బీఆర్ఎస్‌పై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వస్తే, కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే అంతకంటే ఎక్కువగా ప్రభుత్వం మీద ఆగ్రహం మొదలైందన్నారు. ఆరుగ్యారంటీలు, 420 హామీలు అమలు చేసే శక్తి కాంగ్రెస్‌కు లేదన్నారు. విద్యార్థులకు రూ.8000 కోట్ల ఫీజురీయింబర్స్‌మెంట్ ఇంతవరకు విడుదల చేయలేదన్నారు. ఇంటర్మీడియట్ చదువుకునే విద్యార్థులకు స్కూటీల జాడేలేదన్నారు. కౌలురైతులకు ఆర్థికసాయం అందలేదని, జీవో 317 ద్వారా ఉపాధ్యాయ, ఉపాధ్యాయులు చాలా ఇబ్బంది పడ్డారన్నారు. ఈ కార్యక్రమంలో టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి సర్వోత్తమ్‌రెడ్డి, గంగిడి మనోహర్‌రెడ్డి, గోలి మధుసూదన్, కాసం వెంకటేశ్వర్లురెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి, మాదగాని శ్రీనివాస్‌గౌడ్,పిల్లి రామరాజుయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

అవిశ్రాంత పోరాట యోధుడు ధర్మబిక్షం

- ఆయన జీవిత చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలి : సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

అణగారిన వర్గాల్లో చైతన్యం రగిలించిన అవిశ్రాంత పోరాట యోధుడు బొమ్మగాని ధర్మబిక్షం అని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. సమసమాజమే లక్ష్యంగా పనిచేశారని చెప్పారు. ధర్మబిక్షం 103వ జయంతి వేడుకలు శనివారం హైదరాబాద్‌లో మఖ్దూంభవన్‌లో నిర్వహించారు. ధర్మబిక్షం చిత్రపటానికి కూనంనేని సహా పలువురు నాయకులు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధర్మబిక్షం అంటేనే సమరశీల ఉద్యమాలకు ప్రతీక అని అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో ఆయన కీలక భూమిక పోషించారని చెప్పారు. కులాల పేరుతో కాకుండా చేతివృత్తిదారులైన బీసీ, ఎస్సీ అణగారిన వర్గాల్లో చైతన్యం పెంపొందించి వారి అభ్యున్నతికి పాటుపడ్డారని అన్నారు. ఆయన జీవిత చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆయన విగ్రహాన్ని హైదరాబాద్‌లో ఏర్పాటు చేయాలని కోరారు. సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ ధర్మబిక్షం ఒక వ్యక్తి కాదనీ, ఒక సంస్థ అని చెప్పారు. ఎంపీగా, ఎమ్మెల్యేగా ప్రజానేతగా ఎంతో ఎత్తుకు ఎదిగినా ఒదిగే ఉన్నారని అన్నారు. పేద ప్రజల కోసం ఎన్నో సేవలు చేశారని వివరించారు. గీత పనివారల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొమ్మగాని ప్రభాకర్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు పశ్యపద్మ, తక్కళ్లపల్లి శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మర్రి వెంకటస్వామి, ఐప్సో రాష్ట్ర సమన్వయ ప్రధాన కార్యదర్శి కెవిఎల్, తెలంగాణ గీత పనివారల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డిజి సాయిలుగౌడ్, రాష్ట్ర సమన్వయ అధ్యక్షులు నాగభూషణం, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు సృజన, ఎస్టీయూటీఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఎం పర్వత్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి జి సదానందంగౌడ్ తదితరులు హాజరయ్యారు.

దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలి

- ప్రజల సంక్షేమానికి నిధులిస్తే ఉచితాలెలా అవుతాయి
- కార్పొరేట్లపై సంపద పన్ను విధించాలి
- డిసెంబర్ 26న ఖమ్మంలో 5 లక్షల మందితో శతవసంతాల సభ : సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని

అసెంబ్లీలో కాదు పార్లమెంటులో బిల్లు ఆమోదిస్తేనే ఉపయోగం



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కులగణనకు సంబంధించి అసెంబ్లీలో బిల్లు ఆమోదం పొందినా ఉపయోగం లేదన్నారు. సుప్రీంకోర్టు తీర్పు అడ్డం వస్తుందని చెప్పారు. కులగణనకు సంబంధించి పార్లమెంటులో బిల్లు ఆమోదం పొంది చట్టం చేస్తేనే ప్రయోజనం కలుగుతుందని వివరించారు. శనివారం హైదరాబాద్‌లోని మఖ్దూంభవన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కులగణనలో వివరాలు ఇవ్వని వారికి మరోసారి గ్రామసభల ద్వారా అవకాశం కల్పించాలని తాను ప్రభుత్వానికి సూచించానని గుర్తు చేశారు. కులగణనకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో బిల్లు ఆమోదం పొందిన తర్వాత పార్లమెంటుకు పంపడమే కాకుండా న్యాయం పోరాటం చేయాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ చిత్తశుద్ధితో వ్యవహరించకపోతే ఇబ్బందులు వస్తాయన్నారు. మిత్రపక్షాలను కలుపుకొనిపోవాలని కోరారు.

ఢిల్లీ ఎన్నికల్లో ఆప్, కాంగ్రెస్ స్వయంకృతాపరాధం వల్ల ఓడిపోయాయని అన్నారు.రాష్ట్రంలో అనేక హామీలను కాంగ్రెస్ ఇచ్చిందన్నారు. వాటి అమలుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర బడ్జెట్‌కు వ్యతిరేకంగా ఈనెల 18,19 తేదీల్లో దేశవ్యాప్తంగా ధర్నాలు చేపట్టాలని వామపక్ష పార్టీలు నిర్ణయించాయని చెప్పారు. రాష్ట్రంలో ఒకరోజు ధర్నా చేస్తామన్నారు. రాష్ట్ర బడ్జెట్ ఎలా ఉండాలనే దానిపై సెమినార్‌ను నిర్వహిస్తామని అన్నారు. ఆర్టీసీ, ఆటో కార్మికుల సమస్యను ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు. సీపీఐ శతవసంతాల ముగింపు వేడుకలను డిసెంబర్ 26న ఖమ్మంలో ఘనంగా నిర్వహిస్తామని చెప్పారు. ఐదు లక్షల మందితో సభను నిర్వహిస్తామని అన్నారు. 40 దేశాల నుంచి ప్రతినిధులు వస్తారని వివరించారు. కమ్యూనిస్టుల అవసరం ఈ దేశానికి ఎంత ఉందో గ్రామగ్రామానికి తీసుకెళ్తామని చెప్పారు.

కార్పొరేట్లకు ఇస్తే రాయితీలు.. పేదలకిస్తే ఉచితాలు

ఉచితాలు దేశానికి నష్టదాయకమంటూ సుప్రీంకోర్టు న్యాయమూర్తులు వ్యాఖ్యానించడం దురదృష్టకరమని కూనంనేని అన్నారు. పేదలు చెల్లిస్తున్న పన్ను ఆదాయంలో నుంచే ప్రభుత్వాలు తిరిగి వారి కోసం సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాయని వివరించారు. వాటిని ఉచితాలు అంటే ఎలా?అని ప్రశ్నించారు. ఢిల్లీ ఎన్నికల్లో అందరికంటే మోడీ ఎక్కువ ఉచితాలను ప్రకటించారని గుర్తు చేశారు. ఎన్నికలయ్యాక ఉచితాలు వద్దంటున్నారని విమర్శించారు. వ్యవసాయానికి కూలీలు దొరకట్లేదంటున్నారనీ, వారు ఎప్పుడూ కూలీలుగానే ఉండాలా?అని ప్రశ్నించారు. వారు చదువుకోవాలనీ, ఉద్యోగులుగా మారాలని కోరారు. అమెరికాలో వ్యవసాయంలో కూలీలతో పనిలేదనీ, యాంత్రీకరణ పెరిగిందని వివరించారు. కూలివాని కొడుకు కూలిగానే, రైతు కొడుకు రైతుగానే, రిక్షా కార్మికుని కొడుకు రిక్షా నడుపుతూనే ఉండాలా?అని ప్రశ్నించారు. వారు ఉద్యోగులుగా మారాలన్నారు. మోడీ ఫ్యూడల్ భావజాలం నుంచి బయటికి రావాలని సూచించారు.

ఎవరి సొమ్ము, ఎవరి కష్టం, ఎవరి శ్రమ, ఎవరి సంపదను ఎవరు అనుభవిస్తున్నారని అడిగారు. దేశవ్యాప్తంగా జీఎస్టీ ద్వారా రూ.22 నుంచి రూ.23 లక్షల కోట్లు వస్తున్నదని వివరించారు. మూడు శాతం పన్ను మాత్రమే సంపన్నులు కడుతున్నారని చెప్పారు. కానీ పేద ప్రజలకు మేలు జరగడం లేదన్నారు. కార్పొరేట్ ట్యాక్స్‌ను 30 నుంచి 22 శాతానికి కేంద్రం తగ్గించిందని విమర్శించారు. దానివల్ల కార్పొరేట్లకు రూ.రెండు లక్షల కోట్లు మేలు కలుగుతున్నదని అన్నారు. కార్పొరేట్లకు రూ.ఐదు లక్షల కోట్లు రాయితీలు కల్పిస్తున్నదని వివరించారు. పేదల సొమ్ము కార్పొరేట్లకు ఇస్తుంటే దాన్ని ఉచితాలని అనడం లేదన్నారు.

కార్పొరేట్లకు చెందిన రూ.15 లక్షల కోట్ల రుణాలను కేంద్రం మాఫీ చేసిందని గుర్తు చేశారు. కానీ పేదలకు ఇళ్లు, రేషన్ కార్డు, చదువు, సంక్షేమ పథకాలను ఉచితాలంటున్నారని విమర్శించారు. ఆక్స్‌ఫామ్ నివేదిక ప్రకారం ఒక శాతం సంపన్నుల వద్ద 45.5 శాతం సంపద ఉందన్నారు. 10 శాతం వద్ద 80 శాతం, 50 శాతం వద్ద మూడు శాతం సంపద ఉందని వివరించారు. కొందరి వద్దే సంపద పోగుబడుతున్నదని చెప్పారు. కార్పొరేట్లపై సంపద పన్ను రెండు నుంచి నాలుగు శాతం విధించాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. పేదలకు డబ్బు ఇస్తే కొనుగోలు శక్తి పెరుగుతుందనీ, ఆర్థిక వ్యవస్థకు మేలు కలుగుతుందని వివరించారు. వారెన్ బఫెట్, బిల్‌గేట్స్, టాటా వంటి వారు సంపదను సమాజానికి వినియోగిస్తారని అన్నారు. కానీ అంబానీ, అదాని సంపదను దోచుకుంటున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు పశ్య పద్మ, తక్కళ్లపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

రంగారెడ్డి జిల్లా బీసీ ఇంటలెక్చవల్స్ ఫోరం కన్వీనర్‌గా బొల్లంపల్లి ఆంజనేయులు



నవతెలంగాణ- బడంగ్‌పేట్

రంగారెడ్డి జిల్లా బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం కన్వీనర్‌గా బొల్లంపల్లి ఆంజనేయులు నియమితులయ్యారు. బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం చైర్మెన్, రిటైర్ ఐఏఎస్ అధికారి చిరంజీవులు శనివారం బొల్లంపల్లి ఆంజనేయులును రంగారెడ్డి జిల్లా బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం రంగారెడ్డి జిల్లా కన్వీనర్‌గా నియమిస్తూ.. నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా చిరంజీవులు మాట్లాడుతూ.. బీసీలు విద్య, ఉద్యోగం, రాజకీయ ప్రాతినిధ్యం కోసం బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు, రంగారెడ్డి జిల్లా జర్నలిస్టు యూనియన్ మాజీ అధ్యక్షులు ఆనంతుల శ్రీనివాస్, సోషల్ జస్టిస్ పార్టీ ఆఫ్ ఇండియా అధ్యక్షులు చమకూర రాజు, గోర శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.



రంగారెడ్డి జిల్లా బాలాపూర్ మండలం బాలాపూర్ స్వేరో సర్కిల్‌లో సంత్ సేవలాల్ జయంతిని ఘనంగా నిర్వహించారు. కమాండర్ మైలారం జగన్.. స్వేరో సర్కిల్ విద్యార్థులకు సంత్ సేవలాల్ గురించి వివరించారు. సేవలాల్ మహా రాజ్ ప్రజల మేలు కోసం అనేక ఉద్యమాలు చేశారని తెలిపారు. చిన్నా భిన్నంగా ఉన్న బంజారా సమాజాన్ని సేవలాల్ మహారాజు ఏకం చేశారని అన్నారు. సేవాలాల్ జయంతిని బంజారాలు ఒక పండుగలా జరుపుకుంటారని మైలారం జగన్ విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మైలారం లలిత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ- బడంగ్‌పేట్

అన్ని కులాలకు
రాజ్యాధికారంలో చోటు కల్పించాలి



కటికం నర్సింగ్ రావు

నవతెలంగాణ -ఎల్బీనగర్

అన్ని కులాలకు రాజ్యాధికారంలో చోటు కల్పించాలని మన ఆలోచన వ్యవస్థాపకులు కటకం నర్సింగ్ రావు అన్నారు. ఈ మేరకు మన ఆలోచన వ్యవస్థాపకులు కటకం నర్సింగ్ రావు ఆధ్వర్యంలో వివిధ కులాల ముఖ్య సభ్యులతో ఒరియంటేషన్ క్లాస్ శనివారం ఎల్బీనగర్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా కటికం నర్సింగ్ రావు మాట్లాడుతూ సమాజంలోని అన్ని కులాలకు రాజ్యాధికారంలో అవకాశాలు కల్పించాలని కోరారు. బడుగు, బలహీన వర్గాలకు అవకాశం కల్పించినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని అన్నారు. సమాజంలో కొన్ని కులాలు ఇంకా వెనుకబడి ఉన్నాయని అన్నారు. పరిపాలనలో కొన్ని కులాలు దూరంగా ఉన్నాయి, ఎన్నికలో పోటీ చేయడం లేదన్నారు. ఎన్నికలో డబ్బు ప్రభావం పెరిగి పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. బలహీన వర్గాలు ఎన్నికలో పోటీ చేయడం లేదు అని, అందుకే అసెంబ్లీలో అన్ని కులాలకు ప్రాతినిధ్యం లేదు అన్నారు. వచ్చే అసెంబ్లీ లో జనాభా ప్రకారం అసెంబ్లీలో అవకాశం రావాలి అన్నారు. దీని కోసం అందరు ఆలోచన చేయాలని కోరారు. అనంతరం బొమ్మగాని ధర్మభిక్షం 103 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గడ్డం నరసింహ, దొంత ఆనందం, తడక యాదగిరి, గుండ్ల ఆంజనేయులు గౌడ్, పూస నరసింహ గంగపుత్ర, ఎనబోలు శ్రీనివాస్ ముదిరాజ్, బచనబోయిన శ్రీనివాస్ యాదవ్, వడ్డేపల్లి దశరథ , ఏలే పురెందర్, బాలరాజు నాయి , దుర్గయ్య గౌడ్ , ఐయిలి వెంకన్న గౌడ్, వేముల కొండల్ గౌడ్, కె.వి గౌడ్, చీమల శ్రీనివాస్ యాదవ్ , బొంగు వెంకటేశ్ గౌడ్, నరహరి చారి, పెద్దపూర బ్రమయ్య రజక, గంగపుత్ర శంకర్, కైరంకొండ నర్సింగ్ గంగపుత్ర, గోద మల్లికార్జున్ గౌడ్, నాంపల్లి రవి ప్రజాపతి, మహంకాళి సద శివుడు, వివిధ కుల సంఘల ప్రముఖులు, మేధావులు, బీసీ ఉద్యమ కారులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి



నవతెలంగాణ -నాగోల్

నాగోలు డివిజన్‌లోని బండ్లగూడ ఆనందనగర్‌లో ఉన్న రాజీవ్ స్వగృహ సహభావన టౌన్షిప్‌లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కార్పొరేటర్ చింతల అరుణా సురేంద్రనాథ్ యాదవ్ కోరారు. ఈ మేరకు శని వారం కార్పొరేటర్ ఆధ్వర్యంలో నివాసితులు రాజీవ్ స్వగృహ జనరల్ మేనేజర్ సుధాకర్ రెడ్డిని మర్యాదపూ ర్వకంగా కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సంద ర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సహభవన టౌన్ షిప్‌లో కాంపౌండ్ వాల్ సరిగా లేకపోవడం వలన బయట జంతువులు టౌన్‌షిప్‌లోకి వస్తున్నాయని, దీంతో టౌన్ షిప్‌లో నివాసముండే వారికి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. సహాభావణ టౌన్ షిప్‌లో కొనుగోలు చేసిన 2 సంవత్స రాలు గడిచిపోతున్నా కూడా సెల్లార్ ప్రాంతాన్ని అప్పగించబడలేదని, డ్రైనేజీ, నీటి పైపుల నుండి అనేక లీకేజీలు ఉన్నాయని, దీని కారణంగా నివాసితులు తమ వాహనాలను రోడ్డుపైనే ఉంచాల్సి వస్తుందని వివరించారు. గత సంవత్సరం, టిఆర్ఎస్‌సిఎల్ వర్షపు నీటి లీకేజీని ఆపడానికి ప్రతి టవర్ పైకప్పుపై కొన్ని పునరుద్ధరణలు చేసింది, కానీ నిర్మాణంలో వైఫల్యం కారణంగా 11 సిరీస్‌లలోని అన్ని టవర్లలోని అన్ని ఫ్లాట్‌ల గోడలు ఆగిపోయాయి దీంతో శిథిలావస్థకు చేరి దెబ్బతింటున్నాయని తెలిపారు. అనంతరం సహభావనలో నెలకొన్న పలు సమస్యలపై జనరల్ మేనేజర్‌కు వినతి పత్రం అందజేసినట్టు తెలిపారు. దీంతో వారు సానుకూలంగా స్పందించి వెంటనే అన్ని సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈ ఈ రవీందర్ రెడ్డి, ఏజీఎం అనిల్ రెడ్డి, టౌన్ షిప్ సభ్యులు నల్ల మునీందర్, వెంకట్ రెడ్డి, శ్రీనివాస్, రాకేష్, చంద్రశేఖర్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

5వ మహాసభ వాల్ పోస్టర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-హయత్‌నగర్

తెలంగాణ కుకింగ్ గ్యాస్ వర్కర్స్ యూనియన్ 5వ మహాసభను ఈ నెల 23న సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు నకిరేకంటి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఈ మేరకు శనివారం ఎల్బీనగర్‌లోని మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహం వద్ద సోషల్ జస్టిస్ పార్టీ అధ్యక్షులు చామకూర రాజు ఆధ్వర్యంలో యూనియన్ 5వ మహాసభ గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చామకూర రాజు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా కుకింగ్ గ్యాస్ డెలివరీ వర్కర్స్ అనేక సమస్యలతో సతమవుతమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం గ్యాస్ డెలివరీ వర్కర్స్‌లకు కనీస వేతన చట్టాలను అమలు చేయాలన్నారు. డీలర్లు డెలివరీ వర్కర్స్‌కు కనీస వేతనాలతో పాటు, ఈఎస్ఐ, పీఎఫ్, ఇన్సూరెన్స్ సౌకర్యాలు, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు నకిరేకంటి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. తెలంగాణ కనీస వేతనం చట్టాన్ని అమలు చేయాలన్నారు. వారాంతపు, పండుగ సెలవులను తప్పనిసరి ఇవ్వాలన్నారు. 5 లక్షల ఆరోగ్య బీమా, 50 లక్షల ప్రమాద బీమా కల్పించాలని కోరారు. ఆటో రిక్షాలు ఏజెన్సీ లే ఇప్పించి వాటి నిర్వహణ బాధ్యత కూడా తీసుకోవాలన్నారు. ఈ డిమాండ్లను ఈ మహాసభలో తీర్మానించనున్నట్లు తెలిపారు. సమస్యల పరిష్కారం, హక్కుల సాధన కోసం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కుకింగ్ గ్యాస్ డెలివరీ వర్కర్స్ పెద్ద సంఖ్యలో హాజరై 5వ మహాసభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సోషల్ జస్టిస్ పార్టీ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్ర ఇంచార్జి కే.వీ గౌడ్, తెలంగాణ వనరుల పరిరక్షణ కమిటీ అధ్యక్షులు గోర శ్యామ సుందర్ గౌడ్, అలయన్స్ ఫర్ బీసీస్ అధ్యక్షులు విశ్వనాథుల పుష్పగిరి, మారోజు రామన్న, కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి బొంగు వెంకటేష్ గౌడ్, తెలంగాణ కుకింగ్ గ్యాస్ డెలివరీ వర్కర్స్ ట్రేడ్ యూనియన్ ప్రధాన కార్యదర్శి బుర్ర చంద్రయ్య, ఉపాధ్యక్షులు ఎం.డి యూనిస్, నర్సింగరావు, అజయ్ రెడ్డి, ఆశిక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

'సంత్ సేవాలాల్ స్ఫూర్తితో ముందుకెళ్లాలి'



నవతెలంగాణ-ఎల్బీనగర్

మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం ఉప్పుగడ్డ తండాలో రాజు నాయక్ ఆధ్వర్యంలో సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డిలు హాజరై మాట్లాడారు. గిరిజనుల జాతిని జాగృతం చేసిన మహనీయుడు సద్గురు సంత్ సేవాలాల్ మహరాజ్ అని అన్నారు. స్వరాష్ట్రంలో గిరిజనుల వికాసం సాధించాలనే గొప్ప సంకల్పంతో గిరిజన తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. స్వయం పరిపాలన విధానాన్ని అమలు చేసి గిరిజనులకు రాజ్యాధికారం దక్కేలా ప్రత్యేక చర్యలు చేపట్టారని అన్నారు. ప్రతీ గిరిజనుడు సంత్ సేవాలాల్ మహరాజ్ చూపిన మార్గంలో పయనించాలని కోరారు. బంజారాలను ఏకతాటిపై తెచ్చిన సంత్ సేవాలాల్ మహరాజ్ కన్న కలలను సాకారం చేసే దిశగా విశేష కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అంద్య నాయక్, పాండు నాయక్, రవీందర్ నాయక్, సీతారాం శంకర్ నాయక్, దేశీయ నాయక్, కాన్సియా నాయక్, లాజర్, ఈశ్వర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ- హయత్‌నగర్

బంజారా సేవా సమితి ప్రెసిడెంట్ మేగవత్ గోవర్ధన్ నాయక్ ఆధ్వర్యంలో సంత్ సేవాలాల్ జయంతిని సేవలాల్ మహారాజ్ భోగ్ బండారో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగాబంజారా కాలనీవాసులు రామావత్ నజీ మంగయ్య నాయక్ బంజారా కాలనీ ప్రెసిడెంట్ విచ్చేసి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తదనంతరం బంజారా నాయకుల కోసం అతను చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో దేవి, జాన్జియా నాయక్, సీనియర్ నాయకులు జాటోత్ పంతు నాయక్, మూడవత్ ఘశిరం నాయక్, కారంటోత్ పాండు నాయక్, వడ్తయ్య బలరాం నాయక్ తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ- బడంగ్‌పేట్

మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మరియు మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గల బంజారా సోదరులు ఏర్పాటు చేసిన సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవాలకు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి హాజరయ్యారు. తర్వాత ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ మేయర్ పారిజాత నర్సింహారెడ్డి మాట్లాడుతూ గిరిజన సోదరుల హక్కుల సాధన కోసం దేశమంతటా పర్యటించి.. వారి హక్కుల కోసం పోరాడిన మహనీయులు సంత్ సేవా లాల్ మహారాజ్ అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు పెద్దబావి సుదర్శన్ రెడ్డి, గజ్జల రామచంద్రం కాంగ్రెస్ పార్టీ నాయకులు పోరెడ్డి భాస్కర్ రెడ్డి, గట్టు బాలకృష్ణ, ధరావత్ స్వామి నాయక్, జటావత్ రవి నాయక్, ఆర్. శీను నాయక్, కే. శ్రీనునాయక్, జెల్ల.రమేశ్ గౌడ్, ఓర్సు స్వామి గిరిజన సోదరులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మీర్‌పేట్

గిరిజనుల ఆరాధ్య దైవం, నాయుకుడు సంతు సేవాలాల్ మహారాజ్ స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ముందుకు వెళ్లాలని మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే పి. సబితా ఇంద్రారెడ్డి అన్నారు. శనివారం మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని లెనిన్ నగర్‌లో ఏర్పాటు చేసిన సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాల్లో ఎమ్మెల్యే పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంత్ సేవాలాల్ మహారాజ్ ఒక మహానుభావుడు, సామాజిక సంస్కర్త, ఆధ్యాత్మిక నాయకుడని అన్నారు. ముఖ్యంగా ఆయన విద్య, నైతికత, సామాజిక సమానత్వంపై పోరాటం చేసిన వ్యక్తి అని తెలిపారు. పర్యావరణ పరిరక్షణ,



నీటి సంరక్షణ, మరియు జీవన ప్రమాణాలను మెరుగుపరిచే విధానాలను బోధించారని చెప్పారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డి, టియుఎఫ్ఐడిసి చైర్మెన్ చల్లా నర్సింహా రెడ్డి, బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డి, మాజీ మేయర్ దుర్గా దీపులాల్ చౌహన్, మాజీ డిప్యూటీ మేయర్ తీగల విక్రం రెడ్డి, మాజీ ఎంపీటీసీ శీను నాయక్, మాజీ కార్పొరేటర్లు ఇంద్రావత్ రవి నాయక్, నీలా రవి నాయక్, సిద్దాల లావణ్య, మాజీ ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్ రెడ్డి, అనిల్ యాదవ్, కో ఆప్షన్ సభ్యులు జటావత్ రవి నాయక్, పార్టీ అధ్యక్షులు అరకల కామేష్ రెడ్డి, వివిధ సంఘాల నాయకులు, బంజారా సోదరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - చంపాపేట్

సేవాలాల్ మహారాజ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మాజీ ఎంపీ, మాజీ మంత్రి ధారావత్ రవీంద్ర నాయక్ అన్నారు. శనివారం హైదరాబాద్ రంగారెడ్డి జిల్లాలలో యాకుత్ పురా నియోజకవర్గం పరిధిలోని పలు భోగ్ బండారో సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. తర్వాత ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.



ఈ కార్యక్రమంలో భారత్ గోర్ బంజారా సేవా సమితి రాష్ట్ర చైర్మెన్ డాక్టర్ జగన్ నాయక్ విస్లావత్, తమిళనాడు బంజారా అధ్యక్షులు రామావత్ రవి నాయక్, మీర్ పేట్ మాజీ కౌన్సిలర్ ఇంద్రావతి ఇంద్రావత్ రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-ఎల్బీనగర్

ఎన్టీఆర్‌నగర్‌లో సేవాలాల్ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు యం గోపినాయక్ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తర్వాత ఆయన మాట్లాడుతూ ప్రకృతిని సమాజానికి అర్థంచేసుకొని ప్రకృతి ధర్మాల నుండి సామాజిక విజ్ఞానం యావత్ బంజారా సమాజానిక దిశానిర్దేశం చేసిన మహోన్నత వ్యక్తి సేవాలాల్ అన్నారు. నవసమాజ స్థాపికుడు సేవాలాల్ మహారాజ్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు కే రాజు నాయక్, యం. సంపత్ నాయక్, కే. దసరాథం నాయక్, కే నవీన్ నాయక్ పాల్గొన్నారు.



హయత్ నగర్‌లో డిప్యూటీ మేయర్ పర్యటన

నవతెలంగాణ -హయత్ నగర్

నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి శనివారం కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డితో కలిసి హయత్ నగర్ డివిజన్‌లో పర్యటించారు. తర్వాత హయత్‌నగర్ డివిజన్లోని కమలానగర్‌లో కాలనీ సమస్యలపై ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ కేశవ్ హేమంత్ పాటిల్ వివిధ శాఖల అధికారులతో కలిసి సమావేశం ఏర్పాటు చేశారు. కాలనీలోని పలు వీధుల్లో రోడ్లు ధ్వంసమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే బీటీ రోడ్లు నిర్మించాలని స్థానికులు కోరారు. కమలానగర్ మహిళల సంక్షేమ సంఘం సభ్యులు, సీనియర్ సిటిజెన్ సభ్యులు మాట్లాడుతూ సంక్షేమ సంఘాల భవనం నిర్మాణాలు ఏర్పాటు చేయాలని డిప్యూటీ మేయర్‌కి విజ్ఞప్తి చేశారు. కమలానగర్‌లో ప్రస్తుతం ఉన్నటువంటి గ్రంథాలయంలో డే కేర్ సెంటర్, చిన్న పిల్లలకు వ్యాక్సినేషన్, కాలనీ వాసుల అవసరాలకు ఉపయోగించడంతో డే కేర్ సెంటర్‌కు వచ్చే మహిళలకు ఇబ్బందికరంగా మారుతుందని, సంబంధిత డే కేర్ సిబ్బంది జోనల్ కమిషనర్‌కు విన్నవించుకున్నారు. కార్పొరేటర్ మాట్లాడుతూ కమలానగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు తెలిపిన సమస్యలన్నింటిని వీలైనంత త్వరగా పరిష్కరించాలన్నారు. అదేవిధంగా హయత్ నగర్ డివిజన్ నగర శివారులో ఉండడం వల్ల మౌలిక వసతుల కొరత చాలా ఉందని, హయత్ నగర్ డివిజన్ అభివృద్ధి కోసం ప్రత్యేకమైన నిధులు కేటాయించే విధంగా మేయర్‌తో మాట్లాడి తగు చర్యలు తీసుకోవాలని డిప్యూటీ మేయర్‌ను కోరారు. అనంతరం మాచవరం వెంటకేశ్వర్లు ట్రస్ట్ ద్వారా ఉచితంగా పంపిణీ చేసిన కుట్టు మిషన్లను మహిళా సంక్షేమ సంఘం సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో హయత్ నగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ యాదయ్య శానిటేషన్ డీఈ నీలిమ, ఏఈ హేము నాయక్, డివిజన్ అధ్యక్షులు గంగాని శ్రీను, కాలనీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి సుబ్బారావు రావు, సీనియర్ సిటిజన్ అధ్యక్షులు ఉపేందర్ రెడ్డి, మహిళా సంక్షేమ సంఘం అధ్యక్షురాలు పూలమ్మ, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా ధర్మ భిక్షం జయంతి



నవతెలంగాణ-నాగోల్

స్వాతంత్ర సమరయోధులు, తెలంగాణ సాయుధ పోరాట యోధులు, మాజీ పార్లమెంటు సభ్యులు బొమ్మ గాని ధర్మ భిక్షం జయంతిని శనివారం న్యూ నాగోల్‌లోని ఎస్ఏ డాంగే భవన్‌లో కందుల సుధాకర్ రెడ్డి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర సహాయ కార్యదర్శి, సీపీఐ మేడ్చల్ జిల్లా నాయకులు బొడ్డుపల్లి కృష్ణ ముఖ్య అతిథిగా హాజరై ధర్మ బిక్షం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళలర్పిం చారు. ఈ కార్యక్రమంలో శ్రీదేవి, మ మత, సుశీల, సౌజ న్య, యు.మల్లేష్, జై.శివ, బిక్ష నాయక్, ఎం. లౌకి యా, డి.జైపాల్, కే. శంకర్ నాయక్, విసరి లాల్, సోమా లియా, బిచ్చాలి, తదితర ప్రజాసంఘాలనాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ- హయత్‌నగర్

బొమ్మగాని ధర్మభిక్షం 103వ జయంతిని భారత్ కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) హయత్‌నగర్ మండల సమితి ఆధ్వర్యంలో హయత్‌నగర్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. తర్వాత ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎల్బీనగర్ నియోజకవర్గం పార్టీ కార్యదర్శి సామిడి శేఖర్ రెడ్డి మాట్లాడుతూ జీవితమంతా ప్రజల సేవకు అంకితం చేసిన ప్రజల మనిషి ధర్మాభిక్షమని కొనియాడారు. తెలంగాణ సాయుధ పోరాటంలోను, వందేమాతర ఉద్యమంలోను, గ్రంథాలయ ఉద్యమంతో పాటు ఖాదీ ఉద్యమమే కాక తెలంగాణ సాయుధ పోరాటంలో పోరాట దళాలకు మార్గనిర్దేశం చేస్తూ రహస్య జీవితం గడిపారని గుర్తుచేశారు. మూడుసార్లు శాసనసభ్యులుగా, రెండు పర్యాయాలు పార్లమెంటు సభ్యులుగా గెలుపొందారని తెలిపారు. ధర్మభిక్షం కార్మిక, కర్షక నేత, గీత, హమాలి, రిక్షా, మెడికల్, లారీ వర్కర్స్ ,హెూటల్ వర్కర్స్, నాగార్జునసాగర్ డ్యాం నిర్మాణ కార్మికుల సంఘం, సిమెంట్ వర్కర్స్, ఇలా ఎన్నో సంఘాలు స్థాపించారని పేర్కొన్నారు. ఆయన పోరాటం నేటి తరానికి దిశా దిక్సూచి నిచ్చేదిగా ఉండాలని, వారి ఆశయాలను కొనసాగించాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి బొంగు అరుణ్ కుమార్ గౌడ్, ఏఐటీయూసీ ఎల్బీనగర్ నియోజకవర్గ కార్యదర్శి రమావత్ సక్రు నాయక్, ఏఐటీయూసీ హయత్ నగర్ మండల కార్యదర్శి గోల్కొండ నాగరాజు, బీఓసీ కార్యనిర్వహణ అధ్యక్షుడు కృష్ణ, శాఖ కార్యదర్శులు సౌజన్య, రాధ, ఆదిలక్ష్మి, సుశీల, కవిత, మమత, శ్రీను పాల్గొన్నారు.



శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

వీరనారి చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీలో శనివారం దర్బార్ హాల్‌లో శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వీరనారి చాకలి ఐలమ్మ విశ్వవి ద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ సూర్య ధనుంజయ్ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ.. శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ చేసిన సేవలను కొనియాడారు. అడవులో నివసించే బంజారాలను చైతన్యం చేసిన మహా గురు అని అన్నారు.ఈ కార్యక్రమంలో అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ లోకపావని ,హాస్టల్ డైరెక్టర్ డాక్టర్ విజయలక్ష్మి పెద్ద ఎత్తున అధ్యాపకులు పాల్గొన్నారు.

ఘనంగా సంత్ సేవాలాల్ జయంతి



నవతెలంగాణ-ముషీరాబాద్

గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ 286 వ జయంతి ఉత్సవాలు శనివారం సుందరయ్యపార్కులో వాకర్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సెంట్రల్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. సంత్ సేవాలాల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు పి.వి. నిరంజన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎస్ మనోహర్ రెడ్డి, మాజీ అధ్యక్షులు వి. నాగభూషణం, ఉపాధ్యక్షులు కళ్యాణ్ నాయక్, సీనియర్ ఉపాధ్యక్షులు వెంకటకృష్ణారావు, మాజీ అధ్యక్షులు ఎస్ రమేష్ రెడ్డి అంబటి శ్రీనివాస్ రెడి, రఫీబాయ్, టి. స్కైలాబ్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి



● కార్పొరేటర్ ఇ. విజయ్ కుమార్ గౌడ్

నవతెలంగాణ-అంబర్‌పేట

ప్రజా సమస్యల పరిష్కరించడానికి నిరంతరం కృషి చేస్తున్నానని అంబర్‌పేట్ కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్ అన్నారు. శనివారం అంబర్‌పేట్ డివిజన్ పరిధిలోని బాపు నగర్‌లో స్థానిక అధికారులతో కలిసి అంబర్పేట్ కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్ పర్యటించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ స్థానిక బస్తి ప్రజలతో కలిసి బాపు నగర్‌లో పర్యటించి స్థానికంగా గత కొన్ని రోజులుగా ఉన్నటువంటి డ్రయినేజీ సమస్యనీ పరిష్కరించి సమస్య పునరావృతం కాకుండా నూతన కనెక్టింగ్ డ్రయినేజీ లైన్ ఏర్పాటు చేయించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్ తరాలను దృష్టిలో ఉంచుకొని డ్రయినేజీ నూతన పైపులైలను వెయ్యాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చిమ్మి చలం, మహేష్ గంగపుత్ర, వేణు ముదిరాజ్, సంతోష్ చారి, వర్క్ ఇన్‌స్పెక్టర్ రమేష్, లైన్‌మెన్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ద బటర్ ఫ్లై పాఠశాల వార్షికోత్సవం



నవతెలంగాణ-ముషీరాబాద్

డీడీ కాలనీలోని ద బటర్ ఫ్లై ప్రీ స్కూల్ 15వ వార్షికోత్సవం బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో శనివారం నిర్వహిచారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థుల సంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఆకట్టుకున్నారు. చిన్నారుల సంప్రదాయ డ్రెస్సులతో ఫ్యాషన్ వాక్కులతో సందడి చేశారు. అంతేకాకుండా సీతారామాంజనేయ స్వామి నృత్య రూపకంతో కార్యక్రమానికి వన్నె తెచ్చారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ ప్రీతి రాజు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులను తప్పకుండా స్కూల్‌కు వెళ్లే విధంగా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని తెలిపారు చిన్నారులను ప్రీ స్కూల్ దశ నుంచే విద్యాబుద్ధులతోపాటు వారి ఆరోగ్య పరిరక్షణ పై ప్రత్యేక శ్రద్ధ చూపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ టీచర్స్ శీతల్, కోమల్, ముస్కాన్, సంయోగిత, హారిక, కొరియోగ్రాఫర్ అశోక్, ఉదయ తదితరులు పాల్గొన్నారు.

'బొమ్మ పెట్టు-ప్రైజ్ కొట్టు'



● ఎన్విరమెంట్ ప్రొటెక్షన్, డెవలప్‌మెంట్ కౌన్సిల్

నవతెలంగాణ-హిమాయత్ నగర్

స్కూల్ విద్యార్థులు "పకృతి-పర్యావరణం" అనే అంశంపై గీసిన బొమ్మలపై 'బొమ్మ పెట్టు-ప్రైజ్ కొట్టు' అనే పేరుతో కాంపిటీషన్ నిర్వహిస్తుందని ఎన్విరమెంట్ ప్రొటెక్షన్, డెవలప్‌మెంట్ కౌన్సిల్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొంది. ఇంటి వద్ద నుంచే పకృతి, పర్యావరణంకు సంబంధించిన బొమ్మలను గీసి art.epdcindia.com' వెబ్ సైట్‌లో అప్ లోడ్ చేయాలని సూచించింది. జూనియర్, సీనియర్ విభాగాల్లో ప్రైజ్ మనీ రూ.5 వేల నుంచి 2 వేలు, ప్రధాన బహుమతులతో పాటు మరో 10 మందికి కన్సోలేషన్ బహుమతులు, ప్రతి విద్యార్థికి పార్టిసిపేషన్ సర్టిఫికెట్ అందజేయబడుతుందన్నారు. ఆ సర్టిఫికెట్లను 24 గంటల తర్వాత డౌన్‌లోడ్ చేసుకోవచ్చని, విజేతలకు బహుమతులు మార్చి-22 అంతర్జాతీయ నీటి దినోత్సవం సందర్భంగా అవార్డుల ప్రధానం, ఏప్రిల్-22 ధరిత్రి దినోత్సవం సందర్భంగా విద్యార్థులు గీసిన చిత్రాలతో ఎగ్జిబిషన్ ఉంటుందని ఆ సంస్థ తెలిపింది.

రోజ్ బడ్స్ పాఠశాల 37వ వార్షికోత్సవం



నవతెలంగాణ-అంబర్‌పేట

బాగ్ అంబర్‌పేట మల్లికార్జున నగర్ లో గల రోజ్ బడ్స్ హై స్కూల్ 37వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. రిథమ్స్ ఆఫ్ జాయ్ పేరుతో ఈ వార్షికోత్సవం జరిపారు. పాఠశాల డైరెక్టర్స్ కే. శ్రీకాంత్ రెడ్డి, కే. రూపా రెడ్డి, కె. కౌశిక్ రెడ్డి, ప్రిన్సిపాల్ జి. చంద్రశేఖర్ రెడ్డి తదితరులు జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ప్రధానంగా క్లాసికల్ డాన్స్, ఫార్మర్స్ థీమ్, పొంగల్, ఆల్ ఈజ్ వెల్ మణికర్ణిక నృత్యం ఆహుతులను ఎంతగానో అలరించాయి. అనంతరం పాఠశాల డైరెక్టర్ కె శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులకు విద్యతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు, క్రీడలు, అన్ని రంగాలలో పాఠశాల స్థాయిలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. అలాగే 2024 లో 10వ తరగతిలో మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థులు 11 మందికి డైరెక్టర్లు క్యాష్ ప్రైస్, మెమెంటోలు ఇచ్చి సత్కరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'మూట్ ట్రిబ్యునల్ పోటీలు చట్టపరమైన నైపుణ్యాలను అభివృద్ధి చేస్తాయి'

● తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి.శ్రావణ్ కుమార్



నవతెలంగాణ-హిమాయత్ నగర్

మూట్ ట్రిబ్యునల్ పోటీలు చార్టెడ్ అకౌంటెంట్, లా విద్యార్థులకు చట్టపరమైన నైపుణ్యాలను అభివృద్ధి చేస్తాయని తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి. శ్రావణ్ కుమార్ తెలిపారు. శనివారం హైదరాబాద్, బిర్లా ప్లానిటోరియం, భాస్కర ఆడిటోరియంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ టాక్స్ బార్ అసోసియేషన్ 4వ మూట్ ట్రిబ్యునల్ పోటీలు-2025 నిర్వహించారు. దాదాపు 300 మంది క్వాలిఫైడ్ చార్టెడ్ అకౌంటెంట్, లా విద్యార్థులు ఈ వృత్తిపర మైన పోటీలలో పాల్గొన్నారు. ఆదాయపు పన్ను అప్పిలి యట్ ట్రిబ్యునల్, హైదరాబాద్ జోన్, జ్యుడిషల్ సభ్యులు కె.నరసింహ చారి, అకౌంటింగ్ సభ్యులు మధు సూదన్ సావ్డియా జడ్జిలుగా వ్యవహరించారు. ఈ మూట్ ట్రిబ్యు నల్ పోటీలను ఆదాయపు పన్ను అప్పిలియట్ ట్రిబ్యునల్ హైదరాబాద్ జోన్ ఉపాధ్యక్షులు విజయ్ పాల్ రావు ప్రారంభించారు. జస్టిస్ ఎన్.వి.శ్రావణ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని, విజేతలకు పతకాలు, అవార్డులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా జస్టిస్ ఎన్.వి.శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ టాక్స్ బార్ అసోసియేషన్ ఈ వృత్తిపరమైన పోటీలను నిర్వహిస్తున్నందుకు అభినందనలు తెలిపారు. ఇది సీఏ, లా విద్యార్థులతో పాటు నిపుణులందరికీ ఇలాంటి పోటీల్లో పాల్గొనడం ద్వారా వాదించడానికి, వారి న్యాయపరమైన చతురతను పెంపొం దించడానికి చక్కని అవకాశం ఇస్తుందన్నారు. విజయ్ పాల్ రావు మాట్లాడుతూ పన్ను చట్టాలు సాధారణ చట్టాలు కావని, టాక్స్ ఎక్స్పర్ట్‌గా ఎదగడానికి సీఏ, లా విద్యార్థులు సుదీర్ఘమైన శిక్షణ తీసుకోవడం అవసరమన్నారు. ఆదాయపు పన్ను అప్పిలియట్ ట్రిబ్యునల్ లాలో కేసులు వాదించడానికి కొద్ది మంది సీనియర్ న్యాయ వాదులు ఉన్నారని, జూనియర్ న్యాయవాదుల కొరత ఉందన్నారు. క్వాలిఫైడ్ చార్టెడ్ అకౌంటెంట్‌లు, జూనియర్ టాక్స్ అడ్వకేట్‌లు తమ వృత్తిపరమైన ప్రాక్టీస్‌లో కీలకమైన నైపుణ్యాలను అభివృద్ధి చేసుకొని ఆదాయపు పన్ను అప్పిలియట్ ట్రిబ్యునల్ ప్రాక్టీస్ ప్రారంభించాలని కోరారు. ఈ పోటీల్లో మొత్తం 10 టీంలు పాల్గొనగా సిజెపి కన్సల్టెంట్స్ స్వర్ణ పతకం, శ్రీరామమూర్తి అండ్ కో రజత పతకం, దహిమ అండ్ కో కాస్య పతకం గెలుచుకున్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ట్రిబ్యునల్ నిర్వహణ చైర్మెన్ అమృత్ కుమార్ కోట, అసోసియేషన్ అధ్యక్షులు హితేష్ జైన్, ప్రధాన కార్యదర్శి వేముల చంద్రశేఖర్, సలహాదారులు రామ్ దేవ్ బూత్డా, కోశాధికారి ఆశిష్ జోషి పాల్గొన్నారు.

సంచార ముస్లిం జాతులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి



● తెలంగాణ సంచార ముస్లిం తెగల సంఘం రాష్ట్ర అధ్యక్షులు సైదా ఖాన్

నవతెలంగాణ-ముషీరాబాద్

తెలంగాణ సంచార ముస్లిం జాతుల తెగలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని సంచార ముస్లిం తెగల సంఘం రాష్ట్ర అధ్యక్షులు సైదా ఖాన్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ సంచార ముస్లిం తెగల సంఘం రాష్ట్ర కమిటీ ముఖ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు సైదా ఖాన్ హాజరై మాట్లాడుతూ.. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడితే సంచార ముస్లిం జాతుల బతుకులు మారుతాయని గంపెడు ఆశలతో ఉన్న సంచార తెగలకు బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు కనీసం గుర్తించడం లేదని వాపోయారు. సామాజికంగా రాజకీయంగా ఆర్థికంగా పూర్తిగా వెనుకబడి ఉన్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 30 లక్షల జనాభా ఉన్న మాకు బీసీలలో గుర్తింపు లేదు. మైనార్టీలలో గుర్తింపు లేదని తెలిపారు. సంచారం ముస్లిం జాతర తెగలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి బడ్జెట్ కేటాయించాలన్నారు. నిరుద్యోగులకు స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లు ఏర్పాటుచేసి ఉపాధి కల్పించాలని కోరారు. సంచార తెగల విద్యార్థులకు స్కాలర్ షిప్‌లు మంజూరు చేయాలన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను అందే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి షేర్ అలీ, కోశాధికారి ముకుబ్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు రసూల్, ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఇమామ్, సికింద్రాబాద్ ఇన్చార్జి రషీద్, మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షులు అల్లాబకాస్, సూర్యాపేట అధ్యక్షులు కమల్, గౌస్ తదితర నాయకులు పాల్గొన్నారు.

'ఆటో డ్రైవర్ల సమస్యల పరిష్కరించాలి

● లేకపోతే రాష్ట్ర వ్యాప్త నిరవధిక 'ఆటో బంద్'
● తెలంగాణ ఆటో డ్రైవర్స్ యూనియన్స్ జేఏసీ హెచ్చరిక



నవతెలంగాణ-హిమాయత్ నగర్

ఆటో డ్రైవర్ల సమస్యల పరిష్కరానికి కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే దిగి రావాలని, లేకపోతే రాష్ట్ర వ్యాప్త నిరవధిక 'ఆటో బంద్' చేపడుతామని తెలంగాణ ఆటో డ్రైవర్స్ యూనియన్స్ జేఏసీ హెచ్చరించింది. దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న ఆటో డ్రైవర్ల సమస్యలను పట్టించుకోకుండా ఉదాసీన వైఖరి ప్రదర్శిస్తున్న రాష్ట్ర ప్రభుత్వ తీరును నిరసిస్తూ.. శనివారం హిమాయత్ నగర్‌లోని ఏఐటీ యూసీ రాష్ట్ర కార్యాలయం నుంచి నారాయణగూడ చౌరస్తా వరకు వందలాది మంది ఆటో డ్రైవర్లతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆటో డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ.. రాస్తారోకో నిర్వహించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా జేఏసీ కన్వీనర్ బి.వెంకటేశం మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఆటో డ్రైవర్ల సమస్యలను పరిష్కరిస్తామని కాంగ్రెస్ పార్టీ హామీలు ఇచ్చి నేడు పరిష్కరించకుండా కాలయాపన చేయడం సిగ్గు చేటన్నారు. ఏడాదికి రూ.12 వేల ఆర్థిక సహాయం, ఇంధన చార్జీల పెంపునకు అనుగుణంగా ఆటో మీటర్ చార్జీలు పెంచడం, రవాణా రంగా కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు, కొత్త ఆటో పర్మిట్లు మంజూరు, రాష్ట్ర ప్రభుత్వమే రవాణా యాప్ ఏర్పాటు, స్కూల్ వ్యాన్లు, ఓలా, రాపిడో, ఉబర్ ద్విచక్ర వాహనాలు, ఇతర జిల్లాల ఆటోలను నిషేధించడం వంటి న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని, లేకపోతే రాష్ట్ర వ్యాప్త నిరవధిక 'ఆటో బంద్' చేపడుతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నేతలు పి.శ్రీకాంత్ (సీఐటీయూ), ఎ.సత్తిరెడ్డి (టీఏడీఎస్), ఎంఎ. సలీం, ఎండీ.నజీర్ (యూటీఏడబ్ల్యూఏ), వి.మారయ్య నిరంజన్ (బీఆర్ టీయు), వి.ప్రవీణ్ (టీయూసీఐ), రామ్ రెడ్డి (ఐఎఫ్‌టీయూ) సి.హెచ్.జంగయ్య, ఎస్.అశోక్, ఎండి.ఒమర్ ఖాన్, ఎం.శ్రీనివాస్, ఎం.కృష్ణ (ఏఐటీయూసీ) తదితరులు పాల్గొన్నారు.

బీసీలు అన్యాయానికి గురవుతున్నారు



● బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఎంపీ ఆర్ కృష్ణయ్య

నవతెలంగాణ-ముషీరాబాద్

రాష్ట్రంలో బీసీలు తీవ్ర నిర్లక్ష్యానికి అన్యాయానికి గురవుతున్నారని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఎంపీ ఆర్ కృష్ణయ్య తెలిపారు. ప్రధానమంత్రిని బీసీ కాదని ముఖ్యమంత్రి కించపరచడానికి తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. శనివారం విద్యానగర్ బీసీ భవన్‌లో బీసీ నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎంపీఆర్ కృష్ణయ్య హాజరై మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీని బీసీ కాదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కించపరచడాన్ని యావత్ బీసీ సమాజం తీవ్రంగా ఖండిస్తుందన్నారు. కన్వర్టెడ్ బీసీ అని అనడాన్ని అవగాహన రహితంగా పరిగణిస్తున్నామన్నారు. బీసీ సమస్యలపై జరుగుతున్న ఉద్యమాలను పక్కదారి పట్టించడానికి ముఖ్యమంత్రి ఎత్తుగడలో భాగమే ఈ చర్య అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీలు తీవ్ర నిర్లక్ష్యానికి అన్యాయానికి గురవుతున్నారు అన్నారు. 50 శాతం జనాభా గల బీసీలకు కేవలం ఇద్దరికి మాత్రమే మంత్రి పదవులు ఇచ్చారని వారికి కూడా ప్రాధాన్యత లేని పదవులు ఇచ్చారన్నారు. చదువుకునే బీసీ విద్యార్థులకు స్కాలర్ షిప్‌లు ఫీజులు మంజూరు చేయడం లేదు. బీసీ రుణాలు ఇవ్వడం లేదు. అన్ని రంగాలలో అనగ తొక్కుతున్నారని ఈ సమస్యలను ప్రశ్నించినందుకు మోడీని బీసీ కాదని సమస్యను పక్కదారి పట్టిస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రికి బీసీల పట్ల చిత్తశుద్ధి ఉంటే అన్ని రంగాలలో బీసీలకు సముచిత స్థానం కల్పించి స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు వేముల రామకృష్ణ, రాజేందర్, గొరిగ మల్లేష్, అనంతయ్య, పగిళ్ల సతీష్, మోడీ రాందేవ్, భాస్కర్ ప్రజాపతి, తదితర నాయకులు పాల్గొన్నారు

రూ.42.30 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన



నవతెలంగాణ-సిటీబ్యూరో

నగర ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కత నిశ్చయంతో ముందుకెళ్తోందని మేయర్ గద్వాల్ విజయ లక్ష్మి అన్నారు. బంజారాహిల్స్ డివిజన్ ప్రేమ్ నగర్‌లో శనివారం రూ. 42.30 లక్షల వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు మేయర్ గద్వాల్ విజయలక్ష్మి శంకుస్థాపన చేశారు. రూ. 22.30 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు, రూ. 20 లక్షల వ్యయంతో చేపట్టనున్న నూత న సీవరేజీ లైన్ నిర్మాణ పనులకు శంకుస్థా పన చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ..నగర అభివద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, హైదరాబాద్ నగరాన్ని సుందరంగా, స్వచ్ఛ, పచ్చ నగరంగా మార్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని మేయర్ తెలిపారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని డ్రయినేజీ, రోడ్డు, తదితర మౌలిక వసతులను మెరు గు పరిచేందుకు పలు అభివృద్ధి పనులను చేపడుతున్నామని తెలిపారు. తమ అవసరాలకు అనుగుణంగా సీసీ రోడ్లు, సీవరేజీ లైన్ అభివృద్ధి పనులు తమ కాలనీలో చేపట్టడం పట్ల ప్రేమ్ నగర్ వాసులు మేయర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. డిప్యూటీ కమిషనర్ ప్రశాంతి, ఈఈ విజయ్ కుమార్, వాటర్ వర్క్స్ మేనేజర్ శివకుమార్, సంబంధిత శాఖల అధికారులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

సీఎం సైగా చేస్తే బీఆర్ఎస్ ఖాళీ

● కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తేజ గౌడ్



నవతెలంగాణ-ముషీరాబాద్

మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కనుసైగా చేస్తే బీఆర్ఎస్ పార్టీ మొత్తం ఖాళీ అవుతుందని కాంగ్రెస్ ప్రజా పాలన పట్ల ప్రతి ఒక్కరు ఆకర్షితులవుతున్నారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తేజ గౌడ్ అన్నారు. బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆరు నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం కూలిపోతుందని మాట్లాడడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం అని శనివారం పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు. ప్రజాస్వామ్య యుతంగా పూర్తి మెజారిటీ ఎమ్మెల్యేలతో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం కోల్పోతుందని దయాకర్ రావు మాట్లాడడం ఆయన అధికార దాహానికి నిదర్శనం. ఆదరించి అందలం ఎక్కించిన తల్లి లాంటి టీడీపీ పార్టీని మోసం చేసి కేవలం కులబంధువులు అని బీఆర్ఎస్ ఎల్పీలో విలీనం చేశారు. మోసం, కుట్రలు, ఎమ్మెల్యేలను ప్రలో భాలకు గురి చేయడంలో దయాకర్ రావు దిట్ట అని ఎద్దేవా చేశారు. ఎర్రబెల్లికి అంతగా జ్యోతిష్యం తెలిస్తే ఫాంహౌస్‌లో పడుకున్న కేసీఆర్ ఎప్పుడు లేస్తాడో అలాగే ఫార్ము లా ఈ రేస్ కేసులో కేటీఆర్ ఎప్పుడు జైలుకు పోతాడో చెప్పాలని సెటైర్ వేశారు. నలభై ఏండ్లు రాజకీయాల్లో ఉండి చిన్న అమ్మాయి చేతిలో చిత్తుగా ఓడిపోయినా సిగ్గు రాలేదా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్‌లో ఉన్న ఎర్ర బెల్లికి కాంగ్రెస్ విషయాలు ఎలా తెలుస్తున్నాయని ప్రశ్నించారు. మా ఎమ్మెల్యేలు గురించి ఎర్రబెల్లి ఆలోచిం చాల్సిన అవసరం లేదని.. ఇప్పటికే మీ వాళ్లు10 మంది పోయారు. మిగిలిన వారినైనా కాపాడుకోవాలని కౌంటర్ ఇచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలనను ఓర్వలేకనే ఎర్రబెల్లి విమర్శలు చేస్తున్నారని.. మా ప్రభుత్వంలో ఎలాంటి సమస్యలు లేవన్నారు.

'ఎస్సీ వర్గీకరణపై ప్రభుత్వ కుట్రలను అడ్డుకోవాలి'



● ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి జాతీయ చైర్మన్, న్యాయవాది వడ్లమూరి కృష్ణ స్వరూప్

నవతెలంగాణ-హిమాయత్ నగర్

మార్చి నెలలో జరిగే తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి చట్టం చేయడానికి చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలను అడ్డుకోవాలని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి జాతీయ చైర్మెన్, న్యాయవాది వడ్లమూరి కృష్ణ స్వరూప్ అన్నారు. శనివారం సమితి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాల మహానాడు జాతీయ అధ్యక్షులు డా.వి.ఎల్.రాజుతో కలిసి ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ చేయడానికి అసెంబ్లీలో ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నంపై తిరుగుబాటు చేసి అడ్డుకోవాలని, లేకపోతే మాల జాతికి భవిష్యత్తు ఉండదని, బానిసత్వం తప్పదన్నారు. రాజ్యాంగం కల్పించిన ఉమ్మడి రిజర్వేషన్ హక్కుల రక్షణ కోసం పోరాటం చేస్తున్నామన్నారు. కాంగ్రెస్ మాల మంత్రులు, ఎమ్మెల్యే జి.వివేక్ అనుచరులైన కొంత మంది మాల సంఘాల జేఏసీల పేరుతో చలామణి అవుతూ వారి ఏజెంట్ల ద్వారా మాలల ఉద్యమాలను, శక్తిని బలహీన పరిచి నిర్వీర్యం చేయడానికి కుట్రలు జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. సీఎం, ఎస్సీ సబ్ కమిటీ చైర్మెన్, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలకు ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసిన ఉపయోగం లేదన్నారు. మార్చిలో జరిగే అసెంబ్లీ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించడానికి జరుగుతున్న కుట్రలను మాల ప్రజాప్రతినిధులు అడ్డుకోవాలని తెలిపారు. లేకపోతే మాల సమాజం వారిని క్షమించదని, చరిత్రలో ద్రోహులుగా మిగిలిపోతారని ఆయన హెచ్చరించారు. మాల జాతిని తాకట్టు పెట్టి మంత్రులు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ పదవులు పొందడానికి సీఎం ఎ.రేవంత్ రెడ్డి ముందు మోకరిల్లిన మాల ఏజెంట్ల పట్ల మాల జాతి అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు.

దీర్ఘకాల వ్యాధులకు ఆయుర్వేద వైద్యమే మేలు..

● ప్రముఖ ఆయుర్వేద వైద్యులు డాక్టర్ బి.అశోక్ కుమార్



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

వేల ఏండ్లుగా ఆయుర్వేద వైద్యమే దీర్ఘకాల వ్యాధులను నయం చేస్తుందని శ్రీరాములు క్లినిక్ ప్రముఖ ఆయుర్వేద వైద్యులు డాక్టర్ బి.అశోక్ కుమార్ అన్నారు. శనివారం ఆయన ఛాంబర్‌లో మాట్లాడుతూ. విశ్వ వ్యాప్తంగా ఎన్నో సంప్రదాయ వైద్య విధానాలతో వేల ఏండ్లుగా ప్రజలకు ఆయుర్వేద వైద్యం స్వస్థత చేకూరుస్తున్నాయన్నారు. మనదేశంలో ఆయుర్వేదానికి ఐదువేల ఏళ్ల చరిత్ర ఉందని వివరించారు. ఆయుర్వేద వైద్యంలో చెప్పిన అనేక మూల సూత్రాలు, వ్యాధి నిర్ధారణ పరీక్షలు, వ్యాధికి సంబంధించిన ద్రవ్యాలు, తయారీ విధానాలు, చికిత్సలు, నివారణా పద్ధతులు చాలా బాగా ప్రాచుర్యం పొందాయన్నారు. ఆయుర్వేద వైద్య చికిత్స కోసం నగరంలోని ప్రజలే కాకుండా రాష్ట్రం నలుమూలలకు చెందిన రోగులు వస్తుంటారని తెలిపారు. అన్ని వ్యాధులను నయం చేస్తున్నాం అన్నారు. డయాబెటిక్, పిసిఒ డి, ఒబేసిటీ, డయాబెటిక్ (షుగర్) హైపర్ టెన్షన్‌కు చికిత్స (బిపి), ఊబకాయం చికిత్స, థైరాయిడ్‌కు చికిత్స లు అందిస్తున్నామని వివరించారు. చర్మ వ్యాధులు, ఆర్థరైటిస్, సోయాసిస్, తెల్ల మచ్చలు లాంటి వాటి కూడా వైద్య పరీక్షలు నిర్వహించి మందులను అందిస్తున్నామన్నారు. ప్రజలకు ఆయుర్వేద వైద్యమే మేలన్నారు. కరోనా తర్వాత ప్రజలకు పెద్ద ఎత్తున ఆయుర్వేద పై నమ్మకం మరింత పెరిగిందన్నారు.

'ట్రైనింగ్ ఆఫ్ ట్రైనర్స్ నందు శిక్షణ'

● తెలంగాణ సైకాలజిస్టుల అసోసియేషన్ అధ్యక్షులు డా.మోతుకూరి రాంచందర్



నవతెలంగాణ-హిమాయత్ నగర్

సైకాలజిస్టుల నైపుణ్య పెంపుదలకు నిరంతర శిక్షణలు అందిస్తున్నామని, అందులో భాగంగానే మార్చి-10 నుంచి 13వ తేదీ వరకు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు హైదరాబాద్ లో 'ట్రైనింగ్ ఆఫ్ ట్రైనర్స్' నందు రెండు తెలుగు రాష్ట్రాల్లోని సైకాలజిస్టులకు ప్రత్యేకంగా నైపుణ్యాభివృద్ధి మంత్రిత్వ శాఖ సహకారంతో శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నామని తెలంగాణ సైకాలజిస్టుల అసోసియేషన్ అధ్యక్షులు డా.మోతుకూరి రాంచందర్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.సైకాలజిస్టుల నైపుణ్యాభివృద్దే ధ్యేయంగా తమ అసోసియేషన్ నిరంతరం కృషి చేస్తుందన్నారు. సైకాలజీ రంగంలో శిక్షకులు కావాలనుకునే వారికి ప్రత్యేకంగా ఈ నైపుణ్య శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నామన్నారు. శిక్షకులకు అవసరమైన నైపుణ్యాలు, జ్ఞానంతో సన్నద్ధం చేయడం, ప్రభావవంతమైన శిక్షణలు అందించేలా తయారు చేయడమే తమ ముఖ్య ఉద్దేశమ న్నారు. ఈ శిక్షణ తరగతులు నాలుగు రోజుల్లో కమ్యూనికేషన్ నైపుణ్యాలు, నాయకత్వం, జట్టు నిర్మాణం, ప్రేరణ, నిర్ణయం తీసుకోవడం, సృజనాత్మక త, శిక్షకుడి ముందస్తు అవసరాలు, అర్హతలు, ప్రశ్నించే పద్ధతులు, శిక్షకుడి పాత్ర, బాధ్యత, పాఠ్య ప్రణాళిక, ప్రదర్శన ప్రణాళిక తయారీ, ఎయిడ్స్, పబ్లిక్ స్పీకింగ్ పాత్ర అనే అంశాలలో శిక్షణ అందిస్తామని ఆయన తెలిపారు.ఈ శిక్షణ తరగతుల్లో సైకాలజిస్టులే కాకుండా నాన్ సైకాలజిస్టులు, శిక్షకులుగా ఎదగాలనుకునే ఉత్సాహవంతులు, ప్రొఫెషనల్స్, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, స్వయంగా అభివృద్ధి చెందాలనుకునే వారు హాజరు కావచ్చునని తెలిపారు.పూర్తి వివరాలకు ఫోన్ నెంబర్: 95336609 38ను సంప్రదించగలరని ఆయన కోరారు.

పటేల్ కుంట పార్క్ నీటి వసతికై బోరు



నవతెలంగాణ-కూకట్‌పల్లి

శేరిలింగంపల్లి నియోజకవర్గం, వివేకానంద నగర్ డివిజన్‌లో గల, పటేల్ కుంట పార్క్‌లో జరిగే అభివృద్ధి పనుల్లో భాగంగా.. శనివారం పార్క్‌లో నీటి వసతులు కల్పించే సంకల్పంతో, బోర్ వేస్తున్న పనులను సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ సభ్యులతో కలిసి, డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మాట్లాడుతూ వీలైనంత త్వరలో పనులను పూర్తి చేసి, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో పడిగేశ్వరరావు, చెన్నారావు, రవీందర్ రావు తదితరులు పాల్గొన్నారు.



కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓగా బాధ్యతలు తీసుకున్న రాజేష్‌ను, రేయిన్‌బో విష్టాస్ రాక్ గార్డెన్, మధుసూదనరెడ్డి, రామ్, ప్రమోద్ రెడ్డి కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి, శుభాకాంక్షలు తెలిపారు.
నవతెలంగాణ-కూకట్‌పల్లి

ధర్మబిక్షం గౌడ్ సేవలు మరువలేనివి



- **సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఈ.ఉమామహేష్**

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

స్వతంత్ర సమరయోధులు, తెలంగాణ సాయుధ పోరాట వీరులు, నల్లగొండ పార్లమెంట్ సభ్యులు అమరుడు కామ్రేడ్ ధర్మబిక్షం గౌడ్ సేవలు మరువలేనివని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఈ.ఉమామహేష్ అన్నారు. శనివారం ఆయన 103వ జయంతి పురస్కరించుకొని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధి, జగద్గిరిగుట్ట సీపీఐ కార్యాలయ ఆవరణలో పార్టీ శ్రేణులతో కలిసి స్వర్గీయ ధర్మబిక్షం చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ కోసం ఎన్నో త్యాగాలు చేసి, జైలుజీవితం గడిపిన మహానుభావుడని కొనియాడారు. అదేవిధంగా అనేక పర్యాయాలు శాసనసభ సభ్యులుగా, పార్లమెంటు సభ్యులుగా గెలుపొంది నల్గొండ ప్రజలకు, తెలంగాణ ప్రజలకు అనేక సేవలు చేశారన్నారు. ఆయనకు మన జగద్గిరిగుట్ట ప్రాంతానికి అవినాభావ సంబంధం ఉండేదని రాష్ట్రంలో ఈ ప్రాంతంలో జరిగిన భూ పోరాటాలలో అనేకసార్లు పాల్గొని ప్రజలకు వేలాది ఎకరాలను పంచడంలో ప్రముఖపాత్ర వహించినటువంటి గొప్ప వ్యక్తి ధర్మబిక్షం గౌడ్ అని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కల్లుగీత కార్మికులకు ప్రత్యేక వ్యవస్థ ఉండాలని పోరాటం చేసి కల్లుగీత కార్మిక సంఘాన్ని ఏర్పాటు చేశారన్నారు. అలాంటి మహానుభావుడి విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పైన నిలకోల్పాలని అదేవిధంగా వారి జయంతి, వర్ధంతులను ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని ఈ సందర్భంగా కోరారు. గుట్ట శాఖ కార్యదర్శి సహదేవరెడ్డి అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్షులు వి.హరినాథ్ రావు, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ఉపాధ్యక్షులు చర్లపల్లి రాములు, శాఖ సహాయ కార్యదర్శి రాజు, నాయకులు ఇమామ్, నారాయణ, చంద్రయ్య, వెంకటేష్ రెడ్డి, నరసింహులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

బంజారాలు సంచార జీవనం వదిలి స్థిర నివాసాలుగా ఏర్పడాలి



- **గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎం ధర్మ నాయక్, ఆర్.శ్రీరాం నాయక్‌లు**

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

బంజారాలు సంచార జీవనం వదిలి స్థిర నివాసాలుగా తండాలను ఏర్పాటు చేసుకోవాలని గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎం ధర్మ నాయక్, ఆర్ శ్రీరాం నాయక్‌లు అన్నారు. శ్రీ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి సందర్భంగా శుక్రవారం కూకట్‌పల్లిలో తెలంగాణ గిరిజన సంఘం మేడ్చల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వారితో పాటు కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కేపీహెచ్‌బీ కాలనీ రమ్య గ్రౌండ్ నుంచి టెంపుల్ బస్ స్టాప్, రోడ్ నెంబర్ 2 జేఎన్‌టీయూ, ఫోరం మాల్ మీదుగా ఫిఫ్త్ ఫేస్ కమ్యూనిటీ హాల్ వరకు వందలాదిమంది గిరిజనులు జెండాలు చేతబట్టి నినాదాలు చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బంజారాలు ఆరాధించే సంత్ సేవాలాల్ మహారాజ్ ఆంధ్రప్రదేశ్ అనంతపురం జిల్లా సేవా గడ్‌లో పుట్టి మహారాష్ట్ర పోరియా గడ్‌లో అమరుడయ్యారని తెలిపారు. దేశవ్యాప్తంగా కోట్లాదిమంది బంజారాలు ఉత్సవాలను నిర్వహిస్తారని అన్నారు. అటువంటి మహనీయుని ఆశయాలు సాధించాలంటే ఈ జయంతి సందర్భంగా ప్రతి ఒక్కరు కేంద్ర రాష్ట్ర, ప్రభుత్వాలు గిరిజనులకు ఇచ్చిన హామీలపై పోరాడాలని పిలుపునిచ్చారు. చేవెళ్ల డిక్లరేషన్ పేరుతో గిరిజనులకు 16 రకాల హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిందని వాటిలో ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని విమర్శించారు. సేవాలాల్ జయంతి రోజు జనరల్ హాలిడే ప్రకటించాలని అనేక సంఘాలు డిమాండ్ చేస్తున్న ప్రభుత్వం పెడచెవిన బెడుతూ ఆ రోజు ఇచ్ఛిక సెలవు మాత్రమే ప్రకటించి చేతులు దులుపుకుందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం తక్షణం బంజారా భాషను భారత రాజ్యాంగం 8వ షెడ్యూల్లో చేర్చాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ కూకట్‌పల్లి నియోజకవర్గ మాజీ అధ్యక్షులు సేరి సతీష్ రెడ్డి మాట్లాడుతూ మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 90 శాతం మంది బంజారా గిరిజనులు ఓట్లు వేయడం వల్లనే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగలిగిందని గుర్తు చేశారు. గిరిజనుల సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దగ్గరకు తీసుకెళ్తానని సమస్యలు పరిష్కారం అయ్యేలాగా కృషి చేస్తానన్నారు. వచ్చే ఏడాది జరిగే సేవాలాల్ జయంత్ ఉత్సవాల లోపు కూకట్‌పల్లి నియోజకవర్గంలో సేవాలాల్ మహారాజ్ పేరుతో కమ్యూనిటీ హాల్, అందులోనే గుడిని నిర్మించేందుకు నావంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. భారీ ర్యాలీ అనంతరం నాయకులు సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలవేసి, భోగ్ బందారు కార్యక్రమం నిర్వహించారు.ఏఎంసి డైరెక్టర్ కె ఫణి కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకురాలు రేష్మ, సీపీఐ(ఎం) కూకట్‌పల్లి మండల కార్యదర్శి ఎం.శంకర్, తెలంగాణ గిరిజన సంఘం మేడ్చల్ జిల్లా అధ్యక్ష కార్య దర్శులు జే.శివకుమార్, ఆర్ చిరంజీవి, జిల్లా సహాయ కార్యదర్శి కే కృష్ణా నాయక్, మండల అధ్యక్ష కార్యదర్శులు ఆర్ శ్రీను, పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి పేద ప్రజలకు వరం



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

సీఎం సహాయనిధి పేద ప్రజలకు వరమని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సొంటిరెడ్డి పున్నారెడ్డి అన్నారు. సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కును శనివారం గాజులరామారం డివిజన్ పరిధి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సంబంధిత లబ్ధిదారుడు తిరుపతికి, ఆయన చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేద, మధ్య తరగతి ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తుందని తెలిపారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సారధ్యంలో రాష్ట్రం అన్ని రంగాల్లో ముందుకెళ్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. లబ్ధిదారుడు తిరుపతి మాట్లాడుతూ సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన నిధులు తనకు కష్ట కాలంలో ఎంతో ఉపయోగపడుతున్నాయని కాంగ్రెస్ ప్రభుత్వానికి రుణపడి ఉంటారని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

బాలానగర్ పోలీస్‌స్టేషన్‌ను సందర్శించిన ట్రైనీ ఐపీఎస్‌లు



నవతెలంగాణ-బాలానగర్

సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో శిక్షణలో భాగంగా 2024 బ్యాచ్ ట్రైనీ ఐపీఎస్‌లు శనివారం బాలానగర్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు బాలానగర్ పోలీస్ స్టేషన్‌లో జరుగుతున్న పనులను, వివిధ కేసుల పనితీరును పరిశీలించారు. 2024 ట్రైనీ ఐపీఎస్ బ్యాచ్‌కు చెందిన శశాంత్ ఎన్.ఎం (కర్నాటక), అభిషేక్ షిర్రా (రాజస్థాన్), హుస్సేన్ రియాజ్ (మల్దీవ్స్) లు పోలీస్ స్టేషను సందర్శించిన వారిలో ఉన్నారు. వీరికి బాలానగర్ సీఐ నర్సింహా రాజు ఆధ్వర్యంలో స్వాగతం పలికి సహకరించారు. బాలానగర్ స్టేషన్ పరదిలో పలు అంశాలపై సీఐ నర్సింహా రాజును వారు అడిగి తెలుసుకున్నారు. కానిస్టేబుల్ నుంచి స్టేషన్ హౌజ్ ఆఫీసర్ వరకు నిర్వర్తించే విధులను ఆయన ట్రైనీ ఐపీఎస్‌లకు వివరించారు. అంతేకాక ఎఫ్ఐఆర్ నమోదు, నిందితుల రిమాండ్, చార్జిషీట్ దాఖలు, కేసుల దర్యాప్తుతో పాటు విధుల్లో పాటించాల్సిన నియమ నిబంధనలపై బాలానగర్ సిఐ నర్సింహా రాజు వారికి సవివరంగా వివరించారు. ఇందులో సీఐ నర్సింహా రాజుతో పాటు ఎస్ఐలు రాంనారాయణ్, హాజీ మియా, సరళ, ఏఎస్ఐలు ఆంజనేయులు, ప్రభాకర్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పర్యటనను జయప్రదం చేయాలి



- **సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఈ.ఉమామహేష్ పిలుపు**

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ్యులు కామ్రేడ్ కూనంనేని సాంబశివరావు కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి మేడ్చల్ జిల్లా కౌన్సిల్, కార్యవర్గ సమావేశాల సందర్భంగా.. వస్తున్న పర్యటనను సీపీఐ ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఈ ఉమా మహేష్ పిలుపునిచ్చారు. ఈ మేరకు శనివారం గాంధీనగర్ ఏఐటీయూసీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశానికి మేడ్చల్ జిల్లా సీపీఐ కార్యవర్గ సభ్యులు, కౌన్సిల్ సభ్యులు, మండల కార్యదర్శులు పాల్గొని భవిష్యత్తులో పార్టీ నిర్మాణంపైన చర్చిస్తారన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, కబ్జా కు గురవుతున్నటువంటి ప్రభుత్వ భూములు, చెరువులు వాటి పరిరక్షణ కొరకు ఏర్పడినటువంటి హైడ్రా పని తీరు పైన కూడా చర్చిస్తారని అన్నారు. జిల్లాతో పాటు కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో పార్టీ బలోపేతం కోసం చర్చలు ఉంటాయని కుదిరితే నియోజకవర్గంలో కబ్జాలకు గురవుతున్నటువంటి ప్రభుత్వ భూములను ప్రభుత్వ చెరువులను సందర్శిస్తారని తెలిపారు. ముఖ్యంగా పరికిచెరువును గాజులరామారంలో ప్రాంతంలో అన్యాక్రాంతమవుతున్నటువంటి స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ భూములను పరిశీస్తారని తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వం కబ్జాదారులకు సహకరిస్తూ పేదవాళ్ల గుడిసె లేస్తే మాత్రం తొలగిస్తున్నారని పేర్కొన్నారు. రాబోవు రోజుల్లో గతంలో గుడిసెలు వేసుకున్నటువంటి పేదవాళ్ళందర్నీ సమీకరించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం సానుకూలంగా స్పందించకపోతే వేలాదిమంది ఇండ్లు లేని వాళ్లను సమీకరించి ఇక్కడి నుంచి పాదయాత్రగా హైకోర్టుకు వెళ్లి.. అక్కడే ప్రజలందరి తరఫున న్యాయమూర్తులకు ఇక్కడ జరుగుతున్నటువంటి కబ్జాలను తెలియజేస్తామన్నారు. ఈ సందర్భంగా అనేక అంశాల పైన కూడా చర్చలు జరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉజ్జిని హరినాథ్ రావు, జిల్లా కౌన్సిల్ సభ్యులు పి.నరసయ్య, శాఖ కార్యదర్శి ఎండీ.యాకూబ్, నాయకులు కుమార్, పూర్ణచందర్, హమాలీ కార్మికులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి పేదలకు వరం



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరమని కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్‌చార్జి బండి రమేష్ అన్నారు. కూకట్‌పల్లి నియోజక వర్గం వివేక్ నగర్‌లో నివాసం ఉండే గైక్వాడ్ లక్ష్మణ్ లివర్ ఇన్ఫెక్షన్ వలన అత్తాపూర్‌లోని జోయి హాస్పిటల్‌లో చేరి చికిత్స చేయించుకున్నారు. వారు కోలుకున్న తరువాత వారు కూకట్‌పల్లిలోని కార్యాలయంలో సంప్రదించగా.. వారికి బండి రమేష్ ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేయించారు. వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ.1,25,000 లు మంజూరు అయ్యాయి. అట్టి చెక్కును గొట్టిముక్కల వెంకటేశ్వరరావు కార్యాలయంలో గైక్వాడ్ లక్ష్మణ్‌కి అందజేశారు. ఈ సందర్భంగా గైక్వాడ్ లక్ష్మణ్ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, బండి రమేష్ కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టుముక్కల వెంకటేశ్వర రావు కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పుష్ప రెడ్డి, లక్ష్మయ్య, రమణ, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా దత్తాత్రేయ స్వామి విగ్రహ ప్రతిష్ట..

కూకట్‌పల్లి/బాలానగర్ : కూకట్‌పల్లి, భరత్ నగర్ కాలనీ హరిహర క్షేత్రంలో, శనివారం దత్తాత్రేయ స్వామి వారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం, వేద బ్రాహ్మణుల మంత్రోచ్చారణల మధ్య అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. విగ్రహ ప్రతిష్ట సందర్భంగా.. ఆలయంలో హెూమం భక్తులకు అన్నదానం కార్యక్రమాలు నిర్వహించారు. తరచూ ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహి స్తున్న నిర్వాహకుడు, ఆలయ కమిటీ చైర్మెన్ పట్లోళ్ల నాగిరెడ్డిని రమేష్ అభినందించారు. తన వంతుగా ఆల య అభివృద్ధికి, నిర్మాణానికి రూ.50 వేలు ఇవ్వనున్నట్టు బండి రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి సత్యం శ్రీరంగం, మార్కెట్ కమిటీ చైర్మెన్ పుష్ప రెడ్డి, సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు, సాధు ప్రతాప్ రెడ్డి, తూము మనోజ్, లక్ష్మయ్య, డివిజన్ ప్రెసిడెంట్ కృష్ణ రాజ్‌పుత్, ఆలయ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.



నేడు విద్యుత్ అంతరాయం

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

సమ్మర్ యాక్షన్ ప్లాన్ మరమ్మతుల కారణంగా 11 కెవి ఫేజ్ 5 ఫీడర్ జెడిఎం ఎస్ఎస్ 2 నుంచి ఉదయం 10.00 నుంచి 13.00, 13.30 నుంచి 16.30 గంటలకు (5వ దశ పారిశ్రామిక ప్రాంతానికి విద్యుత్ సరఫరా లేదు) విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని, ఈ అంతరాయనికి ప్రజలు సహకరించాలని షాపూర్ నగర్ విద్యుత్ శాఖ ఏఈ కృష్ణ తెలిపారు.



వృక్షార్చన పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-కూకట్‌పల్లి

ఫిబ్రవరి 17న బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి, కే.చంద్రశేఖర్ రావు జన్మదినం సందర్భంగా.. కూకట్‌పల్లి ఎమ్మెల్యే, మాధవరం కృష్ణారావు, వృక్షార్చన పోస్టర్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో శ్యామల రాజు, హైదర్ నగర్ డివిజన్ సుబ్బరాజు, మియాపూర్ డివిజన్ శ్రీనివాస్, రోజా, శేరిలింగంపల్లి డివిజన్ రవి యాదవ్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

సాయి బాబా ఆలయంలో ప్రత్యేక పూజలో ఎమ్మెల్యే..

కూకట్‌పల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం దగ్గర ఉన్న, షిర్డీ సాయి బాబా దేవాలయంలో సాయి బాబాను కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమములో కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, టి. సంతోష్, ప్రభాకర్, విష్ణు తదితరులు ఉన్నారు.



సంత్ సేవాలాల్ 286వ జయంతి వేడుకలు



కూకట్‌పల్లిలో..

నవతెలంగాణ-కూకట్ పల్లి

దేశం గర్వించదగ్గ గొప్ప ఆధ్యాత్మికవేత్త, సంఘ సేవకులు, బంజారా,లంబాడాల ఆరాధ్యదైవం శ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహరాజ్ 286వ జయంతి సందర్భంగా.. ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని పీజేఆర్ నగర్‌లో జరిగిన జయంతి వేడుకల్లో, కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్‌తో కలిసి ముఖ్యఅతిథిగా పీఏసీ చైర్మెన్ ఆరెకపూడి గాంధీ పాల్గొని, ప్రత్యేక పూజలు చేశారు. అనం తరం బంజారా, లంబాడాల ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ ఆ మహనీయుడు చూపిన ఆదర్శమార్గంలో మానవ శ్రేయస్సు కోసం మనందరం కృషి చేయాలన్నారు. భారత సాంస్కృతి సంప్రదాయాలను కాపాడిన మహనీయులు సేవాలాల్ మహరాజ్, దేశం పట్ల ధర్మం పట్ల ఆయన ఎన్నో సేవలుచేసారని కొనియాడారు. గిరిజనుల అభ్యున్నతి కోసం ఎంతగానో కృషి చేశారని అన్నారు.సేవాలాల్ మహరాజ్ మానవ మాతృడు కాదు అని, దైవంశ సంభుతులని అన్నారు. గిరిజనులు మంచి చదువులు చదువుకొని అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని ఆశించిన మహానుభావుడని పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, మహిళలు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

బాలానగర్ : కూకట్‌పల్లి నియోజకవర్గం మూసాపేట సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలోని శోభన కాలనీ రోడ్ నెంబర్ 8లో సేవాలాల్ బంజారా సేవా సమితి ఆధ్వర్యంలో.. శనివారం ఏర్పాటు చేసిన సంత్ సేవాలాల్ 286వ మహారాజ్ జయంతి ఉత్సవాలకు కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సేవాలాల్ జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయమని, ఆయన బోధనలు ప్రతి ఒక్కరికి అనుసరణీయమన్నారు. ఈ మేరకు ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బంజారా సోదరులు, కుల పెద్దలు పాల్గొన్నారు.



బాలానగర్‌లో..

జగద్గిరిగుట్ట: శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జీవిత సందేశాలు సమాజానికి మార్గదర్శకమని జగద్గిరిగుట్ట డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్ అన్నారు. శనివారం సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి సందర్భంగా జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలో జరిగిన జయంతి ఉత్సవాల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూసేవాలాల్ మహారాజ్ బోధనలు ఆదివాసీ, గిరిజన సమాజ అభ్యున్నతికి తోడ్పడటమే కాకుండా, సమానత్వానికి ప్రాధాన్యతనిచ్చాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు లక్ష్మీ నాయక్, తారా సింగ్, సునీత భాయి, వెంకటేష్, మనోజ్ సింగ్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

కేపీహెచ్‌బీ: బంజారాల సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షించాలనీ జేఎన్‌టీయూ ప్రొటెక్షన్ ఫోర్స్ నాయకులు రాహుల్ నాయక్ అన్నారు. శ్రీశ్రీశ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ 286 వ జయంతి సందర్భంగాజేఎన్‌టీయూ ప్రొటెక్షన్ ఫోర్స్ ఆధ్వర్యంలో.. శనివారం జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయంలో స్టూడెంట్స్ ప్రొటెక్షన్ ఫోరం, జేఎన్‌టీయూ ప్రొటెక్షన్ ఫోర్స్ ఆధ్వర్యంలో.. జేఎన్‌టీయూ క్యాంటీన్ వద్ద శ్రీశ్రీశ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం శోభాయాత్ర, భోగ్ బండార్, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జేఎన్‌టీయూ ప్రొటెక్షన్ ఫోర్స్ నాయకులు రాహుల్ నాయక్ మాట్లాడుతూ సంత్ శ్రీ సేవాలాల్ కేవలం బంజారాలకే కాదు హిందూ ధర్మాన్ని ఆచ రిస్తూ జీవిస్తున్న అందరికీ ఆదర్శప్రాయమన్నారు. బంజారాల ఆచార వ్యవహారాలను కాపాడుతూ సనాతన ధర్మాన్ని పరిరక్షించే బాధ్యతను నాడు సంత్ సేవాలాల్ తీసుకున్న కారణంగానే ఈరోజు వరకు బంజారా జాతి లోపల ఎటువంటి కన్వర్షన్స్ మత మార్పిడులు జరగకుండా ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమం లో అధ్యాపకులు ఆంజనేయ ప్రసాద్, మెకానికల్ విభాగాధిపతి రాంజీ, అడిషనల్ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స సమ్ములాల్, కాంట్రాక్ట్ అధ్యాపకులు సురేష్ నాయక్, బాలకృష్ణ, శివకుమార్, శివారెడ్డి విద్యార్థులు సాగర్ నాయక్, దుర్గాప్రసాద్, నితిన్, తదితరులు పాల్గొన్నారు.



జగద్గిరిగుట్టలో..



కేపీహెచ్‌బీలో..

సెయింట్ పీటర్స్ ఇంజినీరింగ్ కళాశాలలో స్పెక్ ఫెస్ట్



నవతెలంగాణ-మేడ్చల్

మైసమ్మ గూడలోని సెయింట్ పీటర్స్ ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం స్పెక్ ఫెస్ట్ 2025ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంటర్ ప్రెన్యూర్ విభాగాన్ని ప్రారంభించారు. ప్రతి విద్యార్థి ఒక ఎంటర్ ప్రెన్యూర్‌గా ఎదగాలని ఆకాంక్షిచారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐబీఎం డెలివరీ ప్రాజెక్ట్ మేనేజర్, సుకన్తో మహంతి హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థుల్లో టెక్నికల్ నైపుణ్యాలు దాగి ఉన్నాయని వాటిని వినియోగించుకోవాలని తెలిపారు ప్రస్తుత రోజుల్లో ఉన్న టెక్నాలజీతో విద్యార్థులు ముందుకు వెళ్లాలని సూచించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సైబర్ సెక్యూరిటీ, ఐఓటి, బ్లాక్ చైన్, డాటా సైన్స్ వాటిని గురించి విద్యార్థులకు వివరించారు. అనంతరం ప్రిన్సిపాల్ డా.కె. శ్రీలత మాట్లాడుతూ విద్యార్థుల ఆలోచనలకు కార్య రూపం దాల్చడానికి ఇది చక్కటి అవకాశం అని పేర్కొన్నారు. ఇలాంటి టెక్నికల్ ఫెస్ట్‌లను కళాశాల యాజమాన్యం ముందుండి ప్రోత్సహిస్తుందని విద్యార్థులు ఇలాంటి అవకాశాలను వినియోగించుకొవాలని సూచించారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రెటరీ టివి.రెడ్డి మాట్లాడుతూ స్పెక్ ఫెస్ట్ 2025లో రిజిస్ట్రేషన్ అయిన విద్యార్థులను అభినందించారు. ఇలాంటి టెక్ ఫెస్ట్‌లలో పాల్గొనడం ద్వారా విద్యార్థుల్లోని నైపుణ్యాలను ప్రదర్శించడానికి ఒక వేదిక ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకాడమిక్ డైరెక్టర్ సరోజ రెడ్డి, అడ్మినిస్ట్రేటర్ డైరెక్టర్ అనురాగ్, పిఆర్ఓ రవి సుధాకర్, వివిధ విభాగాధిపతులు అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్వీ క్యాలెండర్ విడుదల



నవతెలంగాణ-ఓయూ
బీఆర్ఎస్వీ నూతన సంవత్సర క్యాలెండర్‌ను మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి, మాజీ తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్, మాజీ ఎస్సీ, ఎస్టీ కమీషన్ చైర్మెన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ శనివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

బోరబండలో సంత్ సేవాలాల్ జయంతి వేడుకలు



నవతెలంగాణ-జూబ్లీహిల్స్
బోరాబండ డివిజన్‌లో 286వ సంత్ సేవాలాల్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్సార్ నగర్ ఏసీపీ వెంకటరమణ, ఎస్టీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి వాంకడోత్ కుమార్ పవార్, బీజేపీ కన్వీనర్ గంగరాజు, బోర్ బండి ఇన్‌స్పెక్టర్ వీరశేఖర్, డివిజన్ అధ్యక్షులు కొత్త వెంకటేష్, రహమత్ నగర్ డివిజన్ అధ్యక్షులు లక్ష్మణ్, షర్మిల జాదవ్, సతీష్ చారి ఓబీసీ మోర్చా కార్యదర్శి, బీజేవైఎం కార్యదర్శి గణేష్ రెడ్డి, కౌన్సిల్ మెంబెర్స్ శరణ్ రెడ్డి, విజయ్, చంద్ర మోహన్, రవి పవార్, రాజు రాథోడ్, గోపాల్ పవార్ సోంలా తదితరులు పాల్గొన్నారు.

అమీర్‌పేట్‌లో సేవాలాల్ జయంతి వేడుకలు



నవతెలంగాణ-జూబ్లీహిల్స్/అమీర్‌పేట్
బంజారా జాతి ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయులు సంత్ సేవాలాల్ అని, మాజీమంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శనివారం అమీర్‌పేట్ డివిజన్‌లోని బాపూనగర్‌లో నిర్వహించిన సేవాలాల్ 286వ జయంతి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సేవాలాల్ చిత్రపటం వద్ద నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గిరిజనులకు దశ దిశను బోధిస్తూ సన్మార్గంలో నడిపించేందుకు కృషి చేశారని పేర్కొన్నారు. జంతు బలిని తీవ్రంగా వ్యతిరేకించారని చెప్పారు. ధర్మ ప్రచారం, ఆర్థిక సంస్కరణలు, మత మార్పిడులను అరికట్టారని తెలిపారు. అటువంటి గొప్ప వ్యక్తి జన్మదిన వేడుకలను పండుగ మాదిరిగా జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ అమీర్‌పేట్ డివిజన్ ప్రధాన కార్యదర్శి నామన సంతోష్ మణి కుమార్, నాయకులు అశోక్ యాదవ్, కూతురు నర్సింహ, శేఖర్, ప్రకాష్ గౌడ్, బలరాం, నిర్వహకులు హరిసింగ్, గోపిలాల్ చౌహాన్ తదితరులు పాల్గొన్నారు.

నిమ్స్‌లో అరుదైన వ్యాధులపై సెన్సిటైజేషన్ వర్క్‌షాప్



నవతెలంగాణ-సిటీబ్యూరో
కేర్ ఫర్ రేర్ : టుగెదర్ వుయ్ విన్' అనే పేరుతో అరుదైన వ్యాధులపై సెన్సిటైజేషన్ వర్క్‌షాప్‌ను హైదరాబాద్ పంజాగుట్ట నిజాం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (నిమ్స్), హైదరాబాద్‌లోని సెంటర్ ఫర్ డీఎన్ఏ ఫింగర్‌ప్రింటింగ్ అండ్ డయాగ్నస్టిక్స్ (సీడీఎఫ్‌డీ) సహకారంతో శనివారం నిర్వహించారు. ఈ వర్క్‌షాప్‌ను నిమ్స్‌లోని ఆడిటోరియంలో నిమ్స్-సీడీఎఫ్‌డీ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ రేర్ డిసీజెస్, భారత ప్రభుత్వ ఆరోగ్య అండ్ కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ నేషనల్ పాలసీ ఫర్ రేర్ డిసీజెస్ (ఎన్‌పీఆర్‌డీ) చొరవ ఆధ్వర్యంలో నిర్వహించారు. వర్క్‌షాప్ ప్రాథమిక లక్ష్యం అరుదైన వ్యాధులకు రోగనిర్ధారణ పద్ధతులు, చికిత్స ఎంపికలు, నివారణ వ్యూహాల గురించి అవగాహన కల్పించడం, సమాచారాన్ని వ్యాప్తి చేయడం. ఈ వర్క్‌షాప్‌లో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ వైద్య కళాశాలల నుంచి పీడియాట్రిక్స్, ప్రసూతి-గైనకాలజీ విభాగాల నుంచి నామినేట్ చేయబడిన అధ్యాపకులు పాల్గొన్నారు. మొత్తం సుమారు 100 మంది వైద్యులు (70 మంది నామినేట్ చేయబడిన ప్రతినిధులు, దాదాపు 30 మంది స్పీకర్లు/ఛైర్‌పర్సన్‌లు) ఈ విద్యా చర్చల్లో పాల్గొన్నారు. నిమ్స్ డైరెక్టర్, సీనియర్ ప్రొఫెసర్ డాక్టర్ ఎన్.బీరప్ప ముఖ్య అతిథిగా, డీన్, సీనియర్ ప్రొఫెసర్ డాక్టర్ లిజా రాజశేఖర్ ప్రారంభ కార్యక్రమానికి గౌరవ అతిథిగా హాజరయ్యారు. అరుదైన వ్యాధులతో బాధపడుతున్న రోగులకు సాధ్యమైనంత ఉత్తమమైన సంరక్షణను అందించడానికి, సమాజంలోని అన్ని వర్గాల రోగులకు అందుబాటులో, సరసమైన ధరలకు అందించడానికి నిమ్స్ నిబద్ధతను డైరెక్టర్ నొక్కి చెప్పారు. అరుదైన వ్యాధుల గురించి అవగాహన కల్పించడానికి ఇలాంటి సెన్సిటైజేషన్ వర్క్‌షాప్‌లను నిర్వహించడం ప్రాముఖ్యతను డీన్ హైలైట్ చేశారు. సీడీఎఫ్‌డీ డయాగ్నస్టిక్స్ విభాగం అధిపతి, నిమ్స్-సీడీఎఫ్‌డీ నోడల్ ఆఫీసర్ డాక్టర్ అశ్విన్ దలాల్, ఎన్‌పీఆర్‌డీ కింద అరుదైన వ్యాధి రోగుల నిర్వహణ, సంరక్షణ కోసం ఆర్థిక సహాయం అందించినందుకు కతజ్ఞతలు తెలిపారు. డబ్ల్యూహెచ్ఓ అరుదైన వ్యాధుల అధికారిణి, భారత ప్రభుత్వ ఎంహెచ్ఎఫ్‌డబ్ల్యూ ప్రతినిధి డాక్టర్ ఆస్తా చుగ్ ఎన్‌పీఆర్‌డీ లక్ష్యాలు, నిబంధనలను వివరించారు. నిమ్స్‌లోని మెడికల్ జెనెటిక్స్ విభాగం ప్రొఫెసర్, నిమ్స్-సీడీఎఫ్‌డీ అరుదైన వ్యాధుల సీఓఈ కమిటీ సభ్య-కార్యదర్శి డాక్టర్ ప్రజ్ఞా రంగనాథ్, ఎన్‌పీఆర్‌డీ చొరవ కింద నిమ్స్-సీడీఎఫ్‌డీ సీఓఈలో చేపడుతున్న కార్యకలాపాల అవలోకనాన్ని, ఈ పథకం కింద రోగి లబ్ధిదారుల సారాంశాన్ని అందించారు. నిమ్స్‌లోని మెడికల్ జెనెటిక్స్ విభాగం ప్రొఫెసర్, ఇన్‌చార్జి హెడ్ డాక్టర్ షగున్ అగర్వాల్ ఈ విభాగం సాధించిన విజయాలను వివరించారు.

సీపీఎం రాష్ట్ర కార్యదర్శికి సత్కారం



నవతెలంగాణ-ఓయూ
సీపీఐ(ఎం) రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఇటీవల ఎన్నికైన జాన్ వెస్లీకి శనివారం ఉస్మానియా యూనివర్సిటీలో జరుగుతున్న తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యామ్నాయ రాజకీయాల భవిష్యత్తుపై అనే అంశంపై చర్చ" కార్యక్రమంలో పాల్గొన్న ఆయనను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో రీసెర్చ్ స్కాలర్స్, వివిధ విద్యార్థి సంఘాల నాయకులు గోపాల్ దాస్ హరినాథ్, తాళ్ల అజయ్, లెనిన్, వలిగొండ నర్సింహ, పోతరాజు రాము, కార్యక్రమ



నిర్వాహకులు ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.ఎల్ మూర్తి పాల్గొన్నారు.

జాన్ వెస్లీకి కాంట్రాక్టు ఉద్యోగుల సత్కారం

మొదటి సారి ఒక దళితుడైన జాన్ వెస్లీ సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన సందర్భంగా శనివారం ఓయూలో కాంట్రాక్టు ఉద్యోగులు ఆయనకు శాలువతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ విద్యార్థి సంఘాల నాయకులు, ప్రొఫెసర్స్, తెలంగాణా రాష్ట్ర విశ్వవిద్యాలయాల నాన్ టీచింగ్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జేఏసీ చైర్మెన్ సూర్యచందర్, అధ్యక్షుడు కట్టా వెంకటేష్, ప్రధానకార్యదర్శి యస్.అరుణ్ కుమార్, ఉపేందర్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.ఎల్.మూర్తి, రవినాయక్, డీఎస్ఓ నాయకులు బద్రి, వివిధ విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ప్రజల సమస్యలుపై పోరాటం

- ముప్పిడి నవీన్ కుమార్ మాదిగ



నవతెలంగాణ-కంటోన్మెంట్
ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొని వాటి సమస్య పరిష్కారం కోసం పాలకవర్గం దృష్టికి తీసుకెళ్లి వాటిని పరిష్కరించడమే తమ దళిత చైతన్య సంఘం ప్రధాన లక్ష్యమని, అదే తమ ఎజెండా అని సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు ముప్పిడి నవీన్ కుమార్ మాదిగ స్పష్టం చేశారు. చైతన్య సంఘం ఏర్పాటు అయి ఎనిమిది ఏండ్లు పూర్తయిన సందర్భంగా ఆయన శనివారం మీడియాతో మాట్లాడారు. అనేక సమస్యలతో పేద ప్రజలు ఇబ్బందులకు పడుతున్నారని, ఆ సమస్యల పరిష్కారం కోసమే ఇకపై దళిత చైతన్య సంఘం దృష్టి పెడుతుందని నవీన్ మాదిగ తెలిపారు. రాష్ట్రంలోని దళితను ఏకం చేయడంతో పాటు అన్ని వర్గాల పేదలకు తాము అండగా ఉంటామని చెప్పారు. ప్రజలు ఏ సమస్య ఉన్న తమ సంఘం దృష్టికి తీసుకువస్తే అది పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తామన్నారు. ప్రజల సమస్యలను పాలకవర్గం, అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటిని పరిష్కరిస్తామని తెలిపారు. ముఖ్యంగా నగరంలో పేద ప్రజలు మంచినీటి, డ్రయినేజీ సమస్యతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఈ ఎండాకాలంలో హైదరాబాద్ మంచినీటి కొరత ఎక్కువగా ఉంటుందని రాష్ట్ర ప్రభుత్వం ముందుగానే గుర్తించి తగిన ఏర్పాట్లు చేయాలని నవీన్ కుమార్ కోరారు.

నేడే ఉచిత చీరల పంపిణీ
సేవా కార్యక్రమంలో భాగంగా ఆదివారం బల్కంపేట ఎల్లమ్మ ఆలయంలో ముప్పిడి నవీన్ కుమార్ మాదిగ ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం పేద మహిళలకు 101 చీరలను పంపిణీ చేయనున్నారు.

ప్రజా పాలన ప్రభుత్వంలో గిరిజనులకు పెద్దపీట

- మంత్రి సీతక్క



నవతెలంగాణ-బంజారాహిల్స్
ప్రజాపాలన ప్రభుత్వంలో గిరిజన సంక్షేమనికి కట్టుబడి పనిచేస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన ప్రత్యేక చొరవ తీసుకొని అభివృద్ధి ఫలాలు అందించాలనే లక్ష్యంతో పని చేస్తున్నట్లు మంత్రి సీతక్క తెలిపారు. శనివారం బంజారా భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మంత్రి సీతక్క, ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, పార్లమెంటు సభ్యులు బలరాం నాయక్, మాజీ రాజ్యసభ సభ్యులు వి హనుమంతరావు, మాజీ ఎమ్మెల్సీ రాములతో పాటు ఖైరతాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పి విజయ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజల్లో మంత్రి పాల్గొని సేవలాల్ చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించారు.

చిన్నారుల చిరునవ్వులనూ వెలకట్టలేం

- నందమూరి బాలకృష్ణ





ఎన్ని కోట్లు వేచించిన చిన్నారుల చిరునవ్వులను వెలకట్టలేమని, వారికి దుఃఖాన్ని కలిగించే విషయాల నుంచి దూరంగా ఉంచాలని నందమూరి బాలకృష్ణ అన్నారు. బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్, రీసెర్చి ఇన్‌స్టిట్యూట్‌లో సరికొత్త పీడియాట్రిక్ ఐసీయూ వార్డును సంస్థ చైర్మెన్ నందమూరి బాలకృష్ణ ప్రారంభించారు. శనివారం బంజారాహిల్స్‌లో జరిగిన ప్రత్యేక కార్యక్రమనికి ముక్య అతిథిగా హాజరైన ఆయన పేదవారైన చిన్నారుకు చికిత్స కోసం ఆర్థిక సహాయం అందిస్తారనీ ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చిన్నారులకు విద్య, వైద్యం అందించడం ఎంతో అవసరం అన్నారు. చిన్నారులకు క్యాన్సర్ వస్తే మొత్తం కుటుంబం తల్లడిల్లి పోతుందని అలాంటి వారికి అవసరమైన అత్యాధునిక చికిత్స అందించడంలో హాస్పిటల్ ఎల్లవేళలా ముందంజలో ఉందని వివరించారు. 12 పడకలతో ప్రారంభమైన పీడియాట్రిక్ వార్డుల నేడు 120 పడకల వరకూ పెంచడం జరిగిందని చెప్పారు. సాధారణ కీమోథెరపీ నుంచి అత్యాధునిక బీయంటీ సదుపాయం వరకూ నేడు హాస్పిటల్‌లో అందుబాటులోనికి తీసుకొని వచ్చామని, షుమారు 200 వందలకుపైగా బీయంటీ చికిత్సలు క్యాన్సర్‌తో పోరాడుతున్న చిన్నారులకు అందించామని వివరించారు. నానాటికీ పెరుగుతున్న రోగుల సంఖ్యను దృష్టిలో ఉంచుకొని హాస్పిటల్‌ను విస్తరిస్తున్నామని తెలిపారు. త్వరలోనే ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంతంలో సరికొత్త హాస్పిటల్ నిర్మాణాన్ని ప్రారంభింస్తున్నామని వెల్లడించారు. నేడు హాస్పిటల్‌లో ప్రారంభించిన చిన్నారుల ప్రత్యేక నిధి అవసరాన్ని ప్రస్థావిస్తూ నానాటికీ పెరుగుతున్న చిన్నారుల క్యాన్సర్ కేసులను దృష్టిలో ఉంచుకొని ఈ ప్రత్యేక నిధిని ప్రారంభిస్తున్నామని చెప్పారు. దాతలు ఈ నిధికి తోడ్పాటు అందించి తద్వారా చికిత్స కోసం ఎదురుచూస్తున్న చిన్నారులకు సహయం అందించాలని విజ్ఞప్తి చేశారు. పీడియాట్రిక్ ఆంకాలజిస్టు డా.వీరేంద్ర పాటిల్ మాట్లాడుతూ.. ప్రపంచ చిన్నారుల క్యాన్సర్ రోజు ప్రత్యేకతను వివరించారు. ప్రపంచ చిన్నారుల క్యాన్సర్ 2025 థీమ్‌ను ప్రస్థావిస్తూ క్యాన్సర్‌పై పోరాడుతున్న చిన్నారులు ఎదుర్కొంటున్న ఛాలెంజ్‌లను, వాటికి అవసరమైన పరిష్కారాలను అందరూ కలసి చూపించాల్సిన అవసరాన్ని ప్రస్తావించారు. అనంతరం బాలకృష్ణ చిన్నారులతో ఆటలు ఆడుతూ.. వారితో వారి తల్లితండ్రులతో సెల్ఫీలు దిగారు. ఈ కార్యక్రమాలలో ట్రస్ట్ బోర్డు సభ్యులు జేయస్ఆర్ ప్రసాద్, సీఈఓ డా.కె కృష్ణయ్య, ఎండీ డా.టీయస్ రావు, ఎమ్మెస్ డా.ఫణి కోటేశ్వరరావు, మెడికల్ ఆంకాలజీ విభాగాధిపతి, డా.సెంథిల్ రాజప్ప, ఇతర వైద్యులు, వైద్య సిబ్బంది, పారామెడికల్ నర్సింగ్ సిబ్బంది, క్యాన్సర్ చికిత్స పొందుతున్న చిన్నారులు, తల్లితండ్రులు, ఇతరులు పాల్గొన్నారు.

అఖండ నుంచి డాకూ మహారాజ్ వరకు సంగీత విజయాలందించిన ప్రముఖ సంగీత దర్శకుడు ఎస్ఎస్ తమన్‌కు శనివారం నందమూరి బాలకృష్ణ రెండు కోట్లు విలువ చేసే కారును బహుమతిగా అందజేశారు.
నవతెలంగాణ-బంజారాహిల్స్



ఓయూలో వాలీబాల్ టోర్నమెంట్



నవతెలంగాణ-ఓయూ
బీఆర్ఎస్ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు పుట్టినరోజు సందర్భంగా బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు జిల్లా నాగయ్య శనివారం సైన్స్ కాలేజ్ గ్రౌండ్‌లో వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి, తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే డా.గాదరి కిశోర్ కుమార్‌లు వాలీబాల్ పోటీలకు హాజరైన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేషన్ చైర్మెన్లు ఎర్రోళ్ల శ్రీనివాస్, చిరుమల్ల రాకేష్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఒంటెద్దు నరసింహ రెడ్డి, నంద్యాల దయాకర్ రెడ్డి, నేవూరి ధర్మేందర్ రెడ్డి, పల్లా ప్రవీణ్ రెడ్డి, వల్లమల్ల కృష్ణ, తొట్ల స్వామి యాదవ్, మంద సురేష్, పడాల సతీష్, కడారి స్వామి యాదవ్, టైగర్ రఘురాం, జంగం అవినాష్, గదరాజు చందు, వేల్పు కొండ వెంకట్, నవీన్ గౌడ్, జంగయ్య, మిథున్ ప్రసాద్, నాగారం ప్రశాంత్, వెంకట్, ఉస్మానియా యూనివర్సిటీ బీఆర్ఎస్వీ నాయకులు విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులు ఈ వాలీబాల్ పోటీల్లో పాల్గొనాలని జిల్లా నాగయ్య కోరారు.

సేవాలాల్ గుడిని సందర్శించిన కోట నీలిమా



నవతెలంగాణ-బేగంపేట్
సంత్ సేవాలాల్ మహరాజ్ 286వ జయంతి సందర్భంగా సనత్‌నగర్ నియోజకవర్గంలోని అమీరుపేట్ డివిజన్‌లో గల బాపూనగర్‌లోని సేవాలాల్ మహరాజ్ గుడిని శనివారం కాంగ్రెస్ సనత్‌నగర్ ఇన్‌చార్జి డా.కోట నీలిమ సందర్శించారు. ఈ సందర్భంగా సేవాలాల్ మహరాజ్ ప్రజలకు చేసిన సేవలను కొనియాడుతూ.. బడుగు, అణగారిన వర్గాలకు సేవచేయడంలోనే అసలైన ఆనందం ఉందని, వారి అభివృద్ధికై శ్రమిస్తూ పేదప్రజల ఉన్నతికోసం పాటుపడిన గొప్ప మహరాజ్ అని కొనియాడారు. అనంతరం బాపూనగర్‌లో విస్తృతంగా పర్యటించి, స్థానిక నిర్వాసితుల సమస్యలను అడిగితెలుసుకున్నారు. బాపూనగర్‌లో ప్రధాన సమస్యలుగా ఉన్న విద్యుత్ స్థంభం షార్ట్ సర్క్యూట్ సమస్యను తెలుసుకుని వెంటనే విద్యుత్ శాఖ అధికారులకు ఫోన్ చేసి సత్వర చర్యలు చేపట్టాలని కోరారు. ఓట్లు దండుకుని గత పదేండ్లుగా బాపూనగర్ అభివృద్ధిని విస్మరించిన గత ప్రభుత్వానికి బుద్ధి చెప్పేవిధంగా ఇక్కడి నిర్వాసితుల సహకారంతో మంచినీరు, రోడ్ల పరిస్థితి మెరుగుపర్చి ఒక మంచి బస్తీగా పేరు తేవాలని ఆమె అన్నారు. ఆమె పర్యటణ, సత్వరచర్యల ఆదేశానికి హర్షం వ్యక్తంచేస్తూ బాపూనగర్ నిర్వాసితులు కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో సనత్‌నగర్ నియోజకవర్గంలోని నాయకులు బాలు నాయక్, ప్రతాప్ నాయక్, పిక్కీ బాయి, కృష్ణకుమార్, కునాల్ సింగ్, అమర్ సింగ్, గణేష్, రాజూ నాయక్, స్వరూప, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పరిశోధక గడువును పొడిగించాలి



నవతెలంగాణ-ఓయూ
2016, 2017 బ్యాచ్ పరిశోధక విద్యార్థులు సబ్మిషన్ చేసుకోవడానికి అవకాశం ఇవ్వాలని ఓయూ రిజిస్ట్రార్, ఓఎస్డీకి, పలు కాలేజీల డీన్స్, ప్రిన్సిపాల్స్‌కు శనివారం పీహెచ్డీ విద్యార్థులు, విద్యార్థి సంఘాల నాయకులు, పరిశోధక విద్యార్థులు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. 2018 ఏడాదిలో జాయిన్ అయిన పీహెచ్డీ విద్యార్థులు కరోనా లాక్ డౌన్ వల్ల 2020 నుంచి 2022 వరకు పరిశోధన నిలిచి పోయిందని గుర్తు చేశారు. గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చి మొదటి తరం పరిశోధన చేస్తున్న విద్యార్థులకు పెలోషిప్స్ లేక అనేక ఇబ్బందులను ఎదుర్కోవడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. అనేక ఆర్థిక సమస్యలతో సతమవుతున్న సందర్భంలో యూనివర్సిటీ యంత్రాంగం డెడ్‌లైన్‌లు పెట్టడం వల్ల అనేక ఇబ్బందులకు గురై సబ్మిషన్ చేయలేకపోతున్నారని విజ్ఞప్తి చేశారు. పీహెచ్డీ పరిశోధనకు అదనంగా ఓ ఏడాది గడువు పొడగించాలనీ, ప్రోగ్రెస్ సెమినార్-2కు, రిసెర్చ్ డిజైన్ సెమినార్‌కు కూడా అనుమతి ఇవ్వాలని, ప్రీ పీహెచ్డీ విద్యార్థులు మరోసారి పరిక్ష రాసేందుకు అనుమతి కల్పించాలని కోరారు. తమ విజ్ఞప్తిని వీసీ దృష్టికి తీసుకెళ్తామన్నారని, విద్యార్థులు పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో కాంతి ప్రణయ్ కుమార్, ఎల్.నాగరాజు, క్రాంతి రాజ్, అరుణ్, వెంకట్, చందు, కార్తీక్, రాఘవేంద్ర, శ్రీనివాస్, రమేష్, రమణ, వినీల, రాజు, రవి పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం కంటోన్మెంట్‌కు అన్యాయం



- బోర్డు నామినేటెడ్ సభ్యుడు రామకృష్ణ

నవతెలంగాణ-కంటోన్మెంట్
కంటోన్మెంట్ బోర్డుకు రావలసిన నిధులు మాకు ఇవ్వండి.. అంటే నిధులు ఇవ్వకుండా పనులు జరగకుండా రాష్ట్ర ప్రభుత్వం అడ్డుకుంటుందని కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ జన్యావుల రామకృష్ణ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. శనివారం మహేంద్రహిల్స్ కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి పలు విషయాలపై మాట్లాడారు. కంటోన్మెంట్ బోర్డుకు రావాల్సిన నిధుల కోసం కోర్టుకు వెళ్తే తప్ప నిధులు రాని పరిస్థితి ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వంలో నెలకొందన్నారు. న్యాయంగా బోర్డుకు రావాల్సిన టీపీటీ ఛార్జీలపై కోర్టుకు వెళ్లితే అనేక వాయిదాల అనంతరం కోర్టు తీర్పును వెలువరించింది. కంటోన్మెంట్ బోర్డుకు ఇవ్వాల్సిన రూ.120 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే చెల్లించాలని, కోర్టు ఆదేశించిందన్నారు. ఎమ్మెల్యే శ్రీ గణేష్ అదనంగా ఎన్ని నిధులు తీసుకువచ్చారు. ఏం పోరాటం చేశారు. తమకు ఉన్న కమిట్మెంట్ ఏంటని రామకృష్ణ ప్రశ్నించారు. తనపై మాట్లాడే ముందు ప్రజలకు మీరేం అభివృద్ధి చేశారో చెప్పి అవగాహనతో మాట్లాడాలని రామకృష్ణ ఎమ్మెల్యే శ్రీ గణేష్‌కు హితవు పలికారు. గతంలోనే ఎమ్మెల్యేకి ప్రత్యేక శిక్షణ తీసుకోవాలని చెప్పానని తెలిపారు. ఇప్పుడు మళ్ళీ చెప్తున్నాం స్పీకర్ ద్వారా ముందు శిక్షణ తీసుకోండి ఆ తర్వాత అవగాహనతో మాట్లాడాలని సూచించారు. కంటోన్మెంట్‌లో బీజేపీ అభివృద్ధి పనులు చేస్తుంటే మీరు తట్టుకోలేక పోతున్నారని, కావాలంటే నిధులు తీసుకురావడంలో దృష్టి పెట్టి అభివృద్ధి చేయడంలో మాతో పోటీ పడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ విజయానంద్, కో కన్వీనర్ సతీష్, సీనియర్ నాయకుడు టోపీ శంకర్, ప్రశాంత్, అశోక్, వీరవర్ధన్, విజయ్, శంకర్, అజయ్ గౌడ్, మహిళా నాయకురాలు వైశాలిని, వార్డ్ అధ్యక్షులు సంతోష్, అరుణ్, పవన్, ప్రవీణ్, రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

రహమత్‌నగర్‌లో సేవాలాల్ జయంతి వేడుకలు



నవతెలంగాణ-జూబ్లీహిల్స్
జూబ్లీహిల్స్ నియోజకవర్గం రహమత్‌నగర్ డివిజన్ ఎస్‌పీఆర్‌హిల్స్ ఇంద్రనగర్ సేవాలాల్ మహారాజ్ దేవస్థానంలో కాంగ్రెస్ నాయకులు నిర్వహించిన 286 సంత్ గురు సేవాలాల్ జయంతి వేడుకలలో రహమత్ నగర్ కార్పొరేటర్ సీఎన్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని నివాళులర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ సీఎన్ రెడ్డి మాట్లాడుతూ.. సంత్ సేవాలాల్ మహారాజ్ కేవలం గిరిజనుల ఆరాధ్య దైవం మాత్రమే కాదని, అందరికీ ఆరాధ్యుడేనని అన్నారు. గిరిజనులకు దశ-దిశను చూపి, హైందవ ధర్మం గొప్పదనం, విశిష్టతలను తెలియజేయడానికే సేవాలాల్ మహారాజ్ జన్మించారని చరిత్రకారులు చెబుతారని తెలిపారు. బంజారా జాతి ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటేలా అహింసా సిద్ధాంతానికి పునాదులు వేశారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ కమిషన్ చైర్మెన్ నిరంజన్, ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మెన్ మెట్టు సాయి కుమార్, ఎంబీసీ కార్పొరేషన్ చైర్మెన్ జెరిపేటి జైపాల్, సేవాలాల్ కమిటీ సభ్యులు, డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

జీఆర్ గ్రామర్ హైస్కూల్‌లో విజ్ఞాన ప్రదర్శన



నతెలంగాణ-బేగంపేట్
వెస్ట్ మారేడ్‌పల్లి సికింద్రాబాద్ సర్వసుఖి కాలనిలో ఉన్న జీఆర్ గ్రామర్ హైస్కూల్‌లో శనివారం విజ్ఞాన ప్రదర్శనను స్కూల్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు నిర్వహించారు. ఈ విజ్ఞాన ప్రదర్శనలో విధ్యార్థులు, తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ ప్రదర్శనను తిలకించడానికి ముఖ్య అతిధులుగా చైర్మెన్ గంగిరెడ్డి మురళాధర్, గంగిరెడ్డి సుజాత పాల్గొన్నారు. ఈ ప్రదర్శనలో నర్సరీ నుంచి 10వతరగతి వరకు విద్యార్థి విద్యార్థినులు అత్యుత్సాహంగా పాల్గొన్నారు. ఈ ప్రదర్శనలో సాంఘిక శాస్త్రము, సామాన్యశాస్త్రము హిందీ, ఇంగ్లీష్, గణితము మోడల్స్ ఎంతో అద్భుతంగా ప్రదర్శించారు. ఈ ప్రదర్శనలో ప్రతిభను కనబరచిన విద్యార్థులుకు బహుమతులను అందజేశారు.

కొలను బాల్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు



నవతెలంగాణ-జూబ్లీహిల్స్
సనత్‌నగర్ బీఆర్ఎస్ కార్పొరేటర్ లక్ష్మీ బాల్ రెడ్డి తన భర్త సనత్‌నగర్ డివిజన్ అధ్యక్షుడు సీనియర్ నాయకుడు బాల్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను సనత్‌నగర్‌లోని వారి నివాసంలో నాయకులు, కార్యకర్తలతో కలిసి ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కరుణాకర్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, గోపి లాల్ చౌహాన్, అనేక మంది నాయకులు, కార్యకర్తలు పాల్గొని శాలువాతో సత్కరించి కేక్ కటింగ్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.



రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీనీ బలోపేతం చేయడానికి దిశ నిర్దేశించే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హైదరాబాద్ నగర మేయర్, డిప్యూటీ మేయర్ సహచర కార్పొరేటర్లుతో పాటు చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ పాల్గొన్నారు.నవతెలంగాణ,చర్లపల్లి

నవతెలంగాణ

నమ్మకు తెలుగు దినపత్రిక

హైదరాబాద్ HMDA

ఆదివారం | ఫిబ్రవరి 16, 2025 | www.navatelangana.com

చక్రీపురంలో జరిగిన సద్గురు సేవాలాల్ జయంతి ఉత్సవాలలో చర్లపల్లి కాలనీల సమాఖ్య అధ్యక్షులు ఎంపల్లి పద్మారెడ్డి, చర్లపల్లి డివిజన్ కంటెస్టెంట్ కార్పొరేటర్ నేమూరి మహేష్ గౌడ్ లు తదితరులు పాల్గొన్నారు. నవతెలంగాణ - చర్లపల్లి



చెరువుల సుందరీకరణపై హైడ్రా దృష్టి





- అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్‌గా ముందుకు..
- మొదటి దశలో ఆరు చెరువుల ఎంపిక

నవతెలంగాణ- సిటీబ్యూరో

హైడ్రా అంటే ఆక్రమణల కూల్చివేతలే కాదు.. చెరువులు, పార్కులతోపాటు ప్రభుత్వ ఆస్తులను కూడా పరిరక్షించడంతో హైడ్రాకు రోజురోజుకు అభినందనలు వస్తున్నాయి. స్థానికుల నుంచి ఫిర్యాదులు అందుతున్నాయి. ముఖ్యంగా చెరువులను పరిరక్షించడంతో పాటు వాటి అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది. ఇప్పటివరకు పరిరక్షించిన ఆరు చెరువులను అభివృద్ధితోపాటు సుందరంగా తీర్చిదిద్దనుంది. ఇప్పటికే బతుకమ్మ కుంట చెరువును విడిపించేందుకు హైకోర్టుకు సైతం వెళ్లింది. హైకోర్టులో పోరాడి కేసు గెలిచింది. త్వరలో బతుకమ్మ కుంటను సుందరంగా తీర్చిదిద్దనుంది.

బెంగళూరు తరహాలో..

నీటి వనరులు, చెరువులు, కుంటలను పరిరక్షించే బాధ్యతను చేపట్టిన హైడ్రా వాటిని మరింత అభివృద్ధి చేసే దిశగా అడుగులు వేస్తోంది. చెరువుల నిర్వహణ, వాటిల్లో పూడిక తీత పనులు, ఫెన్సింగ్ పనులను హెచ్‌ఎండీఏ, జీహెచ్‌ఎంసీ, నీటిపారుదల శాఖ ఇంజినీరింగ్ అధికారులు చూస్తున్నారు. చెరువులకు సంబంధించిన ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ పరిధిని గుర్తించే బాధ్యతను రెవెన్యూ అధికారులు చూస్తున్నారు. చెరువులను పరిరక్షించేందుకు హైడ్రాను రంగంలోకి దించడంతో పరిస్థితి మారింది. కబ్జాకోరల నుంచి చెరువులు, పార్కులు, ప్రభుత్వ ఆస్తులతోపాటు సామాన్యులకు న్యాయం జరిగేవిధంగా హైడ్రా ముందుకెళ్తోంది. బెంగళూర్‌లో సుందరీకరణ విధానాన్ని అధ్యయనం చేసిన హైడ్రా అధికారులు అదేమాదిరి ఇక్కడ చెరువులను సుందరీకరణ చేయాలని కసరత్తు మొదలు పెట్టారు.

స్థానికుల భాగస్వామ్యం

2008లో చెరువులు, కుంటలు, నీటి వనరులకు సంబంధించిన ఛాయా చిత్రాలు ఎలా ఉన్నాయి? 2024లో ఎలా ఉన్నాయి? 16ఏండ్ల నాటి చిత్రాలను ఆధారంగా రెండింటి మధ్య తేడాను హైడ్రా అధికారులు పరిశీలించారు. హెచ్‌ఎండీఏ, జీహెచ్‌ఎంసీ పరిధిలోని సుమారు 5వేల చెరువులు ఉన్నాయి. వాటిలో కొన్ని చెరువుల ఆనవాళ్లే లేకుండా పోయాయి. ఉన్న వాటిని కబ్జా చేసి నిర్మాణాలు చేపట్టారు. వాటిని రక్షిస్తున్న హైడ్రా చెరువుల పరిరక్షణ అందరి బాధ్యత అని, పరిసర ప్రాంతాల్లో నివసిస్తున్న కాలనీ, బస్తీ వాసులు, స్వచ్ఛంద సంస్థలు, కార్పొరేట్ సంస్థలు, ప్రభుత్వ విభాగాలను భాగస్వామ్యం చేసి స్థానికులకే బాధ్యతలు అప్పగిస్తోంది.

మాయమైన గొలుసుకట్టు..

గ్రేటర్ హైదరాబాద్‌తోపాటు శివారు ప్రాంతాలు గొలుసు కట్టు చెరువులకు ప్రసిద్ధి. భూముల ధరలు పెరగడంతో రియల్ ఎస్టేట్ వ్యాపారుల కన్ను చెరువులు, కుంటలపై పడింది. చెరువులను, పార్కులను ఆక్రమించి ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ల నిర్మాణాలు చేపట్టారు. అందుకు జీహెచ్‌ఎంసీ, హెచ్‌ఎండీఏ అధికారులు అనుమతులివ్వడం, రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు నిరభ్యంతర సర్టిఫికెట్లు జారీ చేయడంతో గొలుసుకట్టు చెరువులు మాయమయ్యాయి. ఉన్న చెరువులను అభివృద్ధి చేయాలని హైడ్రా కసరత్తు మొదలు పెట్టింది. వాటిలో మాదాపూర్‌లోని సున్నం చెరువు, రామంతాపూర్‌లోని పెద్ద చెరువు, కూకట్‌పల్లి చెరువు, రాజేంద్రనగర్‌లోని అప్పా చెరువు, బాచుపల్లిలోని ఎర్రకుంట, తమ్మికుంట చెరువులతోపాటు బతుకమ్మకుంట ఇతర చెరువులను (మొత్తం ఆరు చెరువులను) సుందరీకరణ చేసి పూర్వవైభవం తీసుకురానున్నారు. ఇందులో భాగంగా 1971-72 సర్వే ప్రకారం నగరంలో ఎన్ని చెరువులున్నాయి? ఎంత విస్తీర్ణంలో ఉన్నాయి? ప్రస్తుతం వాటి పరిస్థితి ఏంటిటీ? నాలాలు ఎన్ని, ఎంత విస్తీర్ణంలో ఉండేవి? ఇప్పుడు ఎంత మేర కబ్జా అయ్యాయి? అని మ్యాప్‌లను పరిశీలించారు. చెరువులు, నాలాల వివరాలను సర్వే ఆఫ్ ఇండియా అధికారులు పవర్ పాయింట్ ప్రదర్శన ద్వారా వివరించిన విషయం తెలిసిందే. వాటి ఆధారంగా చెరువులను తిరిగి అభివృద్ధి చేయనున్నారు. దాంతోపాటు మురుగు నీటి కాలువలకు రెండు వైపులా మొక్కలు నాటడం, చెరువుకు చేరేలోపే కొంతమేర మురుగు నీటిని శుద్ధి చేసే విధంగా చర్యలు తీసుకున్నారు.

ముందుగా ఆరు చెరువుల సుందరీకరణ

-హైడ్రా కమిషనర్ ఐజీ ఏవీ రంగనాథ్



భవిష్యత్ తరాలకు ఓ మంచి నగరాన్ని అందించాలన్న లక్ష్యంతో హైడ్రా ఏర్పాటైంది. అందులో భాగంగా ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్తున్నాం. కూల్చివేతలు ఎక్కడ జరిగినా వాటిని హైడ్రాకు ముడిపెడుతున్నారు. మూసీతో హైడ్రాకు సంబంధం లేదు. కొంతమంది కావాలనే తప్పుడు ప్రచారం చేస్తూ, ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు. ప్రతి కూల్చివేతనూ హైడ్రాకు ఆపాదించొద్దు. చెరువుల్లో ఆక్రమణలను కూల్చడమే కాదు చెరువులను సుందరీకరణ చేస్తాం. గ్రేటర్‌లో మొదటి దశలో 6 చెరువులను అభివృద్ధి చేస్తాం. ఉప్పల్ నల్ల చెరువులో క్యాన్సర్ ఉత్ప్రేరక రసాయన పదార్థాలు చేరాయి. ఆ నీళ్ల రసాయనాలతో నిండిపోయినట్టు ఎన్ఐఎన్ శాస్త్రవేత్తలు నివేదిక ఇచ్చారు. అందువల్ల నల్లచెర్వులోని నీటిని అంతా తీసేస్తాం. ఆ తర్వాత కాలుష్యం, మురుగునీరు చేరకుండా చర్యలు తీసుకుని, శుభ్రమైన నీటిని చెరువులో నింపి గత వైభవాన్ని తీసుకొస్తాం. ఇదే తరహాలో నగరంలో మరో ఐదు చెరువులను అభివృద్ధి చేస్తాం.

స్టాన్లీ కళాశాలలో త్రీడీ ప్రింటర్ ప్రారంభం



గనవతెలంగాణ-ఓయూ

స్టాన్లీ మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో ప్రతిష్టాత్మక క్యూరీ ప్రాజెక్ట్ విభాగంలో భాగంగా సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ విధానంలో రోబోటిక్స్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ లాబరేటరీని కళాశాల ప్రిన్సిపాల్ డా. సత్యప్రసాద్ లంక శనివారం ప్రారంభించారు. విద్యార్థుల ప్రయోజనార్థం అత్యాధునికమైన 4 మాక్స్ 3 డీ ప్రింటర్‌ను ఉపయోగంలోనికి తీసుకురావడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా క్యూరీ ప్రాజెక్టు ప్రధాన పరిశోధకులు, కళాశాల ప్రిన్సిపాల్ డా. సత్యప్రసాద్ లంక మాట్లాడుతూ.. మన రాష్ట్రంలోని అతి తక్కువ కళాశాలలు ఇటువంటి అత్యాధునికమైన పరికరాలను విద్యార్థులకు అందుబాటులో ఉంచుతున్నాయని అందులో స్టాన్లీ మహిళా ఇంజినీరింగ్ కళాశాల ముందంజలో ఉందని తెలిపారు. ఈ పరికరాన్ని మొదటి ఏడాది చదివే విద్యార్థులకు అందుబాటులో ఉంచుతున్నామని తెలిపారు. మొదటి ఏడాది నుంచే ఐడియా ల్యాబ్, డిజైన్ థింకింగ్ లాంటి ప్రయోగశాలల్ని అందుబాటులోనికి తీసుకురావడం వలన విద్యార్థులకు పరిశీలన శక్తి పెంపొందుతుందని తెలిపారు. ఈరోజు ప్రారంభించిన 3డీ ప్రింటర్ విభిన్న పరిశ్రమలలో విస్తృతమైన ప్రయోజనాలను కలిగి ఉంటుందని గుర్తు చేశారు. ఇంజినీర్‌లు, డిజైనర్‌ల కోసం వేగవంతమైన ప్రోటో టైపింగ్, ఈ పరికరం ద్వారా సాధ్యమవుతుందన్నారు. యంత్రాలు, ఉపకరణాల కోసం కస్టమ్ భాగాలను డిజైన్ చేయడానికి ఎంతగానో ఉపకరిస్తుందని పేర్కొన్నారు. వైద్య రంగంలో ఎన్నో రకాలైన ప్రయోజనాలు ఉన్నాయని, మానవ కణజాలాలు, అవయవాలను ముద్రించడంలో ఈ పరికరం ఎంతగానో సహకరిస్తుందని పేర్కొన్నారు. ఇంజినీరింగ్, జీవశాస్త్రం, డిజైన్ విద్యార్థులకు ప్రాక్టికల్ లర్నింగ్ కొరకు ఎంతగానో సహకరిస్తుందని చెప్పారు. నిర్మాణ రంగంలో కాంక్రీట్‌ను ఉపయోగించి పూర్తిగా 3డీ, ప్రింటెడ్ ఇండ్లను నిర్మించడంలో ఈ పరికరం ఎంతో సహకరిస్తుందని తెలిపారు. తేలికపాటి, మన్నికైన విమాన విభాగాలను డిజైన్ చేయడానికి ఈ పరికరం ఉపయోగపడుతుందన్నారు. త్రీడీ ప్రింటెడ్ దుస్తులు, ఆభరణాలను డిజైన్ చేయడానికి సహకరిస్తుందన్నారు. సినిమాలు, కాస్ట్యూమ్స్, యానిమేషన్ మోడల్స్ మొదలగు వాటిని సమర్థవంతంగా వీటి ద్వారా ముద్రించవచ్చన్నారు. గృహ పకరణాలు, బొమ్మలు, అలంకరణ వస్తువుల ముద్రణ ఈ యంత్రము ద్వారా సాధ్యమవుతుందని గుర్తు చేశారు. భవిష్యత్తులో నేవిగేటర్ డ్రోన్స్ ల్యాబ్‌ను ఏర్పాటు చేయడానికి పరిశీలిస్తున్నామని ఈ సందర్భంగా ప్రకటించారు. క్యూరీ ప్రాజెక్టు సహ పరిశోధకులు డా.కే. వైదేహి, డా. జి కార్తీక్, డా. ఎం స్వప్న, ఐడియా ల్యాబ్ ఫ్యాకల్టీ మెంబర్స్ డా.డి రాధిక, లావణ్య మారెళ్ళ పాల్గొన్నారు. 4 మాక్స్ 3డీ ప్రింటర్ కంపెనీ ఎండీ పి.శ్రీనివాస్ పరికరం పని విధానం గురించి విద్యార్థులకు, ఇతర ఫ్యాకల్టీకి వివరించారు.

ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రెటరీ, కరెస్పాండెంట్ కే. కృష్ణారావు, మేనేజ్మెంట్ సభ్యులు టి. రాకేష్ రెడ్డి, ఆర్ ప్రదీప్ రెడ్డి, కళాశాల డీన్ ప్రొఫెసర్ ఏ వినయ్ బాబు, అకాడమిక్స్ డైరెక్టర్ డాక్టర్ ఏ. కనకదుర్గ, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ ఏ రమేష్ పాల్గొన్నారు.

ద్వారకాపూరి కాలనీలో చెత్తను తొలగించండి

నవతెలంగాణ - చర్లపల్లి

చర్లపల్లి డివిజన్‌లోని ద్వారక పూరి కాలనీలో నాలాలో గత ఆరు నెలలుగా వచ్చిన చెత్తా చెదారం పేరుకపోవడంతో దుర్వాసన వ్యాప్తించి అనారోగ్యాలకు దారితీస్తుంది. మున్సిపల్ అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పట్టించుకున్న పాపాన లేదని, హిటాచి లేదని కుంటి సాకుతో నాలాను శుభ్రం చేయక కాలయాపన చేస్తున్నారని కాలనీవాసులు, నాయకులు దమరపల్లి నర్సింహా రెడ్డి ఆరోపించారు. సోనియా గాంధీ నగర్ కాలనీ, ద్వారకాపూరి కాలనీ చుట్టుపక్కన కాలనీలకు దుర్వాసన వ్యాప్తించడంతో అనారోగ్యాలకు గురవుతున్నారు. నాలాను క్లీన్ చేయకుండా పట్టించుకోకుండా ఉండడంతో చెత్త పెరుక్కుపోయింది. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి నాలాను శుభ్రం చేయాలని సోనియా గాంధీ నగర్ కాలనీ ద్వారకాపూరి కాలనీవాసులు కోరుతున్నారు. మురికి కాలువలు పూడికతీత పనులు చేపట్టకపోవడంతో ఎక్కడ చెత్త అక్కడ ఆగిపోయి, నీరు కదలని పరిస్థితి ఏర్పడింది. రోజుల తరబడి నీరు నిలవడంతో దుర్వాసన వస్తోందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదని మండిపడుతున్నారు.



గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యం

నవతెలంగాణ - కూకట్‌పల్లి

కుళ్లిపోయిన స్థితిలో గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యమైన ఘటన కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఈ ఘటనపై కూకట్ పల్లి ఇన్‌స్పెక్టర్ రాజేష్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి..కైత్లాపూర్ జెడ్‌పీహెచ్‌ఎస్ ఎదురుగా ఉన్న హౌసింగ్ బోర్డు కాళి స్థలంలో సుమారు 30 నుండి 35 వయసు గల మహిళ మృతదేహం పూర్తిగా కుళ్లిపోయి, పుర్రె విరిగిపోయి, గుర్తించలేని స్థితిలో ఉండడం గమనించిన కైత్లపూర్‌కు చెందిన సంతోష్ కుమార్ అతడి స్నేహితుడు నగేష్‌లు సేవాలాల్ నగర్ నుండి కైత్లపూర్ వస్తుండగా హై స్కూల్ ఎదురుగా ఉన్న హౌసింగ్ బోర్డు స్థలం నుండి దుర్వాసన రావడంతో చూడగా బట్టలు లేకుండా మృతదేహం కనిపించడంతో వారు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. మృతదేహం వద్ద పింక్ రంగులో ఉన్న చీర, చేతి గాజులు పగిలిపోయి ఎర్ర రంగులో జాకెట్, కాళ్ళకు మెట్టెలు ఒంటి పై గాయాలతో ఉందని, గుర్తు తెలియని వ్యక్తులు హత్య చేసి ఉంటారని పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం హాస్పిటల్‌కు తరలించి, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టుగా తెలిపారు.

ఘనంగా సేవాలాల్ జయంతి

నవతెలంగాణ-ఓయూ

సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి సందర్భంగా శనివారం ఓయూ ఆర్ట్స్ కళాశాల ఎదుట మహాభోగ్ భండారో కార్యక్రమం ఎస్సీ, ఎస్టీ సెల్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఈడైసీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉస్మానియా యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జి.నరేష్ రెడ్డి, ఓఎస్‌డీ ప్రొఫెసర్ ఎస్. జితేందర్ కుమార్ నాయక్‌లు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. కార్యక్రమంలో సేవాలాల్ స్ఫూర్తితో విద్యార్థులు ఉత్తమ లక్షణాలు కలిగి ఉండి ముందుకు సాగాలని జీవితంలో రాణించాలని వారు సూచించారు. కార్యక్రమంలో మాజీ ఎస్సీ,ఎస్టీ సెల్ డైరెక్టర్ ప్రొఫెసర్ మంగు నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన సంత్ సేవాలాల్ మహారాజ్ యొక్క సేవలను కొనియాడారు. సేవాలాల్ జయంతిని ప్రత్యేక సాధారణ సెలవు దినంగా ఉస్మానియా యూనివర్సిటీ ఆర్డర్ తీసుకరావడం జరిగిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో డెరైక్టర్ ప్రొ. డైసీ, బీసీ సెల్ డైరెక్టర్ ప్రొ. జి ఉపెందర్, ప్రొ. లక్ష్మణ్ నాయక్, ప్రొ. నతినియేల్, ప్రొ. చందూలాల్, బాలునాయక్ పరిశోధక, పీజీ విద్యార్థులు పాల్గొన్నారు.

ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయించండి

- జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ పాటిల్‌కు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి వినతి



నవతెలంగాణ-కాప్రా

ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయించాలని ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హుఆమంత్ కేశవ పాటిల్‌ను మ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కోరారు. శనివారం ప్రధానంగా రోడ్డు, ఓపెన్ జిమ్, కమ్యూనిటీహాల్ నిర్మాణాలకు నిధులు మంజూరు చేయాలని శనివారం ఆయన కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందజేశారు. పలు కాలనీలలో భూగర్భ డ్రయినేజీలు నిర్మించడం వల్ల పాడైన రోడ్ల స్థానంలో కొత్త సిమెంట్ రోడ్లు నిర్మించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన జోనల్ కమిషనర్ నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు సాయిజెన్ శేఖర్, బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

కుషాయిగూడ సీఐ, ఎస్ఐలకు సన్మానం



నవతెలంగాణ-కాప్రా

కుషాయిగూడ పోలీస్ స్టేషన్‌కు నూతనంగా వచ్చిన సీఐ భాస్కర్ రెడ్డిని, ఎస్ఐ వెంకన్నను మేడ్చల్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు పత్తి కుమార్, రాష్ట్ర ఓబీసీ కన్వీనర్ మేదరి రామలింగం, కాంగ్రెస్ నాయకులు కిరణ్‌లు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్, ఆంజనేయులు, రాజు, బ్రహ్మాజీ, తదితరులున్నారు. అనంతరం సీఐ మాట్లాడుతూ నేరాలను అరికట్టడంలో ప్రజల సహకారం ఉండాలని సూచించారు.

స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో గెలీలియో జయంతి



నవతెలంగాణ-కాప్రా

తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో ప్రముఖ శాస్త్రవేత్తలు సోక్రటీస్ వర్ధంతి, గెలీలియో జయంతి సందర్భంగా నివాళి కార్యక్రమం కమలానగర్ ఆఫీసులో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్ఫూర్తి గ్రూప్ బాధ్యులు గొడుగు యాదగిరిరావు అధ్యక్షత వహించారు. ప్రముఖ ట్రేడ్ యూనియన్ నాయకులు అశోక్ సోక్రటీస్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆఫీస్ బాధ్యతలో ఉన్న శోభ గెలీలియో చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గొడుగు యాదగిరిరావు మాట్లాడుతూ క్రీస్తుపూర్వం మూడో శతాబ్దంలో జీవించిన సోక్రటీస్ సామాజిక తత్వవేత్తగా ఎంతో గణితకెక్కారని అన్నారు. అప్పటి వరకు చాంద్రసవాదులుగా ఉన్న మతవాదులు సోక్రటీసును జైల్లో పెట్టి చివరికి విషమిచ్చి చంపారని తెలిపారు. అయినా ఆయన బోధనలను ఆయన శిష్యులు ముందుకు తీసుకెళ్లారని చెప్పారు. అందులో అరిస్టాటిల్ ప్రముఖుడని తెలిపారు. 461 ఏండ్ల క్రితం జన్మించిన గెలీలియో టెలిస్కోప్ తయారు చేసి ఖగోళ రహస్యాలను బహిర్గతం చేశారని తెలిపారు. వారు చేసిన కృషి ఫలితంగానే నేడు అంతరిక్షంలోనూ, టెలికమ్యూనికేషన్ రంగంలోనూ ప్రపంచం ముందుకు సాగుతుందన్నారు. అశోక్ మాట్లాడుతూ మహనీయుల జీవిత చరిత్ర తెలుసుకోవడం ద్వారా మనం ఎంతో జ్ఞానాన్ని సంపాదించుకోగలుగుతామన్నారు. అనంతరం సభికులందరూ వారి చిత్రపటాలకు పూలను వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జి. శివరామకృష్ణ, అశోక్, శోభ, గౌస్య, వెంకటేశ్వర రావు, సత్యనారాయణ, శ్రీనివాస్, శ్రీనివాసరావు, ఉన్నికృష్ణన్, యాదగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

కృషి, పట్టుదల, క్రమ శిక్షణే విజయానికి కారణం

- లక్ష్యాలను ఏర్పర్చుకుని చదవాలి
- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్





నవతెలంగాణ-సిటీబ్యూరో

కృషి, పట్టుదల, క్రమ శిక్షణే విజయానికి కారణమనీ, పదో తరగతిలో ఉత్తీర్ణత సాధించి, భవిష్యత్ లక్ష్యాన్ని ఏర్పరచుకుని ఇదే స్ఫూర్తితో చదువుకోవాలని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ విద్యార్థులకు బోధించారు. శనివారం కీసర మండలంలోని బోగారంలో గల మేడ్చల్, ఖైరతాబాద్, అంబర్‌పేట్‌లకు కలిపి నిర్వహిస్తున్న మహాత్మాగాంధీ జ్యోతిబా పూలే, బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ (బాలుర) స్కూల్, జూనియర్ కాలేజీని కలెక్టర్ శనివారం తనిఖీ చేసి మాట్లాడారు. పదో తరగతిలో విజయం సాధించి భవిష్యత్‌లో ఏం చేయాలి అనే లక్ష్యాన్ని ఏర్పర్చుకుని ఆదిశగా ముందుకెళ్లాలని విద్యార్థులకు సూచించారు. పదో తరగతిలోని ప్రతి విద్యార్థితో ముచ్చటించారు. భవిష్యత్‌లో ఏం చదువుతారనీ, ఏ గ్రూపు తీసుకుంటారని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. కష్టపడి చదివి మంచి మార్కులు సాధించాలని సూచించారు. విద్యతోనే భవిష్యత్ బాగుంటుందని తెలిపారు. భోజనశాలలో టేబుల్లు, కుర్చీలు విద్యార్థులకు సరిపడా ఏర్పాటు చేయాలని ప్రిన్సిపాల్‌కు సూచించారు. అవసరమైన మరమ్మతులు చేయించేందుకు అయ్యే ఖర్చులను యాజమాన్యానికి ఇచ్చే అద్దెలో కొంచెం కొంచెంగా మినహాయించి మరమ్మత్తులు చేయించాలని నిర్వాహకులకు తెలిపారు. స్కూళ్లలోని వంటశాలను, స్టోరు రూంను కలియ తిరిగి పరిశీలించారు. స్టోరు రూంలోని వంట సామాగ్రిని పరిశీలించి తడి లేకుండా సామాగ్రిని నిలువ ఉంచాలని స్టోర్ ఇన్‌చార్జిని ఆదేశించారు. మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. ఈ రోజు మెనూలో ఏం వండారని వంటలను పరిశీలించారు. స్కూలు కాలేజీ కలిపి మొత్తం ఎంత మంది విద్యార్థులున్నారనీ, ఇంటర్‌లో ఏఏ గ్రూపులు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. ఫస్ట్ ఫేజ్ జేఈఈలో 89 శాతం సాధించిన కె.తరుణ్‌ను కలెక్టర్ అభినందించారు. తరుణ్‌కు అవసరమైన స్టడీ మెటీరియల్‌ను, అవసరమైన చేయూతనందించాలని ప్రిన్సిపాల్‌ను ఆదేశించారు. కలెక్టర్ వెంట కీసర ఆర్డీఓ వెంకట ఉపేందర్‌రెడ్డి, కీసర తహశీల్దార్ అశోక్, ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ కేశవ, తదితరులు ఉన్నారు.

జిల్లాకు 20 మంది డీఎస్సీ అభ్యర్థుల కేటాయింపు

- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా విద్యాధికారి విజయకుమారి



నవతెలంగాణ-సిటీబ్యూరో

డీఎస్సీ-2008 రిక్రూట్‌మెంట్‌లో హైకోర్టు ఆదేశాల మేరకు జిల్లాకు 20 మంది బీఈడీ అభ్యర్థులను కేటాయించినట్టు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా విద్యాధికారి విజయకుమారి తెలిపారు. వీరిలో 19 మంది తెలుగు మీడియం, ఒకరు ఉర్దూ మీడియానికి చెందిన వారు ఉన్నట్టు తెలిపారు. అలాగే పాఠశాల విద్యా సంచాలకులు వారి ఆదేశాల మేరకు జిల్లాలో గ్రామీణ ప్రాంతంలో ఖాళీగా ఉన్న ఎస్‌జీటీ పోస్టులలో వారికి మెరిట్ ఆధారంగా కౌన్సిలింగ్ ద్వారా తాత్కాలికంగా (కాంట్రాక్ట్) ఉద్యోగ నియామక పత్రాలను జారీ చేసినట్టు డీఈఓ తెలిపారు.

రోడ్డు నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించిన కలెక్టర్



నవతెలంగాణ -శామీర్‌పేట

మండలంలోని మురహరిపల్లి గ్రామ రెవెన్యూ పరిధిలోని జీనోం వ్యాలీ మెయిన్ రోడ్డు నుండి తెలంగాణ రాష్ట్ర ఇండస్ట్రీయల్ ఇన్ఫ్రాస్టక్చర్ కార్పొరేషన్ పార్కుకు ప్రత్యామ్నాయ రోడ్డు నిర్మాణానికి కోసం భూసేకరణ నిమిత్తం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు గౌతమ్ భూపరిశీలన నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టరు మ్యాప్‌లను పరిశీలించి మురహరిపల్లి గ్రామస్తుల అభిప్రాయాలను తెలుసుకున్నారు. ప్రజయ్ వాటర్ ఫ్రంట్ ముందు నుండి రోడ్డు కోసం స్థలాన్ని పరిశీలించారు. ఈ పర్యటనలో ఆర్డీఓ ఉపేందర్

మౌలిక వసతుల కల్పనకు కృషి : కార్పొరేటర్ సునీత



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని అన్ని కాలనీలు, బస్తీలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ అన్నారు. న్యూ మీర్జాలగూడ దర్గా సమీపంలో కొనసాగుతున్న రోడ్డు నిర్మాణ పనులను శనివారం అధికారులతో కలిసి కార్పొరేటర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, అధికారుల సహకారంతో గౌతమ్ నగర్ డివిజన్‌ను మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈ దివ్య జ్యోతి, బీఆర్ఎస్ నాయకులు మేకల రాము యాదవ్, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ఆశా వర్కర్లకు రూ.18 వేలు ఫిక్స్‌డ్ వేతనమివ్వాలి

- దళిత జన కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు బొజ్జ రమేష్



నవతెలంగాణ - చర్లపల్లి

ఆశా వర్కర్లకు రూ.18 వేలు ఫిక్స్‌డ్ వేతనం ఇవ్వాలని దళిత జన కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు బొజ్జ రమేష్ డిమాండ్ చేశారు. దళిత జన సమితి కార్మిక విభాగం రాష్ట్ర కార్యనిర్వక అధ్యక్షుడు రాష్ట్ర అధ్యక్షులు బొజ్జ రమేష్ ఆధ్వర్యంలో గ్రేటర్ హైదరాబాద్ ఉప్పల్ నియోజకవర్గం పరిధిలోని మల్లాపూర్ డివిజన్ లో ఆయన మాట్లాడుతూ.. ఆశా కార్యకర్తలు అనేక ఒత్తిడులను తట్టుకుని నిత్యం సేవలు అందిస్తున్నారని తెలిపారు. వారి పనితీరుతో రాష్ట్ర ప్రభుత్వానికి అవార్డులు, రివార్డులు వచ్చాయన్నారు. కనీస వేతనం రూ.18 వేలు ఇచ్చే వరకూ పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. అసెంబ్లీ ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో ఆశా వర్కర్లకు వేతనాలు పెంచుతామని, ఉద్యోగ భద్రత కల్పిస్తామని హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. ఏడాదికాలంగా మంత్రులకు, ఎమ్మెల్యేల కు, ఉన్నతాధికారులకు అనేక విజ్ఞప్తులు చేశామన్నారు. నిరంతరం ఆందోళనలు నిర్వహిస్తున్నా ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. ఏఎన్ఎం ట్రైనింగ్ పూర్తి చేసిన ఆశా వర్కర్లకు ఏఎన్ఎంలుగా ప్రమోషన్ ఇవ్వాలన్నారు. టిఏటా 20 రోజులు వేతనంతో కూడిన క్యాజువల్ సెలవులు, 6 నెలలు మెడికల్ సెలవులు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బండారి వెంకట్‌రెడ్డికి రసమయి బాలకిషన్, శంభీపూర్‌రాజు పరామర్శ



నవతెలంగాణ-కాప్రా

ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సోదరుడు బండారి వెంకటరెడ్డి సతీమణి బండారి పద్మ ఇటీవల కాలం చేయడంతో సైనిక్‌పురిలోని వారి నివాసంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, సోదరుడు వెంకట్ రెడ్డిని, నీలంరెడ్డిని, కుటుంబ సభ్యులను ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు, మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా వారికి సానుభూతి తెలిపారు. అంతకుముందు మెదక్ ఎంపీ రఘునందన్‌రావు వారిని పరామర్శించి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.

ఇసుక లారీల వే బిల్లు చెల్లించినా ఎస్‌వోటీ అధికారులు వేధిస్తున్నారని నిరసన



నవతెలంగాణ-అల్వాల్

ఇసుక లారీల వే బిల్లు చెల్లించినప్పటికీ ఎస్‌వోటీ అధికారులు వేధింపులకు గురి చేస్తున్నారని విజయ్ గణపతి లారీ అసోసియేషన్ అధ్యక్షుడు బలవంతరెడ్డి ఆధ్వర్యంలో పలువురు లారీల యజమానులు అల్వాల్ పోలీస్ స్టేషన్ వద్ద శనివారం నిరసన చేశారు. ఎస్‌వోటీ అధికారులు ఇసుక లారీలను సీజ్ చేసి వ్యాపారానికి ఆటంకం కలిగిస్తున్నారని పోలీసులకు విన్నవించుకున్నారు. లారీల యాజమానుల బాధలు తొలగించి వ్యాపారం సాజావుగా సాగేలా చూడాలని కోరారు. అనంతరం సీఐ రాహుల్ దేవ్‌కు జాతీయ ఉత్తమ పోలీస్ అవార్డు రావడంతో ఆయనను శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

వర్మ స్టీల్ వారి అరైవల్ హెూటల్స్ ప్రారంభం



నవతెలంగాణ-సిటీబ్యూరో

లగ్జరీ, సౌకర్యాన్ని పునర్నిర్వచించటానికి రూపొందించబడిన కొత్త ప్రీమియం హాస్పిటాలిటీ వెంచర్ అరైవల్ హెూటల్స్ గ్రాండ్ లాంచ్‌ను వర్మ స్టీల్ సగర్వంగా ప్రకటించింది. మాదాపూర్, దుర్గం చెరువు ఎదురుగా, ఇనార్బిట్ మాల్ రోడ్డులో ప్రముఖ నటుడు రానా దగ్గుబాటి, వర్మ స్టీల్స్ చైర్మెన్ అండ్ ఎండీ ఎ.వి.పి.వర్మ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సినీ దర్శకుడు కొరటాల శివ, సినీ నిర్మాత సునీల్ నారంగ్, సినీ ఆర్టిస్టులు శ్రీనివాస్‌రెడ్డి, శివాజీ, కృష్ణుడు, రజిత, భావన హాజరయ్యారు. "తయారీలో అత్యుత్తమంగా పేరు గాంచిన వర్మ స్టీల్, ఇప్పుడు ఆతిథ్య రంగంలోకి అడుగు పెట్టింది. నాణ్యత, ఆవిష్కరణలకు తన నిబద్ధతను కొత్త పరిశ్రమకు తీసుకు వస్తోంది. అరైవల్ హెూటల్స్ ఆలోచనాత్మకంగా రూపొందించిన ప్రదేశాలు, క్యూరేటెడ్ వెల్‌నెస్ సౌకర్యాలు, అధునాతనత, సౌకర్యాల సామరస్య సమ్మేళనాన్ని ప్రదర్శిస్తుంది. ప్రాంతీయ రుచులను అందించే ప్రామాణికమైన రెస్టారెంట్, వివాహాలు, ప్రీమియం వ్యాపారం అండ్ కాన్ఫరెన్స్ సౌకర్యాలు, వార్షికోత్సవాలు, కార్పొరేట్ ఈవెంట్‌లు, సామాజిక సమావేశాలకు 200 అతిథుల సామర్థ్యంతో సొగసైన వేదికను అందిస్తుంది. నేటి వివేకం గల ప్రయాణికుల అభివృద్ధి చెందుతున్న అవసరాలను ప్రతిబింబించే అనుభవాలు హైదరాబాద్ డైనమిక్ సంస్కృతి, అభివృద్ధి చెందుతున్న వ్యాపార కేంద్రం సారాంశాన్ని అనుభవించండి. అయితే అరైవల్ హెూటల్స్ శుద్ధి చేసిన సొబగులు కేవలం లగ్జరీకి సంబంధించినవి కావు. ఇది చక్కదనం, సౌలభ్యం క్షణాలను నిర్వహించడం. నిష్కళంకమైన సేవతో అతిథుల బసను అందించడమే మా లక్ష్యం" అనిఎ.వి.పి.వర్మ పేర్కొన్నారు.రాబోయే రోజుల్లో దేశం అంతటా, అంతర్జాతీయ మార్కెట్‌లలో విస్తరించే ప్రణాళికలు ఉన్నాయి.

కాశీ క్షేత్రంలో ఎమ్మెల్యే మర్రి దంపతులు ప్రత్యేక పూజలు..



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

కాశీ క్షేత్రంలో మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సతీమణి మర్రి మమతా రెడ్డి, కుమారుడు దీరేన్‌రెడ్డిలతో కలిసి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణప్రజలు, ముఖ్యంగా మల్కాజిగిరి నియోజకవర్గ ప్రజలందరికీ సుఖ సంతోషాలు ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు ప్రసాదించాలని ఆ భగవంతుడిని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి దంపతులు, తదితరులు పాల్గొన్నారు.

భ్రమరాంభికా నగర్‌లో కార్పొరేటర్ శ్రవణ్ పర్యటన



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

మల్కాజిగిరి డివిజన్ భ్రమరాంబికా నగర్‌లో శనివారం కార్పొరేటర్ శ్రవణ్ పర్యటించారు. ఈ సందర్భంగా చెట్ల కొమ్మల ట్రిమ్మింగ్, బాక్స్ డ్రెన్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పార్క్‌లను శుభ్రంగా ఉంచుకోవాలని, పక్కనున్న అపార్ట్మెంట్స్ నుంచి చెత్త రాకుండా పెట్టుకోవాలని స్థానికులకు సూచించారు. గ్రీన్ వేస్ట్ తొలిగించాలని, హార్టికల్చర్ డిపార్ట్మెంట్ వారు, ఆయుర్వేదిక్ మొక్కలను పార్క్ కేంద్రంగా పంపిణీ చెయ్యాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ వెంకటేష్, రాజు, నర్సింహ, రవి, రమేష్ పాల్గొన్నారు.

బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్

రవి నాయక్, రాజు నాయక్, రాము నాయక్ ఘనంగా సేవాలాల్ 286వ జయంతి వేడుకలు



నవతెలంగాణ - జవహర్ నగర్

సంత్ సేవాలాల్ మహారాజ్ బంజారాల ఆరాధ్య దైవం అని ఆయన జయంతిని పండుగలా జరుపుకుంటామని జవహర్ నగర్ సేవాలాల్ సమితి అధ్యక్షులు అంగోతు రవి నాయక్, ఉపాధ్యక్షులు రాజు నాయక్, రాములాల్ నాయక్‌లు అన్నారు. శనివారం జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 286 వ జయంతి వేడుకలు జవహర్ నగర్ సేవాలాల్ సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బాలాజీ నగర్ ఫైరింగ్ కట్ట నుండి చెన్నాపురం చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. సేవలాల్ జయంతి సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజనులకు దశ-దిశను చూపి, హైందవ ధర్మం గొప్పదనం, విశిష్టతలను తెలియజేయడానికే సేవాలాల్ మహారాజ్ జన్మించారని, బంజారా జాతి ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటేలా అహింసా సిద్ధాంతానికి పునాదులు వేశారన్నారు. ఇతర కులాలవారికి ఆదర్శ మూర్తిగా నిలిచి, ప్రజల మూఢ విశ్వాసమైన జంతుబలిని వ్యతిరేకించారు. సంచార జీవనం సాగిస్తున్న బంజారా జాతిని సన్మార్గంలో నడిపించేందుకు సేవాలాల్ మహారాజ్‌ను, దండి మేరామయాడీలను పూజిస్తూ లంబాడీలు ప్రతి ఏటా తీజ్ ఉత్సవాలను జరుపుకొంటారని గుర్తు చేశారు. అనంతపురం జిల్లా గుత్తిలోని గొల్లలదొడ్డి ప్రాంతంలో సేవాలాల్ మహారాజ్ గఢ్ ఉందన్నారు. ఈ కార్యక్రమంలో చందు నాయక్, ఎం.రాజు నాయక్, ఆర్ శ్రీను నాయక్, రవీందర్ నాయక్, చందు నాయక్, రెడ్యా నాయక్, రమేష్ నాయక్, దర్గయ్య నాయక్, సక్రు, దశరథ నాయక్, రెడ్యా నాయక్, కే సంఖ్య నాయక్, ఎల్ రాము నాయక్, లక్ష్మణ్ నాయక్, బి శ్రీను నాయక్, పి గోపాల్ నాయక్, రమేష్ రాథోడ్, వెంకటేష్ రాథోడ్, గోవింద్ చౌహన్, శంకర్ చౌహన్, ఆర్. కె. సుభాష్, డి శ్రీను నాయక్, ఎల్ రవి నాయక్, ఏం మన్య నాయక్, డి లక్ష్మణ్ నాయక్, బాదావత్ హనుమంతూ, గుగులోతు లాలు నాయక్, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.



కాప్రాలో..

శ్రీసంత్ సేవాలాల్ 286 జయంతి సందర్భంగా కృష్ణారెడ్డి నగర్ బంజారా కాలనీ కమిటీ ఆధ్వర్యంలో గుడి దగ్గర నిర్వహించిన పూజలో కార్పొరేటర్ బొంతు శ్రీదేవి, సోమశేఖం రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ వెంకటేష్ నాయక్, వైస్ ప్రెసిడెంట్ శేఖర్ నాయక్, జనరల్ సెక్రెటరీ సురేష్ నాయక్, మేష్ నాయక్, శంకర్ నాయక్, వినోదత్ నాయక్, సురేష్, శ్రీరాములు నాయక్, తదితరులున్నారు.

చక్రిపురం చౌరస్తాలో..

చక్రిపురం చౌరస్తాలోని నాగార్జున నగర్ మెయిన్ రోడ్డులో జరిగిన శ్రీ సంత్ సేవాలాల్ 286వ జయంతికి చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా గిరిజన బిడ్డలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సీతారాం రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ నాగిళ్ల బాల్ రెడ్డి, ప్రభు గౌడ్, బత్తుల శ్రీకాంత్ యాదవ్, గోపాల్ యాదవ్, సేవాలాల్ సంఘం నాయకులు హనుమన్ నాయక్, శంకర్ నాయక్, శ్రీనివాస్ నాయక్, సంతోష్ నాయక్, లింగం నాయక్, చందన్ నాయక్, నరసింహ నాయక్, రెడ్యా నాయక్, విట్టల్ నాయక్, చందా నాయక్, హచ్యా నాయక్, వెంకటేష్ నాయక్, తదితరులున్నారు.

కాంట్రాక్టర్, అధికారుల నిర్లక్ష్యం కాలనీవాసులకు శాపం



నవతెలంగాణ - చర్లపల్లి

కుషాయిగూడలో సరఫరా కావాల్సిన మంచినీళ్ల డ్రయినేజీ పాలయ్యాయని కుషాయిగూడ వాసులు వాపోయారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో పైపులైన్ పగిలిపోవడంతో కాలనీ వాసులకు తాగునీరు సమస్య శాపంగా మారింది. పగిలిపోయిన మంచినీటి పైపులైన్‌కు వెంటనే మరమ్మతులు చేసి నీటి సరఫరాను పునరుద్ధరించాలని కుషాయిగూడ స్థానిక కుటుంబాలు విజ్ఞప్తి చేస్తున్నాయి. వారికి సీసీఎస్ కాలనీల అధ్యక్షుడు పద్మారెడ్డి మద్దతు తెలిపారు.

మతం నుంచి సైన్స్‌ను వేరు చేసిన శాస్త్రవేత్త గెలీలియో



నవతెలంగాణ-బోడుప్పల్

మతం నుంచి సైన్స్‌ను వేరు చేసిన ఘనత ప్రముఖ శాస్త్రవేత్త గెలీలియోకు దక్కుతుందని స్ఫూర్తి గ్రూప్ యువ నాయకులు గిరీష్ అన్నారు. శనివారం తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం, స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలోని చెంగిచెర్ల మాస్టర్ మైండ్ హైస్కూల్‌లో ప్రముఖ తత్వవేత్త సోక్రటీస్ వర్ధంతి, శాస్త్రవేత్త గెలీలియో 471వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మతం, మూఢనమ్మకాలపై విద్యార్థులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గెలీలియో తయారు చేసిన టెలిస్కోప్‌తో అనేక ఆవిష్కరణలు జరిగాయన్నారు. ప్రపంచంతో పోటీపడి సైన్స్‌ను మరింతగా అభివృద్ధి చేసుకోవాలని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ స్థాయిలో ఆడతాను....

సుశీల మీనా.. ఓ నిరుపేద కుటుంబంలో పుట్టిన అమ్మాయి. అంతర్జాతీయ స్థాయిలో క్రికెట్ ఆడాలని కలలు కంటోంది. సచిన్ టెండూల్కర్ నుండి ప్రశంసలు అందుకుంది. అది ఆమెకు మరింత ఉత్సాహాన్ని ఇచ్చింది. తన కలను నిజం చేసుకోగలను అనే నమ్మకం ఆమెలో వచ్చింది. కృషి, పట్టుదల ఉండాలే కానీ అనుకున్నది సాధించగలము అని నిరూపిస్తోంది. ఆసక్తి ఉన్న అమ్మాయిలకు అవకాశాలు కల్పిస్తే దేశ ప్రతిష్టను నిలబెట్టగలరని గర్వంగా చెబుతున్న ఆమె క్రీడా ప్రయాణం నేటి మానవిలో...





ఏడాది కిందట సుశీల మీనా వంటి ఓ సాధారణ అమ్మాయి రాజ్యవర్ధన్ రాథోడ్ వంటి దిగ్గజ క్రీడాకారులతో ఆడతానని కలలో కూడా ఊహించలేదు. అయితే కొన్నిసార్లు మనం కలలో కూడా ఊహించని విషయాలు నిజమవుతాయి. 2011 ఐసిసి క్రికెట్ ప్రపంచ కప్‌ను భారతదేశం గెలవడంలో కీలక పాత్ర పోషించిన ఫాస్ట్ మీడియం బౌలర్ జహీర్ ఖాన్‌తో పోల్చి టెండూల్కర్ ఆమె బౌలింగ్ యాక్షన్ వీడియోను సోషల్ మీడియాలో షేర్ చేసినప్పుడు 10 ఏండ్ల వర్ధమాన క్రికెటర్ పేరు దేశం మొత్తం మారుమోగిపోయింది. అయితే ఆమె కథ ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్ కంటే చాలా ఎక్కువ. రాజస్థాన్‌లోని ప్రతాప్‌గఢ్ సమీపంలోని ఒక చిన్న గ్రామం నుండి జాతీయ స్థాయికి సాగిన సుశీల ప్రయాణం వెనుక కృషి, దృఢ సంకల్పానికే కాదు పెద్ద కలలకు నిదర్శనం. అయితే తన కోచ్ ఈశ్వర్‌లాల్ మద్దతు లేకుండా ఇదంతా సాధ్యం కాలేదని ఆమె పంచుకుంటుంది.

బాలికలకు శిక్షణ...

ప్రతాప్‌గఢ్‌లోని ప్రాథమిక విద్యాలయంలో కోచ్‌గా పనిచేస్తున్న ఈశ్వర్‌లాల్ జూన్ 2017లో ఐసీసీ మహిళల ప్రపంచ కప్ జోరుగా సాగుతున్న సమయంలో మరింత అంకిత భావంతో క్రికెట్ శిక్షణ ఇవ్వడం ప్రారంభించారు. పోటీ తక్కువగా ఉన్న మహిళల క్రికెట్‌లో రాణించడానికి, పాఠశాలతో వారిని కనెక్ట్ చేయడానికి బాలికలకు శిక్షణ ఇవ్వడం ప్రారంభించారు. "వారు క్రికెట్ ఆడితే పాఠశాలకు కనెక్ట్ అవుతారు. తరచుగా శిక్షణకు వస్తారు" అని ఆయన వివరించారు. ప్రస్తుతం ఆయన 15 మంది బాలికలకు శిక్షణ ఇస్తున్నారు. ఈయనే సుశీలకు కూడా కోచ్‌గా ఉన్నారు.

ఐసీసీ మహిళల ప్రపంచ కప్‌లో

గత దశాబ్దంలో భారతదేశంలో మహిళా క్రికెట్ గణనీయమైన ప్రజాదరణ పొందింది. ముఖ్యంగా 2017 ఐసీసీ మహిళల ప్రపంచ కప్‌లో జాతీయ జట్టు అద్భుతమైన ప్రదర్శన తర్వాత ఆ జట్టు ప్రజల దృష్టిని ఆకర్షించింది. మిథాలీ రాజ్, ఝులన్ గోస్వామి, స్మృతి మంధాన, హర్మన్‌ప్రీత్ కౌర్ వంటి క్రీడాకారిణుల పేర్లు ఇంటింటికి చేరాయి. వీరంతా కొత్త తరం మహిళా క్రికెటర్లకు స్ఫూర్తినిచ్చారు. 2023లో ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ (WPL) ప్రారంభం క్రీడ పట్ల మరింత ఆకర్షణ పెంచింది. ఇప్పుడు మహిళా క్రికెటర్లు కూడా వారి పురుష సహచరులతో సమానమైన వేతనాన్ని పొందుతున్నారు. ఇది మహిళా క్రీడాకారిణులకు ఎంతో ప్రోత్సాహకంగా మారి మరింత మంది అమ్మాయిలు క్రీడల్లోకి వచ్చేందుకు ఉపయోగపడింది.

బౌలింగ్‌పై దృష్టి...

యూట్యూబ్ ట్యుటోరియల్స్, సోషల్ మీడియా ద్వారా క్రికెట్ నేర్చుకున్న సుశీల మూడవ తరగతిలో ఉన్నప్పుడు ఉచిత శిక్షణా కార్యక్రమంలో చేరినట్టు గుర్తుచేసుకుంది. ప్రారంభంలో సుశీల చాలా మంది ఇతర అమ్మాయిల మాదిరిగానే బ్యాటింగ్‌పై దృష్టి పెట్టింది. కానీ త్వరలోనే ఆమె తన నైపుణ్యాలను విస్తృతం చేసుకోవడానికి బౌలింగ్ వైపు దృష్టి పెట్టింది. కోచ్ మార్గదర్శకత్వంలో బౌలర్లు బంతిని తిప్పాలనే సూచనను అనుసరిస్తూ సుశీల తన టెక్నిక్‌ను మెరుగుపరుచుకుంది. 'సుశీల బౌలింగ్ 3-4 నెలల కిందట బాగానే మారింది. గత ఏడాది ఆమె బౌలింగ్ చేయలేదేమో అని నేను అనుకున్నాను. కానీ ఇప్పుడు ఆమె అద్భుతంగా అభివృద్ధి చెందింది' అంటూ కోచ్ ఎక్స్‌లో ఆమె ప్రతిభను ప్రశంసించారు. 'చిన్న అమ్మాయి క్లీన్ బౌల్డ్ చేసిన తర్వాత మనమందరం గెలిచాం' అంటూ ఆయన పోస్ట్ చేశారు.

సవాళ్లు ఉన్నప్పటికీ...

సుశీల ఓ సాధారణ కుటుంబం నుండి వచ్చింది. ఆమె తండ్రి కూలీగా పనిచేస్తుండగా, ఆమె తల్లి గృహిణి. స్థానికంగా సరైన ఉపాధి దొరక్క పోవడంతో ఊరి ప్రజల్లో చాలా మంది పని కోసం అహ్మదాబాద్‌కు వలస వెళ్లేవారు. సుశీల సొంత ఊరైన ప్రతాప్‌గఢ్‌లో యువతకు అవకాశాలు చాలా పరిమితం. ఇలాంటి సవాళ్లు ఉన్నప్పటికీ సుశీల క్రికెట్ పట్ల తనకున్న మక్కువను కొనసాగించడానికి ఎంతో కృషి చేసింది. ఆమె ఇటీవల రాజస్థాన్ క్రికెట్ అసోసియేషన్ నుండి స్కాలర్‌షిప్ పొందింది. ప్రస్తుతం ఆమె జైపూర్‌లోని క్రికెట్ అకాడమీలో చేరబోతోంది. 'స్కాలర్‌షిప్ రావడంతో నేను చాలా సంతోషంగా ఉన్నాను. ఇక ఎలాంటి సందేహం లేకుండా క్రికెట్ ఆడటం కొనసాగించాలనుకుంటున్నాను' అంటూ అంతర్జాతీయ వేదికపై భారతదేశానికి ప్రాతినిధ్యం వహించాలనే ఆకాంక్షతో గర్వంగా చెబుతోంది.

విస్తృత అవకాశాల అవసరం

సుశీల మాత్రమే కాదు ఈశ్వర్‌లాల్ శిక్షణ ఇచ్చిన వారిలో రేణుకా పార్గి కూడా ఇప్పుడు వైరల్‌గా మారింది. ఆ తర్వాత ఆమె జైపూర్‌లోని నైనా క్రికెట్ అకాడమీ నుండి స్కాలర్‌షిప్‌ను పొందింది. అయితే వైరల్ వీడియోలు సహాయకారిగా ఉన్నప్పటికీ, విజయానికి ఏకైక మార్గం ఇది కాదని కోచ్ నమ్ముతున్నారు. 'వైరల్ వీడియోలు వైరల్ అయ్యే విద్యార్థులకు సహాయపడతాయి. కానీ ఇతర విద్యార్థులకు కూడా నిబంధనలు ఉండాలి' అని కోచ్ అంటున్నారు. క్రికెట్‌లో గ్రామీణ పిల్లలకు విస్తృత అవకాశాల అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు. సుశీల ప్రతిరోజూ సాయంత్రం 4 గంటల వరకు పాఠశాలకు హాజరవుతుంది. ఆ తర్వాత క్రికెట్ ప్రాక్టీస్‌కు వెళుతుంది. 'నేను ఒక రోజు భారతదేశం తరపున ఆడాలనుకుంటున్నాను' అని ఆమె దృఢ సంకల్పంతో చెబుతోంది. అడ్డంకులను అధిగమించి, గ్రామీణ ప్రాంతాల నుండి ఇతర బాలికలు క్రీడల్లో రాణించడానికి మార్గం సుగమం చేయడమే ఆమె కల. ■

బంధుత్వాలూ ముఖ్యమే కానీ...

ప్రియమైన వేణు గీతికకు

నాన్న ఈ మధ్య నాకు ప్రయాణాలు బాగా ఎక్కువయ్యాయి. ఒక్కో సారి ప్రయాణం అంటే చాలా సరదా వేస్తుంది. ఒక్కోసారి చిరాకు కోపం వస్తాయి. ఈ రెండు ఎందుకు వస్తాయి అంటే ఊర్లల్లో చుట్టాలు ఉంటారు కదా, అయ్యో పెద్ద వాళ్ళు అయ్యారు, వెళ్లి చూసి రావాలి అని వెళ్తాను. వెళ్ళి నప్పుడు రెండు మూడు నిమిషాల పాటు బాగానే ఉంటుంది. ఆ తర్వాత మొదలు పెడతారు బాణాల్లాంటి ప్రశ్నలు సంధించడం.

ఎలాంటివి అంటే.. 'మీ వారికి జీతం ఎంత వస్తుంది, నువ్వు ఎంత సంపాదిస్తున్నావు, ఏమైనా కూడ బెట్టారా, మీ తమ్ముళ్లు ఏం చేస్తున్నారు, వాళ్ళ భార్యలకు ఎంత వస్తుంది, వాళ్ళు ఎంత సంపాదిస్తున్నారు' ఇటువంటి అనవసరపు ప్రశ్నలు ఒకరి తర్వాత ఒకరు అడుగుతూనే ఉంటారు. వెళ్లి నప్పుడల్లా ఇదే ప్రక్రియ. వాళ్ళ విషయాలు మాత్రం ఒక్కటి కూడా బైటకి రానివ్వరు, అడిగినా చెప్పరు. పెద్ద వాళ్ళు కదా అని మోహమాటినికి కొన్నింటికి జవాబులు చెప్పాల్సి వస్తుంది. ఇక ఇంకొక చుట్టం అయితే మరీ దారుణంగా అడగటం మొదలు పెట్టింది. 'మీ అత్తగారి వాళ్లకు ఆస్తులు ఉన్నాయా, నువ్వు సమాజ సేవ చేస్తున్నా వు కదా డబ్బులు ఎక్కడివి, నీ పుట్టింటి వాళ్లకు ఆస్తులు లేవు కదా, మీ ఆయనకు పై సంపాదన ఏమైనా వస్తుందా' ఇలాంటి ప్రశ్నలు. నా పుట్టింటి వాళ్లకు ఆస్తులు లేవు అన్న విషయం తెలుసంటే ఆమె కూడా నా కంటే ఒక రెండు తరాల ముందు ఆ ఇంట్లో మనిషే కదా. కుటుంబం ఎలాంటిదో తెలిసినప్పుడు పై సంపాదన

అమ్మ లేఖ



గురించి ఎలా అడగ్గలిగింది.

ఇక ఇంకొకరు అయితే 'ఇంటికి వెళ్ళితే మంచి నీళ్ళు కూడా అడగరు, పలకరించరు, గదిలోకి వెళ్లి తలుపు వేసుకుంటారు. ఒక వేళ వాళ్ళ ఇంట్లో ఉండాల్సి వస్తే ఉన్నని రోజులు మాట్లాడరు. ఎవరి తాలూకా వాళ్లు వస్తే వాళ్లే వచ్చిన వాళ్లకు మర్యాదలు చేయాలి. పైగా ఎవరైనా అడిగితే నేను రాగానే పలకరించను వాళ్లే పలకలేదు' అని చెప్పడం. ఇక ఇంకొకరు ముందు ఎంతో ప్రేమగా మాట్లాడి 'చాలా సంతోషం మమ్మల్ని వెతుక్కుంటూ వచ్చావు. నీకు ఎంతో బంధు ప్రీతి అనుకుంటా, వస్తూ ఉండూ మా ఇంటికి' అని నన్ను సాగ నంపి, ఆ మర్నాడు ఇంకొక బంధువుకి ఫోన్ చేసి 'వాళ్లకు ఆస్తి, ఇల్లు వాకిళ్ళు ఉన్నాయా' అని ఎంక్వైరీ చేసిందట.

ఇంకొకరు అయితే వాళ్లకు విపరీత మైన ఈర్ష్యా ద్వేషాలు. వాళ్ళ ఇంటికి వెళ్ళితే ఎప్పుడూ మాటలతో కుళ్ళ బొడిచేది. సంతోషంగా ఉన్నా, మంచి బట్టలు కట్టుకున్న, ఏమైనా కొనుక్కున్న, భార్యా భర్తలు అన్యోన్యంగా ఉన్నా ఓర్వ లేకపోయేది. వాళ్ళ మధ్య గొడవలు సృష్టించి సంతోషపడేది. తగవులు, గొడవలు విపరీతంగా పెట్టుకునేది. కొన్ని ప్రత్యక్షంగా, కొన్ని పరోక్షంగా అనుభవించాను. అప్పుడు ఆలోచించుకున్నా.. ఇలాంటి చుట్టాల ఇంటికి వెళ్లి మనసు పాడు చేసుకోవడం అవసరమా అని.

ఆ తర్వాత అందులో కొందరి ఇళ్ల గుమ్మం ఈ రోజు వరకు తొక్క లేదు. అమర్యాదగా ప్రవర్తించిన వాళ్ళు మన ఇంటికి వచ్చినప్పుడు మాత్రం చాలా గౌరవంగా, ప్రేమగా చూసుకున్నాను. మర్యాద చేసాను, బట్టలు పెట్టి పంపించాను.

ఎవరు మనల్ని ఎలా రిసీవ్ చేసుకున్నా మన ఇంటికి వచ్చినప్పుడు మాత్రం మనకు ఉన్నంతలో గౌరవ, మర్యాదలు చేయాలి. ఈ బంధువుల్లో అమర్యాద చేసిన వారిని నువ్వు ప్రత్యక్షంగా చూశావు. అయితే మనల్ని అవమానించే వారికి, ప్రశ్నలతో బాధ పెట్టె వాళ్లకు ఎప్పుడు దూరంగా ఉండటమే మంచిది. ఇటువంటి వాళ్ళు భవిష్యత్తులో నీకు ఎదురు అవుతారు కాబట్టి చెబుతున్నాను. బంధుత్వాలు పోగొట్టుకోకూడదు. ఇలాంటి వారికి దూరంగా ఉండి, మన గౌరవాన్ని, మర్యాదని కాపాడుకోవడం మంచిది నాన్న. ■



ప్రేమతో అమ్మ

- పాలపర్తి సంధ్యారాణి

ఉద్యోగులపై ట్రంప్ వేటు

(మొదటిపేజి తరువాయి)

దేశంలోని అనేక రంగాల్లో సంచలనంగా మారింది. ఈ ఉద్యోగులలో రెండేండ్ల కన్నా తక్కువ కాలం పనిచేసిన వారే ఉండటం గమనార్హం.

ఇది అమెరికాలో 23 లక్షల మంది ఫెడరల్ ఉద్యోగుల సంఖ్యను తగ్గించటానికి తీసుకున్న పెద్ద అడుగు అని భావిస్తున్నారు. గురు, శుక్రవారాల్లో 9,500 మందిని తొలగించారు. మరో 75,000 మంది ఉద్యోగులకు 'కొనుగోలు' ఆప్షన్‌ను ఇవ్వాలని నిర్ణయించారు. ఈ కొనుగోలు ఎంపికలో భాగంగా ఉద్యోగులు కొన్ని నెలల పాటు జీతం అందుకుంటూ, తాము రాజీనామా చేసే దిశగా నిర్ణయం తీసుకుంటారు. కొనుగోలు ఆప్షన్ అనేది ఉద్యోగులు రాజీనామా చేయడానికి ముందుగా కొన్ని నెలల జీతం అందుకుంటూ, తమ ఉద్యోగాల నుంచి బయటపడే ప్రక్రియ. ఈ ఏడాది చివర్లో ఈ ఉద్యోగులు తమ రాజీనామాలను సమర్పిస్తారని అంగీకరించారు.

ట్రంప్ తీసుకున్న ఈ నిర్ణయం హోంల్యాండ్ సెక్యూరిటీ, నేషనల్ న్యూక్లియర్ సెక్యూరిటీ అడ్మినిస్ట్రేషన్(ఎన్ఎన్ఎస్ఏ) వంటి బడా ఫెడరల్ ఏజెన్సీలపై పెద్ద ప్రభావం చూపింది. ఫెడరల్ ప్రభుత్వంలో ఉద్యోగుల సంఖ్య అధికంగా ఉన్న కారణంగా, ప్రస్తుతం అమెరికా 36 ట్రిలియన్ డాలర్ల అప్పును కలిగి ఉన్నది. గతేడాది 1.8 ట్రిలియన్ డాలర్ల లోటును ఎదుర్కొన్నది. ఖర్చు, పొదుపు వంటి అంశాలను వినిపిస్తూ.. ఉద్యోగులపై ఇలా వేటు వేయటం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.

అంతర్గత వ్యవహారాల శాఖ నుంచి అత్యధికం

ట్రంప్ నిర్ణయంతో అంతర్గత వ్యవహారాల శాఖ అత్యధికంగా 2,300 మందిని తొలగించింది. ఇంధన శాఖ కూడా 1,200 నుంచి 2,000 మందిని తొలగించింది. వ్యవసాయ శాఖ 3,400 మంది ఉద్యోగులను తొలగించింది.



యూపీలో ఘోర రోడ్డు ప్రమాదం

లక్నో : యూపీలో ఘోర రోడ్డు ప్రమాద ఘటన చోటుచేసుకున్నది. మీర్జాపూర్- ప్రయాగ్‌రాజ్ రహదారిపై బొలేరో వాహనం బస్సును ఢీకొన్న ప్రమాదంలో దాదాపు 10 మంది భక్తులు మృతిచెందారు. ఈ ఘటనలో మరో 19 మంది తీవ్రంగా గాయపడ్డినట్టు తెలుస్తున్నది. వీరంతా మహాకుంభామేళాకు వెళ్తున్న సమయంలోనే ప్రమాదం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మీర్జాపూర్-ప్రయాగ్‌రాజ్ జాతీయ రహదారిపై మహాకుంభమేళాకు భక్తులతో వెళ్తున్న బొలెరో వాహనం ఓ ట్రావెల్ బస్సును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో పది మంది భక్తులు అడికక్కడే మృతిచెందారు. మరో 19 మంది తీవ్రంగా గాయపడ్డారు. మృతులందరూ ఛత్తీస్‌గఢ్‌కు చెందినవారిగా అధికారులు గుర్తించారు. అర్ధరాత్రి రెండు గంటల సమయంలో మేజా సమీపంలో ఈ ప్రమాదం జరిగినట్టు పోలీసులు వెల్లడించారు. అతి వేగంగా వచ్చిన బొలెరో బస్సును ఢీకొట్టింది. ఈ ఘటనలో బొలెరో వాహనం నుజ్జునుజ్జయింది. మరణించిన భక్తులందరూ బొలెరోలో ప్రయాణిస్తున్నవారేనని పోలీసులు తెలిపారు. 19 మంది బస్సులో ఉన్నవారు గాయపడినట్టు చెప్పుకొచ్చారు. ఈ ప్రమాదానికి సంబంధించిన సమాచారం అందిన వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతదేహాలను బయటకు తీశారు. చనిపోయిన వారంతా ఛత్తీస్‌గఢ్‌లోని కోర్బా జిల్లా నివాసితులని తెలిపారు. మృతుల్లో అందరూ పురుషులే ఉన్నట్టు వెల్లడించారు. క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనపై మరింత సమాచారం తెలియాల్సి ఉంది.

కేంద్రబడ్జెట్‌కు వ్యతిరేకంగా 18,19 తేదీల్లో వామపక్షాల నిరసన

(మొదటిపేజి తరువాయి)

జెవి చలపతిరావు, ఆరెస్పీ రాష్ట్ర కార్యదర్శి జానకి రాములు, ఎస్‌యూసీఐ(సీ) రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ మురహరి, సీపీఐ (ఎంఎల్) లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేష్‌రాజా, ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి సురేందర్‌రెడ్డి, సీపీఐ(ఎంఎల్) రాష్ట్ర కార్యదర్శి ప్రసాదన్న శనివారం సంయుక్తంగా ఒక ప్రకటన విడుదల చేశారు. కేంద్ర బడ్జెట్‌లో మోడీ ప్రభుత్వం ప్రజల మౌలిక అవసరాలకు కేటాయింపులు తగ్గించి సంపన్నులకు రాయితీలు పెంచిందనీ, సామాన్య ప్రజలకు తీరని ద్రోహం చేసిందని విమర్శించారు. ఈ బడ్జెట్‌కు ప్రత్యామ్నాయ ప్రతిపాదనలను రూపొందించి, వాటిని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజావ్యతిరేక బడ్జెట్‌ను నిరసిస్తూ అఖిలభారత వామపక్ష పార్టీల పిలుపులో భాగంగా ఈనెల 18,19 తేదీల్లో రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా, మండల, పట్టణ కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. దేశంలో 200 మంది శతకోటీశ్వరులపై నాలుగు శాతం సంపద పన్ను ప్రవేశపెట్టాలనీ, కార్పొరేట్ పన్ను పెంచాలనీ, వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దతు ధరకు హామీ కల్పించాలనీ, బీమా రంగంలో వంద శాతం ఎఫ్‌డీఐ ఉపసంహరించాలనీ, ప్రభుత్వరంగ సంస్థల ప్రయివేటీకరణ, ప్రభుత్వ ఆస్తులను ప్రయివేటువారికి అప్పగించడం ఆపాలని డిమాండ్ చేశారు. గ్రామీణ ఉపాధి హామీ పథకానికి 50 శాతం నిధుల కేటాయింపులు పెంచాలనీ, పట్టణాలకు వర్తింపజేయాలనీ, ఆరోగ్య, విద్యారంగాలకు జీడీపీలో మూడు శాతం చొప్పున కేటాయించాలనీ, ప్రజాపంపిణీ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ఆహార సబ్సిడీని పెంచాలనీ, ఎస్సీ, ఎస్టీ రంగాలకు, మహిళ, శిశు సంక్షేమానికి కేటాయింపులు పెంచాలనీ, స్కీమ్ వర్కర్ల గౌరవ వేతనంలో కేంద్రవాటాను పెంచాలనీ, రాష్ట్రాలకు నిధుల బదిలీ పెంచాలని కోరారు. పెట్రోలియం ఉత్పత్తులపై సెస్సులు, సర్‌చార్జిలను రద్దు చేయాలని పేర్కొన్నారు. ఈ ప్రత్యామ్నాయ ప్రతిపాదనలతో పార్లమెంట్‌లో ఫైనాన్స్ బిల్లును ఆమోదించాలని కేంద్ర ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు.

బర్డ్ ఫ్లూ బందోమస్తు

తెలంగాణ సరిహద్దుల్లో అప్రమత్తం

- రాష్ట్రంలో ఎక్కడా కనిపించని బర్డ్‌ఫ్లూ లక్షణాలు
- ముందు జాగ్రత్త చర్యగా పశుసంవర్ధక శాఖ అలర్ట్
- చేపల ఆహారంగా మారిన చికెన్ వ్యర్థాలతోనూ జాగ్రత్త
- ఉడికించిన మాంసంతో ప్రమాదం లేదంటున్న నిపుణులు



నవతెలంగాణ - ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

ఆంధ్రప్రదేశ్‌లో బర్డ్ ఫ్లూ కలకలం సృష్టించడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ఆ రాష్ట్రంలోని తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల్లోని రెండు ప్రాంతాల్లో కోళ్ల మరణాలకు ఏవియన్ ఇన్‌ఫ్లూయెంజా (హెచ్ఎన్1 -బర్డ్ ఫ్లూ) వైరస్ కారణమని తేలింది. వివిధ ప్రాంతాల్లో చనిపోయిన కోళ్ల నుంచి తీసిన నమూనాలను మధ్యప్రదేశ్‌లోని భోపాల్లో ఉన్న నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హైసెక్యూరిటీ యానిమల్ డిసీజెస్ (ఐసీఏఆర్-ఎన్ఐ హెచ్ఎస్ఏడీ)కు పంపారు. అందులో పశ్చిమగోదావరి జిల్లా తణుకు మండలం వేల్పూరు, తూర్పు గోదావరి జిల్లా పెరవలి మండలం కానూరు అగ్రహారంలోని ఫారాల నుంచి పంపిన రెండు నమూనాలు పాజిటివ్‌గా తేలాయి. రాష్ట్రంలో ఎక్కడా బర్డ్ ఫ్లూ లక్షణాలు లేకపోయినా చికెన్ వినియోగం విషయంలో కొందరు సందేహిస్తున్నారు. ఏపీ, తెలంగాణలో చికెన్, గుడ్ల ధరలు తగ్గుముఖం పట్టాయి. ఏపీలో పెద్దఎత్తున కోళ్ళ మృత్యువాత పడుతుండటంతో తెలంగాణ ప్రభుత్వం అప్రమత్తమైంది. బర్డ్‌ఫ్లూ నేపథ్యంలో ఆ రాష్ట్రం నుంచి కోళ్లు, గుడ్లు తెలంగాణకు రవాణా కాకుండా అప్రమత్తమయ్యారు.

సరిహద్దులో చెక్ పోస్టులు

కోళ్లకు సోకుతున్న వైరస్ పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వం సూచించింది. ఇతర రాష్ట్రాల నుంచి కోళ్లు రాకుండా అడ్డుకునేందుకు సరిహద్దుల్లో 240 చెక్‌పోస్టులను తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఖమ్మం జిల్లా బోనకల్, నేలకొండపల్లి, ముదిగొండ, ఎర్రుపాలెం, కల్లూరు, సత్తుపల్లి, వేంసూరు ఇలా పలు మండలాల్లోని ఏపీ రాష్ట్ర సరిహద్దులను అప్రమత్తం చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో చర్ల, అశ్వారావుపేట, దమ్మపేట మండలాల్లో చెక్ పోస్టులు ఏర్పాటు చేశారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలో మూడు చెక్ పోస్టులు ఏర్పాటు చేసి ఏపీ నుంచి వస్తున్న కోళ్ల వాహనాలను వెనక్కి పంపిస్తున్నారు. ఏపీ-తెలంగాణ సరిహద్దు ప్రాంతమైన రామాపురం క్రాస్ రోడ్‌లోని అంతర్రాష్ట్ర చెక్ పోస్ట్ వద్ద తనిఖీలు చేస్తున్నారు. జోగుళాంబ గద్వాల జిల్లా పుల్లూరు టోల్ ప్లాజా వద్ద 44వ జాతీయ రహదారిపై అధికారులు చెక్‌పోస్టు ఏర్పాటు చేశారు. నాలుగైదు రోజులుగా ప్రతి చెక్ పోస్టు వద్ద రోజుకు రెండు, మూడు లారీలైనా వెనక్కి పంపిస్తున్నట్టు అధికారులు చెబుతున్నారు.

కోళ్ల వ్యర్థాలు, కళేబరాలతో ప్రమాదమే..

ఆంధ్రప్రదేశ్‌తో పాటు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అనేక చోట్ల కోడి మాంసం వ్యర్థాలను చేపలకు ఆహారంగా వినియోగిస్తున్నారు. కొన్ని చోట్ల చనిపోయిన కోళ్లను సైతం చేపల చెరువుల్లో వేస్తున్నట్టు ఆరోపణలు వస్తున్నాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం రాజాపురం చెరువులో చనిపోయి, కుళ్లిపోయిన కోళ్లను రెండ్రోజుల కిందట వేయడం కలకలం సృష్టించింది. బర్డ్ ఫ్లూయే కాదు ఎటువంటి సమయంలోనూ చనిపోయిన పశుపక్ష్యాదులను పూడ్చాలే కానీ చేపల ఆహారంగా వేయొద్దని, చెరువులు, ఖాళీ ప్రదేశాల్లోనూ కళేబరాలను వదిలితే గాలిలో రకరకాల వైరస్‌లు వ్యాప్తి చెందే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఇదీ పరిస్థితి..

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 100 కోళ్ల ఫారాలు ఉన్నాయి. అందులో ఒక్కో దానిలో 2000 నుంచి 20,000 వరకు కోళ్లు పెంచుతున్నారు. మొత్తంగా వాటిలో సుమారుగా 10 లక్షల వరకు ప్రస్తుతం కోళ్లు ఉన్నాయి. ఖమ్మం జిల్లా వ్యాప్తంగా సుమారు 1000 వరకు చిన్న, పెద్ద కలిపి చికెన్ షాపులు ఉన్నాయి. వీటిలో సాధారణ రోజుల్లో 50 టన్నుల చికెన్ అమ్మకాలు జరిగితే.. ఆదివారం మాత్రం వంద టన్నుల వరకు అమ్మకాలు జరుగుతాయి. బర్డ్ ఫ్లూ కేసులు ఖమ్మం జిల్లాలో మాత్రం ఎక్కడా బయటపడలేదు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 30 చెక్ పోస్టులు ఏర్పాటు చేశారు.

ఉడికించిన మాంసం, గుడ్లు తినొచ్చా?

ఉడికించిన చికెన్, గుడ్డును తినొచ్చా? లేదా? అనే సందేహం కలుగుతోంది. ప్రజలు చికెన్, గుడ్డు తీసుకున్నా ఎలాంటి ఇబ్బందీ ఉండదని, అధిక ఉష్ణోగ్రతలో ఈ వైరస్ బతకదని నిపుణులు చెబుతున్నారు. కోడిమాంసం, గుడ్లను 100 డిగ్రీల ఉష్ణోగ్రతలో ఉడికిస్తాం కాబట్టి అందులో ఎలాంటి వైరస్ ప్రభావం ఉండదని చెబుతున్నారు. 60 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలో ఈ వైరస్ బతికే అవకాశమే లేదని, ఈ వైరస్ వ్యాప్తిపై భయపడాల్సిన అవసరం లేదని నిపుణులు అంటున్నారు. చికెన్ చీకులు, ఎగ్ ఆమ్లెట్ల జోలికి వెళ్లకపోవటం మంచిదని చెప్తున్నారు. పచ్చి కోడిగుడ్లు తాగే అలవాటు ఉన్నవారు కొంతకాలం నిలిపివేయాలని సూచిస్తున్నారు.

సోషల్ మీడియా పుకార్లు నమ్మొద్దు

పారా సత్యనారాయణ, చికెన్ షాపుల యజమానుల సంఘం కార్యదర్శి, ఖమ్మం జిల్లా

బర్డ్ ఫ్లూ కన్నా సోషల్ మీడియా పుకార్లు వేగంగా వ్యాప్తి చెందుతున్నాయి. వీటిని నమ్మి చికెన్ వినియోగించక పోవటం సరికాదు. రాష్ట్రంలోనే ఎక్కడా బర్డ్ ఫ్లూ వచ్చిన దాఖలాలు లేవు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఎక్కడా కోళ్లు చనిపోలేదు. వదంతులు నమ్మొద్దు. చికెన్ రేట్లు పడిపోవాలనే దురుద్దేశంతో కొందరు సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నారు.

చెక్‌పోస్టుల్లో డాక్టర్ల చెకింగ్

వి.అరుణ, అసిస్టెంట్ డైరెక్టర్, పశుసంవర్ధకశాఖ, ఖమ్మం జిల్లా



జిల్లా కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ ఆదేశాల మేరకు ఖమ్మం జిల్లాలోని 21 మండలాల్లో చెక్ పోస్టులు ఉన్న ప్రాంతాల్లో డాక్టర్లను ఏర్పాటు చేశాం. పక్క రాష్ట్రాల నుంచి వచ్చే కోళ్లు, గుడ్లు, బాతులు, బర్డ్ వాహనాలను పరీక్షిస్తున్నాం. బర్డ్ ఫ్లూ సోకిన పౌల్ట్రీ ఫామ్‌లకు వెళ్లిన మనుషులు, వాహనాలు, ఇతరత్ర వస్తువులు, దాణా, గాలి, ఎలుకలు, ఈగల ద్వారా కూడా వైరస్ వ్యాప్తి చెందే అవకాశం ఉంది. బర్డ్ ఫ్లూ సోకిన వలస పక్షులు రెట్ట వేయడం ద్వారా కూడా వైరస్ వ్యాప్తి చెందొచ్చు. ఏ మాంసమైనా 60 డిగ్రీల ఉష్ణోగ్రతలో 30 నిమిషాల పాటు ఉడికిస్తే ఎలాంటి వైరస్ అయినా బతికే అవకాశం లేదు.



నెలాఖరుకి నిర్మాణ పనులు పూర్తిచేయండి

- విద్యుత్‌సంస్థల అధిపతులకు
- ముఖ్యకార్యదర్శి సుల్తానియా ఆదేశాలు
- బౌరంపేట సబ్‌స్టేషన్ పనుల తనిఖీ

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

విద్యుత్ సంస్థల్లోని నిర్మాణ పనులు అన్నింటినీ ఫిబ్రవరి నెలాఖరునాటికి పూర్తిచేయాలని ఇంధనశాఖ ముఖ్య కార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా అధికారుల్ని ఆదేశించారు. రానున్న వేసవిలో పెరిగే విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా క్షేత్రస్థాయిలో అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని చెప్పారు. శనివారంనాడాయన మేడ్చల్ జిల్లా బౌరంపేట్‌లో 220/132/33 కేవీ సబ్‌స్టేషన్ నిర్మాణ పనుల్ని పరిశీలించారు. ఆయన వెంట టీజీ ట్రాన్స్‌కో సీఎమ్‌డీ కృష్ణభాస్కర్, జేఎమ్‌డీ శ్రీనివాసరావు, డైరెక్టర్ జగత్‌రెడ్డి, టీజీఎస్పీడీసీఎల్ సీఎమ్‌డీ ముషారఫ్ ఫారూఖీతో పాటు చీఫ్ ఇంజినీర్లు, సూపరింటెండెంట్ ఇంజినీర్లు, డివిజనల్ ఇంజినీర్లు ఉన్నారు. ఈ సందర్భంగా సుల్తానియా మాట్లాడుతూ నర్సాపూర్ నుంచి బౌరంపేట్ టీజీట్రాన్స్‌కోకు అనుసంధానమయ్యే 220 కేవీ ట్రాన్స్‌మిషన్ లైన్‌తో కలిపి 220/132/33 కేవీ బౌరంపేట్ సబ్‌స్టేషన్ నిర్మాణ వ్యయం రూ.212.20 కోట్లు అని తెలిపారు. ఈ ఏడాది హైదరాబాద్‌సిటీలో 25 శాతానికంటే ఎక్కువగా విద్యుత్ డిమాండ్ పెరిగే అవకాశాలు ఉన్నాయన్నారు. మేడ్చల్, బౌరంపేట్, పటాన్ చెరు, అమీన్‌పూర్, ఆర్సీ పురం, కూకట్‌పల్లి, బాచుపల్లి, నిజాంపేట్, మయూరి నగర్, ప్రగతి నగర్, మియాపూర్, అశోక్‌నగర్ ప్రాంతాల విస్తరణ వల్ల విద్యుత్ డిమాండ్ పెరుగుతుందనీ, దీనివల్ల ప్రస్తుత ట్రాన్స్‌మిషన్, డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్ (లైన్లు, సబ్‌స్టేషన్‌లు)పై అధిక భారం పడుతుందని వివరించారు. గత ఏడాది వేసవిలో ఈ కారణంగానే ఎక్కువ విద్యుత్ అంతరాయాలు ఎదురయ్యాయని గుర్తుచేశారు. బౌరంపేట్ ఈహెచ్‌టీ సబ్‌స్టేషన్ నిర్మాణం చివరి దశకు చేరుకుందనీ, అది పూర్తయితే పై ప్రాంతాల్లో ట్రాన్స్‌మిషన్ నెట్‌వర్క్ సామర్థ్యం పెరుగుతుందని వివరించారు. ఈ ఏడాది వేసవి, రబీ కాలంలో గరిష్ట విద్యుత్ డిమాండ్ 17వేల మెగావాట్ల వరకు ఉంటుందని అంచనా వేశామన్నారు. దీన్ని తీర్చడానికి బౌరంపేట సబ్‌స్టేషన్ ఉపయోగపడుతుందని చెప్పారు.

నవచిత్రం

భిన్న కాన్సెప్ట్‌తో 'నా లవ్ స్టోరీ'



మహీర క్రియేషన్స్, సుప్రియ ఆర్ట్స్ బ్యానర్ల పై దొమ్మరాజు అమరావతి, శ్రీకాంత్ రెడ్డి సంయుక్తంగా నిర్మిస్తున్న 'నా లవ్ స్టోరీ' చిత్రం ఫస్ట్ లుక్ పోస్టర్ ను 'ఆర్ఎక్స్ 100' చిత్ర దర్శకుడు అజయ్ భూపతి లాంచ్ చేశారు. ఈ చిత్రానికి వినయ్ గోను దర్శకత్వం వహిస్తున్నారు.

ఈ సందర్భంగా అజయ్ భూపతి మాట్లాడుతూ, 'ఈ చిత్ర దర్శకుడు వినయ్ గోను, నేను ఆర్జీవీ దగ్గర అసిస్టెంట్స్ గా వర్క్ చేశాం. వాలెంటైన్స్ డే సందర్భంగా ఈ సినిమా పోస్టర్ ను లాంచ్ చేయడం నాకు చాలా హ్యాపీగా ఉంది. ఈ పోస్టర్ చాలా యూనిక్ గా ఉంది. స్టూడెంట్స్ హాస్టల్ బ్యాక్ డ్రాప్ లో జరిగే ఒక కొత్త తరహా ఎమోషనల్ లవ్ స్టోరీగా ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు.

దర్శకుడు వినయ్ గోను ఈ సినిమా ద్వారా పెద్ద సక్సెస్ సాధించాలని కోరుకుంటున్నాను' అని అన్నారు.

దర్శకుడు వినయ్ గోను మాట్లాడుతూ,'మా పోస్టర్ లాంచ్ చేసిన నా దర్శక మిత్రులు అజయ్ భూపతికి ధన్యవాదాలు' అని చెప్పారు.

ఈ చిత్రంలో లీడ్ రోల్ లో నటిస్తున్న మోహిత్ పెద్దాడ మాట్లాడుతూ', ఒక మంచి లవ్ స్టోరీలో నటించే అవకాశం రావడం చాలా ఆనందంగా ఉంది'అని చెప్పారు.

మార్చి నెల మొదటి వారం నుంచి ఈ చిత్రం తొలి షెడ్యూల్ షుటింగ్ ప్రారంభిస్తామని నిర్మాతలు తెలియచేసారు.

సరికొత్త ఎమోషనల్ థ్రిల్లర్


పూర్ణ

పూర్ణ ప్రధాన పాత్రలో P19 ట్రాన్స్ మీడియా స్టూడియోస్ పతాకంపై పటోళ్ళ వెంకట్ రెడ్డి సమర్పణలో సురేష్ రెడ్డి కొవ్వూరి నిర్మించిన ఎమోషనల్ థ్రిల్లర్ కథా చిత్రం 'డార్క్ నైట్'. ఈ చిత్రానికి జి.ఆర్.ఆదిత్య దర్శకత్వం వహించారు. పూర్ణ సరసన త్రిగుణ్ (ఆదిత్ అరుణ్) నటించగా, విధార్థ్, సుభాశ్రీ రాయగురు మిగతా ముఖ్య పాత్రలలో నటిస్తున్నారు. ప్రస్తుతం సెన్సార్ పనుల్లో ఉంది. తాజాగా దర్శకుడు వి వి వినాయక్ చేతుల మీదుగా చిత్ర టీజర్ ను సోనీ మ్యూజిక్ ద్వారా విడుదల చేశారు.

ఈ సందర్భంగా వినాయక్ మాట్లాడుతూ,'సురేష్ రెడ్డి మా ప్రాంతం నుండి వచ్చి నిర్మాతగా తెలుగు సినీ పరిశ్రమకు ఈ చిత్రంతో పరిచయం అయ్యారు. ప్రస్తుతం థ్రిల్లర్ కథా చిత్రాలను ప్రేక్షకులు బాగా ఆదరిస్తున్నారు. ముఖ్యంగా యూత్. ఈ చిత్రం తప్పక విజయం సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను' అని అన్నారు.

నిర్మాత సురేష్ రెడ్డి కొవ్వూరి మాట్లాడుతూ, ' తెలుగులో ఎమోషనల్ థ్రిల్లర్ గా వచ్చిన 'అవును 1,' 'అవును 2' చిత్రాలలో పూర్ణ నటన అద్భుతంగా ఉంటుంది. ఆ చిత్రాల తోనే ఆమెకు తెలుగులో మంచి గుర్తింపు వచ్చింది. ఆ చిత్రాలకు అతీతంగా ఇందులో ఆమె నటన హైలెట్ గా నిలుస్తుంది. తమిళ్ రచయిత, దర్శకుడు జి.ఆర్.ఆదిత్యా ఈ చిత్రాన్ని ఆద్యంతం అద్భుతంగా, ఊహించని ట్విస్ట్ లతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసే విధంగా ఈ చిత్రాన్ని మలిచాడు. నాలుగు ప్రధాన పాత్రల మధ్య సంక్లిష్టంగా అల్లిన భావోద్వేగాలతో ఉత్కంఠభరితమైన కథనాన్ని అందించారు. సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసుకుని మార్చ్ సెకండ్ వీక్ లో గాని, థర్డ్ వీక్ లో గాని విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నాం' అని తెలిపారు.

ఘనంగా 'జగన్నాథ్' టీజర్ రిలీజ్



భరత్ ఫిలిం ఫ్యాక్టరీ బ్యానర్‌పై భరత్, సంతోష్ దర్శకత్వంలో, పీలం పురుషోత్తం నిర్మాణంలో తెరకెక్కుతున్న మూవీ 'జగన్నాథ్'. రాయలసీమ భరత్, ప్రీతి జంటగా నటిస్తున్న ఈ మూవీ టీజర్‌ను, పోస్టర్‌ను ముఖ్య అతిథిగా పాల్గొన్న మంచు మనోజ్ రిలీజ్ చేశారు. అన్నమయ్య జిల్లాలోని రాయచోటిలో ఘనంగా ఈ టీజర్ లాంచ్ వేడుక జరిగింది.

ఈ సందర్భంగా మంచు మనోజ్ మాట్లాడుతూ,'ఈ మూవీ టీజర్ చాలా అద్భుతంగా ఉంది. రాయలసీమ భరత్ చేసిన ఫస్ట్ మూవీ అయినప్పటికీ ఎంతో ప్రొఫెషనల్‌గా చేశాడు. చిత్రయూనిట్‌లో ప్రతి ఒక్కరి కష్టం కనిపిస్తోంది. భరత్ ఫ్రెండ్స్ అంతా ముందుకు వచ్చి ఈ సినిమా నిర్మాణంలో పాలుపంచుకోవడం చూస్తుంటే చాలా ఆనందంగా ఉంది. ఈ సినిమా హిట్ కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను' అని అన్నారు.

హీరో రాయలసీమ భరత్ మాట్లాడుతూ,'మంచు మనోజ్ మంచి మనసున్న వ్యక్తి. 'జగన్నాథ్' మూవీ వేడుక కోసం ఆయన స్వచ్ఛందంగా వచ్చారు. సినిమాల మీద ఇష్టంతో ఎంతో కష్టపడి ఇండస్ట్రీకి వచ్చాను. నిరంతరం పని చేస్తూ 5 సంవత్సరాల శ్రమతో ఈ మూవీని పూర్తి చేశాం. ఈ ఐదేళ్ల వెంకీ, చైతూ.. నా వెంటే ఉంటూ సొంత తమ్ముళ్ల మాదిరిగా కష్టాలు పంచుకున్నారు. సపోర్టుగా నిలిచిన కదిరి భాషకు థ్యాంక్యూ. సినిమా బాగా వచ్చింది' అని చెప్పారు.

టీమ్ ఇండియా మరో కఠిన సవాల్‌కు సిద్ధమైంది. 2023 ఐసీసీ టీ20 ప్రపంచకప్‌తో పొట్టి ఫార్మాట్‌లో ఐసీసీ టైటిల్ దాహం తీర్చిన రోహిత్ శర్మ.. వన్డేల్లోనూ ఐసీసీ టైటిల్ నిరీక్షణకు తెరదించేందుకు 2025 చాంపియన్స్ ట్రోఫీలో బరిలోకి దిగుతున్నాడు. ఎనిమిది ఉత్తమ జట్లు పోటీపడుతున్న చాంపియన్స్ ట్రోఫీ ఈ నెల 19న నుంచి ఆరంభం కానుండగా.. మెగా ఈవెంట్ కోసం టీమ్ ఇండియా శనివారం దుబాయ్‌కి చేరుకుంది.

దుబాయ్‌లో టీమ్ ఇండియా

నవతెలంగాణ-దుబాయ్

ప్రతిష్టాత్మక ఐసీసీ 2025 మెన్స్ చాంపియన్స్ ట్రోఫీ వేటకు టీమ్ ఇండియా బయల్దేరింది. 2013లో చాంపియన్స్ ట్రోఫీ విజేతగా నిలిచిన భారత్.. 2017లో ఫైనల్స్‌కు చేరినా టైటిల్‌కు అడుగు దూరంలో నిలిచిపోయింది. చాంపియన్స్ ట్రోఫీని మరోసారి సొంతం చేసుకునేందుకు రోహిత్ శర్మ సారథ్యంలోని భారత జట్టు శనివారం దుబాయ్‌లో అడుగుపెట్టింది. ఈ నెల 19న చాంపియన్స్ ట్రోఫీ ఆరంభం కానుండగా.. టీమ్ ఇండియా వేట 20న ఆరంభం కానుంది.

టీమ్ బస్‌లోనే

బీసీసీఐ కొత్త మార్గదర్శకాల ప్రకారం టీమ్ ఇండియా ప్రయాణం సాగింది. ఆటగాళ్లు బస చేసిన హోటల్ నుంచి క్రికెటర్లు, సహాయక సిబ్బంది అందరూ ఒకే బస్‌లో ఎయిర్‌పోర్టుకు చేరుకున్నారు. స్టార్ క్రికెటర్లకు ప్రత్యేకంగా కార్లు ఏర్పాటు చేయలేదు. కెప్టెన్ రోహిత్ శర్మ, చీఫ్ కోచ్ గౌతం గంభీర్, విరాట్ కోహ్లిలు బస్‌లోనే ఎయిర్‌పోర్ట్‌కు వచ్చారు. విరాట్ కోహ్లి, శుభ్‌మన్ గిల్ కొందరు అభిమానులకు ఆటోగ్రాఫ్‌లు ఇవ్వగా.. ఇతర క్రికెటర్లు అభిమానులకు అభివాదం చేస్తూ సందడి చేశారు. బీసీసీఐ ట్రావెల్ డ్రెస్ కోడ్ తెలుపు రంగు టీ షర్ట్, నలుపు రంగు ప్యాంట్‌తో ఆటగాళ్లు ముంబయి విమానాశ్రయానికి చేరుకున్నారు. అక్కడ్నుంచి నేరుగా దుబాయ్‌కి బయల్దేరారు.

శనివారం చేరుకున్న రోహిత్‌సేన
ఐసీసీ 2025 చాంపియన్స్ ట్రోఫీ



బుమ్రా లేకుండానే

ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ వేటకు భారత జట్టు పేస్ దళపతి జశ్‌ప్రీత్ బుమ్రా లేకుండానే బయల్దేరింది. వెన్నునొప్పి గాయంతో జశ్‌ప్రీత్ బుమ్రా చాంపియన్స్ ట్రోఫీకి దూరమైన సంగతి తెలిసిందే. అతడి స్థానంలో యువ పేసర్ హర్షిత్ రానా దుబాయ్‌కి వెళ్లాడు. మహ్మద్ షమి, అర్షదీప్ సింగ్‌లు జట్టులోని ఇతర పేసర్లు. చాంపియన్స్ ట్రోఫీలో భారత తన మ్యాచులను దుబాయ్ వేదికగా ఆడనుంది. ఇటీవల ముగిసిన ఐఎస్‌టీ20 లీగ్‌కు వాడిన పిచ్‌లను భారత మ్యాచులకు వినియోగించనున్నారు. దీంతో స్పిన్ ప్రభావం ఎక్కువగా ఉండనుంది. ఐదుగురు స్పిన్నర్లతో భారత్ దుబాయ్‌లో అడుగుపెట్టింది. కుల్దీప్ యాదవ్, వరుణ్ చక్రవర్తి, అక్షర్ పటేల్, రవీంద్ర జడేజా సహా వాషింగ్టన్ సుందర్ భారత జట్టులో ఉన్నారు.

నో ప్రాక్టీస్!

చాంపియన్స్ ట్రోఫీ ముంగిట టీమ్ ఇండియా ఎటువంటి ప్రాక్టీస్ మ్యాచులు ఆడటం లేదు. న్యూజిలాండ్, బంగ్లాదేశ్, దక్షిణాఫ్రికా, అఫ్గనిస్థాన్‌లు మాత్రమే వార్మప్ మ్యాచులు ఆడనున్నాయి. భారత్, పాకిస్థాన్, ఆస్ట్రేలియా సహా శ్రీలంక, ఇంగ్లాండ్‌లు వార్మప్ మ్యాచులకు దూరంగా ఉంటున్నాయి. గ్రూప్-ఏలో బంగ్లాదేశ్, న్యూజిలాండ్, పాకిస్థాన్‌తో తలపడనున్న టీమ్ ఇండియా ఈ నెల 20న తొలి మ్యాచ్‌లో బంగ్లాదేశ్‌తో ఢీకొట్టనుంది. 23న చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌తో, మార్చి 2న న్యూజిలాండ్‌తో అమీతుమీ తేల్చుకోనుంది. ఆదివారం సాయంత్రం నుంచి భారత జట్టు ప్రాక్టీస్ షురూ కానుంది. దుబాయ్‌లోని ఐసీసీ అకాడమీలో టీమ్ ఇండియా మూడు రోజుల పాటు కఠోర సాధన చేయనుంది. గతంలో ఇక్కడ ఐపీఎల్ ఆడిన అనుభవం భారత క్రికెటర్ల సొంతం. దుబాయ్ పిచ్ స్వభావం, పరిస్థితులను అలవర్చుకునేందుకు ప్రాక్టీస్ సెషన్, మ్యాచ్ సిములేషన్లను టీమ్ ఇండియా సద్వినియోగం చేసుకోనుంది.

నిషేధంపై దిగొచ్చిన వాడా

సినెర్‌పై 3 నెలల సస్పెన్షన్‌తో సరి



మాంట్రియల్ (కెనడా) : ప్రపంచ టెన్నిస్ టాప్ ఆటగాడు జానిక్ సినెర్ (ఇటలీ) అంశంలో వాడా (వరల్డ్ యాంటీ డోపింగ్ ఏజెన్సీ) ఓ మెట్టు దిగొచ్చింది. గత ఏడాది వాడా పరీక్షలో రెండు సార్లు సినెర్ పాజిటివ్‌గా తేలాడు. నిషేధిత ఉత్ప్రేరకం అవశేషాలు సినెర్ శాంపిల్‌లో కనిపించటం వెనుక జరిగిన సంఘటనపై ఇంటర్నేషనల్ టెన్నిస్ ఇంటిగ్రిటి ఏజెన్సీ (ఐటీఐఏ) న్యాయమూర్తి సమ్మతించారు. వాడా ఏడాది పాటు సినెర్‌పై నిషేధానికి పట్టుబడగా.. ఐటీఐఏ అవసరం లేదని తీర్పు వెలువరించింది. దీనిపై వాడా ఏకంగా కోర్టు ఆఫ్ ఆర్బిట్రేషన్ ఫర్ స్పోర్ట్స్‌లో అప్పీల్ చేసింది. ఐటీఐఏ, సినెర్ అడ్వకేట్‌తో చర్చల అనంతరం నిషేధ సమయానికి వాడా మూడు నెలలకు కుదించింది. సినెర్ సైతం వాడా కుదించిన సస్పెన్షన్‌ను అంగీకరించాడు. ఫిబ్రవరి 9 నుంచి మే 4 వరకు సినెర్‌పై నిషేధం ఉంటుంది. మే 7 నుంచి ఇటాలియన్ ఓపెన్ సహా ఫ్రెంచ్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్‌కు సైతం సినెర్ అందుబాటులో ఉండనున్నాడు. సినెర్ అంశంలో వాడా ద్వంద్వ విధానాలపై కొందరు క్రీడాకారులు, క్రీడా సంఘాలు భిన్న అభిప్రాయాలు వ్యక్తం చేశారు.

సిలబస్ బహిర్గతం చేయం

- విద్యార్థులు, తల్లిదండ్రుల్లో ఆందోళన
- ఎన్‌సీఈఆర్‌టీ తీరును తప్పుబడుతున్న విద్యావేత్తలు, మేధావులు

ఎన్‌సీఈఆర్‌టీ గోప్యత | **వార్షిక విద్యా ప్రణాళికల విషయంలో పాఠశాలలకు ఇబ్బందులు**

న్యూఢిల్లీ : దేశవ్యాప్తంగా పాఠ్యపుస్తకాలను ప్రచురించే ఎన్‌సీఈఆర్‌టీ.. సవరించిన సిలబస్‌ను బహిర్గతపర్చటానికి నిరాకరిస్తున్నది. ఇందులో గోప్యతను పాటిస్తున్నది. ఈ తీరును విద్యావేత్తలు, మేధావులు తప్పుబడుతున్నారు. ఎన్‌సీఈఆర్‌టీ చర్య కొత్త తరగతులవారీ సిలబస్ గురించి విద్యార్థులు, వారి తల్లిదండ్రులను ఆందోళనలో పడేసింది. అలాగే, వార్షిక విద్యా ప్రణాళికలను రూపొందించే విషయంలో పాఠశాలలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయి. తరగతులవారీగా సవరించిన సిలబస్ కాపీలను అందించాలని సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ) కింద వచ్చిన దరఖాస్తుకు ఎన్‌సీఈఆర్‌టీ విముఖత వ్యక్తం చేసింది. సవరించిన సిలబస్‌ను షేర్ చేస్తే అది పైరసీకి దారి తీస్తుందనీ, కాంపిటీషన్ పెరుగుతుందని పలు కారణాలను పేర్కొన్నది.

ప్రస్తుతం, ఎన్‌సీఈఆర్‌టీ నాలుగు, ఐదు, ఆరు, ఏడో తరగతుల కొత్త పాఠ్యపుస్తకాలను రూపొందిస్తున్నది. కొత్త పుస్తకాలు వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయి. ప్రతి తరగతికి సంబంధించిన సిలబస్ కాపీలను కోరుతూ గతేడాది సెప్టెంబర్‌లో ఆర్టీఐ దరఖాస్తు నమోదైంది. అయితే, మరో అప్పీలుకు వెళ్లే వరకు కూడా దీనిపై ఎన్‌సీఈఆర్‌టీ స్పందించలేదు. సమాచార నిరాకరణకు మినహాయింపు నిబంధనను పేర్కొంటూ ఎన్‌సీఈఆర్‌టీ పౌర సమాచార అధికారి రంజనా అరోరా స్పందించారు. పాఠ్యపుస్తకాల ముద్రణలో ఎన్‌సీఈఆర్‌టీ కూడా కమర్షియల్ పాత్రను కలిగి ఉన్నందున, సిలబస్ సమాచారాన్ని షేర్ చేస్తే అది ఎన్‌సీఈఆర్‌టీ పాఠ్యపుస్తకాల పోటీదారులు, దొంగలు దుర్వినియోగం చేసే ప్రమాదమున్నదని వివరించారు. అయితే, ఎన్‌సీఈఆర్‌టీ తీరును మేధావుల, విద్యావేత్తలు తప్పుబడుతున్నారు. సిలబస్ అనేది పబ్లిక్ డాక్యుమెంట్ అనీ, అది అందరికీ అందుబాటులో ఉండాలని సూచిస్తున్నారు. సిలబస్ విషయంలో ఇంత గోప్యత ఎందుకనీ విద్యార్థుల తల్లిదండ్రులు, స్కూళ్ల ప్రిన్సిపాల్స్ అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు.

పలు తరగతుల పాఠ్యాంశాల, సిలబస్‌లలో సవరణ తర్వాత ఎన్‌సీఈఆర్‌టీ పాఠ్యపుస్తకాలను సవరిస్తుంది. ఎన్‌సీఈఆర్‌టీ ఎంపిక చేసిన నిపుణులు

2005-06లో నేషనల్ కరిక్యులమ్ ఫ్రేమ్‌వర్క్ (ఎన్ఎఫ్‌సీ), సిలబస్‌ను రూపొందించారు.

ఎన్‌సీఈఆర్‌టీ వెబ్‌సైట్‌లో అన్ని డాక్యుమెంట్లు, పాఠ్యపుస్తకాలు అప్‌లోడ్ చేయబడ్డాయి.

2021లో విద్యా మంత్రిత్వ శాఖ.. నేషనల్ కరిక్యులమ్ ఫ్రేమ్‌వర్క్ ఫర్ స్కూల్ ఎడ్యుకేషన్ (ఎన్‌సీఎఫ్ఎస్ఈ)ని రూపొందించటానికి ఇస్రో మాజీ చైర్మెన్ కె.కస్తూరీరంగన్ నేతృత్వంలో నేషనల్ స్టీరింగ్ కమిటీని ఏర్పాటు చేసింది.

2023లో ఆగస్టులో విడుదలైంది. ఎన్‌సీఎఫ్ఎస్ఈ ఆధారంగా ఎన్‌సీఈఆర్‌టీ సిలబస్‌ను రూపొందిస్తుందనీ, పాఠ్య పుస్తకాలను ప్రచురించి, వాటిని పబ్లిక్‌లో విడుదల చేస్తుందని భావించారు.

2023లో అయితే, ఎన్‌సీఎఫ్ఎస్ఈ విడుదలకు ముందు మే, 2023లో ఒకటి, రెండో తరగతుల కొత్త పాఠ్యపుస్తకాలను ఎన్‌సీఈఆర్‌టీ ప్రచురించింది. 2024-25లో మూడు, ఆరు తరగతులను కొత్త పుస్తకాలను తీసుకొచ్చింది. కానీ, సిలబస్ మాత్రం బయటకు రాలేదు.



ఎఫ్-35 విమానాలు కట్టబెట్టడమే ట్రంప్ లక్ష్యం !

పనికిమాలిన, చెత్త విమానాలని తెలిసినా మోడీ మొగ్గు చూపుతున్నారా?

మన అవసరాలకు పనికిరావంటున్న సైనిక నిపుణులు



న్యూఢిల్లీ : అత్యంత వ్యయభరితమైన ఐదో తరానికి చెందిన ఎఫ్-35 యుద్ధ విమానాలను ఎలాగైనా భారత్‌కు కట్టబెట్టాలనే ఉద్దేశంతో ట్రంప్ ప్రభుత్వం ఉన్నట్టు కనిపిస్తోంది. ఇటీవలే ఈ యుద్ధ విమానాన్ని 'పనికిమాలిన, చెత్త డిజైన్' అంటూ ట్రంప్ సలహాదారు ఎలాన్ మస్క్ వ్యాఖ్యానించారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్టు పెడుతూ చెత్తబుట్ట ఎమోజీని కూడా పంచుకున్నారు. సింగిల్ ఇంజిను గల ఈ విమానం డిజైన్, నిర్మాణ బాధ్యతల రూపకర్తలను 'ఇడియట్' లుగా ముద్ర వేశారు. లాక్‌హీడ్ మార్టిన్ నిర్మించిన ఈ విమానాలు 2015లో అమెరికా మెరైన్ కార్ప్స్ సర్వీస్‌లో ప్రవేశించాయి. ఆ తర్వాత సంవత్సరానికి అమెరికా వైమానిక దళంలో చేరాయి. కాలం చెల్లిన విమానాలంటూ మస్క్ ముద్ర వేసిన ఈ విమానాలను మోడీ ప్రభుత్వం కొనుగోలు చేసేలా చూడటం ప్రస్తుతం ట్రంప్ ప్రభుత్వ లక్ష్యంగా ఉన్నట్టు కనబడుతోంది.

ప్రధాని మోడీ అమెరికాలో జరిపిన రెండు రోజుల పర్యటనపై స్వదేశంలో అనేక విమర్శలు తలెత్తుతున్నాయి. అమెరికాలో చట్టబద్ధమైన పత్రాలు లేకుండా నివసిస్తున్న భారతీయులను అత్యంత అమానుషమైన రీతిలో ట్రంప్ స్వదేశానికి పంపించడంపై ఇక్కడ సర్వత్రా విమర్శలు, ఖండనలు వచ్చాయి. ట్రంప్‌తో భేటీ సమయంలో దీని గురించి మోడీ ప్రస్తావిస్తారని అందరూ భావించారు. అది జరగలేదు. అలాగే అమెరికాలో ముడుపుల వ్యవహారంలో కేసులు నమోదైన గౌతమ్ అదానీ వ్యవహారాన్ని లేవనెత్తుతారని కూడా అనుకున్నారు. అదీ జరగలేదు. ఈ పర్యటన సారాంశాన్ని పరిశీలిస్తే... అమెరికాలో అత్యంత చెత్త రికార్డున్న ఎఫ్-35 యుద్ధ విమానాలను ఎలాగైనా భారత్‌కు కట్టబెట్టడంతో పాటూ పెద్ద మొత్తంలో రక్షణ రంగ విక్రయాలు జరపాలని ట్రంప్ ప్రభుత్వం భావిస్తున్నట్టు కనబడుతోంది.

మోడీ, ట్రంప్‌తో భేటీ అనంతరం ఇరువురు నేతలు కలిసి పత్రికా సమావేశంలో పాల్గొన్నారు. ఆ సందర్భంగా ట్రంప్ మాట్లాడుతూ.. ఈ ఏడాది నుంచి భారత్‌కు సైనిక విక్రయాలు పెంచనున్నట్టు ప్రకటించారు. అంతిమంగా ఎఫ్-35 స్టెల్త్ యుద్ధ విమానాలను కూడా అందచేయడానికి మార్గం సుగమం చేస్తున్నామని కూడా ఆ సమావేశంలో ప్రకటించారు. అయితే భారత వైమానిక దళానికి సుదీర్ఘకాలంగా అవసరమున్న 114 బహుముఖ యుద్ధ విమానాలు (ఎంఆర్ఎఫ్ఏ)ల్లో భాగంగా ఈ ఎఫ్-35లు వస్తాయా లేక వీటికోసం ప్రత్యేకంగా ఒప్పందం కుదుర్చుకుంటారా అనేది స్పష్టంగా తెలియరాలేదు. వైట్‌హౌస్ కానీ అటు లాక్‌హీడ్ మార్టిన్ సంస్థ కానీ ట్రంప్ ప్రకటనపై ఎలాంటి వివరణ ఇవ్వలేదు. కానీ, భారత్‌కు అమెరికా నుంచి రూ.వందల కోట్ల విలువ చేసే మిలటరీ విక్రయాలు పెరుగుతాయన్నది స్పష్టమైంది. ట్రంప్ సూచనప్రాయంగా చెప్పినట్టుగా లాక్‌హీడ్ మార్టిన్ సంస్థ గణనీయమైన సంఖ్యలో ఎఫ్-35 విమానాలను సరఫరా చేసే అవకాశమున్నదని భావిస్తున్నారు. అవి కూడా ప్రభుత్వం నుంచి ప్రభుత్వం మధ్య జరిగే విదేశీ మిలటరీ సేల్స్ (ఎఫ్ఎంఎస్) మార్గం ద్వారా జరిగేందుకు అవకాశాలు కనబడుతున్నాయి. ఈ యుద్ధ విమానం, దాని అధునాతన వ్యవస్థల చుట్టూ గోప్యతను అధికంగా పాటిస్తున్న నేపథ్యంలో మోడీ ప్రభుత్వ విధానమైన ఆత్మనిర్భర్ పాలసీలో భాగంగా సాంకేతిక పరిజ్ఞానం సరఫరా ద్వారా ఎఫ్-35 యుద్ధ విమానాలను దేశీయంగా నిర్మించే అవకాశాలు అసలు లేవనే చెప్పవచ్చు. కాగా ట్రంప్ ప్రకటన నేపథ్యంలో దీనిపై తలెత్తుతున్న పలు ప్రశ్నలకు విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ చాలా పేలవమైన సమాధానమిచ్చారు. ఎఫ్-35 విక్రయాలు ఇంకా ప్రతిపాదన దశలోనే ఉన్నాయన్నది ఆయన ఏకవాక్య సమాధానం. అంతకుమించి ఆయన వివరాలు ఇవ్వడానికి ఇష్టపడలేదు.

భారత వైమానికదళ అవసరాలకు తగదు

ఒక్క మాటలో ఎఫ్-35 విమానాలు భారత వాయు సేనలో ఇమడలేవనీ, మన అవసరాలను అవి తీర్చలేవని మిలటరీ వ్యవహారాల విశ్లేషకుడు ఎయిర్ మార్షల్ వి.కె.జిమ్మీ భాటియా (రిటైర్డ్) వ్యాఖ్యానించారు. దీనికితోడు, అమెరికా రక్షణ పరికరాలకు సంబంధించి మరీ ముఖ్యంగా యుద్ధ విమానాలకు సంబంధిచి చూస్తే వాటి నిర్వహణ, మోహరింపునకు సంబంధించి అనేకమైన షరతులు, ప్రోటోకాల్స్ ఉంటాయని ఆయన చెప్పారు. 80 నుంచి 115 మిలియన్ డాలర్ల మధ్య ఒక్కో విమానం ధర ఉంటుందనీ, అటువంటి వాటిని సమకూర్చుకోవటానికి బదులుగా దేశీయంగా ఐదో తరం యుద్ధ విమానాలను అభివృద్ధిపరిచే ప్రక్రియను వేగిరపరచాల్సిన అవసరమున్నదని ఆయన అభిప్రాయపడ్డారు. గురుపత్వంత్ పన్నూ, గౌతమ్ అదానీ వ్యవహారం వంటి కొన్ని విషయాలు మోడీ ప్రస్తావించకుండా ఉండేందుకే ట్రంప్ ప్రభుత్వం ఈ విమానాల విక్రయాల వ్యవహారం తెరపైకి తీసుకువచ్చిందని పేరు చెప్పడానికి ఇష్టపడని మరో ఐఏఎఫ్ సిబ్బంది వ్యాఖ్యానించారు.

వీఆర్‌ఏల వారసులకు ఉద్యోగాలు కల్పించండి

- రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటికి వినతి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో 61 ఏండ్లు పైబడిన వీఆర్ఏల వారసులకు ఉద్యోగాలు కల్పించాలని రెవెన్యూ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి సీఐటీయూ విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు మాజీ శాసన సభ్యులు జూలకంటి రంగారెడ్డి, సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, వీఆర్ఏ జేఏసీ కన్వీనర్ వంగూరి రాములు శనివారం మంత్రిని కలిసి వినతి పత్రం సమర్పించారు. 2020 సెప్టెంబర్ 9న గత ప్రభుత్వం అసెంబ్లీలో వీఆర్ఎలకు పేస్కేలు, వారసులకు ఉద్యోగాలు ఇస్తామంటూ ప్రకటించిందని తెలిపారు. ఆ హామీలను అమలు చేయాలని వీఆర్ఏలు రాష్ట్రవ్యాప్తంగా 80 రోజుల పాటు దీర్ఘకాలిక సమ్మె చేసిన ఫలితంగా రెవెన్యూ అధికారులు వీఆర్ఏల జెఏసి నాయకులతో చర్చలు జరిపి జీఓ నెం.81, 85లను విడుదల చేశారని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 20,556 మంది వీఆర్ఏల్లో డిగ్రీ చదివిన వారిని జూనియర్ అసిస్టెంట్స్, ఇంటర్ చదివిన వారిని రికార్డు అసిస్టెంట్లుగా , పదో తరగతి లోపు చదివిన వారిని కార్యాలయ సబార్డినేటర్లుగా, రెవెన్యూ శాఖతో పాటు, మున్సిపల్, ఇరిగేషన్, మిషన్ భగీరథ, విద్యా, వైద్య తదితర శాఖల్లో ఉన్న ఖాళీల్లో 16,758 మంది వీఆర్ఏలను ప్రభుత్వం సర్దుబాటు చేసిందని గుర్తు చేశారు. మిగతా 3,797 మంది వీఆర్ఏ వారసులకు ఉద్యోగ ఉత్తర్వులివ్వకుండా గత 19 నెల్లుగా ప్రభుత్వం కాలయాపన చేసిందని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం వెంటనే స్పందించి 61 ఏండ్ల వయస్సు పైబడిన 3,797 మంది వీఆర్ఏల వారసులకు ఉద్యోగ ఉత్తర్వులు ఇచ్చి, దళిత, బలహీనవర్గాలకు చెందిన కుటుంబాలను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. మంత్రి పొంగులేటి మాట్లాడుతూ ..సమస్యలను పరిష్కరించేందుకు వీలుగా ప్రభుత్వానికి కొంత సమయం ఇవ్వాలని కోరారు. వినతి పత్రంలోని డిమాండ్లను పరిశీలించి, పరిష్కరిస్తామని హామీనిచ్చారు.

బీసీ జాబితా నుంచి ముస్లింలను తప్పిస్తే కేంద్రాన్ని ఒప్పిస్తా

- మోడీ కులం, రాహుల్ మతంపై చర్చకు సిద్ధం
- ఎనిమీ ఆస్తుల అమ్మకానికి సిద్ధం : కేంద్రమంత్రి బండి సంజయ్ వ్యాఖ్యలు



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

బీసీ జాబితా నుంచి ముస్లింలను తప్పిస్తే కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పిస్తానని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. మత ప్రాతిపదికన రిజర్వేషన్లకు బీజేపీ వ్యతిరేకమని చెప్పారు. బీసీల్లో ముస్లింలను కలిపితే కేంద్రం ఆమోదించే ప్రసక్తే లేదని తేల్చిచెప్పారు. ఈ విషయం తెలిసికూడా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ లబ్ది కోసం నాటకాలు ఆడుతుందని విమర్శించారు. ప్రధానమంత్రి మోడీ కులం, రాహుల్ గాంధీ మతంపై చర్చకు తాము సిద్ధమనీ, ఇదే అంశాన్ని రెఫరెండంగా భావిస్తూ ఎమ్మెల్సీ ఎన్నికలకు వెళ్దామా అని కాంగ్రెస్ పార్టీకి సవాల్ విసిరారు. కుల గణన తప్పుల తడక, బీసీ జాబితాలో ముస్లింలను కలపడంపట్ల కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేకత నెలకొందని, ప్రజల దృష్టిని మళ్లించేందుకే ప్రధాని కులంపై సీఎం రేవంత్‌రెడ్డి అవాకులు చెవాకులు పేలుతున్నారని మండిపడ్డారు. శనివారంనాడిక్కడి టూరిజం ప్లాజాలో ఎనిమీ ప్రాపర్టీస్ (శత్రు ఆస్తులు)పై కేంద్ర, రాష్ట్ర ఉన్నతాధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రంగారెడ్డి, హైదరాబాద్, కొత్తగూడెం, వికారాబాద్ జిల్లాల్లోని ఎనిమీ ప్రాపర్టీస్ (శత్రు ఆస్తులు) ఉన్నాయనీ, వాటిలో చాలా ఆస్తులు ఆక్రమణలకు గురయ్యాయనీ, వాటిని ఏ విధంగా స్వాధీనం చేసుకోవాలనే అంశంపై అధికారులతో చర్చించామనీ, దానిపై నివేదికను కోరినట్టు తెలిపారు. గతంలో పాకిస్తాన్‌తో యుద్ధం సందర్భంగా ఇండియా నుంచి పాకిస్తాన్ వెళ్లిన ప్రజలు, ఇక్కడ తమ ఆస్తులను వదిలేసి వెళ్లారనీ, పాకిస్తాన్ నుంచి ఇండియాకు వచ్చిన వాళ్లు అక్కడ తమ ఆస్తులను వదిలేశారని చెప్పారు. అయితే పాకిస్తాన్ ఆస్తుల ఒప్పందాన్ని ఉల్లంఘించి అమ్మేసుకుందనీ, ఈ నేపథ్యంలో దేశంలోని ఎనిమీ ప్రాపర్టీస్‌ను అమ్మేసి ప్రభుత్వానికి ఆదాయం సమకూర్చాలని నిర్ణయించామన్నారు. తెలంగాణలో దాదాపు రూ.10 వేల కోట్ల విలువైన ఎనిమీ ప్రాపర్టీస్ ఉన్నాయనీ, మార్చి నెలాఖరులోపు ఆయా ఆస్తులకు సంబంధించి నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించామని చెప్పారు. మోడీ ముమ్మాటికీ బీసీనే అనీ, 1994లో గుజరాత్‌లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం మోడీ కులాన్ని బీసీ జాబితాలో చేర్చిందని వివరించారు. మోడీ కేంద్ర మంత్రివర్గంలో 27 మంది బీసీలకు మంత్రిపదవులు ఇచ్చారని తెలిపారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వంలో ఎంత మంది బీసీ మంత్రులు ఉన్నారని ప్రశ్నించారు. కేసీఆర్ హయాంలో సర్వేచేస్తే 51 శాతం బీసీలు ఉన్నారని తేలిందనీ, ఇప్పుడు కుల గుణన సర్వేలో 46 శాతానికి ఎలా తగ్గిందని అడిగారు. రాహుల్ గాంధీ కులం, మతం, జాతి గురించి చర్చ జరగాలనీ, రాహుల్ గాంధీ తాత ఫిరోజ్ ఖాన్ అనీ, రాహుల్ తల్లి సోనియాగాంధీ క్రిస్టియన్, ఇటలీ దేశస్తురాలనీ, మరి రాహుల్ ఏ కులమని ప్రోత్సహిస్తున్నారని ప్రశ్నించారు.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State,
Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.